2-12Pg1exHMNWJQE:Layout 1 1/1/02 6:23 AM Page 1

సామాజిక ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

20న 'యువగళం' జైత్రయాత్ర విజయోత్సవం
తెలుగు రాష్ట్రాలనుంచి శబరిమలైకి ప్రత్యేక రైళ్లు 3లో

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-12-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 312, పేజీలు : 16 వెల : 6.50

## మంగళగిరి వైఎస్సార్సీ ఎమ్మెల్యే
# ఆర్కే రాజీనామా
### ఇంకా ఆమోదించలేదన్న స్పీకర్ తమ్మినేని



**విజయవాడ,డిసెంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** అధికార పార్టీకి చెందిన మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ళ రామకృష్ణారెడ్డి (ఆర్కే) రాజీనామా చేసారు. అధికార వైకాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసారు. ఆర్కే రాజీనామా వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో పెనుసంచలనంగా మారింది. గత కొంత కాలంనుంచి క్రీయాశీలక రాజకీయాలకుదూరంగా ఉంటున్నారు. దాంతో ఆయన పార్టీకి దూరమవుతున్నట్లు ప్రచారం జరిగినా వాటిని ఆర్కే ఖండించారు. ఈ నేపథ్యంలో ఆయన ఎమ్మెల్యే పదవికి సోమవారం రాజీనామా చేసి అధికార పార్టీ వర్గాలకు షాకిచ్చారు. ఎమ్మెల్యే పదవితో పాటు వైకాంగ్రెస్‌కు ఆయన రాజీనామా చేసారు. శాసనసభ్యత్వానికి తన రాజీనామాను ఆళ్ళ రామకృష్ణారెడ్డి శాసనసభాపతి కార్యాలయానికి వెళ్లి సభాపతి కార్యదర్శికి ఆ లేఖను అందజేసారు. వైకాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌గా ఇటీవల గంజి చిరంజీవికి పార్టీ బాధ్యతలను అప్పగించింది. 2019లో అప్పటి రాష్ట్రమంత్రి టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌పై ఆర్కే విజయం సాధించారు. అప్పట్లో ఆయనకు మంత్రి పదవి లభిస్తోందని ఆర్కే ఆశపడ్డారు. ఈ క్రమంలో ఆయన పార్టీకార్యకలపాలకు దూరంగా ఉంటున్నారు. సిఎం జగన్‌కు అత్యంత సన్నిహితునిగా ఉండే గంజి చిరంజీవికి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించడంతో ≫2

## గాజువాక వైఎస్సార్సీ ఇన్‌ఛార్జి
# టి దేవన్‌రెడ్డి కూడా రాజీనామా

**గాజువాక, డిసెంబరు 11, ప్రభాతవార్త:** గాజువాకలో వైఎస్సార్సీకి భారీ షాక్ తగిలింది. విశాఖ జిల్లాలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తనయుడు, నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి తన పదవికి, పార్టీకి సోమవారం రాజీనామా చేసారు. దీంతో ఇన్నేళ్లుగా పార్టీ అభివృద్ధికి కృషి చేసిన తనను కాదని అధిష్ఠానం మరొకరికి గాజువాక సీటు కేటాయించినట్లు సంకేతం రావడంతో రాజీనామా చేసినట్లు దేవన్‌రెడ్డి తెలిపారు. 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఇక్కడ నుంచి పోటీచేసిన జనసేన పార్టీ అధ్యక్షుడు, హీరో పవన్ కళ్యాణ్‌పై నాగిరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆ ఎన్నికలలో నాగిరెడ్డికి 75,292 ఓట్లు రాగా, పవన్ కళ్యాణ్‌కు 58,539 ఓట్లు పోలయ్యాయి. దీంతో పవన్‌పై నాగిరెడ్డి సుమారు 17వేల పైచిలుకు ఓట్లమెజార్టీతో నాగిరెడి గెలిచారు. విశాఖ వైఎస్సార్సీలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కీలకమైననాయకుడు. అంతేకాకుండా జనసేనపార్టీ అధి ≫2



# ఆర్టికల్ 370 రద్దు సరైనదే

- కేంద్ర ఉత్తర్వులను సమర్థించిన ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం
- జమ్ము-కాశ్మీర్‌పై కేంద్రం నిర్ణయాన్ని సవాల్ చేయలేం
- ఆ రాష్ట్రం కూడా దేశంలో అంతర్భాగమే: సిజెఐ చంద్రచూడ్
- వచ్చే సెప్టెంబర్‌లోగా జమ్ము, కశ్మీర్, లడఖ్‌లో ఎన్నికలు జరపాలని ఆదేశం
- కేంద్రం తీసుకునే ప్రతి చర్యను వ్యతిరేకించడం సబబు కాదని హితవు

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** జమ్ముకాశ్మీర్‌కు సంబంధించి రాజ్యాంగంలోని 370వ అధికరణం రద్దుచేయం రాజ్యాంగ బద్ధమేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చీఫ్‌జస్టిస్ డా.డివై చంద్రచూడ్ అధ్యక్షతన ఉన్న ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం రాష్ట్రపతి ఆగస్టు 2019లో జారీచేసిన ఉత్తర్వులు రాజ్యాంగపరిధిలో ఉన్నవేనని అన్నారు. 370వ అధికరణం రద్దును సవాల్ చేస్తూ దాఖలయిన పిటిషన్లను విచారించిన ధర్మాసనం పిటిషనర్ల వాదనను తోసిపుచ్చింది. జమ్ముకాశ్మీర్‌పై కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్‌చేయలేమని, భారత్‌లో విలీనం తర్వాత జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక సార్వభౌమాధికారం లేదని, అప్పట్లో యుద్ధపరిస్థితుల దృష్ట్యా 370వ అధికరణాన్ని ప్రవేశపెట్టారు. అది తాత్కాలిక ఏర్పాటుమాత్రమే కానీ శాశ్వతం కాదని దాన్ని రద్దుచేసే అధికారం రాష్ట్రపతికి ఉందని, హక్కుల విషయంలో జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేకత ఏమీ లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. మిగిలిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో కూడా ఆ రాష్ట్రం సమానమే, 370వ అధికరణంలోని ఒకటవ అంశం ప్రకారం జమ్ముకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమేనని ఛీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ తీర్పును వెలువరించారు. అంతేకాకుండా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో ≫2

## అది ప్రజల ఐక్యతను ప్రతిధ్వనించే తీర్పు
### - ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమేనంటూ సర్వోన్నత న్యాయస్థానం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై ప్రధాని నరేంద్రమోడీ ≫2



సోమవారం 'లా నేస్తం' నిధులను బటన్ నొక్కి విడుదల చేస్తున్న సిఎం జగన్

# లాయర్లకు సర్కార్ అండ
### 'లా'నేస్తం నిధులు విడుదల చేసిన సిఎం జగన్
### రాష్ట్ర వ్యాప్తంగా 2807 జూ. లాయర్లకు రూ. 7.99 కోట్లు విడుదల

**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్త ప్రతినిధి:** పేదలను సామాజికంగా, ఆర్థికంగా అణచివేయాలని ప్రయత్నిస్తున్న పెత్తందారులకు దుశ్చర్యలకు చట్టపరంగా, రాజ్యాంగపరంగా రక్షణ కల్పించేందుకు న్యాయవాదులు అండగా నిలవాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.."లా నేస్తం" కార్యక్రమం కింద ప్రభుత్వం న్యాయవాదులకు అండగా నిలబడుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా 2,677 మంది అర్హులైన జూనియర్ న్యాయవాదులకు లబ్ధిని కలిగించారు. వారి తన పాదయాత్ర సమయంలో వాగ్దానం చేసిన మేరకు జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.5000 చొప్పున ఉపకారవేతనంగా ఇస్తున్నారు. జూలై2023 నుంచి డిసెంబరు వరకు వారికి ఆరునెలలకు రూ.30వేలు చొప్పున ఆర్థిక సహాయం సోమవారం సిఎం జగన్ విడుదల చేసారు. తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయం నుంచి బటన్ నొక్కి ఇందుకు సంబంధించిన మొత్తాలను జూనియర్ న్యాయవాదుల ఖాతాలకు జమ చేసారు. మొత్తం రూ.7,98,95,000ల మొత్తాన్ని వర్చువల్‌గా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసారు. ఇందుకు సంబంధించిన నగదు మొత్తానికిగాను భారీ నకలు చెక్కును సిఎం జగన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ కొత్తగా న్యాయ శాస్త్రంలో పట్టభద్రులైన యువ న్యాయవాదులు వృత్తిలో మూడేళ్ల పాటు నిలదొక్కుకునే విధంగా 'లా నేస్తం"అమలు చేస్తున్నామన్నారు. వారికి నెలకు రూ.అయిదువేల చొప్పున ఏడాది రూ.60వేలు ఇస్తున్నామన్నారు. 2,807మంది అడ్వకేట్‌లకు రూ.7,98.95,000ల మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. న్యాయవాద విద్య కోర్సు పూర్తి చేసిన, మొదటి మూడు సంవత్సరాల్లో ప్రాక్టీసు పరంగా నిలదొక్కుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో వారి కాళ్ల మీద వాళ్లు నిలబడేందుకు, వారికి తోడుగా నిలుస్తూ ప్రతి నెలా రూ.5వేలు, ఏడాదిలో రూ.60వేలు ఇస్తున్నామన్నారు. మూడేళ్లలో ఇలా ఒక్కొక్కరికి రూ.1.8లక్షలు ఇస్తున్నామన్నారు. దీని వల్ల వృత్తిలో వాళ్లు నిలదొక్కుకుంటారన్నారు. జీవితంలో ముందుకు వెళ్తారన్న నమ్మకం తమదన్నారు. ఇప్పటి వరకు 6,069 మందికి మేలు చేసామన్నారు. తమ ప్రభుత్వపాలనలో గత నాలుగన్నరేళ్ల మొత్తంగా రూ.49.51 కోట్లు జూనియర్ లాయర్లకు ఇచ్చామన్నారు. ఇటువంటి పథకం, ఇలాంటి ఆలోచన దేశంలో ఏ రాష్ట్రంలో లేదన్నారు. కేవలం మనరాష్ట్రంలో మాత్రమే జరుగుతుందన్నారు.

అడ్వకేట్లకు మంచి జరగాలనే ఉద్దేశంతో రూ.100 కోట్లతో ఇప్పటికు న్యాయవాదుల సంక్షేమ ట్రస్టును పెట్టడం జరిగిందన్నారు, ఈ ఫండ్ నుంచి రూ.25 కోట్లు సాయం చేయడం జరిగిందని వివరించారు. న్యాయవాదులకు రాష్ట్ర ప్రభుత్వం తోడుగా నిలిచిందన్నారు, మెడిక్లెయిం కానీ, ఇతరత్రా అవసరాలకు రుణాలు కావొచ్చన్నారు. ఈ ఫండ్ నుంచి రూ.25కోట్ల సహాయం చేయడం జరిగిందన్నారు. న్యాయవాదులకు రాష్ట్ర ప్రభుత్వం తోడుగా నిలిచింది. ప్రభుత్వం తరపు నుంచి న్యాయవాదులను కోరేదొక్కటే, జూనియర్లుగా ఉన్న న్యాయవాదులకు దీని వల్ల మంచి జరిగితే, వీరు స్థిరపడ్డాక ఇదే మమకారం వీళ్లు పేదల పట్ల చూపిస్తారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసారన్నారు. ఒక ≫2



## మధ్యప్రదేశ్ సిఎంగా
# మోహన్ యాదవ్
### రెండు వారాల ఉత్కంఠకు తెర

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** మధ్యప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రిగా మోహన్‌యాదవ్‌ను బిజెపి కేంద్ర పరిశీలకుల సిఫారసుల మేరకు పార్టీ అధిష్ఠానం ఎంపిక చేసింది. ప్రత్యర్థి పార్టీ కాంగ్రెస్‌ను ఓడించి బిజెపి మళ్లీ అధికారాన్ని నిలుపుకుని రెండు వారాలకుపైగా అయింది. గత ప్రభుత్వ హయాంలో ఉన్నత విద్యాశాఖ మంత్రిగా ఉన్న మోహన్‌యాదవ్ ఉజ్జయిని దక్షిణ నియోజకవర్గం నుంచి గెలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను పార్టీలో ఓ సామాన్య కార్యకర్తనని, తనకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చినందుకు అధిష్టాన వర్గానికి కృతజ్ఞతలు తెయజేస్తున్నానని అన్నారు. అలాగే డిప్యూటీ సిఎంలుగా జగదీశ్ దియోర, రాజేశ్ శుక్లా పేర్లను బిజెపి పేర్కొన్నది. మల్హాగడ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జగదీశ్ డియోర 60వేల ఓట్ల మెజారిటీతో, రెవా ≫2

## విశాఖకు క్యాంప్ ఆఫీసులపై
# నేడు విచారణ

**విజయవాడ,డిసెంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖకు మజిలీ కార్యాలయాల ముసుగులో ప్రభుత్వ కార్యాలయాలను తరలించే అంశంపై హైకోర్టు అమరావతి ప్రాంతానికి చెందిన కొందరు రైతులు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది. ప్రభుత్వ మజిలీ కార్యాలయాల తరలింపుపై స్టే ఇవ్వాలని అమరావతి రైతుల తరపున న్యాయవాదులు హైకోర్టును కోరారు. ఈ పిటిషన్‌పై ప్రభుత్వం తరపున అడ్వోకేట్ జనరల్ రామ్ తీవ్రఅభ్యంతర చెప్పారు. పిటిషన్‌కు విచారణ అర్హత లేదన్నారు. రోస్టర్ ప్రకారం బెంచ్‌ముందుకు పిటిషన్ వచ్చిందని హైకోర్టు న్యాయమూర్తి తెలిపారు. విచారించిన తరువాతే ఆదేశాలు జారీచేసామని న్యాయమూర్తి తెలిపారు. దానిపై మధ్యంతర పిటిషన్ వేసుకోవచ్చునని చూసించారు. రాజధాని వ్యవహారాలను విచారించే త్రిసభ్య ధర్మాసనం, పాలనాపరంగా ఏంచేయాలనే అంశంపై ప్రభుత్వమే ఆలోచించుకోవా లన్నారు. ఒకవేళ ఇందుకు సంబంధించి ఎటువంటి ఆదేశాలు ఇవ్వకపోతే తానే విచారిస్తాని హైకోర్టు న్యాయమూర్తి సూచించారు. ప్రభుత్వం తరపు నుంచి రాజధానిని తరలించడం జరుగదని, కేవలం మజిలీ కార్యాలయాలు ఏర్పాటవుతాయన్నారు, ఒక వేళ రాజధానిని తరలించాలనుకుంటే ఆ దిశలో ప్రభుత్వం ఆదేశాల తీసుకోవాలని హైకోర్టు ప్రభుత్వం న్యామవాదికి ఆదేశించింది. దీంతో కేసు విచారణను హైకోర్టు 12కు వాయిదా వేసింది.



## 23నుంచి 8 రోజులు
# వైకుంఠద్వార దర్శనం
### ఎలాంటి సిఫార్సులు చెల్లవన్న టిటిడి

**తిరుమల, డిసెంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ ఏడాది కూడా పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు టిటిడి ఏర్పాట్లు చేస్తోంది. ధనుర్మాసంలో ఏకాదశి ఘడియలు వైకుంఠ ఏకాదశిగా వైష్ణవాలయాలలో అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఈఏడాది డిసెంబరు 23వతేదీ శనివారం వైకుంఠ ఏకాదశి, 24న ఆదివారం వైకుంఠద్వాదశి ఘడియలతో బాటు అదనంగా మరో ఎనిమిదిరోజులు పవిత్రమైన మోక్షమార్గం "వైకుంఠద్వారం"తెరచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. ఇందుకోసం 22వతేదీ శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత తిరుమలేశుని ఆలయంలో పవిత్రమైన వైకుంఠ ద్వారాలను ఆగమోక్తంగా ఆలయ అర్చకులు తెరిచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాజ్యాంగ పరిధిలోని ప్రముఖులను, విఐపిలను అనుమతినిస్తారు. ఉదయం 5గంటల నుండి సామాన్య భక్తులకు మోక్షమార్గంలో మూలవిరాట్టుతో బాటు వైకుంఠద్వారం దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ≫2

# మళ్లీ 'అన్న క్యాంటీన్లు'!



సోమవారం మూడువేల కి.మీ. మైలురాయి చేరుకున్న లోకేష్ వెంట బ్రాహ్మణి, దేవాన్ష్, మోక్షజ్ఞ

### అధికారంలోకి రాగానే ప్రారంభిస్తామన్న లోకేష్
### 'యువగళం' 3వేల కి.మీ పైలాన్ ప్రారంభం
### యువతకు స్థానికంగా ఉద్యోగాలిస్తామని హామీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబరు 11, ప్రభాతవార్త :** తుని నియోజకవర్గం తేటగుంట విడిది కేంద్రం నుండి 219వ రోజు యువగళం పాదయాత్రను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించారు. చారిత్రాత్మక మైలురాయి మూడు వేల కిలోమీటర్లు అధిగమించిన చారిత్రాత్మక ఘట్టానికి గుర్తుగా తుని యనమల గెస్ట్ హౌస్ వద్ద పైలాన్‌ను యువనేత లోకేష్, బ్రాహ్మణి, దేవాన్ష్, మోక్షజ్ఞ, భరత్, సీనియర్ టిడిపి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం లోకేష్‌తో కలిసి కుటుంబ సభ్యులు నారా బ్రాహ్మణి, దేవాన్ష్, మోక్షజ్ఞ, భరత్ యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు. దీంతో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉత్సాహంతో ముందుకు సాగారు. చారిత్రాత్మక మైలురాయి చేరుకున్న సందర్భంగా ఆనందంతో యువగళం బృందాలు కేరింతలు కొట్టారు. దీంతో జాతీయ రహదారిపై తునినియోజకవర్గం తేటగుంట వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

వైఎస్సార్సీ ప్రభుత్వం కల్పించిన అన్ని అడ్డంకులను అధిగమిస్తూ ప్రజలే సైన్యంగా యువగళం పాదయాత్ర 3వేలు కి.మీ మైలురాయికి చేరింది. తుని నియోజకవర్గం తేటగుంట పంచాయతీలో ఈ మజిలీకి గుర్తుగా వెఎస్సార్సీ సర్కారు మూసేసిన పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లు, మళ్లీ ప్రారంభిస్తామని హామీ ఇస్తూ శిలాఫలకం ఆవిష్కరించాను అని నారా లోకేష్ ప్రకటించారు. తేటగుంట పద్మనాభ పంక్షన్ హాలు వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక వైద్య సంఘాల సమాఖ్య ప్రతినిధులు (ఆర్‌ఎంపి డాక్టర్లు) యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆర్‌ఎంపి డాక్టర్లను కమ్యూనిటీ పారామెడిక్స్‌గా గుర్తిస్తూ 2017లో టిడిపి ప్రభుత్వం జీఓ నెంబర్ 465ను విడుదల చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ జీఓను అమలు చేయడం లేదని తెలిపారు. అధికారంలోకి వచ్చాక ఆర్‌ఎంపిలకు జీఓ 465ను అమలుచేయాలని కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్స్‌గా వైద్య, ఆరోగ్య శాఖలో ≫2

## క్రిమినల్ చట్టాల సవరణ బిల్లులకు
# కేంద్ర కేబినెట్ ఆమోదం
5లో

## 23 నుంచి గుంటూరులో
# నంది నాటకోత్సవాలు

### వైఎస్సార్ పురస్కారానికి రూ.5లక్షలు నగదు, ప్రతిమ
### ఎన్టీఆర్ రంగస్థల పురస్కారానికి రూ.1.50లక్షల నగదు బహుమతి
### దరఖాస్తుల గడువు ఈ నెల 20వరకు పొడిగింపు: ఛైర్మన్ పోసాని



**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** రంగస్థలానికి పూర్వ వైభవం తీసుకొచ్చేలా ఆంధ్రప్రదేశ్‌లో నంది నాటకోత్సవాలు గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞానమందిరం (బలిజేపల్లి లక్ష్మీకాంతం)లో డిసెంబర్23 నుంచి 29వరకు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర చలనచిత్ర టివి, నాటకరంగం అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పోసాని కృష్ణ మురళి తెలిపారు. సోమవారం విజయవాడ ఆర్టీసీ కాన్ఫరెన్స్ హాలులో నంది అవార్డుల తుది పోటీల న్యాయనిర్ణేతల సమక్షంలో 22వనంది నాటకోత్సవం-2022కు సంబంధించిన వివరాలను పోసానికృష్ణమురళి మీడియాకు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు నాటక రంగ విస్తరణకు ఎనలేని ప్రోత్సాహం అందించిందని తెలిపారు. నంది నాటకోత్సవాల్లో భాగంగా 115 ప్రదర్శనలకుగాను రాష్ట్రంనలుమూలల నుండి పద్య,.సాంఘిక నాటకాలు, నాటిలు, బాలల నాటిక, కళాశాల, విశ్వవిద్యాలయం నాటిక(ప్లేలెట్స్) అనే ఐదు విభాగాల్లో ఎంపిక చేసిన 38 నాటక సమాజాలు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయన్నారు. ఆయా విభాగాల్లో కలిపిమొత్తం 74 అవార్డులను ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. పూర్తి పార్శదర్శకంగా నంది అవార్డుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించినట్లు పోసాని కృష్ణమురళి స్పష్టం చేసారు. తెలుగు నాటక రంగం దేదీప్యమానం వెలగాలని, రంగస్థలానికి పూనర్వైభవం తీసుకునిరావాలన్న సత్సంకల్పంతో నంది నాటకోత్సవాలను ప్రతిష్టాత్మకంగా పారదర్శకంగా తీసుకురావాలన్న నిర్వహించేందుకు ప్రభుత్వం సంకల్పించిందని పోసాని తెలిపారు.

ఎంట్రీలు ప్రాథమిక ఎంపిక ఈ ఏడాది సెప్టెంబరు 6-18 మధ్య జరిగిందని, ఫలితాలను సంస్థ 19న వెల్లడించనుందని పేర్కొన్నారు. మూడు న్యాయనిర్ణేతలు బృందాల పోటీల్లో పాల్గొనడానికి ముందు వచ్చిన నాటక సమాజాల వద్దకు వెళ్లి వాళ్ల ప్రదర్శనలు తిలకించి ఎంపిక చేసాయన్నారు.

వీటిలో పద్యనాటకాల్లో 26కుగాను 10, సాంఘిక నాటకాల్లో 22కుగాను ఆరు, సాంఘిక నాటికల్లో 49కుగాను 12, కాలేజీ, విశ్వవిద్యాలయాల స్థాయిలో 9కుగాను 5, బాలల విభాగాల్లో 9కుగాను 5ఎంపిక చేయడం జరిగిందన్నారు. వారం రోజుల పోటీల్లో తుది ఎంపిక కోసం సంబంధిత సమాజాల సంస్థల ఛైర్మన్ సమక్షంలో జరిగిన 'లాటరీ'లో పాల్గొన్న అనంతరం ప్రదర్శనల షెడ్యూల్‌ను సంస్థ ఖరారు చేసిందన్నారు. ప్రతి రోజు ≫2

12-12Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:12 AM Page 1






సోమవారం లా నేస్తం నమూనా చెక్కును విడుదల చేస్తున్న సిఎం జగన్

# లాయర్లకు సర్కార్ అండ

అన్నారు. ఒక స్నేహితుడిగా వారి దగ్గరనుంచి ఆశిస్తున్నది ఇదేనన్నారు.దీన్ని ఎప్పుడు మరిచిపోవద్దని సిఎం జగన్మోహన్‌రెడ్డి కోరారు. వృత్తిలో అన్యాయానికి గురువుతున్న వారి పక్షాన నిలవాలన్నారు.పేదలకు అవసరమైన విద్య,వైద్యం,ఉపాధి,నివాసం మనం కల్పించాలన్నారు.ఈ లక్ష్యంతో చేసే పనిలో కొందరు ఇబ్బంది కలిగించాలని ప్రయత్నిస్తారు.వారు పెత్తందారులే బాగుపడాలనే ఆశతో ఉంటారన్నారు.ఈ క్రమంలో న్యాయవాదులు వారికి అండగా నిలవాలన్నారు.వృత్తిరంగాల్లో రాణించేందుకు ఆయా ప్రాధాన్యత రంగాల్లోని యువతకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.విద్యను పూర్తి చేసిన వెంటనే ఉపాధి కల్పించే విధంగా ఇతర విద్యార్థుల్లో వారికి అందించేందుకు అనేక చర్యలు చేపట్టిందన్నారు.ఉపాధి,ఉద్యోగ రంగాల్లో అనేక అవకాశాలను తాము అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.నైపుణ్యాభివృద్ధిరంగంలో అందరికీ తాము శిక్షణ అందిస్తున్నామన్నారు.ప్రతి యువకుడు తమ సృజనాత్మక శక్తి, స్వయం ప్రతిభతో రాణించాలని ప్రభుత్వ కృషి చేస్తుందన్నారు.ప్రపంచస్థాయి విద్యను పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. న్యాయవాదులకు ప్రాక్టీస్‌లో రాణింపుకు అధ్యయనం, అవగాహన అవసరమన్నారు. ఇందుకు వీలుగా వారు నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం సహాయకారిగా నిలుస్తుందన్నారు. న్యాయవాదులు సామాజికంగా అణగారిన వర్గాలకు అండగా నిలవాలని సిఎం జగన్ పలు పర్యాయాలు విజ్ఞప్తి చేసారు.వైఎస్సార్ లా నేస్తం పథకానికి సంబంధించి ఏటువంటి ఇబ్బందులున్నా టోల్‌ఫ్రీ నెంబరు 1902కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చునన్నారు.మరింత సమర్థవంతంగా ఈ పథకాన్ని పర్యవేక్షించే విధంగా ఏకకాలంలో యువ న్యాయవాదులు పెద్ద మొత్తం సొమ్మును అందుకుని వారి అవసరాల తీర్చిదిద్దేందుకు మరింత ఉపయోగపడే విధంగా రూపొందించామన్నారు.ప్రతి ఆరు నెలలకు ఒక సారి మీ జగనన్న ప్రభుత్వం బటన్ నొక్కి లబ్ధిని అందిస్తున్నందన అంశాన్ని గుర్తుంచుకోవాలనా న్నరు.ఈ పథకానికిఇ దరఖాస్తు చేసుకునే యువన్యాయవాదులు సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు.అందులోనే బ్యాంకు ఖతా, ఆధార్ నెంబర్లును ఇస్తూ, విద్యార్హత ధృవీకరణ పత్రాలను జతపర్చాలన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,న్యాయశాఖ కార్యదర్శి జి.సత్యప్రభాకరరావు తదితరలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గుంటూరులో నంది నాటకోత్సవాలు

ఉదయం 9.30గంటల నుంచి రాత్రి 10గంటల వరకు నాటక ప్రదర్శనలు జరుగుతాయని తెలిపారు.5 విభాగాలల్లో స్వర్ణ,రజత,కాంస్య నంది బహుతుల కోసం జరిగే పోటీల్లో ఒక్కోదానిలో ముగ్గురు చొప్పున మొత్తం 15 మంది న్యాయనిర్ణేతలు ఈ తుది ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేస్తారని పోసాని తెలిపారు. ఎన్టీఆర్ రంగస్థల, డాక్టర్ వైఎస్సార్ రంగస్థల పురస్కారాలకు దరఖాస్తుల గడువును ఈ నెల 20వరకు పొడిగించినట్లు సమాచార,పౌరసంబంధాల శాఖ కమీషనర్, చలనచిత్ర, టీవీ,నాటకరంగ అభివృద్ధి సంస్థ ఎక్స్ అఫీషియో కార్యదర్శి,ఎండీ తుమ్మా విజయకుమార్‌రెడ్డి తెలిపారు.ఎన్టీఆర్ రంగస్థల పురస్కారం పేరిట రూ.1,50,00నగదు అవార్డును వ్యక్తిగత స్థాయిలో విశేష కృషిచేసిన నటులు,కళాకారులకు అందజేస్తామన్నారు. కళారంగంలో సమిష్టి కృషి(టీమ్) చేసిన సమాజాలు,పరిషత్తులకు రూ.5లక్షల నగదు, వైఎస్సార్ ప్రతిమ మెమోంటో అందిస్తామన్నారు.

# రద్దు సరైనదే

తాము జోక్యంచేసుకోలేమని స్పష్టంచేసింది. ధర్మాసనంలోని ఐదుగురు న్యాయమూర్తులుమూడు విభిన్న తీర్పులు వెలువరించారు. దీనితో రాజ్యాంగ ధర్మాసనంలోనే విభిన్న తీర్పులు వెల్లడి అయినట్లయింది. 370వ అధికరణ ఉపసంహరణపై కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ భారత్‌లో అంతర్భాగం అయినప్పుడు ప్రత్యేక హక్కులు ఉండవని స్పష్టంచేసింది. ఆరోజు ఉన్న ప్రత్యేకపరిస్థితులు, యుద్ధం కారణంగా 370వ అధికరణాన్ని తీసుకురావాల్సి వచ్చిందని పేర్కొంది. తాత్కాలిక అవసరాలకోసమే 370వ అధికరణాన్ని ప్రవేశపెట్టారని ఈసందర్భంగా సుప్రీంకోర్టు వెల్లడించింది. కేంద్రం తీసుకునే ప్రతిచర్యను సవాల్‌చేయకూడదని 370వ అధికరణం రద్దును వ్యతిరేకించే పక్షాలకు హితవు పలికింది. ఈసందర్భంగా 370వ అధికరణం రద్దుచేసేకేంద్రనిర్ణయం సరైనదేనని వెల్లడించింది. బెంచ్‌పై చంద్రచూడ్‌తోపాటు జస్టిస్ సంజయ్ కిషన్‌కౌల్, జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ సూర్యకాంత్‌లు ఉన్నారు. 16 రోజులపాటు సుదీర్ఘ విచారణచేసిన తర్వాత సుప్రీం కోర్టు తన తీర్పును గత సెప్టెంబరు ఐదో తేదీ రిజర్వులో ఉంచింది. పిటిషనర్లు 370వ అధికరణం ఏకపక్షంగా రద్దుచేయడానికి వీలులేదని, ఎన్నికైన అసెంబ్లీకిఅధికారాలుంటాయని, 1957లో జమ్ముకాశ్మీర్ శాసన వ్యవస్థను రద్దుచేసారని వాదించారు గడచిన నాలుగేళ్లుగా రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి కొనసాగుతోందని ప్రభుత్వం వాదించింది. ఉగ్రమూలాలను ఏరివేయడంతోపాటు అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలతో సమాన అభివృద్ధిని కాంక్షించడం కోసమే అధికరణం రద్దు జరిగిందని కేంద్రం వాదించింది.

**సెప్టెంబరులోపు ఎన్నికలు**

ఐదురు సభ్యుల ధర్మాసనం జమ్ముకాశ్మీర్‌కు వచ్చే ఏడాది సెప్టెంబరు 30వ తేదీలోపు ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. 2019 ఆగస్టులోనే అధికరణం రద్దయి, రెండు కేంద్రపాలితప్రాంతాలుగా ఆవిర్భవించాయని, పరిస్థితులు చక్కబడుతున్నక్రమంలో అక్కడ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని సుప్రీం ఆదేశించింది. ఐదుగురుసభ్యుల ధర్మాసనం ఎదుట కేంద్రం తన వాదనలు వినిపించింది. న్యాయపరమైన వ్యవస్థపరిధిలోనే నిర్ణయాలు తీసుకున్నామని, జమ్ముకాశ్మీర్‌ఐనజీవన స్రవంతిలో కలవాలని, ఉగ్రవాదం నిర్మూలనద్వారా శాంతి వాతావరణం కల్పించేందుకే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 2019లో పిడిపి బిజెపి కూటమి సంకీర్ణ ప్రభుత్వం రద్దయిన తర్వాతనే జమ్ముకాశ్మీర్‌కు నిర్దేశించిన 370వ అధికరణాన్ని కేంద్రం రద్దుచేసింది.

**హక్కుల ఉల్లంఘనపైనా దర్యాప్తు జరగాలి**

370వ అధికరణం రద్దు అంశంపై రాజ్యాంగ ధర్మాసనం మొత్తంమూడు తీర్పులు వెలువరించింది. చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ గవాయి, జస్టిస్‌సూర్యకాంత్‌లు కలిసి ఒక తీర్పు వెలువరించగా, జస్టిస్ సంజయ్‌కిషన్‌కౌల్,జస్టిస్ సంజీవ్ ఖన్నా మరో రెండుతీర్పులు వెలువరించారు. జస్టిస్ కౌల్ తన తీర్పును వెలువరిస్తూ జమ్ముకాశ్మీర్‌లో చోటుచేసుకున్న మానవ హక్కుల ఉల్లంఘనలపై దర్యాప్తు జరగాలన్నారు. ఇందుకోసం ఒక కమిటీని ఏర్పాటుచేయాలని 1980 నుంచి జమ్ముకశ్మీర్‌లో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలు, హింసాత్మక ఘటనలపై ఈ కమిషన్ దర్యాప్తు చేయాలని ఆదేశించారు.

కాగా ఆగస్టు ఐదు 2019న జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే 370వ అధికరణం కేంద్రం రద్దుచేసింది. రెండు కేంద్రపాలితప్రాంతాలుగా విభజించింది. అసెంబ్లీతోకూడిన జమ్ముకాశ్మీర్ కేంద్రపాలితప్రాంతం, అసెంబ్లీ లేని కేంద్ర పాలితప్రాంతంగా లడక్‌ను ఏర్పాటుచేసింది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆరాష్ట్రానికి చెందిన పలు పార్టీలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలుచేసాయి. వాటిపై సుప్రీం చీఫ్‌జస్టిస్ చంద్రచూడ నేతృత్వంలోని ఐదుగురుసభ్యుల ధర్మాసనం ఈ ఏడాది ఆగస్టునుంచి సుదీర్ఘ విచారణచేసింది. సెప్టెంబరు ఐదున తీర్పు రిజర్వులో ఉంచి తాజాగా సోమవారం తన తీర్పును వెలువరించింది.

# మోహన్ యాదవ్

స్థానం నుంచి శుక్లా దాదాపు 21 వేల మెజారిటీతో తమ ప్రత్యర్థులపై విజయం సాధించారు. వచ్చే యేడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ అధిష్ఠానం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఈ నెల 3న వెలువడిన ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాలను గెలుచుకున్న బిజెపికి ముగ్గురు సిఎంల ఎంపికలో ఇద్దరిని ఎంపిక చేసి నియమించడంతో ఉత్కంఠకు తెరపడినట్టయింది. కాగా, ఆదివారమే విష్ణుదియో సాయిను చత్తీస్‌గఢ్‌కు ముఖ్యమంత్రిగా పార్టీ అధిష్ఠానం ప్రకటించిన విషయం విదితమే. గత నెలలో అయిదు రాష్ట్రాల అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో ప్రస్తుతం రాజస్థాన్‌కు మాత్రమే ఇంకా సిఎం ఎంపిక జరగలేదు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గెలిచి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డిని ఎంపిక చేయగా, మిజోరంలో జోరం పీపుల్స్ మూవ్‌మెంట్ (జడ్‌పిఎం)కు చెందిన లాల్దుహోమా అఖండ మెజారిటీతో గెలిచి ముఖ్యమంత్రి అయ్యారు. కాగా, మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని జిల్లా నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగాగెలిచిన మోహన్‌యాదవ్ (58)ను శివరాజ్‌సింగ్ చౌహాన్‌వారసుడిగా నియ మించారు. శివరాజ్‌సింగ్‌చౌహాన్ విస్తృతమైన రాజకీయ మార్గాన్ని దాటుకుని మోహన్‌యాదవ్ సిఎంగా నియమితులయ్యారు. ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయబోతున్న యాదవ్ రాజకీయ ప్రస్థానం 2013లో ఎన్నికలో ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో మొదలైంది. అలాగే 2018లో జరిగిన ఎన్నికల్లోనూ మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచారు. ఇటీవల మధ్యప్రదేశ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి గెలిచారు. ఈసారి ఉజ్జయిని దక్షిణ నియోజకర్గంలో తన సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతన్‌ప్రేమ్‌నారాయణ్‌యాదవ్‌పై 12,941 ఓట్ల మెజార్టీతో గెలిచారు.



మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ఆర్కే రాజీనామా

మనస్తాపానికి గురై ఆర్కే రాజీనామా చేసినట్లు సమాచారం. అయితే రాజీనామా అనంతరం ఆర్కే మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే పదవికి, వైకాంగ్రెస్ పార్టీకి తాను రాజీనామా చేసానన్నారు. స్పీకరు కార్యాలయంలో ఆ లేఖను అందజేసానని తెలిపారు.దీన్ని ఆమోదించాలని స్పీకర్‌కు కోరినట్లు తెలిపారు. త్వరలోనే తన రాజీనామాకు గల కారణాలను తెలియజేస్తానన్నారు. 1995 నుంచి రాజకీయాల్లో ఉన్నానన్నారు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్ కోసం పనిచేసానన్నారు. 2004లో కాంగ్రెస్ నుంచి సత్తుపల్లి సీటు ఆశించానన్నారు,కాంగ్రెస్ అధిష్టానం ఇవ్వలేదన్నారు.2009లో పెదకూరపాడు సీటు ఆశించాను.అది దక్కలేదన్నారు.రెండుసార్లు సీటు రాకపోయినా కాంగ్రెస్ కోసం పనిచేసానన్నారు. ఇప్పటి వరకు ఇసిఎం జగన్, వైకాంగ్రెస్ కోసం పనిచేసానన్నారు.కేవలం వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసినట్లు ఆర్కే వెల్లడించారు

**ఆర్కే రాజీనామా లేఖను ఇంకా చూడలేదు: స్పీకరు తమ్మినేని**

ఆళ్ళ రామకృష్ణారెడ్డి శాసనసభ్యత్వానికి చేసిన రాజీనామా తమ కార్యాలయానికి చేరిందని శాసన సభా స్పీకరు తమ్మినేని సీతారామ్ తెలిపారు. ఆయన అంశాన్ని పరిశీలించాల్సి ఉందన్నారు. ఆయనతో వ్యక్తిగతంగాను మాట్లాడాల్సి ఉందన్నారు. ఆపై రాజీనామా లేఖ సరైన ఫార్మట్‌ల ఉందా?లేదా! అన్నది పరిశీలించాలన్నారు.ఆ తరువాతనే నిర్ణయం తీసుకుంటామని స్పీకరు తెలిపారు.అసంతృప్తితో ఆర్కే రాజీనామా చేసారన్న విషయాన్ని ఆయన ఖండించారు.ఆయన అసంతృప్తితో ఉంటే ఎందుకు సిఎం జగన్‌తో సన్నిహితంగా ఉంటారన్నారు.

# ప్రతిధ్వనించే తీర్పు

హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రజల ఐక్యత, ఆశలు, పురోగతిని ప్రతిధ్వనించే చారిత్రక తీర్పు అని కొనియాడారు. ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టు నేడు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం. 2019 ఆగస్టు 5న భారత పార్లమెంట్ తీసుకున్న నిర్ణయాన్ని కోర్టు రాజ్యాంగబద్ధంగా సమర్థించింది. జమ్మూకశ్మీర్, లద్ధాఖ్ సోదర సోదరీమణుల ఆశలు, ఐక్యత, పురోగతిని ప్రతిధ్వనించే ప్రకటన ఇది. భారతీయులుగా మనమెంతో గర్వపడే ఐక్యతను కోర్టు మరోసారి బలపరిచింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ ప్రజల కలలను నెరవేర్చేందుకు మేం నిబద్ధతతో ఉన్నాం. ఆర్టికల్ 370తో నష్టపోయిన వారందరికీ అభివృద్ధి ఫలాలను అందిస్తాం. ఈ రోజు తీర్పు కేవలం చట్టపరమైనది మాత్రమే కాదు. రానున్న తరాలకు ఇదో ఆశాకిరణం. ఉజ్వల భవిష్యత్తుకు వాగ్దానం. బలమైన ఐక్యభారతాన్ని నిర్మించాలనే మన సంకల్పానికి నిదర్శనం అని మోడీ ఆనందం వ్యక్తం చేశారు.

ఆర్టికల్ 370 రద్దు పూర్తిగా రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు తీర్పు స్పష్టం చేసింది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత పేదలు, అణగారిన వర్గాల హక్కులను పునరుద్ధరించగలిగాం. వేర్పాటువాదం, రాళ్లు రువ్వే ఘటనలు ఇక గతమే.దేశ ఐక్యత, సమగ్రత నేడు మరింత బలపడిందని కేంద్ర హోంమంత్రి మిత్‌షా అన్నారు.

# దేవన్‌రెడ్డి కూడా రాజీనామా

నేత, సినీహీరో పవన్ కల్యాణ్‌ను భారీ మెజార్టీతో ఓడించి రాష్ట్ర రాజకీయాలనే తిరగరాసిన నేతగా ఎమ్మెల్యే నాగిరెడ్డి గుర్తింపు పొందారు. వాస్తవానికి నాగిరెడ్డికి మంత్రి పదవి కూడా ఇస్తారని అప్పట్లో పెద్ద టాక్. మంత్రిపదవి ఇవ్వకపోయినా పార్టీకి విధేయులుగా తిప్పల కుటుంబం ప్రస్థానం నడుస్తుంది.అటువంటి చరిత్ర, రాజకీయ అనుభవం గల్గిన ఎమ్మెల్యే తనయుడు రానున్న ఎన్నికలలో గెలుపు గుర్రం అయిన తిప్పల దేవన్‌రెడ్డిని చేజార్చుకోవడంతో పార్టీకి పెద్ద షాక్ తగిలినట్లయింది.

| SINGAM KUIL YELLOW MONDAY DrawDate on:11/12/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:217 | DAY - KUIL SERIES Dr No:217 |
| 1st Prize Rs.100000/- 561800 | 1st Prize Rs.100000/- 943799 |
| 2nd Prize Rs.7000/- 39295 | 2nd Prize Rs.7000/- 21165 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14388 23559 35655 53416 56654 | 00735 21206 44436 47917 53851 |
| 67528 80414 87420 97831 97849 | 58918 59020 78410 93231 97703 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0829 2899 4276 7004 7022 8575 8691 | 4706 4850 5055 5212 6908 7433 7874 |
| 8716 9503 9534 | 8359 8613 9313 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1128 1925 2382 3616 4327 4462 4852 | 0457 1810 4375 5174 6683 7477 7717 |
| 7453 8417 9180 | 7760 9664 9920 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0095 1648 3529 5266 6244 7396 9099 | 0040 0863 2373 3694 5523 6943 8049 |
| 0127 1727 3553 5316 6261 7438 9338 | 0130 1286 2444 3737 5533 6982 8053 |
| 0280 1768 3626 5327 6404 7498 9476 | 0148 1389 2523 3781 5623 7070 8185 |
| 0635 1794 3679 5398 6486 7702 9521 | 0278 1554 2614 3802 5657 7098 8532 |
| 0841 1862 3935 5402 6490 7789 9524 | 0304 1738 2628 4103 5713 7125 8568 |
| 0865 1943 4217 5522 6521 7852 9561 | 0396 1768 2736 4474 5957 7173 8871 |
| 0866 2204 4228 5577 6533 8050 9638 | 0421 1993 2777 4481 5970 7403 8894 |
| 1083 2299 4238 5632 6598 8080 9690 | 0430 2025 3016 4484 6073 7617 9010 |
| 1155 2543 4247 5684 6656 8083 9721 | 0592 2076 3156 4490 6129 7626 9622 |
| 1188 2676 4358 5693 6726 8105 9891 | 0605 2134 3170 4491 6417 7627 9864 |
| 1220 2750 4385 5725 6789 8511 | 0640 2189 3185 4772 6611 7684 |
| 1319 2885 4408 6009 6931 8512 | 0690 2195 3379 4778 6744 7766 |
| 1422 3064 4444 6130 7007 8771 | 0710 2266 3413 5124 6758 7773 |
| 1432 3171 4729 6139 7080 8857 | 0744 2319 3510 5371 6863 7776 |
| 1492 3366 5120 6194 7349 8981 | 0837 2350 3691 5426 6885 7938 |

| ROSA DEAR ROYAL MONDAY DrawDate on:11/12/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:217 | DAY - DEAR SERIES Dr No:217 |
| 1st Prize Rs.100000/- 441228 | 1st Prize Rs.100000/- 255671 |
| 2nd Prize Rs.7000/- 48575 | 2nd Prize Rs.7000/- 32335 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14712 16948 25571 27435 28139 | 32068 33860 39152 40831 41723 |
| 28530 56658 71255 86834 99348 | 44458 52753 82917 85336 93098 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1496 2631 3539 5296 5536 8549 8630 | 2018 2023 4051 4375 6221 6679 8824 |
| 9421 9474 9611 | 9087 9449 9545 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0301 1928 3937 4074 5859 6613 7255 | 3408 3597 4068 4410 5137 5432 7091 |
| 8645 9678 9859 | 8826 9112 9366 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0075 1707 3444 4427 6056 7668 9417 | 0077 1800 3428 5435 6930 8184 9292 |
| 0202 1773 3446 4569 6116 7887 9418 | 0371 1838 3468 5483 7129 8288 9298 |
| 0303 2102 3554 4596 6187 8374 9669 | 0377 2059 3534 5589 7317 8299 9299 |
| 0383 2124 3570 4822 6390 8499 9693 | 0388 2109 3579 5610 7386 8311 9495 |
| 0482 2313 3626 4951 6519 8611 9708 | 0514 2200 3823 5995 7441 8397 9566 |
| 0652 2358 3628 4975 6675 8680 9738 | 0646 2459 3963 6026 7490 8496 9604 |
| 0788 2426 3858 5079 6781 8763 9770 | 0709 2647 3965 6076 7525 8502 9756 |
| 0925 2577 3869 5130 6830 8799 9801 | 0983 2659 4214 6161 7614 8530 9809 |
| 1040 2784 3893 5260 6930 8894 9943 | 1027 2873 4220 6217 7652 8713 9926 |
| 1120 2897 4078 5496 6936 8960 9950 | 1222 2914 4259 6256 7662 8831 9984 |
| 1220 2951 4100 5585 6945 9073 | 1286 2939 4266 6315 7960 8895 |
| 1241 3028 4148 5615 7060 9117 | 1352 3016 4367 6670 8094 8998 |
| 1261 3164 4157 5645 7192 9244 | 1561 3039 4578 6797 8095 9128 |
| 1539 3171 4183 5948 7217 9295 | 1696 3299 4582 6817 8114 9141 |
| 1657 3413 4326 6021 7388 9364 | 1700 3409 4708 6876 8126 9248 |

| THANGAM VAIRAM LUCK MONDAY DrawDate on:11/12/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:217 | DAY - VAIRAM SERIES Dr No:76 |
| 1st Prize Rs.100000/- 368242 | 1st Prize Rs.50000/- 126575 |
| 2nd Prize Rs.7000/- 42262 | 2nd Prize Rs.7000/- 50403 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14167 32716 43189 54971 64123 | 04613 07293 10641 19235 33884 |
| 64401 72011 92059 93577 98964 | 36789 61796 67719 85991 94497 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1196 2741 6374 7283 8048 8165 8507 | 0432 0787 2875 3042 3230 4038 4536 |
| 8739 9069 9816 | 7098 8703 9577 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2381 3651 3659 4009 4447 4670 6661 | 0874 1371 1919 2305 2544 3974 6945 |
| 7372 7933 8412 | 7287 9178 9909 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0055 1743 3064 4548 5406 7065 8887 | 0209 2080 3424 4931 6306 7916 8875 |
| 0082 1774 3093 4599 5474 7142 8985 | 0239 2104 3425 5019 6332 7921 9002 |
| 0286 1935 3163 4605 5524 7380 9077 | 0309 2134 3451 5031 6460 8002 9183 |
| 0365 1967 3172 4623 5607 7404 9195 | 0371 2180 3572 5255 6523 8010 9231 |
| 0426 1999 3440 4625 5687 7825 9257 | 0453 2252 3751 5310 6677 8075 9246 |
| 0893 2007 3551 4626 5688 8083 9352 | 0631 2396 3806 5420 6679 8116 9520 |
| 0917 2024 3585 4804 5852 8116 9464 | 1079 2549 3875 5422 6741 8172 9567 |
| 0954 2075 3618 5020 6236 8192 9524 | 1106 2607 4083 5482 7073 8177 9568 |
| 0995 2142 3846 5056 6394 8429 9823 | 1177 2749 4120 5774 7281 8214 9625 |
| 1201 2326 3902 5061 6481 8501 9939 | 1366 2973 4208 5823 7368 8237 9814 |
| 1499 2358 3905 5083 6651 8606 | 1514 3006 4223 5894 7377 8460 |
| 1574 2401 4150 5290 6660 8730 | 1588 3015 4280 5953 7409 8604 |
| 1617 2416 4255 5317 6725 8767 | 1885 3098 4299 6038 7600 8776 |
| 1643 2502 4375 5319 6733 8768 | 1992 3122 4670 6120 7730 8807 |
| 1682 2933 4446 5385 7053 8875 | 2006 3397 4914 6209 7776 8840 |

| NALLANERAM MANI LUCK MONDAY DrawDate on:11/12/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:217 | DAY - MANI SERIES Dr No:76 |
| 1st Prize Rs.50000/- 217334 | 1st Prize Rs.50000/- 672710 |
| 2nd Prize Rs.7000/- 65472 | 2nd Prize Rs.7000/- 82899 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05142 12693 39528 43815 66049 | 07977 08026 20095 20432 43403 |
| 66314 72382 82419 85750 97550 | 64865 83434 94952 96042 98487 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0028 3034 5158 5989 6361 6961 7219 | 1634 2278 2452 3691 4003 5615 6757 |
| 7645 8514 9578 | 7415 8813 9216 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0150 0477 1078 1429 1785 2400 3502 | 0639 1034 1633 2173 3252 6205 6464 |
| 5744 5954 9285 | 7390 7954 9732 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0238 1775 3225 4793 6053 7667 8760 | 0090 1364 3441 4863 6738 7914 9089 |
| 0278 1897 3341 4817 6404 7738 8765 | 0145 1461 3548 4918 6796 8028 9190 |
| 0344 2278 3365 4823 6485 7766 8893 | 0329 1543 3561 5071 6804 8068 9287 |
| 0422 2314 3473 5025 6564 7809 9063 | 0486 1960 3590 5166 6872 8267 9480 |
| 0562 2337 3680 5053 6565 7850 9453 | 0561 2268 3822 5225 6957 8315 9595 |
| 0595 2363 3809 5114 6793 7861 9523 | 0600 2282 3855 5247 7020 8545 9597 |
| 0745 2387 4057 5151 6905 7885 9555 | 0820 2345 3915 5375 7033 8604 9687 |
| 0932 2738 4075 5292 7034 7991 9624 | 0896 2559 3947 5577 7084 8680 9769 |
| 0969 2742 4136 5526 7231 8101 9657 | 0921 2662 4062 5589 7187 8795 9883 |
| 1042 2793 4195 5602 7234 8343 9943 | 0934 2766 4177 5744 7205 8898 9973 |
| 1146 2824 4493 5704 7436 8420 | 0982 3084 4530 5951 7379 8901 |
| 1323 2867 4543 5782 7443 8454 | 1086 3098 4555 6003 7618 8955 |
| 1358 2889 4568 5936 7460 8559 | 1090 3273 4712 6199 7673 8997 |
| 1570 2951 4618 6009 7503 8593 | 1197 3308 4809 6291 7875 9029 |
| 1612 3058 4672 6045 7520 8629 | 1273 3309 4826 6690 7881 9041 |

| KUMARAN VISHNU SUN MONDAY DrawDate on:11/12/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:217 | DAY - VISHNU SERIES Dr No:217 |
| 1st Prize Rs.50000/- 867142 | 1st Prize Rs.50000/- 743249 |
| 2nd Prize Rs.7000/- 85907 | 2nd Prize Rs.7000/- 37711 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 25097 27836 46094 46427 48245 | 08458 17613 18423 69062 71051 |
| 54926 65409 76495 87004 87799 | 79611 81202 84919 90258 96204 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0211 0513 1875 3379 3422 4150 4216 | 0042 2462 2998 3628 5964 6076 6982 |
| 6007 7154 7471 | 7324 8899 9304 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0408 0844 1411 2299 5032 5070 5414 | 0146 2200 3091 4330 6126 6724 6999 |
| 6838 9340 9691 | 7636 8456 8642 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0190 1772 3468 5330 6364 7806 9254 | 0068 1383 2218 3848 4974 6902 8649 |
| 0290 1810 3472 5332 6383 7857 9332 | 0129 1387 2322 3974 5054 6941 8803 |
| 0482 1835 3535 5359 6392 7866 9362 | 0136 1617 2391 3991 5349 7220 8833 |
| 0622 2019 3651 5444 6606 7913 9473 | 0175 1691 2453 4021 5396 7448 9013 |
| 0758 2302 3929 5544 6640 8093 9503 | 0250 1807 2670 4102 5437 7536 9115 |
| 0859 2470 3978 5751 6961 8286 9586 | 0432 1861 2783 4114 5610 7655 9215 |
| 0959 2539 3999 5808 7059 8312 9634 | 0488 1882 2850 4341 5691 7748 9337 |
| 1132 2542 4012 5895 7082 8361 9642 | 0534 1917 2912 4356 5785 7755 9638 |
| 1138 2688 4178 6000 7120 8647 9668 | 0558 1972 2934 4376 6050 7884 9642 |
| 1195 2830 4276 6044 7167 8753 9919 | 0670 1988 3012 4542 6329 8089 9871 |
| 1247 3002 4468 6066 7361 8870 | 0671 2045 3496 4680 6351 8199 |
| 1338 3123 4789 6068 7392 9016 | 0708 2047 3506 4781 6361 8286 |
| 1363 3129 4977 6097 7595 9110 | 1000 2130 3638 4782 6428 8321 |
| 1645 3305 5139 6165 7640 9132 | 1043 2131 3643 4815 6565 8619 |
| 1653 3355 5241 6325 7708 9215 | 1309 2201 3717 4838 6574 8623 |

| SWARNALAXMI LION PEARL MONDAY DrawDate on:11/12/23 | |
|---|---|
| DAY - SWARNALAXMI SERIES Dr No:217 | DAY - LION SERIES Dr No:76 |
| 1st Prize Rs.50000/- 351105 | 1st Prize Rs.50000/- 761169 |
| 2nd Prize Rs.7000/- 73892 | 2nd Prize Rs.7000/- 61640 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16375 16890 27487 27768 49589 | 15861 26725 37411 48504 59106 |
| 51975 62632 73246 84559 95733 | 61458 72341 83405 83964 94922 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0551 2075 2148 4057 4444 6583 7001 | 1447 1719 2009 2822 4079 4511 6085 |
| 7093 7358 9425 | 7729 7950 9891 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2685 3210 3411 4079 4614 5927 6124 | 0021 2799 6499 6840 6919 7022 8016 |
| 6243 7483 9535 | 8850 9349 9735 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0140 2333 3140 4441 5734 7361 8899 | 0175 2409 3846 5252 6603 8138 9009 |
| 0209 2364 3207 4551 5784 7380 8952 | 0260 2694 3860 5341 6696 8139 9125 |
| 0390 2417 3236 4599 6035 7494 9230 | 0422 2797 3922 5655 6809 8190 9147 |
| 0823 2429 3471 4604 6172 7520 9273 | 0529 2967 3984 5663 6848 8372 9248 |
| 0998 2430 3491 4801 6313 7702 9314 | 0681 2995 4098 5711 6950 8411 9328 |
| 1022 2558 3722 4919 6742 7885 9389 | 0686 3052 4313 5776 7027 8461 9384 |
| 1132 2572 3729 5048 6780 7931 9473 | 0714 3136 4400 5806 7166 8531 9621 |
| 1698 2604 3746 5068 6803 7967 9654 | 0836 3269 4708 5919 7218 8653 9690 |
| 1821 2683 3752 5176 6852 8101 9700 | 0892 3459 4811 5969 7269 8674 9769 |
| 1833 2699 3775 5190 6914 8108 9713 | 1012 3518 4815 6018 7319 8718 9857 |
| 1931 2762 3871 5220 6935 8217 | 1668 3767 4840 6400 7799 8721 |
| 1962 2763 3899 5278 7043 8291 | 1767 3777 4955 6417 7894 8784 |
| 2021 3032 3973 5369 7208 8355 | 2017 3812 4966 6446 7973 8839 |
| 2131 3035 4023 5544 7281 8511 | 2049 3823 5053 6478 8109 8898 |
| 2133 3096 4064 5672 7305 8713 | 2085 3837 5135 6555 8110 9002 |

# వైకుంఠద్వార దర్శనం

టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయడిప్యూటీ ఇఒ లోకనాధం కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే తిరుమల ఆలయం పరిసరాల్లో శుభ్రంచేసి గేట్లను ముస్తాబు చేస్తు న్నారు. వైకుంఠద్వార దర్శనాలను ఈ ఏడాది కూడా ప్రముఖులకు హారతి లేని లఘు దర్శనం అమలుచేసి తదనంతరం భక్తులకు మహాలఘు దర్శనం చేయించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో సామాన్యభక్తులకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం 2.25లక్షలు టిక్కెట్లు, శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలను రోజుకు 2వేల టిక్కెట్లు పదిరోజులకు 20వేల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. భక్తులు శ్రీవాణి ట్రస్ట్‌కు 10వేల రూపాయలువిరాళమిచ్చినా 300 రూపాయలు దర్శన టిక్కెట్లు కొనుగోలుచేయాల్సి ఉంటుంది.

**23న స్వర్ణరథం, 24న చక్రస్నానం:**

పవిత్రమైన దనుర్మాసంలో వైకుంత ఏకాదశి పర్వదినాన తిరుమలలో ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం ఊరేగుతుంది. శ్రీదేవిభూదేవి సమేతంగా మలయప్పస్వామివారు విశేష అలంకరణలో స్వర్ణరధాన్ని అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో ఊరేగనున్నారు. కాగా 24వతేదీ ద్వాదశిరోజు పవిత్ర పుష్కరిణిలో స్వామివారి చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం జరిపిస్తారు.

**22నుండి ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ టోకెన్లు:**

డిసెంబర్ 23వ తేదీ నుండి 2024 జనవరి 1వతేదీ వరకు వైకుంఠద్వారదర్శనం కల్పించేందుకు సామాన్యభక్తులకు వీలుగా తిరుపతి,తిరుమలలో 9కేంద్రాలలో 94 కౌంటర్లలో డిసెంబర్ 22వతేదీ నుండి 10రోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు రోజుకు 50వేల లెక్కన 4.25లక్షలు విడుదల చేస్తారు.తిరుపతి,తిరుమల పరిసరాల భక్తులతో బాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు ఆధార్‌కార్డుతో క్యూలైన్లలో నిలబడితే టోకెన్లు తీసుకునేలా ఏర్పాట్లు చేశారు.

**ఆ పదిరోజులు సిఫార్సులకు చెక్:**

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన మోక్షమార్గం వైకుంఠద్వారం తెరచి ఉంచే పదిరోజులు పాటు సిఫార్సులేఖలు స్వీకరించడం లేదని టిటిడి ప్రకటించింది. తదనుగుణంగా సామాన్యభక్తులకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తున్నారు. అంతేగాక టిక్కెట్,టోకెన్లు లేని భక్తులను ఆలయంలోపలకు అనుమతించరు.

# మళ్లీ 'అన్న క్యాంటిన్లు'!

అవకాశం కల్పించాలని సీనియర్ ఆర్‌ఎంపీలకు జీవిత భీమా, ఆరోగ్య భీమా, పెన్షన్ సదుపాయం కల్పించాలని, కరోనా సమయంలో మృతిచెందిన ఆర్‌ఎంపిల కుటుంబాలకు పరిహారం ఇప్పించాలని కోరారు. లోకేష్ స్పందిస్తూ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగాన్ని నిర్వీర్యం చేసిందని కరోనా సమయంలో ఆర్‌ఎంపీ వైద్యులు సేవలందిస్తూ చనిపోవడం బాధాకరమని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రత్యేక మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి ఆర్‌ఎంపిలను కమ్యూనిటీ మెడిక్స్‌గా గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామని వైద్య, నిపుణులు ఆరోగ్య శాఖలో కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్స్‌గా తీసుకునే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

**యువనేత లోకేష్‌కు విద్యార్థుల అపూర్వ స్వాగతం**

తుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద యువనేత లోకేష్‌కు వందలాది మంది విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. యువనేతకు సంఘీభావం తెలియజేస్తూ ... సెల్ఫీ కోసం విద్యార్థినీ విద్యార్థులు పోటీపడ్డారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను యువనేత లోకేష్ అడిగి తెల్సుకున్నారు. మా ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి ఇక్కడే ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాబోయే ప్రజాస్వామ్యం పరిశ్రమల ఏర్పాటుకు అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని చెప్పిన యువనేత టిడిపి- జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఉద్యోగాల కోసం పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన అవసరం ఉండదని లోకేష్ భరోసా ఇచ్చారు.

## వారం - వర్జ్యం

12-12-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
అమావాస్య తె.5.01, అనూరాధ ఉ.11.56,
వ.సా.5.20-6.53, దు.ఉ.8.40-9.25,
2) రా.10.43-12.39
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** నిష్ఠాతుల నుండి సలహాలను తీసుకుంటారు. ప్రకటనలు లాభిస్తాయి.

**వృషభం :** విద్యా, వైద్యరంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. అధిక ధన వ్యయం చేస్తారు.

**మిథునం :** మీ శక్తి సామర్థ్యాలకు తగినటువంటి అవకాశాలు కలిసి వస్తాయి. విందు, వినోదాలు.

**కర్కాటకం :** నూతనమైన ఫైనాన్షియల్ స్కీమ్స్‌లో సభ్యత్వాన్ని తీసుకుంటారు. దైవదర్శనం.

**సింహం :** మనస్సులోని భావాలను మిత్ర వర్గంతో పంచుకుంటారు. గృహాలంకరణకు ప్రాముఖ్యతనిస్తారు.

**కన్య :** భూమి, గృహసంబంధమైన విషయాలు సానుకూల పడతాయి. వ్యాపార దక్షతను కనబరుస్తారు.

**తుల :** ఖర్చులు అధికంగా ఉంటాయి. వ్యాపార విస్తరణకు సమాయత్తమవుతారు.

**వృశ్చికం :** మీ ఆలోచనలు చురుగ్గా సాగుతాయి. సంగీత, సాహిత్యాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు.

**ధనుస్సు :** దూరప్రాంతాల నుండి శుభవార్తలను అందుకుంటారు. రాజకీయ పరపతిని పెంచుకుంటారు.

**మకరం :** ఇతర భాషలలో ప్రావీణ్యతను సాధించాలని నిర్ణయించుకుంటారు.

**కుంభం :** నూతన ఉద్యోగ ప్రయత్నాలలో సానుకూల ఫలితాలు సాధిస్తారు. వస్తు లాభం.

**మీనం :** అదనపు ఆదాయ మార్గాలను అన్వేషించడంలో సఫలమవుతారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

12-12Pg3exHMNWJQELCK:Layout 1 1/1/02 5:43 AM Page 1



# విజయనగరం జిల్లాలో 18న ముగియనున్న లోకేష్ పాదయాత్ర

## 20న బహిరంగ సభ

### పాల్గొననున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్, బాలకృష్ణ

**విజయనగరం,డిసెంబర్11 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయనగరం జిల్లాలో ముగియనుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పారు. ఈనెల 18వ తేదీన పాదయాత్ర ముగియనుందని, ఒక రోజు విరామం తర్వాత ఈనెల 20వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని తెలిపారు. లోకేష్ పాదయాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లకు సంబంధించి భోగాపురం మండలంలోని పోలిపల్లిలో ఆయన ఈరోజు లాంఛనంగా భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర ముగింపు, అనంతరం నిర్వహించే బహిరంగ సభకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సోమవారం ఉత్తరాంధ్రాలో ప్రవేశించిన లోకేష్ పాదయాత్ర ఈనెల 18వ తేదీతో ముగుస్తుందన్నారు. నిజానికి పాదయాత్ర శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ముగియాల్సి ఉందని, అయితే సమయాభావం వల్ల విజయనగరం జిల్లా భోగాపురంలో ముగించాల్సి వస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని యువతీ యువకులను మోసం చేసి, దగా చేసి జగన్ అధికారంలోకి వచ్చారని దుయ్యబట్టారు. ప్రతీ ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ఇస్తానన్న జగన్ మాటలు నమ్మిన యువత ఆశలన్నీ జగన్ అడియాశలు చేశారని విమర్శించారు. ఈ తరుణంలో యువతలో స్ఫూర్తినిచ్చేందుకు లోకేష్ యువగళం పేరిట పాదయాత్ర చేపట్టారన్నారు. యువగళం ప్రారంభించిన తొలి రోజుల్లో పాదయాత్రను వైసీపీ హేళన చేసిందని, అయితే ప్రజల నుంచి లభించిన అనూహ్యమైన స్పందన చూసి అడుగడుగునా ఆటంకాలు సృష్టించిందని, అనేక ఇబ్బందులు పెట్టిందని అచ్చెన్నాయుడు విమర్శించారు. యువగళం పాదయాత్రలో లోకేష్ ఆచరణ సాధ్యమైన హామీలనే ఇస్తూ అన్ని వర్గాల వారికీ భరోసా కల్పించారన్నారు. ఇది చూడలేక వైసీపీ ప్రభుత్వం తమ పార్టీ అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టించిందని ఆరోపించారు. తదనుగుణంగా లోకేష్ పాదయాత్రకు బ్రేక్ పడిందన్నారు. యువగళం ముగింపు సభ విశాఖలోని ఏయూ ప్రాంగణంలో నిర్వహిద్దామని తొలుత నిర్ణయించామని, ఇందుకు ఏయూ ఉన్నతాధికారులు కూడా సానుకూలంగానే స్పందించారని చెప్పారు. కానీ ఆ తర్వాత ఉన్నత స్థాయిలో వత్తిడులు రావడంతో ఆర్గానిక్ డే పేరిట ఏయూలో సభ నిర్వహించేందుకు అనుమతి నిరాకరించారని, ఇలాంటిది ఇంతకు మునుపెన్నడూ లేదని ఆయన ఆక్షేపించారు. ఈ నేపథ్యంలో విజయనగరం జిల్లా భోగాపురం మండలంలోని పోలిపల్లి గ్రామంలో ఈనెల 20 వ తేదీన సుమారు ఐదు లక్షల మందితో లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సభ నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సభలో చంద్రబాబు నాయుడుతో పాటు జనసేనాని పవన్ కళ్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పాల్గొంటారని చెప్పారు. ఈ సభకు సంబంధించి బస్సులు ఇవ్వాలని ఇప్పటికే ఆర్టీసీ అధికారులను కోరామని, ఒకవేళ ఇప్పటికే వెంటిలేటర్ మీదున్న వైసీపీ ప్రభుత్వం చెప్పిన మాటలు విని నిరాకరిస్తే మాత్రం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అచ్చెన్నాయుడు ఈ సందర్భంగా హెచ్చరించారు. పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, కిమిడి కళా వెంకటరావుతో పాటు పార్టీ నాయకులు బండారు సత్యనారాయణ మూర్తి, కోండ్రు మురళి, కిమిడి నాగార్జున తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.



సోమవారం పోలేపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

**అమరావతి: సలహా కమిటీ:** సీనియర్ నేతలు యనమల రామ కృష్ణుడు, అశోకగజపతిరాజు, అయ్యన్న పాత్రుడు, కళా వెంకట్రావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కావలి ప్రతిభా భారవతి ఉన్నారు. సమ న్వయ కమిటీలో కింజరాపు అచ్చెన్నాయుడు, దామర్ల సత్య, రవికుమార్, మంతెన సత్యనా రాయణ రాజు, రాంగో పాల్‌రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్ ఉన్నారు. మీడియా కమిటీలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడి జనార్ధన్, బివి వెంకట్రా యుడు, ఆలూరి రమేష్, సభా ప్రాంగణ కమిటీలో నిమ్మకాయల చినురాజప్ప, పల్లా శ్రీనివాసరావు, బండారుసత్యనారాయణ, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ, గణబాబు, భరత్, కూన రవికుమార్, ఫుడ్ అండ్ వాటర్ కమిటీలో అయ్యన్నపాత్రుడు, దేవినేని ఉమ, పీలా గోవింద్, కెఎస్ఎన్ఎస్ రాజు, జ్యోతుల నెహ్రూ, వసతి కమిటీలో గంటా శ్రీనివాసరావు, బుద్ధా వెంకన్న, దీపక్‌రెడ్డి, గండి బాబ్జి, వీరంకి గురుమూర్తి, వాసు , పార్కింగ్ కమిటీలో రామరాజు (ఉండి ఎమ్మెల్యే), చిం తమనేని ప్రభాకర్, వెలగపూడి రామకృష్ణ, నజీర్, వేదిక నిర్వహణ కమిటీలో నిమ్మల రామానాయుడు, దీపక్‌రెడ్డి, రవినాయుడు, వలంటీర్స్ కోఆర్డినేషన్ కమిటీలో గణబాబు, రాంగోపాల్‌రెడ్డి, ప్రణవ్ గోపాల్, బ్రహ్మం చౌదరి, రవాణా కమిటీలో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, పెందుర్తి వెంకటేష్, ఎమ్మెల్సీ వేసాడ చిరంజీవి, ఆర్థిక వనరుల కమిటీలో అనగాని సత్యప్రసాద్, ప్రత్తిపాటి పుల్లారావు, బిసి జనార్ధన్‌రెడ్డి, మెటీరియల్ కమిటీలో శ్రీకాంత్ (పార్టీ కార్యాలయం), మలిశెట్టి వెంకటేశ్వర్లు, విశాఖ బ్రాండింగ్ కమిటీలో వెలగపూడి రామకృష్ణ, గణబాబు, గండి బాబ్జీ, మాస్టర్ ఆఫ్ సెర్మనీలో కింజరాపు అచ్చెన్నాయుడు, పయ్యా వుల కేశవ్, ఎంఎస్ రాజును పార్టీ అధిష్ఠానం నియమించింది.

# టిడిపి జాతీయ కార్యాలయంలో 'యువగళం' విజయోత్సవం



లోకేష్ 'యువగళం' 3వేల కి.మీ పాదయాత్ర విజయోత్సవ వేడుకలో పార్టీసీనియర్ నేతలు

**అమరావతి, డిసెంబర్ 11,ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర సోమవారం 3వేల కిలోమీటర్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఇక్కడి పార్టీ జాతీయ కార్యాయంలో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ శ్రవణ్ కిలారు ఆధ్వర్యంలో భారీకేక్‌ను కట్ చేసి వేడుక జరిపారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మండలి మాజీ ఛైర్మన్ షరీఫ్, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి, మీడియా కోఆర్డినే టర్ దారపనేని నరేంద్ర, పార్టీనాయకులు బొద్దు లూరి వెంకటేశ్వరరావు, కట్ట జనార్ధన్, పంతగాని నరసింహా ప్రసాద్, దారు నాయక్, పాతర్ల రమేష్, హసన్‌రావు, దేవినేని శంర్ నాయుడు, తెలుగు యువత సభ్యులు గద్దిసుశీల్ ,పెద్ది శరత్, బండి సాయి, కందెల శివరామ్, వర్ధన్, బసవయ్య, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మనోహర్ అరెస్టు అప్రజాస్వామికం: అచ్చెన్నాయుడు



**అమరావతి, డిసెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌తోపాటు జనసేన నాయకులను విశాఖలో అరెస్టు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. విశాఖలో అత్యంత రద్దీగా ఉండే టైకూన్ జంక్షన్‌ను వైకాపా నేతలు స్వప్రయోజనాల కోసం మూసేసి ప్రజలను ఇబ్బంది పెట్టటం దుర్మార్గం అని అన్నారు. శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న ప్రతిపక్ష నేతలపై పోలీసులు దౌర్జన్యం చేయటం సరికాదన్నారు. వైకాపా నేతల ఆస్తులకు వాస్తుదోషం ఉందంటూ ప్రజా రహదారిని మూసివేయటం వైకాపా అరాచకాలకు అద్దం పడుతోందన్నారు. నాలుగున్నరేళ్లలో కొత్తగా ఒక్కరహదారి నిర్మించకుండా ఉన్న రహదారులను వాస్తు పేరుతో మూసేస్తారా? అని ప్రశించారు. కేంద్ర ప్రభుత్వం రహదారుల నిర్మాణం కోసం కేటాయించిన నిధులను కూడా దారిమళ్లించి అక్రమాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అసలు రూల్ ఆఫ్ లా' అమలవు తుందా? అని ప్రశ్నించారు. ప్రజాప్రయోజనాల కోసం ఉపాయోగించాల్సిన చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని, వెంటనే టైకూన్ జంక్షన్‌ను తెరిచి రహదారిని పునరుద్ధరించాలని, అరెస్టు చేసిన జనసేన నేతలను వెంటనే విడిచిపెట్టాలని టిడిపి డిమాండ్ చేస్తోందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

### మనోహర్ అరెస్టును ఖండిస్తున్నాం: లోకేష్

ప్రజాసమస్యలపై శాంతియుతంగా విశాఖలో నిరసన తెలుపుతున్న జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, జనసేన నేతల అక్రమ అరెస్టును ఖండిస్తున్నానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. నిరసన తెలిపే హక్కు కూడ లేకుండా చేసిన నియంత పాలనకు చరమగీతం పాడుదామని ఆయన పిలుపునిచ్చారు.

# పడవల ద్వారా గట్టుకు చేరుతున్న వరి

### వరి చేలల్లోనే పడవలు

### వర్షం లేకపోయినా తగ్గని నీరు

### మళ్లీ తుఫాను ముప్పుతో ఆందోళన

**ప్రభాతవార్త - ఏలూరు, పశ్చిమ:** కాయకష్టం చేసి అప్పులు తెచ్చి పండించిన వరి మిచౌంగ్ తుఫానుతో నీట మునిగింది. తుఫాను వెళ్ళాక వర్షం తగ్గిపోయింది. గత నాలుగు రోజుల నుండి వర్షం లేదు. కానీ చేలల్లో నీరు మాత్రం ఏమాత్రం తగ్గలేదు. పల్లాలు మెరకలు అనే తేడా లేకుండా వరి చేలపై నీరు అలాగే నిలిచి వుంది. తుఫానుకు నేలకు వరిగిన వరి దాదాపు అన్నీ చోట్ల మొక్కలు వచ్చింది. దీంతో రైతులు వాటిని వదులుకున్నారు. మరో వైపు దాళ్వా ఆకు కోసం వేసిన నారుమడులు నామరూపాల్లేకుండా పోయాయి. నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి, ఆచంట, పెనుగొండ, పోడూరు, వీరవాసరం మండలాల్లో అత్యధికంగా వరికి చేటుకల్గింది. మిగతా మండలాల్లో నష్టం పాక్షికంగా వుంది. మునిగిన చేలల్లో నుండి వరిని కోసి పడవల్లో తెచ్చుకుంటున్నారు అది కూడా కుళ్ళిపోకుండా కనీసం 50 శాతం చేలల్లో రైతులు కుటుంబ సభ్యులతో వెళ్ళి సొంతంగా కోత కోసుకుని వరిని గట్టుకు తెచ్చుకుని రోడ్డు పొడవున ఆరబెట్టుకుంటున్నారు. నరసాపురం, పాలకొల్లు, భీమవరం, పోడూరు, ఆచంట మండలాల్లో ఈ దృశ్యాలు ఎక్కువుగా కనబడుతున్నాయి. రంగుమారిన మొక్కలు వచ్చిన ధాన్యాన్ని కొంటామని తేమ శాతాన్నీ పరిగణలోకి తీసుకోమని ప్రభుత్వ అధికారులు నేతలు చెబుతున్నా అది క్షేత్ర స్థాయిలో అమలు జరుగుటలేదని రైతులు ఆలోచిస్తున్నారు. తుఫాను నాలుగు రోజులు ముమ్మరంగా వరి క్షేత్రాలలో తిరిగిన అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆ తర్వాత మొఖం చాటేసారు. తిరిగి అధికారులు ఆడుదాం ఆంధ్రా, జగనన్నకు చెబుదాం కార్యక్రమాలకు నిమగ్న మైపోయారు. రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదు. ఇంతవరకు గ్రామాల్లో నష్టపోయిన రైతుల లెక్కలను నమోదు చేయలేదు. ఈ పరిస్థితిపై పూర్తిగా నష్టపోయిన రైతులు తీవ్ర ఆందోళన, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రంగు మారిన ధాన్యానికి సంచులు ఇవ్వాలని మొక్క వచ్చిన తడిచిన ధాన్యాన్ని ఏ రేటుకు కొనేది. ఏ ప్రాంత రైతులు ఏ మిల్లుకు తరలించాలి అనేది ఏరియా వారిగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. రైతుల పరిస్థితులపై సర్వే జరిపి ఎకరాకు ఏ మేరకు సహాయం అందించేది వెంటనే ప్రకటించాలని కోరుతున్నారు. ఈ నెలలో రెండో తుఫాను మీదపడేలోగా ధాన్యం ఏ పరిస్థితులో వున్నా ముందుగా మిల్లుల్లో దించుకుని రశీదులు ఇచ్చేలా చూడాలని కోరుతున్నారు.



సరిపల్లిలో పడవలో నుండి కోసిన వరిని దించుతున్న రైతులు, రంగు మారిన ధాన్యాన్ని వబ్బిడి చేస్తున్న రైతు

# తెలుగు రాష్ట్రాల్లో కార్తీక శోభ: నదుల్లో పుణ్యస్నానాలు..శివాలయాల్లో ప్రత్యేక పూజలు

**నందిగామ, డిసెంబరు11 ప్రభాతవార్త ప్రతినిధి :** కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో వేకువ జామునే శైవాలయాలు, నదీ తీరాలు దీప శోభతో వెల్లివిరి సాయి. దాదాపు అన్నిన ప్రముఖ పుణ్య క్షేత్రాల్లోని శివాలయాలు కిటకిలాడాయి. వేకువ జాము నుంచే గోదావరి, కృష్ణా నదుల్లో పుణ్య స్నానాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజమహేంద్రవరం, విజయవాడ, శ్రీశైలం, శ్రీకాళహస్తి, తదితర ప్రాంతాల్లో భక్తుల రద్దీ నెలకొంది. నదుల్లో పుణ్యస్నానాల అనంతరం మహిళలు దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. రాజమహేంద్రవరంలో పుష్కరఘాట్, కోటిలింగాలఘాట్‌కు వేకువజాము నుంచే భక్తులు తరలి వచ్చి శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఇక కృష్ణానదిలో అయితే నది ఉత్తర వాహినిగా ప్రవహించే ముక్త్యాలనుంచి విజయవాడ వరకు దాదాపు మూడు, నాలుగు కిలో మీటర్ల దూరంలో ఉండే పర వ్రతశ్రేణులపై వెంచేసియున్న ప్రాచీన శివాలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. గుడిమెట్ల, రామన్నపేట, కాసరబాదా, ముక్త్యాల్లో శివాలయాల్లో భక్తులు నదుల్లో పుణ్యస్నానాల అనంతరం ప్రత్యేక పూజల చేసారు. ఇక ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలన్నింటిలోను మహిళా భక్తులు వేకువ జామునే ఆలయానికి తరలివెళ్ళి ఆయా ఆలయాల ప్రాంగణాల్లో దీపారాధనలు చేసారు. పలు జిల్లాల్లోని పట్టణాల్లోని శైవాలయాల్లో జ్వాలతోరణం, కోటి లింగార్చాన కార్యక్రమాలు నిర్వహించారు. పలు పట్ట ణాలు, నగరాల్లో అద్భుతంగా లక్షదీపార్చన



# నార్మల్ రూట్‌లోనే హంపీ ఎక్స్‌ప్రెస్

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే హంపి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఇకపై నార్మల్ రూట్ లోనే నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతీ రైల్వే, బెంగుళూరు డివిజన్ పరిధిలోని సత్య సాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)–బాసంపల్లే రైల్వే స్టేషన్ల మధ్య జరుగుతున్న రైల్వే భద్రతా పరమైన పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే అనేక రైళ్లను రైల్వే శాఖ ఈ నెల 08 శుక్రవారం నుంచి 2024 ఫిబ్రవరి 08 వరకు రద్దు చేయడంతోపాటు, మరికొన్ని రైళ్లను పాక్షికంగా, ఇంకొన్ని రైళ్లను దారిమళ్లించి నడుపుతున్న విషయం పాఠకులకు విధితమే. ఇందులో భాగంగా, హుబ్లీ–మైసూర్–హుబ్లీ మధ్య తిరిగే నెంబర్ 16591/92 హంపి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను కూడా రెండు మాసాలపాటు ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలతోపాటు, రైల్వే యంత్రాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోనే అవకాశాలున్న విషయాన్ని పరిగణలోకి తీసుకొని అంశాలను పరిశీలించిన నైరుతీ రైల్వే అధికార యంత్రాంగం హంపీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జనరల్ రూటులోనే నడపాలని రైల్వే వర్గాలు ఎట్టకేలకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో హుబ్లీ–మైసూర్–హుబ్లీ మధ్య తిరిగే నెంబర్ 16591/92 హంపి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను యధావిధిగా నార్మల్ రూట్‌లోనే నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు వెల్లడించాయి.



# తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలైకి మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డివిజన్ 11 ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రంలోని శబరిమలైలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వాముల వారి దర్శనార్ధం తెలుగు రాష్ట్రాల నుంచి భక్తుల సౌకర్యార్ధం రైల్వే శాఖ మరికొన్ని ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**కాచిగూడ-కొల్లాం-కాచిగూడ ప్రత్యేక రైళ్లు :** కాచిగూడ నుంచి కొల్లాం వ ఎళ్లే నెంబర్ 07109 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 18, 25, జనవరి 01, 08, 15 తేదీల్లోప్రతి సోమవారం రాత్రి 11:45 గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి, బుధవారం త ఎల్లవారుజామున 5:30 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07110 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 20, 27, జనవరి 03, 10, 17 తేదీల్లో ప్రతి బుధవారం ఉదయం 10:45 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి, గురువారం మధ్యాహ్నం 03 :45 గంటలకు కాచిగడ చేరుకుంటుంది. మార్గ మద్యంలో ఈ రైళ్ల ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్, శ్రీరాం నగర్, గద్వాల, కర్నూలు, డోన్, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట, తిరుపతి, పాకాల, చిత్తూరు, కాట్పాడి, జోలార్ పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పోదనూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం టౌన్, కొట్టయాం, చెంగనసేరి, తిరువళ్ల, చెంగనూరు, మవళికెర, కన్యాకులం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# లాండ్ టైట్లింగ్ చట్టంపై హైకోర్టులో సవాల్ చేస్తాం

### బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఘంటా రామారావు

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాతవార్త:** ప్రభుత్వం ఈ మధ్య ప్రవేశపెట్టిన ఏపి లాండ్ టైట్లింగ్ చట్టం చెల్లుబాటుపై హైకోర్టులో రిట్ పిటిషన్‌ను దాఖలుచేస్తామని రాష్ట్రబార్ కౌన్సిల్ ఛైర్మన్ ఘంటా రామారావు తెలిపారు. ఈ చట్టం గురించి సుదీర్ఘంగా బార్ కౌన్సిల్‌లో చర్చించామని, ఇది ప్రజా ప్రయోజనాలకు ప్రత్యేకించి పేద,ఆర్థికంగా బలహీన వర్గాల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందన్నారు. కాబట్టి దానిని రద్దుచేయడానికి చర్యలు తీసుకోవాలని సిఎంకు విజ్ఞప్తి చేయాలని బార్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించిందని ఆయన తెలిపారు. ఇదేఅంశంపై న్యాయవాదులు తమ విధులను బహిష్కరిస్తున్నట్లు తెలియవచ్చిందని, విధులను బహిష్కరించకుండా ప్రత్యామ్నాయమార్గాలలో తెలియ చేయాలని ఆయనఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# తిరుమల సమాచారం



## భక్తిమార్గంతోనే ముక్తి: విద్యాధీశ తీర్థస్వామి

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం భగవంతుని నామస్మరణ చేయడంతోనే ప్రజలు ముక్తికి చేరువవుతారని ఉడిపి పాలిమర్ మఠం మఠాధిపతి విద్యాదీశ తీర్థస్వామి తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామిని సోమవారం ఉదయం విద్యాదీశతీర్థస్వామి శిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఇఒ ధర్మారెడ్డి ,అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## భక్తులసేవలో తరించండి

### అసౌకర్యం లేకుండా స్వామిదర్శనం చేయించాలి

### చెన్నై ఎల్ఏసి సభ్యుడు రాధాకృష్ణకు ఛైర్మన్ భూమన హితవు

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తమిళనాడు చెన్నైనగరంలోని శ్రీవేంకటేశ్వర స్వామిఆలయంలో భక్తులకు స్వామివారి దర్శనం సంతృప్తికరంగా చేయించాలని, భక్తుల సేవలో స్థానిక సలహామండలి సేవలందించాలని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి హితవు చేశారు. చెన్నై స్థానిక ఆలయ సలహామండలి సభ్యుడిగా నియమితులైన రాధాకృష్ణ సోమవారం సాయంత్రం తిరుపతికి చేరుకున్నారు. ఇక్కడ ఛైర్మన్ నివాసంలో నియామకపత్రం అందుకున్నారు.



## 17నుండి పెద్దజీయంగారి మఠంలో తిరుప్పావై పారాయణం

### సుప్రభాతసేవ రద్దు

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారుజామున వైఖానస ఆగమోక్తంగా నిద్రనుండి మేల్కొలిపేందుకు నిర్వహించే సుప్రభాతసేవ ధనుర్మాసం ఆరంభంతో రద్దవుతుంది. సుప్రభాతం స్థానంలో పవిత్రమైన ధనుర్మాసంలో గోదాదేవి తిరుప్పావై పాశురాళ్ళ ప్రవచనంతో ఆలయ అర్చకులు,జీయంగార్లు మేల్కొలపడం ఆనవాయితీ. ఈనెల 16వతేదీ వరకు వెంకన్న ఆలయంలో సుప్రభాతసేవ నిర్వహిస్తారు. 17వతేదీ నుండి ధనుర్మాసం ఆరంభం కానుండటంతో తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. నెలరోజులపాటు రోజుకో తిరుప్పావై ప్రవచనంతో స్వామివారిని మేల్కొలపనున్నారు. ఉదయం గంటల నుండి 8గంటల వరకు తిరుప్పావై పాశురాలను పారాయణం చేస్తారు. 2024 జనవరి 14వరకు తిరుమలేశుని ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేస్తారు. తిరుమలలోని పెద్దజీయంగారి మఠంలో తిరుప్పావై పాశురాల పారాయణం నిర్వహించి, భక్తులందరూ పఠించేలా ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తారు.



## భక్తులకు నాణ్యమైన లడ్డూలు

### టిటిడి దిట్టం ప్రకారమే ముడిపదార్థాలు వినియోగం

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాదిమంది భక్తుల ఇష్టదైవమ్ కొండల రాయుడు దర్శనం తరువాత అంతే పవిత్రంగా భావించే లడ్డూప్రసాదాలు నాణ్యతగా, రుచికరంగా తయారీకి తిరుమల తిరుపతి దేవస్థానం దృష్టి సారిస్తోంది. లడ్డూల నాణ్యతపై ఇప్పటికే భక్తుల నుండి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ప్రసాదాల తయారీ పోటులో వైష్ణవ బ్రాహ్మణులు ఎంతో భక్తితో,పవిత్రంగా విధులు నిర్వహిస్తున్నారు. టిటిడి నిర్ణయించిన దిట్టం ప్రకారమే లడ్డూలు తయారుచేస్తున్నారు.

లడ్డూతయారీలో కీలకమైన బూందీ తయారు పోటులో వినియోగిస్తున్న పదార్థాలను తనిఖీ చేస్తున్నారు. కలకండ, ఎండుద్రాక్ష,యాలకులు, జీడిపప్పు వినియోగం దిట్టం ప్రకరామే ఉండేలా పర్యవేక్షిస్తున్నారు. ప్రతిరోజూ 4లక్షల వరకు లడ్డూలు విక్రయాలు జరుగుతున్నాయి. లడ్డూ ప్రసాదాల కోసం భక్తులు నుంచి డిమాండ్ ఏర్పడుతోంది. సరాసరి 4.50లక్షల వరకు లడ్డూలు అవసరమవుతున్నాయి. భక్తుల రద్దీ లక్షమంది పైగాచేరిన రోజుల్లో సరాసరి 80వేలమందికి పైగా 90వేలమంది భక్తులకు స్వామివారి దర్శనం చేయించిన రోజుల్లో ఒక్కో భక్తునికి 4లడ్డూలు మాత్రమే విక్రయిస్తున్నారు. ప్రస్తుతం టిటిడి అమలుచేస్తున్న విధానంలో గోవిందుని దర్శనం చేసుకున్న ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నారు. ఇలా రోజుకు సరాసరి 70వేల వరకు లడ్డూలు సరిపోతున్నాయి. ఇక మిగిలిన 3.30లక్షల లడ్డూలనే భక్తులకు విక్రయించాల్సి వస్తోంది. ఇందులో టిటిడి ఉద్యోగులు, విఐపి బ్రేక్ దర్శనాలకు వచ్చే ప్రముఖులు, ఇతరత్రా శాఖల సిబ్బంది కూడా లడ్డూలు అవసరాలకోసం కొనుగోలుచేస్తుంటారు. ఈ నేపథ్యంలో వెంకన్న లడ్డూప్రసాదాలను భక్తులకు కోరినన్ని అందించేందుకు ప్రత్యామ్నాయంపై టిటిడి అధికారులు కూడా దృష్టి పెట్టారు. ప్రతినెలా కోటి లడ్డూలఅమ్మకాలు జరుగు తున్నాయి. తిరుమల బూందీపోటులో కార్మికులు పనిచేస్తున్నా రోజుకు సరాసరి 4లక్షల వరకు లడ్డూలు మాత్రమే తయారుచేస్తున్నారు. 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు(చిన్నలడ్డూలు) తో బాటు 200 రూపాయలు కల్యాణోత్సవం లడ్డూలు(పెద్దవి) 3వేల వరకు ,వడలు 2వేల వరకు తయారుచేస్తున్నారు.

వార్త

ఇతరుల మాటలను శ్రద్ధగా వినేవారు ప్రతిచోటా తమ పలుకుబడిని పెంచుకుంటారు.

-విల్సన్ మైజ్నర్

# అమలుకాని చట్టాలతో అభాసుపాలు!


జాగ్రత్తలు తీసుకోవడానికి, భయపడడానికి చాలా వ్యత్యాసం ఉంది. అంతేకాదు జాగ్రత్తల పేరుతో భయపెట్టడం, భయపడడం ఏ మాత్రం సమంజసం కాదు.ప్రజారోగ్యంపై దాడిచేస్తున్న విషజ్వరాలు,గుండె, కేన్సర్, తదితర ప్రాణాంతక జబ్బులతో దేశవ్యాప్తంగా కోట్లాదిమంది అల్లాడుతున్నారు. లక్షలాది మంది అసువులు బాస్తుండగా కోట్లాది మంది ఆస్పత్రుల పాలవుతున్నారు. అయితే అందరికీ ఆరోగ్యం అనేది ఇప్పటికీ అందుబాటులోకి రాలేదనే చెప్పొచ్చు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించినా,వెచ్చిస్తున్నా ఇంకా లక్ష్యానికి కనుచూపుమేరలో కూడా చేరుకోలేదు. మొన్న కరోనా రక్కసి విజృంభణతో దేశంలో కోట్లాదిమంది ఎంతటి ఇబ్బందులకు గురయ్యారో, మనవైద్య ఆరోగ్య వ్యవస్థ డొల్లతనం తేటతెల్లమైంది. ఆ అనుభవాల దృష్టితోనైనా పాలకులు వైద్యరంగానికి అవసరం మేరకు నిధులు కేటాయించడం లేదు. ఇప్పటికీ అవసరం మేరకు సిబ్బంది కానీ, మౌలిక వసతులు కానీ అందుబాటులోకి తీసుకురాలేదనేది వాస్తవం.వైద్యం సంగతి దేవుడెరుగు కనీసం వ్యాధులు సోకకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవడంలో కూడా పాలక వర్గాలు విఫలమవుతున్నాయి. సాధారణ ప్రజల కన్నా నిత్యం సిగరెట్లు, బీడీలు, చుట్టా తదితర పొగాకు ఉత్పత్తులను వినియోగించేవారు, మద్యం సేవించేవారు ఇలాంటి వ్యాధులకు అధికశాతం గురవుతున్నారని ఎన్నో అధ్యయనాలు వెల్లడించాయి. ముఖ్యంగా మద్యం కంటే ధూమపానంతోనే అధికశాతం ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. కేవలం పొగతాగడం వల్ల యేటా దాదాపు ఎనభై లక్షల మందికిపైగా మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది.పొగతాగేవారే కాదు. వారు పీల్చి వదిలేసిన పొగను పీల్చినవారు కూడా అధికసంఖ్యలోనే రోగాలబారినపడి మరణిస్తున్నారు. ఇలా పరోక్షంగా మరో ఇరవై లక్షల మందికిపైగా మరణిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలే వెల్లడిస్తున్నాయి. దీనికితోడు పొగాకు, దాని ఉత్పత్తులు ఏ రూపంలో తీసుకున్నా ఊపిరితిత్తుల కేన్సర్ వంటిరోగాలు విజృంభించిపోతున్నాయి. ప్రజల అనారోగ్యానికి కారణమైన ఈ పొగాకు ఉత్పత్తులను పూర్తిగా నిషేధించాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు జరుగుతున్నా అవి ఆచరణకు వచ్చేసరికి కాగితాలకే పరిమితం అవుతున్నాయి. అలాని పొగాకు ఉత్పత్తుల నిషేధం విషయంలో చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు గూర్చి పట్టించుకోవడం లేదు. అసలు చట్టాలు చేసే ముందు ఇలాంటి విషయాలు సమగ్రమైన అధ్యయనం చేసి చట్టాలవల్ల ఎవరికి నష్టం? మరెవరికి ఉపయోగం? నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి? అమలులో సాధకబాధకాలు, సాధ్యాసాధ్యాలు, అసలు ఆ చట్టాన్ని అమలుచేసే సామర్థ్యం అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను పరిశీలించి చట్టం చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం నిషేధిస్తూ కేంద్రప్రభుత్వం ఏనాడో చేసిన చట్టం ఇప్పటికీ అమలుకు నోచుకోలేదనే చెప్పొచ్చు.అసలు ఈచట్టంపై సమగ్ర అధ్యయనం, పరిశీలన అనంతరమే విడుదల చేశారా?అనే విషయంలో ప్రశ్నలు తలెత్తుతున్నాయి.భారతదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ధూమపానం సమస్యపెరిగిపోతున్నది.దాదాపు 130కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగి తేలుతున్నట్లు అంచనా. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకుఉత్పత్తులకు అలవాటుపడుతున్నారు. ఇందులో బీడీలుతాగేవారే ఎక్కువమంది ఉన్నారు.బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై,ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయస్సులోనే ఇది ఆరంభంకావడం ఆందోళన కలిగించే అంశం.ఒక్క భారత్‌లోనే మరోపదేళ్ల నాటికి యేటా ఇరవైఐదు లక్షల మందికిపైగా ఈ వ్యసనానికి బలికాకతప్పదని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.సిగరెట్ పొగలో నాలుగువేల ఐదు వందల ప్రమాదకరమైన విషవాయువులున్నాయని గుర్తించారు.ఇవిఅనేక రోగాలకు కారణాలవుతున్నాయి. వీటన్నింటిని దృష్టిలోఉంచుకొని కేంద్రప్రభుత్వం ఏనాడో పొగాను పారద్రోలేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఆ మేరకు ఆదేశాలు కూడా ఇచ్చింది. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారి కుటుంబాల గూర్చి పట్టించుకోలేదు. దీంతో లక్షలాది మంది బీడీ కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది.జీవనోపాధి కోల్పోతున్నామనిఅప్పట్లోనే ఆందోళనకు దిగి రోడ్లపైకి వచ్చారు. వాస్తవంగా చూసినా బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో,పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది కాదనలేనివాస్తవం. అడవుల్లో ఉన్న లక్షలాదిమంది గిరిజన కుటుంబాలకు బీడీఆకు సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లోఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలు పట్టించుకోకుండా బీడీవినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నాలు చేయడం అవివేకమే అవుతుంది. దీంతో వారంతా సంఘటితమై ఎదురుతిరగడం, బీడీ ఆకుల కాంట్రాక్టర్లు మరికొందరు రాజకీయ నాయకుల ఒత్తిడి కారణంగా విరమించుకోవాల్సి వచ్చింది.దీనికితోడు పొగాకుపై ఆధారపడి లక్షలాదిమంది రైతులు సాగుచేస్తున్నారు. ఈ కుటుంబాలను వీధిపాలుకాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ఇలా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నో కుటుంబాలు ఆధారపడ్డాయి.ముందుగా వారికి ప్రత్యామ్నాయం చూపించాలి. అవేమీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనంఉండదు.అమలుచేయలేని,ఆచరణసాధ్యంకాని చట్టాలుచేస్తే నవ్వులపాలవుతారు.

మానవత్వం విజయం పొందాలంటే, సాత్వికశక్తి అవసరం.



బాబాసాహెబ్

మన అదృష్ట, దురదృష్టాలకు తరచు కారణమయ్యేది మన మాటలు.



సర్.డబ్ల్యు.ర్యాలీ

# ప్రజావాక్కు



## ప్రజాదర్బార్ ప్రారంభం

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాదర్బార్ జరపడం శుభపరిణామం.కానీరాష్ట్ర ప్రభుత్వ ప్రజావాణి కార్యక్రమం నామమాత్రంగా జరుగుతున్నది. ఫిర్యాదులు ఇవ్వడానికి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారం కూడాఉంది. కానీ అధికారులు పట్టించుకోవడం లేదు. నెలలు గడిచినా ఫిర్యాదులు చూడడం లేదు.కావున కొత్తగా వచ్చినప్రభుత్వం చొరవ తీసుకొని పరిష్కారం చూపిస్తే, ప్రజలు ప్రజాదర్బార్‌కి హైదరాబాద్ రావాల్సినపని ఉండదు. ఉదాహరణకు కేంద్ర ప్రభుత్వం 'పిజిపోర్టల్.గవర్నమెంట్.ఇన్'చాలా బాగుంది ఫిర్యాదులు ఇవ్వడానికి, పరిష్కారం కూడా 30 రోజులలో వస్తుంది. ఈ విధంగా ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫారం డెవలప్ చేయాలి.

-సునీల్ కుర్రే, భూపాలపల్లిజిల్లా

## కేన్సర్ మందుల్లో కూడా కల్తీలేనా!

అనేకరకాల రోగాలతో కార్పొరేట్ వైద్యం చేయించుకునే స్తోమత లేకఎంతో మంది ప్రాణాలు కోల్పోతుండగా, కొంత మంది మాత్రమే ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను ఉపయోగించుకొని ఒడ్డున పడుతున్నారు. మనిషికి ప్రాణం కన్నా విలువైనది మరేదీఉండదు. ముఖ్యంగా కేన్సర్ బారిన పడిన వ్యక్తులు కేన్సర్‌వ్యాధి వచ్చిందని తెలియగానే మృత్యు ముఖంలోనికి వెళ్లినట్లే ఆందోళన చెందుతున్నారు. ట్రీట్‌మెంట్ భరించలేక కృంగిపోయేవారు ట్రీట్‌మెంట్ చేయించవద్దని బతిమిలాడుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కూడా ధనార్జకోసం మానవత్వాన్ని మరుగుపరచి రాక్షసుల్లా నకిలీ మందులు తయారు చేయడం, వాటిని దళారుల ద్వారా మార్కెట్‌లోకి ప్రవేశపెట్టడం దారుణం.ఒక్క హైదరాబాద్‌లోనే నాలుగు కోట్ల రూపాయల విలువైన కేన్సర్ డూప్లికేట్ మందులు పట్టుబడితే దేశవ్యా ప్తంగా ఈ దందా ఎంతగా విస్తరించి ఉంటుందో.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## బడులకు ఫ్రీ కరెంట్

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ చర్యలతో భాగంగా గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఫ్రీగా కరెంట్ ఇవ్వాలని నిర్ణయించడం హర్షణీయం. ఈ పథకాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వర్తింపచేస్తే ఇంకా బాగుంటుంది.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగామ జిల్లా

## ఎంపీ బహిష్కరణ

తృణమూల్ ఎంపి మొహువా మొయిత్రీని లోక్‌సభ అనైతిక వర్తనం,ధిక్కారంప్రాతిపదికన బహిష్కరించింది. అధికార పక్షం ఇది తనచర్యకు సరైనశిక్షగా భావిస్తుండగా,ప్రతిపక్షాలు తమపై దాడిగా భావిస్తున్నాయి.అయితే ఈవిషయంలో జరిగిన నేరాని కన్నా శిక్ష మరీకఠినం అనిపిస్తుంది. ఆమె పాల్పడిన లేదా చేసినట్టుఆరోపించబడ్డ పార్లమెంటు నిబంధనల అతిక్రమణలు రెండు.అందులో మొదటిదిపార్లమెంట్ ధిక్కార చర్యలు. రెండోది సభ్యులుగా అనైతికవర్తనం.ప్రశ్నలు సంధించడానికి ఉపయోగించాల్సిన తనవ్యక్తిగత ఖాతాపాస్ వర్డ్ ఇతరుల చేతిలో పెట్టడం. ఆ చర్య ద్వారా లోక్‌సభ గౌరవం కోల్పోయే అవకాశం ఉన్నందున ధిక్కారచర్యగా నేరారోపణ. అలా చేయడం మామూలేనంటూ, అయినా అది ధిక్కారచర్యగా నిబంధనల్లో రాసిలేదన్నది ఆమె వాదన. ఇక రెండోది ఒక కంపెనీ వారి నుండి డబ్బులు తీసుకొని,వారి ప్రత్యర్థి కంపెనీపై లోక్‌సభలో ప్రశ్నలు గుప్పించడం ద్వారా నైతికంగా ప్రవర్తించడం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

భారతదేశానికిస్వాతంత్ర్యంవచ్చి 76సంవత్సరాలు పూర్తి అయినది. వికలాంగుల చట్టం 2016 వచ్చి ఏడు సంవత్సరాలు పూర్తి అయినది. గ్రామపంచాయతీ నుండి పార్ల మెంటు స్థాయి వరకు వికలాంగులు ఓటు వేసే యంత్రాలుగానే మిగిలిపోయారు.కానీ ప్రజాప్రతినిధులుగా ప్రజాసేవ చేసేవారుగా మారడానికిగాను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి. వికలాంగులు శారీరకంగా వివిధ రకాలైన వైకల్యం కలిగి ఉన్నారు. కానీ వివిధ రంగాల్లో ప్రతిభ కృషి పట్టుదల నైపుణ్యం కలిగిన వికలాంగులు కూడా ఉన్నారు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## మనుషులలో మార్పు రావాలి

ఈగోమనిషిని నిలువునా దహించి వేస్తోంది. అహంను, అడ్డుపెట్టుకొని ఎన్నో యుద్ధాలు జరిగాయి. కారణం లేకుండా ఇంకా జరుగుతూనే ఉన్నాయి. ఒక మెట్టుదిగరు, ఒక మెట్టు ఎక్కరు. పంతానికే పెద్దపీట వేస్తూ ముందుకు దూకుతారు. తరువాత పరిణామాలగురించి పట్టించుకోరు. ప్రపంచమంతా వ్యాపించిన ఈగోను మానవుడు అదుపులో పెట్టుకుంటే శాంతికి మారుపేరుగా గుర్తింపు పొందగలడు.

-ఆర్.వెంకటేష్ చరణ్, బెంగళూరు

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# తెలంగాణలో 'మహాలక్ష్మి' సిరులిస్తుందా?

**సుమారుగా 50 మంది వ్యక్తిగత వాహనాలలో వెళ్లేవారు ఒక బస్సులో వెళ్లగలరు. రోడ్లపై ట్రాఫిక్ తగ్గుతుంది. మహిళలు షాపింగ్ చేయడానికి ఆసక్తి చూపుతారు. డబ్బులుపెట్టి రవాణాచేసే మహిళల ఆలోచనా విధానంలో కూడా మార్పు వస్తుంది. సాధారణ బస్సుల్లో రద్దీఎక్కువగా ఉండే సమయంలో ఎ.సి బస్సుల్లో వెళ్లడానికి ఆసక్తి చూపుతారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుంది. రాష్ట్ర జి.డి.పి కూడా పెరుగుతుంది.**

వ్యవసాయ కార్యకలాపాలు క్షీణిస్తున్నందున గ్రామీణ మహిళలకు ఉద్యోగ అవకాశాల కొరత కొనసాగుతోంది. నిరుపేద ప్రజలలో సాధారణమైన కుటుంబంలో ఆర్థికసంక్షోభం ఉంటే మహిళలే మొదట ప్రభావితమవుతారు. తెలంగాణలో మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం అనేదిచాలా ఉపయుక్తకరమైన ఆలోచన. చాలా మంది అనుకుంటున్నట్లు అది ఓట్లకోసం ప్రవేశపెట్టిన పథకంకాదు. ఈపథకం వలన మహిళల సాధికారత పెరుగుతుంది.ఫేర్-ఫ్రీ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ అనేది అమాయక భావన కాదు.దాని అమలుకు సంబంధించి అనేకట్రయల్స్, ప్రయోగాలు నిర్వహించబడ్డాయి. ప్రపంచ దేశాలలో మొట్టమొదటిసారిగా అన్ని ప్రజారవాణాను ఉచితంగాఉపయోగించే విధానాన్ని 29ఫిబ్రవరి2020న లక్సెంబర్గ్ దేశం ప్రవేశపెట్టింది. తరువాత మాల్టా దేశం 1అక్టోబరు 2022న ప్రవేశపెట్టింది. 4,20,000కంటే ఎక్కువమంది జనాభాకలిగిన ఎస్టోనియా దేశ రాజధాని టాలిన్ నగరంలో, అలాగే అనేక మధ్యస్థ జనాభా కలిగిన యూరోపియన్ నగరాలలో, ప్రపంచంలోని అనేక చిన్న పట్టణాలు తమ ప్రజారవాణా నెట్‌వర్క్‌లను జీరో-ఫేర్‌గా మార్చుకున్నాయి. బెల్జియంలోని హాసెల్ట్ నగరంలో 1997లో ఛార్జీలు రద్దు చేయబడ్డాయి.అమెరికా రాజధాని వాషింగ్టన్‌లో 14గ్రామీణ రవాణా వ్యవస్థలు 2020 సంవత్సరంలో శాశ్వతంగా జీరో-ఫేర్ విధానాన్ని అవలంభిస్తున్నాయి. ఇక్కడ సెప్టెంబర్ 2022 నుండి చాలా లోకల్, అంతరనగర రవాణా వ్యవస్థలలో 18యేళ్ల లేదాఅంతకంటే తక్కువ వయస్సుగల ప్రయాణీకులకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించబడింది. ఇక మనదేశంలో చూస్తే మహిళలకు ఉచితబస్సుప్రయాణాలకోసం పథకాన్ని 3జూన్ 2019న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రారంభించారు. దీని కింద ప్రభుత్వం ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ బస్సులలో మహిళలకు ఉచితప్రయాణాన్ని అమలుచేసింది. 2021న తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కూడా బేసిక్ ఫేర్ ప్రభుత్వబస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రకటించారు. కర్ణాటక రాష్ట్రంలో (నాన్ ఎ.సి ప్రభుత్వ బస్సుల్లో) విద్యార్థులు, మహిళలతోపాటు ట్రాన్స్జెండర్‌లకు ఉచిత బస్సుప్రయాణాన్ని అందించేశక్తి అని పిలువబడే పథకం జూన్ 11,2023న ప్రారంభించబడింది.ఈ ప్రకటనను మహిళా జనాభాలోని విస్తారమైనవర్గాలు సంతోషంతో స్వాగతించాయి.దీనివలన అనేక ఉపయోగాలున్నాయి. వ్యక్తిగత వాహనాలు లేని మహిళలు,తక్కువ సామాజిక, ఆర్థిక నేపథ్యాలకు చెందిన మహిళలు ఎక్కువగా వారి నివాసానికి దగ్గరగా ఉన్న ప్రదేశాలలో ఉద్యోగాలు చేయవలసి వస్తుంది. ఇదివారికి అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాల సంఖ్య

డి.జె.మోహన్‌రావు

పరిమితం చేస్తుంది.ఛార్జీల రహితబస్సు ప్రయాణాన్ని అందించడం వల్ల మహిళలుఇంటికి దూరంగా ఉన్న ఉద్యోగాలను కూడా చేసేందుకు వీలు కల్పిస్తుంది. శ్రామికశక్తి భాగస్వామ్యాన్ని మెరుగుపరుస్తుంది. కుటుంబంపై ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుంది. బస్సులలో నగరాలలో మహిళలు ఉపాధికొరకు వెళ్లడం వలన ఇంతకుముందు వారు పొందుతున్న వేతనాలకంటే ఎక్కువ సంపాదించుకోగలుగుతారు. ప్రస్తుతం తమ సంపాదనలో కొంత భాగాన్ని బస్ ఛార్జీల కోసం వెచ్చిస్తున్న మహిళలు ఆదా చేసుకోగలుగు




తారు. దీనిని విద్య లేదా ఆరోగ్య సంరక్షణ వంటి ఇతర ప్రాథమికఖర్చులకు దానిని ఉపయోగించుకుంటారు. ఇంతకు ముందు తమపని ప్రదేశానికివెళ్లి తిరిగి వచ్చే మహిళలు ఇప్పుడు బస్సులో ప్రయాణించడం ద్వారా సమయాన్ని ఆదా చేసుకోవచ్చు.ఛార్జీరహిత బస్సు ప్రయాణం ఈ మహిళలు ఎంచుకంటే వారి సమయాన్ని మరింత ఉత్పాదకంగా గడపడానికి శక్తినిస్తుంది. నగరాలలోని కళాశాలల సొంత బస్సుల ఛార్జీలమోత భరించలేక కేవలం దగ్గర్లో ఉన్న కారణాన్న బోధనలో నాణ్యతా ప్రమాణలు లేకపోయినా కొన్ని కళాశాలలో బాలికలు తమవిద్యను కొనసాగిస్తున్నారు. ఇప్పుడు వీరు ఉచితప్రయాణం వలన నగరాలలో నాణ్యత కలిగిన విద్యను అభ్యసించగలుగుతారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన అనేకమంది మహిళలు వారి తక్కువ ఆదాయం కారణంగా నాణ్యమైన వైద్యసేవలను పొందలేకపోతున్నారు. తనిఖీలు, అపాయింట్‌మెంట్‌ల కోసం క్రమం తప్పకుండా ఒక నగరం నుండి మరొక నగరానికి ప్రయాణించేటప్పుడు అయ్యేఖర్చులు ఎక్కువగా ఉంటున్నాయి.కాబట్టి ఈ పథకం ప్రయాణానికి అయ్యే ఖర్చు లేకపోవడం వలన నాణ్యమైన చికిత్సలను పొందడానికి పట్టణాలకు పోవచ్చు. ఇది వారి ఆరోగ్యం, మెరుగైన స్థితిని పొందవచ్చు. ఢిల్లీలో ఛార్జీలు లేని బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత,ప్రైవేట్ బస్సుల్లో ప్రయాణించడం కంటే ప్రభుత్వబస్సుల్లో ప్రయాణించడం సురక్షితంగా మారిందని,మహిళా ప్రయాణీకులసంఖ్య పెరగడంతో సాధారణ వేధింపుల సంఘటనలు తగ్గాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఎక్కువ మంది మహిళలతో ఉన్నప్పుడు సుఖంగా భద్రత ఉంటుంది. ఇది మహిళలకు ఎక్కువ భద్రతకు దారి తీస్తుంది. వ్యక్తిగత వాహనాలతో పోల్చితే బస్సుప్రయాణం పర్యావరణానికి అనుకూలంగా మారుతుంది. తక్కువ ఇంధనంతో ఎక్కువ ప్రయాణీకులు వారి గమ్యాన్ని చేరుకోవచ్చు.కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడతాయి.సుమారుగా 50 మంది వ్యక్తిగత వాహనాలలో వెళ్లేవారు ఒక బస్సులో వెళ్లగలరు. రోడ్లపై ట్రాఫిక్ తగ్గుతుంది. మహిళలు షాపింగ్ చేయడానికి ఆసక్తి చూపుతారు. డబ్బులుపెట్టి రవాణాచేసే మహిళల ఆలోచనా విధానంలో కూడా మార్పు వస్తుంది. సాధారణ బస్సుల్లో రద్దీఎక్కువగా ఉండే సమయంలో ఎ.సి బస్సుల్లో వెళ్లడానికి ఆసక్తి చూపుతారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుంది. రాష్ట్ర జి.డి.పి కూడా పెరుగుతుంది. కొంత మంది రాజకీయాలు చేయాలని ఈపథకాన్ని విఫలయత్నం చేయడానికి రకరకాల కుయుక్తులు పన్నుతారు. పరిష్కారాలు వాళ్లని తలదన్నే విధంగా ఉండాలి. బస్సు సర్వీసుల సమయపాలన, ఫ్రీక్వెన్సీ మెరుగుపరచాలి. మహిళలు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టును ఉపయోగించకుండా సిగ్గుపడటానికి మరొక కారణం అధికరద్దీ. రద్దీ తరచుగా లైంగిక వేధింపులకు సహాయపడే పరిస్థితిని సృష్టిస్తుంది.దీనికి పరిష్కారంగా అప్పుడప్పుడు బస్సులలో మఫ్టీలో మహిళా పోలీసులు ప్రయాణించాలి. దీనికోసం ఒక ప్రత్యేకమైన స్క్వాడ్ ఏర్పాటు చేయాలి. చివరి స్టాప్ వచ్చేంత వరకూ మహిళల భద్రతకు భరోసా కల్పించాలి.బస్‌డ్రైవర్లు,కండక్టర్లు, సెక్యూరిటీగార్డులు, టికెట్ కలెక్టర్లు, మొదలైన ఫ్రంట్‌లైన్ పాత్రల్లో ఎక్కువ మంది మహిళలను నియమించడం ద్వారా మహిళల భద్రతను మెరుగుపరచవచ్చు. ప్రయాణించే మహిళలు వాళ్ల ఫీడ్‌బ్యాక్, వారు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కరించడానికి ఒక టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలి. పరిశోధనాత్మకంగా, ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని సమీక్షించి, అవసరమైన దగ్గర మార్పులు చేర్పులు చేపట్టాలి. జనాదరణ పొందిన ఈపథకం మహిళలు, ట్రాన్స్‌జండర్లకు ఉచిత బస్సుప్రయాణం రాజకీయ జిమ్మిక్ కాదని, ఇది మహిళా సాధికారతకు దారితీసే మొదటి అడుగు అని నమ్మకం కలిగించాలి. అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలం. •

# ఎస్సీవర్గీకరణపై కేంద్రం హామీ అమలయ్యేనా?


బూర్గుల నాగేందర్

ఎస్సీ,ఎబిసిడి వర్గీకరణ పోరాటం మొదలై మూడు దశాబ్దాలు అవుతుంది. ఉమ్మడి తెలంగాణ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో 1994లో 20 మంది మాదిగ యువకులతో వ్యవస్థాపక అధ్యక్షులుగా మందకృష్ణ మాదిగ నాయకత్వన ఎమ్మార్పీఎస్ ఉద్యమం పురుడు పోసుకుంది. తూర్పున పొడుస్తున్న సూర్యునివలె మాదిగ పల్లెలకు, అణగారిన వర్గాల పల్లెల్లో వెలుగులు నింపడానికి రాజ్యాంగపరంగా రావలసిన హక్కులు సాధించుకునే దిశగా మాదిగ డప్పుపై చిర్రా చిటికెన పుల్లతో దరువేస్తూ దండోరా మోగిస్తూ దళిత ఉద్యమం తనప్రస్తానాన్ని ప్రారంభించింది. మూడు దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాలే కాక దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఉన్న ఎస్సీలను కూడగట్టుకొని ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ లక్ష్యంగా దేశవ్యాప్తంగా అనేక రాజకీయపార్టీల మద్దతును కూడగడుతూ పార్లమెంటులో ఎస్సీవర్గీకరణ చట్టం చేసేలా పోరాటాలు కొనసాగిస్తుంది. ఎమ్మార్పీఎస్ ఉద్యమం శక్తివంతమైన ఉద్యమంగా గ్రహించిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పాలకులు తమ పబ్బం గడుపుకున్నారే తప్ప దళితుల మధ్య ఉన్న చిన్న సమస్యను పరిష్కరించలేకపోయారు.ఈ పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారు. సామాజిక న్యాయం కోసం జరుగుతున్న ఎమ్మార్పీఎస్ పోరాటం జనాభా దామాషా ప్రకారం మేమెంతో మాకు అంత అనే నినాదంతో ముందుకు సాగుతుంది. 2011జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీజనాభా 1,38,78,078 ఉండగా వీరిలో మాదిగలు 67,02,609 మందికాక మాలలు 55,70,244 మంది ఉన్నారు. అంటే మాలల కంటే మాదిగలు ఉమ్మడి రాష్ట్రంలో 11లక్షల మంది ఎక్కువగా ఉన్నారనేది అక్షర సత్యం. అయితే ఎమ్మార్పీఎస్ ఉద్యమం పోరాటాలను పరిగణనలోకి తీసుకున్న పాలకులు 1997లో న్యాయమూర్తి రామచంద్రరాజు నేతృత్వంలోని కమిషన్ ఎస్సీలను వర్గీకరించాలని సిఫార్సు చేసింది. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో 15శాతం ఎస్సీ కోటాను విభజిస్తూ జీవోను విడుదల చేసింది.'ఏ' గ్రూపులో రెల్లి దానిఅనుబంధ కులాలుసహా మొత్తం 12కులాలను కలుపుతూ వారికి ఒకశాతం కోట ఇవ్వగా, 'బి' గ్రూపులో మాదిగ దాని ఉపకులాలు మొత్తం 18 కులాలను చేరుస్తూ ఏడుశాతం కోటాలను కేటాయించింది. 'సి' గ్రూపులో మాల దానిఉపకులాలు 25కులాలను చేరుస్తూ ఆరు శాతం కోటా కేటాయించగా 'డి'గ్రూపులో అది ఆంధ్రులతో పాటు నాలుగు కులాలనుచేర్చి ఒకశాతం కోటాను నిర్ణయించారు. దీనిపై అప్పట్లో మాలమహానాడు కోర్టుకు వెళ్లింది. ఈ జీవో రాష్ట్రప్రభుత్వ అధికార పరిమితికి మించిందని,రాజ్యాంగ విరుద్ధమైనదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆనాడు ప్రకటించింది. ఆ తర్వాత రెండువేల సంవత్సరంలో తిరిగి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎస్సీలను వర్గీకరిస్తూ రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ చట్టం చేసింది. అప్పటి ఏపి ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్రపతి కె.ఆర్ నారాయణన్ ఆమోదంతో అమల్లోకి వచ్చింది.అప్పట్లోనే ఎస్సీలను ఎబిసిడి గ్రూపులుగా వర్గీకరిస్తూ జనాభా నిష్పత్తి ప్రకారం ఆ కులాలకు కోటాలను నిర్ణయించారు. కానీ 2004 నవంబరులో సుప్రీంకోర్టు ఆ అంశాన్ని కొట్టివేయడంతో మళ్లీ మొదటికొచ్చింది. 2004సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్గీకరణ విషయంపై ఒత్తిడి పెరిగి రాజ్యాంగ సవరణ కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయించారు. దీనికి ప్రతిస్పందనగా ఆనాడు సామాజిక న్యాయం, సాధికారిక మంత్రిత్వశాఖ ఉషామెహ్రా కమిషన్‌ను ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2008లో మంత్రి మీరా కుమార్‌కు కమిషన్ నివేదిక సమర్పించింది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 సవరించాలని ఆర్టికల్ 3వ క్లాజును చేర్చడం ద్వారా రాష్ట్ర అసెంబ్లీలు ఏకగ్రీవ తీర్మానం చేసినపక్షంలో కులాల వర్గీకరణను పార్లమెంటు ఆమోదించవచ్చని ఉషామెహ్రా కమిషన్‌సిఫారసు చేసింది. అయితే కేంద్ర ప్రభుత్వం ఉషామెహ్రా కమిషన్ నివేదికను సీరియస్‌గా తీసుకోకపోవడంతో పరిష్కారానికి నోచుకోలేదు. అనంతరం 2014ఎన్నికలప్పుడు తాము అధికారంలోకివస్తే 100రోజుల్లోనే ఎస్సీవర్గీకణ చేస్తామని బిజెపి ఇచ్చిన హామీ హామీగానే మిగిలిపోయింది.వర్గీకరణ విషయంలోఅప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన ఫలితం లేకుండాపోయింది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలకు ముందే హైదరాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభకు దేశ ప్రధాని నరేంద్రమోడీ హాజరై వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు కమిటీని వేస్తున్నామని ప్రకటించి ఎస్సీ కులాల్లో ఆశలు రేపారు.తాను ఎమ్మార్పీఎస్‌కు నాయకత్వం వహిస్తున్న కృష్ణ మాదిగ సహచరుడిగా వర్గీకరణ ఉద్యమంలో పాలుపంచుకుంటానని ప్రసంగించిన ప్రధానిమాటలు మరింతఆసక్తినిరేపాయి. జరుగుతున్న శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనైనా ప్రధాని హామీమాట నిలుపుకుంటారా?ఎస్సీవర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించేందుకు కేంద్రం తీసు కుంటున్న విధానాలపై ఎస్సీకులాల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. •

# సైబర్ నేరాలను అధిగమించడం ఎలా?

మోటె చిరంజీవి

రోజురోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. సాంకేతికత పెరుగుదలతోపాటు సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. గతంలో డబ్బులు దోచుకుని వెళ్లేవారు. ప్రస్తుతం మోసగాళ్లు సైబర్ నేరాల ద్వారా ప్రజల ధనాన్ని దోచుకుంటున్నారు. మన దైనందిన జీవితంలో ఉదయం నుంచి రాత్రి వరకూ ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు ఇప్పుడు మామూలయ్యాయి. టికెట్లు, వస్తువుల కొనుగోళ్లు, బిల్లులు చెల్లింపులకు ఆన్‌లైన్ మార్గమే శరణ్యమనేంతగా ఆధారపడుతున్నారు. ఇదే సమయంలో సైబర్ నేరగాళ్లు మాటువేసి అమాయకులను లూటీ చేయడం పెరిగింది. ఏదో ఒక రకంగా మభ్యపెట్టి నగదు దోచేస్తున్నారు. విద్యావంతులు కూడా వీరివలలో పడుతున్నారు. అలా పోయిన డబ్బు పోలీసులకు, బ్యాంకులకు, ఫిర్యాదు చేస్తే 100 శాతం తిరిగి వస్తుందన్న గ్యారంటీ ఏమీ లేదు. అందుకే సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తపడడమే ఉత్తమమైన మార్గం. సైబర్ నేరాల్లో దేశంలోనే తెలంగాణ మొదటిస్థానంలో ఉంది. ఆర్థిక నేరాల్లోనూ రాష్ట్రం ముందుందని జాతీయ నేరాల నమోదు సంస్థ నివేదిక విడుదల చేసింది. 2022లో దేశంలో నమోదైన నేరాలకు సంబంధించిన నివేదికను ఎన్‌సిఆర్‌బి వెల్లడించింది. తెలంగాణతోసహా మొత్తం 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నేరాల రేటు జాతీయ సగటు 66.4శాతం కంటే ఎక్కువగా నమోదైందని తెలిసింది. వీటిలో ఢిల్లీ అగ్రస్థానంలో ఉండగా హర్యానా, 118.7శాతం,తెలంగాణ 117 శాతం, రాజస్థాన్ 115.1 శాతం,ఒడిశా 103శాతం, ఆంధ్రప్రదేశ్ 96.2శాతం, అండమాన్,నికోబార్ 93.7శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అదే విధంగా కేరళ 82శాతం,అసాం 81శాతం, మధ్యప్రదేశ్ 78.8శాతం, ఉత్తరాఖండ్ 77శాతం, మహారాష్ట్ర 75.1 శాతం,పశ్చిమబెంగాల్ 71.8 శాతంలో ఉన్నాయి. భారత దేశంలో సైబర్ నేరాలు ఏవిధంగా విజృంభిస్తున్నాయో అధికారిక గణాంకాలే వెల్లడిచేస్తున్నాయి. జాతీయ నేర గణాంకసంస్థ (నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) గణాంకాల ప్రకారం 2011లో ఐటియాక్ట్ కింద 1791 సైబర్ నేర కేసులు నమోదైతే, 2012లో 2876 కేసులు నమోదయ్యాయి. ఒక్క యేడాదిలోనే 60శాతం పెరుగుదల నమోదైంది. 2008లో దేశవ్యాప్తంగా 288 సైబర్ నేరాలు నమోదైతే, 2009లో 420, 2010లో 966, 2011లో 1791, 2012లో 2876 కేసులు నమోదయ్యాయి. అంటే సైబర్ నేరాల తీవ్రత ఆందోళనకర స్థాయిలో పెరుగుతోందని స్పష్టమవుతోంది. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ సెక్షన్)



ప్రకారం2011లో 422 సైబర్ నేరాలునమోదైతే, 2012లో 601 సైబర్ నేరకేసులు నమోదయ్యాయి. అంటే ఒక్క యేడాది వ్యవధిలో 42.4శాతం పెరుగుదల నమోదయిందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. డబ్బు వ్యవహారాలు ఆన్‌లైన్ అయ్యేకొద్దీ, ఆర్థిక నేరాలు తీవ్రమవుతున్నాయి.ఆర్‌బిఐ నివేదిక ప్రకారం 2021-22లో రూ.60,414 కోట్ల మేర సైబర్ మోసాలు చోటుచేసుకున్నాయి. సైబర్ మోసగాళ్ల వల్ల డబ్బు కోల్పోయిన 75 శాతం మంది బాధితులకు ఆ సొమ్ము తిరిగి రావడం లేదు. లోకల్ సర్కిల్స్ అనే సంస్థ సైబర్ నేరాల బాధితులను మూడేళ్ల పాటు సర్వే చేయగా, వారిలో 74శాతం మందికి ఇప్పటికీ డబ్బు వాపస్ కాలేదని తెలిసింది.33శాతం మంది తమ బ్యాంక్ అకౌంట్, డెబిట్ లేదా క్రెడిట్‌కార్డు పాస్‌వర్డ్స్, ఆధార్, పాన్‌కార్డు నంబర్లను కంప్యూటర్‌లో దాచుకున్నారు. 11శాతం మంది ఈ వివరాలు అన్నింటిని మొబైల్‌లో భద్రపరుచుకున్నట్లు చెప్పారు. దీంతో సులభంగా వంచకులు, హ్యాకర్ల చేతికి అందడంతో వంచనకు గురవుతున్నారు. సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో సైబర్ దాడుల నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ మౌలిక సదుపాయాలను పరిరక్షించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం జాతీయ ఇంటర్నెట్ భద్రత వికాసం 2013ను రూపొందించి విడుదల చేసింది. తద్వారా సైబర్ భద్రత విధానం కలిగిన కొద్దిదేశాల్లో ఒకటిగా భారత్ నిలిచింది. నూతన విధానం కింద 14 సరికొత్త అంశాలను లక్ష్యాలుగా ప్రకటించింది.దేశ ఇంటర్నెట్ అస్థిరతను,ఆర్థిక అస్థిరతతో సమానంగా భావిస్తున్నట్లు పేర్కొంది.ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో కొన్ని లక్షల మంది ఇంటర్నెట్ భద్రతా నిపుణులతో కూడిన సమర్థ సిబ్బంది వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది.సాంకేతికశిక్షణ, సామర్థ్య నిపుణులతో ఈ లక్ష్యాన్ని సాధించాలని నిర్దేశించింది. సైబర్ భద్రతకు సంబంధించిన అన్ని వ్యవహారాలను ఒక జాతీయ నోడల్ ఏజెన్సీతో కలిసి సమన్వయం చేసుకుంటూ ఈ యంత్రాంగాలు పనిచేయాల్సి ఉంటుంది.సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రభుత్వం గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్‌లలో విస్తృతంగా అవగాహన కల్పిస్తుంది. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వారు వెంటనే టోల్‌ఫ్రీ 1930 నెంబర్‌కు కాల్ చేసి, వివరాలు తెలియచేస్తే 24 గంటల్లో డబ్బు తిరిగి ఇచ్చే అవకాశం ఉందని పోలీసులు వివరిస్తున్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలి. అప్పుడే న్యాయం జరుగుతుంది. గుర్తుతెలియని వ్యక్తులు పంపిని లింక్‌లను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయొద్దు.అవసరం లేని సమయంలో ఇంటర్నెట్‌ను ఆఫ్ చేసి పెట్టుకోవడం మంచిది. సామాజి మాధ్యమాల్లో వ్యక్తిగత సమాచారాన్ని అప్‌లోడ్ చేయకపోవడమే మంచిది. గోప్యత పాటించాలి.•

12-12Pg5exHNWMJQE:Layout 1 1/1/02 5:45 AM Page 1



# క్రిమినల్ చట్టాల సవరణ బిల్లులకు కేబినెట్ ఆమోదం



## నేడు లోక్‌సభకు రానున్న బిల్లులు

### వచ్చే వారం రాజ్యసభలో ప్రవేశపెట్టేందుకు నిర్ణయం

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెడుతున్న క్రిమినల్ చట్టాల సవరణ బిల్లులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అయితే హోంశాఖ స్థాయీసంఘం చేసిన రెండు సిఫారసులకు మాత్రం ఆమోదం తెలపలేదు. ప్రస్తుతం ఉన్న సవరణ బిల్లులతో యధావిధిగా ముందుకు పోవచ్చని హోంమంత్రి అమిత్‌షాకు అనుమతి నిచ్చింది. వ్యభిచారం, హోమోసెక్సువల్ సెక్స్‌లపై స్థాయీ సంఘం చేసిన సిఫారసులకు అటుప్రధాన మంత్రి మోడీ, ఇటు కేంద్ర కేబినెట్ రెండూ కూడా ఆమోదంతెలపలేదు. వ్యభిచారంశిక్షార్హమైన నేరంగా భారతీయ న్యాయసంహిత బిల్లులో పొందు పరచాలని యధావిధిగా కొనసాగించాలని స్థాయీ సంఘం సూచించింది. అయితే ఈ బిల్లులో ఈ అంశాన్ని సుప్రీంకోర్టు 2018లోనే కొట్టివేసింది. మహిళల పట్ల వివక్ష చూపించినట్లుగా ఉందని, లింగవివక్షవైపు దారితీస్తుందని, మహిళలను కించ పరిచినట్లుగా ఉందని ఈక్లాజ్‌ను తొలగించింది. అలాగే స్థాయీ సంఘం మరో సిఫారసు కూడా చేసింది. చట్టసమ్మతంకాని ధోరణులు ఐపిసిలోని సెక్షన్ 377ప్రకారం శిక్షార్హమైన నేరంగా పరిగణించాలని సూచించింది. అయితే సుప్రీంకోర్టు హోమో సెక్సువల్ సెక్స్‌ను నేరంగా పరిగణించకూడదని ఈ క్లాజ్‌ను తొలగించింది.

ఇద్దరు వయోజనుల పరస్పర అంగీకారంతో జరిగే ప్రక్రియ అని సూచించింది. అయితే స్థాయీ సంఘం మాత్రం పురుషులు, మహిళలు, ట్రాన్స్ జెండర్‌లలో ఈ వైఖరికి పాల్పడితే శిక్షార్హమైన నేరంగా పరిగణించాలని సూచించింది. ప్రధాని కార్యాలయంతోపాటు ప్రధాని, కేబినెట్ ఈసిఫార సుకు అంగీకరించలేదు. అందువల్ల ఐపిసి సెక్షన్ 377ను తొలగించాల్సి వచ్చింది. ఇక వ్యభిచారం లేదా శృంగారం అన్న పదంపై సుప్రీంకోర్టు గతంలోనే తీర్పులు ఇచ్చింది. భార్యను భర్త తన సంపదగా భావిస్తారని, మహిళల స్వయం సంపత్తి, ఆత్మగౌరవాన్ని కాదని శిక్షార్హంగా చూపించలేమని గతంలోనే వెల్లడించింది.

అయితే వివాహం అనేది ఎంతో పవిత్రమైనదని, భారతీయ సమాజ సాంప్ర దాయాలను పరిరక్షించేందుకు లింగవివక్షను పారద్రోలాలని స్థాయీ సంఘం సూచించింది. ప్రధాని, ఆయన కార్యాలయం, ఇతర కేబినెట్ సభ్యులు మాత్రం ఇందుకు అంగీకరించారు. వ్యవస్థీ కృత నేరాలు, ఉగ్రవాదం వంటి వాటినిర్వచనాలపై కొన్ని సవరణలు మార్పులు కూడాచేసారు. మొత్తం ఈ మూడు బిల్లులు కూడా లోక్‌సభలో బుధవారం ప్రవేశపెడ తారని, లోక్‌సభ ఆమోదం పొందిన తర్వాత వచ్చే వారం రాజ్యసభకు వెళుతుందని తెలుస్తోంది. కొత్తక్రిమినల్ చట్టాల సవరణ బిల్లులపై ఎంతో వివాదం నడుస్తున్నప్పటికీ ఈ బిల్లులు శీతాకాల సమావేశాల్లోనే ఆమోదింపచేసుకునేందుకు అధికార పక్షం అవిరళ కృషిచేస్తోంది.



## అలాగైతే బందీలు ప్రాణాలతో ఉండరు..

### ఇజ్రాయెల్‌కు హమాస్ హెచ్చరిక

**జెరూసలెం, డిసెంబరు 11:** గాజాలో హమాస్ మిలిటెంట్ల లక్ష్యంగా ఇజ్రాయెల్ తీవ్రంగా విరుచుకు పడుతోంది. ఉత్తర గాజాలో భూతల పోరాటం ఉధృతమైంది. దక్షిణ గాజాలో బాంబుల మోత మోగుతోంది. ఖైదీల విడుదల కోసం తాము చేసిన డిమాండ్లు నెరవేరకపోతే ఇజ్రాయెల్‌కు చెందిన బందీలు సజీవంగా గాజా నుంచి బయటపడలేరని హమాస్ బెదిరింపులకు పాల్పడింది. ఈ హెచ్చరికల తర్వాత కూడా సోమవారం ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించింది.

'మా ఖైదీల విడు దల, చర్చలులేకుండా ఇజ్రాయెల్ బందీలు సజీవంగా తమ స్వదేశానికి వెళ్లలేరు' అని హమాస్ బెదిరించింది. గాజాలో హమాస్‌చెరలో 137 మంది బందీలు ఉండగా, 7వేల మంది పాలస్తీనీయులు ఇజ్రాయెల్ జైళ్లలోఉన్నారు. అక్టోబరు 7న హమాస్ ఉగ్రదాడి అనంతరం గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. హమాస్ మిలిటెంట్లు వెంటనే ఆయుధాలు విడిచిపెట్టి లొంగిపోవాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు హెచ్చరించారు. హమాస్ ముగింపుదగ్గరపడిందని ఆయన అన్నారు. ఓ వైపు కాల్పుల విరమణను చేపట్టాలని అంతర్జా తీయంగా ఒత్తిడి వస్తున్నా ఇజ్రాయెల్ విరమించడం లేదు. కాల్పుల విరమణ కోసం ఐక్యరాజ్యసమితిలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అమెరికా అడ్డుకోవడంతో ఇజ్రాయెల్ సైన్యం దాడుల్ని తీవ్రతరం చేసింది. ఈ పోరులో తీవ్రంగా ధ్వంసమైన అల్‌షిఫా ఆసుపత్రిలో ఇప్పటికీ 30వేల మంది ఆశ్రయం పొందుతున్నారని కొన్ని కథనాలు వెలువడ్డాయి. 'మా జీవితం నరకప్రాయంగా ఉంది. ఆహారం, నీరు, కరెంటు లేదు. అనారోగ్యంతో బాధపడు తోన్న చిన్నారులకు ఔషధాలు అందడం లేదు' అని ఓ వ్యక్తి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 2.4 మిలియన్ల గాజా జనాభాలో 1.9 మిలియన్ల మంది తమ ఇళ్లను వదిలి పారిపోయారు. అందులో దాదాపు సగం మంది పిల్లలే ఉన్నారని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది. వారిని దక్షిణ గాజాకు వెళ్లిపొమ్మన్న ఇజ్రాయెల్, ప్రస్తుతం అక్కడ కూడా దాడులు చేస్తుండడంతో శరణార్థుల రక్షణ ప్రమా దంలో పడింది. హమాస్ ఆరోగ్య శాఖ తెలిపిన లెక్కల ప్రకారం ఈ యుద్ధంలో ఇప్పటివరకు 17,900 మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందారు.



## టిఎంసి ఎంపి మహువా సుప్రీంకు అప్పీలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** టిఎంసి నేత మహువా మొయిత్రా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడంపై ఆమె సోమవారం కోర్టులో పిటిషన్ వేశారు. ఆధారాల్లేకుండా వచ్చిన ఆరోపణలపై సరైన దర్యాప్తు చేయకుండానే తనపై చర్యలు తీసుకున్నారంటూ ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టాలని ఆమె సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరారు. ముడుపులు తీసుకుని అదానీ గ్రూపునకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో ఆమె ప్రశ్నలు అడిగారంటూ అభియోగాలు వచ్చాయి.

ఆ అభియోగాలపై విచారణ జరిపిన పార్లమెంట్ ఎథిక్స్ కమిటీ నిజమేనని నివేదిక సమర్పించగా పార్లమెంట్‌లో చర్చ జరిగిన తర్వాత లోక్‌సభ స్పీకర్ డిసెంబర్ 8వ తేదీన మహువా లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. సస్పెన్షన్ ముందు వరకు ఆమె పశ్చిమబెంగాల్‌లోని కృష్ణానగర్ ఎంపిగా ఉన్నారు. క్యాష్ ఫర్ క్వరీ కేసుకు సంబంధించిన తీర్మానానికి అనుకూలంగా సభ్యులు ఓటు వేసిన తర్వాత లోక్ సభలో హైడ్రామా నడిచింది.

ఎంపిలు తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయడంతో మొయిత్రా పార్లమెంట్ నుండి బహిష్కరించబడ్డారు. అదే సమయంలో ఆమె సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ విపక్ష సభ్యులు పార్లమెంట్ నుంచి వాకౌట్ చేసారు. కేసు మూలాలను తీసుకోకుండానే ఎథిక్స్ కమిటీ నన్ను ఉరి తీయాలని నిర్ణయించింది. సాక్ష్యమివ్వడానికి వ్యాపారిని పిలవడానికి అది నిరాకరించింది. ఈ కేసులో ఇప్పటికే సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ పిఇ దాఖలు చేసింది అని ఆమె వేటు సందర్భంగా వ్యాఖ్యానించారు.

## ఇక ప్రతి వారం కేంద్రపథకాల ఫీడ్‌బ్యాక్

### నమో యాప్‌పై అప్‌లోడ్ చేయాలని బిజెపి హైకమాండ్



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులనుంచి అభిప్రాయసేకరణ నేరుగా తీసుకోవాలని ప్రధాని మోడీ నిర్ణయించారు. ప్రతి శనివారం ప్రధానిమోడీ మన్‌కీబాత్‌తోపాటు వారి అనుభవాలను కూడా పంచుకుంటారు. బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు, రాష్ట్రయూనిట్ అధ్యక్షులు, పార్టీ తరపున ఎన్నికైన ముఖ్యమంత్రులకు ఈ సమాచారం తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో ప్రధాని నేరుగా సంభాషిస్తారని, ఆయన మనసులోని మాటనుకూడా వారికి తెలపడంతో పాటు వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటారన్నారు. ఇందు కోసం మూడువేలకుపైగా పబ్లిసిటి కమ్ ఎన్‌రోల్ మెంట్ వ్యాన్లను దేశవ్యాప్తంగా నడిపేందుకు నిర్ణయించారు. ఈ వీడియో వ్యాన్లు ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలగురించి వివరిస్తాయి. వారినికూడా ఈ లబ్దిపొందేందుకు ఎన్‌రోల్ చేసుకోవాలని ఆహ్వానిస్తాయి. జనవరి 2024 కల్లా దేశంలోని 2.70 లక్షల గ్రామాలను కవర్‌చేయాలని లక్ష్యం విధించారు. బిజెపి నాయకులకు ఇందుకు సంబంధించి హోర్డింగ్‌లు, పోస్టర్లు వేయడం ద్వారా భారీ ఎత్తున ఈ పథకంపై అవగాహన పెంచేందుకు కృషిచేయాలని, యాత్ర వారిప్రాంతాలకు వెళ్లేసరికి అత్యధిక సంఖ్యలో లబ్దిదారులు వచ్చేటట్లు చూడాలని బిజెపి ఆదేశించింది.

వికసిత్ భారత్ వ్యాన్‌ల ద్వారా ఇప్పటికే కోటిమందికిపైగా చేరుకున్నామని పార్టీ నాయకులు జెపి నడ్డాకు వివరించారు. ఎక్కువగ్రామీణ ప్రాంతాల్లోనే ఈ యాత్రలు ఏర్పాటుచేయాలని సూచించారు. అంతేకాకుండా ప్రధానిమోడీ నమో యాప్‌ను కూడా పథకాలకు సంబంధించి వన్‌స్టాప్ షాప్‌గా మారుస్తున్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికలకు వికసిత్ సంకల్ప్ యాత్రను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపికి మేలుజరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి బిజెపి రాజ్యసభ ఎంపి అనిల్‌జైన్‌ను ఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర యూనిట్లకు చేరువగా వెళ్లి ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి కేడర్ మొత్తం నమో యాప్‌ను సద్వినియోగంచేసుకునేలా చూడాలని కోరారు. నమో యాప్ జాతీయ కన్వీనర్ కుల్‌జీత్‌సింగ్ చాహల్ కూడా ఇందుకు సంబంధించి అనిల్‌జైన్‌తో సమన్వయం చేసుకుంటారు. వికసిత్ సంకల్ప్ యాత్ర ద్వారా వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను అప్‌లోడ్‌చేసేందుకు నమో యాప్‌ను వినియోగంచాలని ప్రధాని సూచించారు. బిజెపి క్షేత్రస్థాయి సైనికులు కూడా ప్రధానిమోడీతో నేరుగా సంప్రదించే వీలు ఈ యాప్‌తోనే వస్తుంది.

2024 ఎన్నికల ప్రచారంతోపాటు మొత్తంపార్టీ అనుబంధ విభాగాలను అప్రమత్తంచేయడంకోసం ఇపుడు కొత్తతరహా పబ్లిసిటీ వ్యాన్‌లతో కేంద్ర ప్రభుత్వపథకాలను ప్రచారంచేయడం ప్రధాన లక్ష్యంగా బిజెపినిర్ణయించింది.

## పుతిన్‌కు నెతన్యాహు ఫోన్..

### ఇరాన్‌కు సహకారంపై అసంతృప్తి



**టెల్ అవీవ్, డిసెంబరు 11:** ఇరాన్‌కు రష్యా సహకారం అందించడంపై ఇజ్రాయెల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ మేరకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఐక్యరాజ్యసమితిలో ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా రష్యా ప్రతినిధులు మద్దతు తెలపడంపై నెతన్యాహు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్, హమాస్ కాల్పుల విరమణ పాటించాలని శనివారం ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ తీర్మానానికి రష్యా మద్దతు ఇవ్వగా, అమెరికా వీటో అధికారంతో అడ్డుకుంది. ఇరాన్‌కు రష్యా సహకారం అందించడంపై కూడా ఇజ్రాయెల్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇది ప్రమాదకరమైన సహకారమని పుతిన్‌తో నెతన్యాహు చెప్పినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై పుతిన్ స్పందిస్తూ, ఇరువురి మధ్య ఉద్రిక్తతలు తగ్గించేందుకు రష్యా అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తుందని తెలిపారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దాన్ని ఖండించి తీరాలని పుతిన్ పేర్కొన్నట్లు మాస్కో తెలిపింది. ఉగ్రవాద చర్యలను ఎదుర్కొనే క్రమంలో సామాన్య పౌరులకు ఎలాంటి హాని కలగకుండా చూడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. అంతర్జాతీయ పర్యవేక్షణ బృందం గాజాలో పర్యటించి అక్కడి పౌరులకు అందుతున్న మానవతా సాయాన్ని పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని కూడా రష్యా విదేశాంగ శాఖ అభిప్రాయపడింది.

మరోవైపు హమాస్ ఉగ్రవాదులకు నెతన్యాహు తీవ్ర హెచ్చరికలు చేశారు. హమాస్ ఉగ్రవాదులంతా వెంటనే ఆయుధాలు విడిచిపెట్టి లొంగిపోవాలని, పాలస్తీనియన్ గ్రూప్ ముగింపు దగ్గరపడిందని హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా పదుల సంఖ్యలో హమాస్ ఉగ్రవాదులు తమ బలగాల ఎదుట లొంగిపోయినట్లు ఆయన చెప్పారు. అయితే మిలిటెంట్లు లొంగిపోయినట్లు ఇజ్రాయెల్ ఇంత వరకు సాక్ష్యం చూపెట్టలేదు. మరోవైపు తమవారు లొంగిపోయినట్లు వస్తున్న వార్తలను హమాస్ తోసిపుచ్చింది.

## బిజెపి దగ్గరున్న లక్షకోట్ల నల్లధనం మాటేమిటి?

### థాకరే వర్గం నేత సంజయ్‌రౌత్ సూటిప్రశ్న




**పూణె, డిసెంబరు 11:** ఇండియా కూటమి నాయకుడివద్ద 200 కోట్లు లభ్యం అయితే భారతీయ జనతాపార్టీ వద్దఉన్న నల్లధనం సుమారు లక్ష కోట్లకుపైబడి ఉంటుందని శివసేన థాకరే వర్గంనేత సంజయ్‌రౌత్ ఆరోపించారు. ఆదాయపు పన్నుశాఖ దాడులపై ఆయన మాట్లాడుతూ ఈ దాడులను కాంగ్రెస్ రాజ్యసభ ఎంపి, ధీరజ్‌సాహు, ఆయన డిస్టిలరీ బిజినెస్‌కుసంబంధించినవని ఈ వ్యాపారం మొత్తం ఆయన సంతానంపర్యవేక్షిస్తారని అన్నారు. ఇప్పటివరకూ 335 కోట్లు లెక్కలు లేని ధనాన్ని స్వాధీనంచేసుకున్నారు. బిజెపి ఇంటిపైకప్పులపైకి ఎక్కిమరీ ధీరజ్‌సాహు కేస్‌ను అదేపనిగా ప్రచారం చేస్తోందని, అదే ఎన్సీపీ నాయకుడు ప్రఫుల్ పటేల్‌కు సంబంధించి ఉన్న 400 కోట్ల కేసు గురించి ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించారు. తాను డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌కు ఇదే విషయమై లేఖరాయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేకు వ్యతిరేకగా దాఖలయిన అనర్హత పిటిషన్లపై మాట్లాడుతూ అనేకమంది థాకరేవర్గం నుంచి వీడిన ఎమ్మెల్యేలు ఏక్‌నాథ్ షిండేతోపాటు వెళ్లారని, అధికార కూటమి నేతలు ఈ శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో సొంతపార్టీవారే ప్రస్తావించాలని తపనపడుతున్నారన్నారు. ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. అజిత్‌పవార్, జయంత్‌పాటిల్, దిలిప్ వాల్సే పాటిల్, సునీల్ తత్కరే వంటివారు షిండే సిఎం కావడం అంగీకరించరని, మహావికాస్ అగాడిప్రభుత్వంలోనే వారు ఈ అంశాన్ని ప్రస్తావించారని సంజయ్‌రౌత్ గుర్తుచేసారు.

## రాజ్యసభలో జమ్ముకాశ్మీర్ బిల్లులు ప్రవేశపెట్టిన అమిత్‌షా



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** పార్లమెంటు శీతకాల సమావేశాల్లోఎనిమిదోరోజు కీలకమైన బిల్లులు ప్రవేశపెట్టారు. జమ్ముకాశ్మీర్ రిజర్వేషన్ల సవరణ బిల్లు, జమ్ముకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లులు రాజ్యసభలో హోంమంత్రి అమిత్‌షా ప్రవేశపెట్టారు. అధికరణంరద్దును సవాల్‌చేస్తూ దాఖ లైన పిటిషన్లను విచారించిన సుప్రీం ధర్మాసనం కేంద్రనిర్ణయం రాజ్యాంగబద్ధమేనన్న తీర్పును వెలువరించడంతో అధికార ఎన్డీయేకు కొండంత ఊరట లభించింది. ఈ బిల్లులను రాజ్యసభలో చర్చకు ప్రవేశపెట్టి ఆమోదింపచేసుకునేందుకు అధికారపక్షం కసరత్తులు ముమ్మరంచేసింది. ఈ బిల్లులతోపాటే జలవనరుల స్థాయీ సంఘం నివేదిక, జలశక్తి గ్రాంట్ల డిమాండ్, జలవనరుల శాఖ, నదుల అభివృద్ధి, గంగా ప్రక్షాళణ కార్యాచరణ వంటివి గుమన్‌సింగ్ దామోర్‌ప్రవేశపెడతారు. ఇక జమ్ముకాశ్మీర్ బిల్లులపరంగాచూస్తే ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లతోపాటు నియామకాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు, వృత్తి నైపుణ్య సంస్థల్లో నివాసాలు వంటి వాటిపై చర్చలుంటాయి. ఈ రిజర్వేషన్ల బిల్లులో రెండో సెక్షన్‌ను సవరించారు. క్షీణించిన అణగారిన వర్గాలు (సామాజికకులాలు) అన్నది చేర్చారు. ఇతర వెనుకబడిన తరగతుల కేటగిరీలో వీటినిచేర్చారు. తర్వాత జమ్ముకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లు చర్చకు వస్తున్నది. హోంమంత్రి రాజ్యసభలో ఈబిల్లులపై చర్చకు ప్రవేశపెట్టారు.

## భూటాన్ సరిహద్దుల్లోకి చొరబడిన చైనా




### ఓవైపు చర్చలు జరుగుతుంటే.. మరోవైపు గ్రామాలు, ఔట్‌పోస్టులు నిర్మాణం

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** పొరుగు దేశాల భూభాగాలను కబ్జాచేయడం చైనాకు వెన్నతో పెట్టిన విద్య. విస్తరణ కాంక్షతో రగిలిపోయే డ్రాగన్.. పక్క దేశాల ప్రాంతాలను తమవిగా చెప్పుకుంటూ జెండా పాతేయడం అలవాటుగా చేసుకుంది. భూటాన్‌తో సరిహద్దు వివాదంపై ఓపక్క చర్చలు జరుగుతుంటే.. తాజాగా, ఉత్తర భూటాన్‌లోని జకర్లుంగ్ వ్యాలీలో అనుమతి లేని నిర్మాణ కార్యకలాపాలను చైనా చేపట్టినట్టు ఉపగ్రహ ఫొటోలు బయట పెట్టాయి. అరుణాచల్‌ప్రదేశ్ నుంచి 50 కి.మీ. దూరంలో ఉన్న భూటాన్ తూర్పు సరిహద్దు.. ఈ ప్రాంతంలో చైనా చర్యలను అంగీకరించడం తప్ప థింపునకు వేరే మార్గం లేదని శాటిలైట్ ఫొటోలు సూచిస్తున్నాయి.

'ఇంతకుముందు పశువుల కాపరుల చర్యల ఆధారంగా ఒక ప్రాంతాన్ని తమదిగా చైనా వాదించేది.. కానీ, ఇవి మునుపెన్నడూ లేని చర్యలు.. ఏకపక్షంగా భూభాగాన్ని స్వాధీనం చేసుకుని, గ్రామాలు, సైనిక బ్యారక్‌లు, ఔట్‌పోస్టులతో స్థిర ఆవాసాలను ఏర్పాటు చేసుకుని ఆక్రమణకు పాల్పడుతోంది' అని యూనివర్సిటీ ఆఫ్ లండన్‌లోని స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ (ఎస్ఓఎఎస్) టిబెటన్ చరిత్ర నిపుణుడైన ప్రొఫెసర్ రాబర్ట్ బార్నెట్‌కి అన్నారు. 'జకర్లుంగ్ బేయుల్ ఖెంపాజోంగ్‌కు ఆనుకొని ఉంది.. ఇది భూటానీలకు ముఖ్యమైన సాంస్కృతిక, మతపరమైన ప్రాంతం. సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన ఈ ప్రాంతం తమదేనంటూ చైనా ఇటీవల వివాదాస్పద వాదన తెరపైకి తెచ్చింది.. దీనిపై ప్రతిస్పందనకు సంబంధించి కొన్ని ఎంపికలు ఉన్నాయని తెలుసు' అని ఆయన పేర్కొన్నారు.

మాక్సర్ టెక్నాలజీ నివేదికలోని శాటిలైట్ ఫొటోలు జకర్లుంగ్ లోయలో చైనా భౌతిక ఉనికిని రెండేళ్లగా ఎలా పెంచుకుందో చూపిస్తుంది. ఈ నెల 7వ తేదీనాటి చిత్రాలు.. నివాస గృహాలుగా కనిపించే కనీసం 129 భవనాలు, కొద్ది దూరంలో ఉన్న రెండో ఎన్‌క్లేవ్‌లో నిర్మాణంలో ఉన్న కనీసం 62 భవనాలను చూపుతున్నాయి. 2021 ఆగస్టుకు ముందు అక్కడ ఎటువంటి భవనాలు లేవని గత ఫొటోలు వెల్లడించడం గమనార్హం. 'ఈ గ్రామాలు కేవలం ఔట్‌పోస్టుకావు.. చైనా ప్రాదేశిక ఆశయాలకు మద్దతు ఇచ్చే సమగ్ర పర్యావరణ వ్యవస్థను ఏర్పరుచుకునే సమగ్ర భాగాలు.. భూటాన్ ప్రకృతి స్థలాకృతి మరింత దోహదం చేస్తుందని ఈ అభివృద్ధి కార్యకలాపాల పూర్తిస్థాయి అని నొక్కి చెబుతుంది' అని డామియన్ సైమర్ చెప్పారు. తన భూభాగంలోకి చైనా చొరబాటన్లను భూటాన్ ముగించే ప్రయత్నంలో వారితో సంబంధాలను పెంచుకున్న సమయంలో కొత్త ఫొటోలు వెలుగులోకి వచ్చాయి. ఈ యేడాది అక్టోబరులో విదేశాంగ మంత్రి తండిదోర్జీ భూటాన్‌కు తొలిసారిగా బీజింగ్‌కు వెళ్లారు. అదే నెలలో ప్రధానమంత్రి లోటే షెరింగ్ మాట్లాడుతూ..'ఇటువైపు భూటాన్, ఆవైపు చైనాను చూడాలని మేము ఆశిస్తున్నాం.. ప్రస్తుతం అది దగ్గరగా లేదు' అని వ్యాఖ్యానించారు. విశేషమేమిటంటే షెరింగ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో.. బీజింగ్, థింపు భూమార్పిడికి అంగీకరించే అవకాశాన్ని తిరస్కరించలేదు. డోక్లామ్ పీఠభూమి మరింత దక్షిణాన ఉంది. నవంబరులో భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నంగ్యేల్ వాంగ్‌చుక్ భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ఉమ్మడి ప్రకటనలో కొనసాగుతున్న సరిహద్దు చర్చల వివరాలు పేర్కొనలేదు. అయినప్పటికీ ఇరుపక్షాలు 'ద్వైపాక్షిక సహకారం, పరస్పర ప్రయోజనాల ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై చర్చలు జరిపాయి.

ఇక, 2017లో భారత్, చైనా దళాల మధ్య రెండున్నర నెలలపాటు డోక్లామ్ వద్ద ప్రతిష్టంభన కొనసాగింది. డోక్లాం త్రికూడలిలో అక్రమంగా చైనా చేపట్టిన రహదారుల నిర్మాణాన్ని భారత సైన్యం అడ్డుకుంది. ఇది ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారితీసింది.

## పంజాబ్ సరిహద్దుల్లో 95 డ్రోన్లు రికవరీ

**చండీఘర్, డిసెంబరు 11:** పంజాబ్‌ప్రాంతంనుంచి సుమారు 95 డ్రోన్లను స్వాధీనంచేసుకున్నట్లు బిఎస్ఎఫ్ పశ్చిమకమాండ్ డైరెక్టర్ జనరల్ యోగేష్‌బహాదూర్ ఖురానియా వెల్లడించారు. కీలక ప్రాంతాల్లో సిబ్బందిని పెంచి నిరంతరగస్తీవల్లనే ఇది సాధ్యం అయిందన్నారు. మత్తుమాదకద్రవ్యాల స్మగ్లింగ్‌ను అరికట్టాలంటే ముందు డ్రోన్లను రికవరీచేయాలని ఆదిశగానే బిఎస్ఎఫ్ కృషిచేసిందన్నారు. పశ్చిమకమాండ్ బిఎస్ఎఫ్ సరిహద్దు నిర్వహణలో కీలకంగాపనిచేస్తోంది. కాశ్మీర్, జమ్ము, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లోని భారత్ పాకిస్థాన్ సరిహద్దును పర్యవేక్షిస్తోంది. పంజాబ్, రాజస్థాన్, జమ్ము రాష్ట్రాల్లో డ్రగ్స్ స్మగ్లింగ్‌ను అరికట్టడం సవాల్‌గా మారిందని, ముందు డ్రోన్లను రికవరీచేస్తే ఈసమస్య మూలాన్ని అరికట్టవచ్చని అందుకే డ్రోన్లను రికవరీచేసినట్లు తెలిపారు. రాష్ట్ర పోలీసులు, బిఎస్ఎఫ్ సంయుక్త ఆపరేషన్‌లో 95 డ్రోన్లను స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. ముందు ఎక్కడెక్కడ ఈ అక్రమ లావాదేవీలు జరుగుతున్నాయో వాటన్నింటినీ గుర్తించామని, తర్వాత అటుగా నిఘా పెంచితే డ్రోన్లు పట్టుబడ్డాయని ఆయన అన్నారు. అంతకుముందు బిఎస్ఎఫ్ బృందాలు కేవలం సరిహద్దు గస్తీకి మాత్రమే నియమించడం జరిగిందని ఇపుడు డ్రోన్ల రికవరీలో కూడా కీలకంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. సమగ్ర ప్రామాణిక ఆపరేషన్ వ్యవస్థతో వీటన్నింటినీ సాధించామన్నారు. సాంకేతిక, మానవవనరుల వినియోగంతోడ్రోన్లు ఎక్కడినుంచి వస్తున్నాయన్నది గుర్తించి పట్టుకోగలిగామన్నారు. పెద్దడ్రోన్లు మూడు నుంచి ఐదు కిలోల డ్రగ్స్‌ను మోసు కొచ్చేవని, ఇపుడు రానురాను 500గ్రాముల బరువు మాత్రమే తీసుకొచ్చే చిన్న డ్రోన్లు కూడా వచ్చాయ న్నారు.

చిన్న డ్రోన్లు కారుచౌకగా లభిస్తాయని, అంతేకాకుండా డ్రోన్‌ను కూల్చినా తక్కువ డేమేజి అవుతుందని అందువల్లనే చిన్న డ్రోన్లను గుర్తిం చడం కూడా కష్టమేనన్నారు. సరిహద్దుగ్రామాల్లో నివసిస్తున్న రైతులను ఆయన ప్రశంసించారు. వాళ్లే మాకు కళ్లు చెవులుగా పనిచేసారన్నారు. 755 కిలోల మత్తుఉత్పత్తులు, 15 రైఫిల్స్, 38 పిస్తోళ్లు డ్రోన్లనుంచి స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. అంతేకాకుండా 36మంది పాకిస్థానీయులను అరెస్టు చేసామని, సరిహద్దులమీదుగా చొరబడుతున్న తొమ్మిది మందినిమట్టుబెట్టినట్లు ఆయన తెలిపారు.

12-12Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:15 AM Page 1



## మృత్యుంజయునికి విశేష అభిషేకాలు



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిటలాడింది. ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. ముఖ్యంగా సోమవారం ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తులు అభిషేకాల్లో పాల్గొనటానికి'పరుగులు తీస్తుంటారు. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

## కార్తీక మాసం చివరి సోమవారం పోటెత్తిన భక్త జనం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం సందర్భంగా చివరి సోమవారం కావడంతో ఆలయం భక్త జనంతో నిండింది. శివనామస్మరణతో దద్దరిల్లింది. ఆలయం శివరాత్రిని మరపించింది. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తు తాకిడి అధికంగా చోటు చేసుకుంది. సాధారణంగానే శ్రీకాళహస్తీ నది పరిసరాలు ఓంకార నాదం, శివనామస్మరణతో దద్దరిల్లాయి. వేకువ జామునుంచి కర్నాటక, తమిళనాడు నుంచి తరలి వచ్చిన భక్త జనం జీవనది సువర్ణముఖిలో వరదనీటిలో స్నానమాచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. నాలుగు గంటలకే ఇఓ కె.యస్.రామారావు ఆలయంలో గోపూజను పర్యవేక్షించారు. సిబ్బందికి బాధ్యతల్ని అప్పగించారు. గోపూజ అనంతరం భక్తుల్ని సర్వదర్శనానికి అనుమతించారు. కాగా



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ

శ్వరాయలంలో సోమవారం గుక్కతిప్పుకునే వీలు లేని విధంగా రాహు కాలంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటారు. కార్తీక మాసం చివరి సోమవారం కావటంతో ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటుచేసుకుంది. ఓ వైపు భక్తుల తాకిడి మరో వైపు కోటి బిల్వార్చన, కుంకుమార్చనల వేద మంత్రాలతో దద్దరిల్లింది. మరో వైపు శివయ్య సన్నిధిలో దీపం వెలిగిస్తే మంచిదనే భావంతో మహిళలు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. దాంతో వారికి సదుపాయాలు కల్పించటంలో ఆలయ ఇఓ కె.యస్.రామారావు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అం జూరు తారక శ్రీనివాసులు వారి సిబ్బంది పర్యవేక్షించారు.

**ఎటు చూసినా శివనామస్మరణే:** సోమవారం శ్రీకాళహస్తి పట్టణం, ఆలయ పరిసరాల్లోని నాలుగుమాడావీధులు, సన్నిధివీధి, సువర్ణముఖి ఐదుగంటల నుంచి స్వామి అమ్మవార్లకు ఆలయం తరపున అభిషేకాలు ప్రారంభించారు. ఆయన ఆలయంలోని తిష్టవేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పర్యవేక్షించారు. ఇక ప్రసాదాల తయారి కేంద్రంలో సిబ్బందికి ముచ్చెమటలు పట్టాయి. అంచనాలకు మించి భక్తులు రావటంతో భారీ ఎత్తున ప్రసాదాల అమ్మకాలు జరిగాయి.

**ప్రసాదాలతో పాటు నిత్యాన్నదానం:** ఆలయానికి వచ్చిన భక్తులు ఇబ్బంది పడకుండా దేవస్థానం బస సదుపాయాలతో పాటు ఏర్పాటు చేసిన నిత్యాన్నదానం ఎంతో ఉపయోగకరంగా ఉంది. గతంలో ఒక్కపూట మాత్రమే అందించే సదుపాయాల్ని నేడు విస్తృతం చేశారు. మధ్యాహ్నం భోజనాలతో పాటు సాయంత్రం రాత్రి అల్పాహారం వసతి కల్పించారు. దాంతో భక్తులు ఎంతో సంతోష పడుతున్నారు. అయితే చుట్టుపక్కల వ్యాపారులు మాత్రం నొచ్చుకుంటున్నారు.

## భక్తితన్మయత్వంలో మల్లాది సోదరుల గానామృతం



దుర్గమ్మను కీర్తిస్తూ మల్లాది సోదరులు గానం చేస్తున్న దృశ్యం, తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌కు దుర్గమ్మ ప్రసాదం, మెమొంటోతో అందజేస్తున్న ఎంపి మిథున్ రెడ్డి

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** విజయవాడ నగర శాస్త్రీయ సంగీత ప్రియులకు మల్లాది సోదరుల గానామృతం భక్తితన్మయత్వంలో ఓలలాడించింది. మినిస్ట్రీ ఆఫ్ టూరిజం భాగస్వామ్యంతో దుర్గమ్మ ఆలయ నేతృత్వంలో నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో భాగంగా

**మాస శివరాత్రి ఉత్సవాలు:** కార్తీకమాసంలో ఏటా అమావాస్య ముందు వచ్చే చతుర్దశి తిథిన నిర్వహించే మాస శివరాత్రి ఉత్సవాలను దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున సాయం కాలం ఆలయ రాజగోపురం ముందు అన్న ప్రసాద వితరణ చేశారు.

**దుర్గమ్మ సన్నిధిలో విఐపిలు:** బెజవాడ దుర్గమ్మ ను సోమవారం లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ పెద్దిరెడ్డి మిధున్‌రెడి , తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లతో పాటు సినీ నటుడు వెంకటేష్, సైంధవ్ చిత్రబృందం దర్శించుకున్నారు. వారికి ఆలయమర్యాదలతో స్వాగతం పలికిన తరువాత దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసి, తదుపరి దుర్గమ్మ ప్రసాదం,శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**చివరి కార్తీక సోమవారం భక్తుల రద్దీ :** దుర్గమ్మ ఆలయంలో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున దుర్గమ్మను దర్శించుకున్నారు. దుర్గమ్మకు అర్చకస్వాములు నిత్యోత్సవాలైన ఖడ్గమాల పూజ, కుంకుమపూజ, సుప్రభాతం, శాంతికళ్యాణాలను వేదోక్తంగా నిర్వహించారు. అదేవిధంగా పవిత్ర కార్తీకమాసంలో అర్చకస్వాములు లోకంసంక్షేమంగా వుండాలని ప్రార్ధిస్తూ వేదోక్తంగా సహస్ర లింగార్చనను నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యా కాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

**నిత్యాన్నదానానికి లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన జి స్యూనారాయణ ఆయన కుటుంబ సభ్యులు సోమవారం విరాళంగా అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం చేయించిన తరువాత శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేసి వేదాశీర్వచనాలు పలికారు.



సినీ హీరో వెంకటేష్‌కు, చిత్రబృందానికి దుర్గమ్మ మెమొంటో అందిస్తున్న దృశ్యం



దాతలకు శ్రీ అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# రైతులను ఏం ఉద్ధరించారో బహిరంగ చర్చకు రెడీ

### మంత్రి 'కాకాణి'కి టిడిపి నేత బుచ్చయ్య చౌదరి ప్రతిసవాల్

### తుఫాన్ నష్టాన్ని రాష్ట్రప్రభుత్వమే భరించాలి

### రైతులకు తక్షణమే రూ.10వేల కోట్ల ఆర్థికసాయం ప్రకటించాలి



**అమరావతి, డిసెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** అసలు సిసలైన రైతుద్రోహి సిఎం జగన్‌అని, తన తప్పులు,అసమర్ధతను ఇతరులపై నెడుతూ గోబెల్స్ ప్రచారానికి పాల్పడుతున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు ,ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి దుయ్యబట్టారు. నిన్నటివరకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి ఎవరో కూడప్రజలకు తెలియదని, కాకాణి గోవర్ధన్‌రెడ్డి లాంటి వ్యక్తి సవాల్‌కు తాను సిద్ధమని, దమ్ము,ధైర్యముంటే కాకాణి తాను చెప్పిన అంశాలపై తగిన ఆధారాలతో బహిరంగ చర్చకు రావాలని అన్నారు. ఆయనతో ప్రజల సమక్షంలో చర్చకు తాను సిద్ధమని మంత్రి కాకాణికి ప్రతిసవాల్ విసిరారు. సోమవారం బుచ్చయ్య చౌదరి టిడిపి జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆలుగడ్డకు ,ఉల్లిగడ్డకు తేడాతెలియని సిఎం జగన్ రైతుల్ని, వ్యవసాయాన్ని ఉద్ధరించారా కాకాణి? అంటూ నిలదీశారు. తుఫాన్‌కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంతమేర రైతులు నష్టపోయారో వ్యవసాయశాఖ మంత్రికి తెలుసునా?అని అన్నారు. తుఫాన్ ముందస్తు చర్యలు ,నష్టనివారణ చర్యలు తీసుకోవటంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. మరలా 18వతేదీన మరో తుఫాన్ ప్రభావం రాష్ట్రంపై పడుతుందని వాతావరణశాఖ హెచ్చరించిందని, అపుడు ఈ ప్రభుత్వం ఈసిఎం ఎలా స్పందిస్తారో ?చూడాలన్నారు.

**రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే మూడవస్థానం, కౌలురైతుల ఆత్మహత్యల్లో రెండోస్థానం:** రైతుల నుంచిధాన్యం సేకరించటంలో, సకాలంలో వారికి డబ్బులు చెల్లించటంలో కూడ జగన్‌రెడ్డి అతని ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. తేమశాతంపేరుతో, గోతాలు ,రవాణా ఖర్చుల ముసుగులో ధాన్యంరైతుల్ని దారుణంగా దోచుకున్నారన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ , పంటనష్టపరిహారం అందించటంలో విఫలమయ్యారన్నారు. మిగ్‌జాం తుఫాన్ వల్లజరిగిన నష్టాన్ని తక్కువగా చూపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మనకంటే చిన్న రాష్ట్రమైన తెలంగాణ కోటి టన్నుల ధాన్యం సేకరిస్తే, ధాన్యాగారంగా పిలవబడే ఆంధ్రప్రదేశ్ 36లక్షల టన్నులకు మించి సేకరించలేదన్నారు. మొన్నటికి మొన్న కూడ తూర్పుగోదావరి జిల్లా పలివెల గ్రామంలో ధాన్యం రైతులు ధర్నాచేశారన్నారు. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలో మూడవస్థానంలో ఉందని, కౌలురైతుల ఆత్మహత్యల్లో రెండోస్థానంలో నిలపడమేనా కాకాణి వ్యవసాయ రంగంలో సాధించామని చెబుతున్న పురోగతి? అని ప్రశ్నించారు. కాకాణి నోటికొచ్చినట్టు మాట్లాడితే అబద్ధాలు నిజాలు అవుతాయనుకుంటున్నారన్నారు. తుఫాన్‌వల్ల జరిగిన నష్టాన్ని జగన్‌రెడ్డి ప్రభుత్వమే భర్తీ చేయాలని, నష్టపరిహారంగా ప్రభుత్వం తక్షణమే రాష్ట్ర రైతాంగానికి రూ.10వేల కోట్ల ఆర్థికసాయం అందించాలని అన్నారు. కూలిపోయిన ఇళ్లకు రూ.5లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలన్నారు. చనిపోయిన పశువులు, ఇతర జంతువులకు కూడ తగిన నష్టపరిహారంఅందించాలని డిమాండ్ చేశారు. మరలా పంటలు వేసుకోవటానికి అవసరమైన విత్తనాలను ఉచితంగాఅందించాలన్నారు. వాణిజ్య పంటలు కోల్పోయిన రైతులకు తమ అధినేత చంద్రబాబు కోరినవిధంగా తక్షణమే పరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. టిడిపి ప్రభుత్వం రాగానే రైతాంగానికి, వ్యవసాయానికి అండగా నిలుస్తుందన్నారు.అవసరమైతే రైతుల అప్పుల్ని రీషెడ్యూల్ చేయించి,వడ్డీమాఫీ చేసే బాధ్య తను టిడిపి ప్రభుత్వం తీసుకుంటుందని బుచ్చయ్య చౌదరి వెల్లడించారు.

## పుంగనూరు అభివృద్ధిలో సిఎం చొరవ శ్లాఘనీయం:మంత్రి పెద్దిరెడ్డి

### అభివృద్ధి సంక్షేమం దిశగా రాష్ట్రం పయనం

### నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ప్రత్యేక ఏర్పాట్లు

**రొంపిచర్ల, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** పుంగనూరు అభివృద్ధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి చొరవ శ్లాఘనీయమని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలో రూ.10కోట్లతో పూర్తయిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అంకితం చేసారు. రాష్ట్రం కష్టకాలంలో వున్నప్పటికీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళులా ముందుకు సాగుతోందన్నారు. అభివృద్ధిలో పుంగనూరు చరిత్రలో నిలచేలా చర్యలు తీసుకొన్నామన్నారు. ప్రజలు, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలనే వుద్ధేశ్యంతో కోట్లాది రూపాయలు వెచ్చించి విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోనే మంచినీటి సమస్యను అధిగమించేందుకు ఇప్పటికే ప్రతి గ్రామంలోనూ ఓవర్‌హెడ్‌ట్యాంకు నిర్మించామనీ, త్వరలో ఇంటింటికీ కొళాయి ఏర్పాటు చేసే కార్యక్రమానికి రూపకల్పన జరగుతోందన్నారు. పుంగనూరు దాహార్తి, సాగునీటి అవసరాల కోసం ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి తన సొంత నియోజకవర్గం నుంచి నీరందిస్తామని తెలిపి గొప్ప మనస్సును చాటుకొన్నారని గుర్తు చేసారు. కులం, మతం, ప్రాంతం ఆఖరికీ రాజకీయ పార్టీలను చూడకుండా పారదర్శక పాలన ఆయన సొంతమన్నారు. రాబోయే ఎన్నికల్లో గతం కంటే అధిక సీట్లతో వైకాపా ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేసారు. పెండ్లికనుమ వద్ద రూ. 3.3కోట్లు, బండకిందపల్లి వద్ద రూ. 3.29కోట్లతో నిర్మితమైన విద్యుత్ సబ్‌స్టేషన్లను ప్రారంభించారు. అదే విధంగా రూ. 15లక్షలతో నిర్మించిన 3స్వచ్ఛమంచినీటి కేంద్రాలు, రూ. 20.80లక్షలతో నిర్మించిన 3వైఎస్సార్, 2ఆర్‌బికే, గ్రామసచివాలయం, అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు, రూ. 1.20కోట్లతో నిర్మించిన షాదీమహల్‌ను మంత్రి పెద్దిరెడ్డి ప్రారంభించారు.



ప్రారంభోత్సవం చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

## మీ పార్టీ అధ్యక్షుడిని మార్చినా గెలుపు అసాధ్యం: అచ్చెన్నాయుడు ట్వీట్

**అమరావతి, డిసెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా అధిష్టానం నిర్ణయాలపై తెదేపా సీనియర్‌నేతలు స్పందించారు. ఈమేరకు సోమవారం పొద్దుపోయాక ట్వీట్ చేశారు.. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు స్పందిస్తూ వైకాపా అసెంబ్లీ అభ్యర్థులను కాదు కదా..స్వయంగా ఆ పార్టీ అధ్యక్షుడిని మార్చినా గెలుపు అసాధ్యం 'అనిపేర్కొన్నారు. ఇంకా మూడు నెలలో గడువు ఉందని అచ్చెన్నాయుడు పోస్ట్ చేశారు.

### ఎంతమందిని మార్చినా ఫలితం సున్నా: నరేంద్ర

టిడిపి సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర కూడ స్పందించారు. మీ ప్రభుత్వాన్ని మార్చాలని ప్రజలు డిసైడ్‌అయిన తర్వాత మీరు ఎంతమందిని మార్చినా ఫలితం సున్నా అని పేర్కొన్నారు. ప్రజావ్యతిరేకత ఉందని అభ్యర్థులను మార్చుకుంటూ పోతేపులివెందులతో సహాయమొత్తం 151 మందిని మార్చాల్సిందే అని నరేంద్ర ట్వీట్ చేశారు.



ఉపాధ్యాయుడిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

## జగన్‌రెడ్డి.. ఇప్పటికైనా మేలుకో..

### ఉపాధ్యాయుల్ని ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి తెచ్చావ్..

### ఆత్మహత్య యత్నం చేసిన మల్లేష్‌కు సునీత పరామర్శ

**అనంతపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో** పిల్లలకు చదువులు చెప్పి.. సమాజంలో గౌరవప్రదంగా బతుకుతున్న ఉపాధ్యాయుల్ని ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి సీఎం జగన్‌రెడ్డి తీసుకొచ్చాడని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎస్ రద్దు చేయకుండా వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం చేస్తున్న వేదింపులు తాళలేక ఆత్మహత్యాయత్నం చేసిన ఉపాధ్యాయుడు బోయ మల్లేష్‌ను ఆమె పరామర్శించారు. ప్రభుత్వాసుపత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఆత్మహత్యాయత్నంకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యంచెప్పి వారికి 50వేలు ఆర్థిక సహాయం ప్రకటించగా ఆ సహాయాన్ని కూడా అందుకోకుండా బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులంటే సమాజంలో ఒక గౌరవం ఉండేదని, కానీ జగన్ రెడ్డి వచ్చిన తర్వాత వారితో చేయరాని పనులు చేయిస్తూ అవమాన పరిచారన్నారు. మీరు మీ ఎమ్మెల్యేలు దోచుకున్నట్టుగా సామాన్య, ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి ఉండదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికైనా జగన్‌రెడ్డి మేల్కొని ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇప్పుడున్న కష్టాలు చూసి కుంగిపోవద్దని, వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమని, మీ అందరికీ న్యాయం చేస్తామన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఆత్మహత్యాయత్నం సరికాదు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో** .ప్రభుత్వ, ఉపాధ్యాయులకు తమకు ఏదైనా సమస్య ఉన్నప్పుడు ఆత్మహత్యాయత్నం సరికాదని, రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓ టుతోనే సమస్య పరిష్కారం అవుతుందని సిపిఐ రాష్ట్రకార్యదర్శికె.రామకృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆత్మహత్యయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయ బోయ మల్లేష్‌ను సోమవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు సిపిఎస్‌నురద్దు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సిపిఎస్‌ను రద్దు చేయకుండా ప్రభుత్వ ఉపాధ్యాయుల ఉద్యోగులను తీవ్రంగా మోసం చేసిన సంగతితెలిసిందేఅన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు సి.నారాయణ స్వామి, నగర అధ్యక్షులు ఎస్.శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడిని పరామర్శిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

# వరదలపై విష ప్రచారాలను మానండి

### ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాలపై పచ్చ ప్రతికలు కొన్ని విష ప్రచారం చేస్తున్నాయని వెంటనే ఇలాంటి విష రాతలు మానుకోవాలని ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా వత్సవాయి మండలం మంగొల్లులో సోమవారం ఏర్పాటుచేసిన వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఉదయభాను పాల్గొని ప్రసంగించారు. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేయటం తగదన్నారు. తుఫాను వలన నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సిఎం ఇప్పటికే తగిన కార్యాచరణ రూపొందించారన్నారు. ప్రజలకు మంచిచేస్తుంటే ఓర్వలేక పచ్చ అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని, రాబోవు ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.



వై ఏపి నీడ్స్ జగన్ సభలో ప్రసంగిస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

**సంక్షేమ సారధి జగనన్న:** రాష్ట్ర సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టి, విప్లవాత్మక సంస్కరణలతో తనదైన శైలిలో పరిపాలన చేస్తున్నారని జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. సోమవారం జగ్గయ్యపేట పట్టణంలోని 13వ సచివాలయంలో విప్ ఉదయభాను ఆదేశాలతో ఏర్పాటుచేసిన వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ప్రజలను కలుసుకుని ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల కరదీపికలను వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కౌన్సిలర్లతో కలిసి పర్యటించిన రాఘవేంద్ర పంపిణీచేశారు. కోట్లాది రూపాయల నిధులతో విశేషమైన అభివృద్ధి పనులు జరుగుతుండగా కళ్ళముందు కన్పిస్తుండగా అభివృద్ధి పనులు జరుగటంలేదని విమర్శలు చేయటం ఏమాత్రం సముచితం కాదన్నారు. కాగా కార్యక్రమంలో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాసరావు, ఎస్‌టి విభాగం జగ్గయ్యపేట అధ్యక్షులు లాహోరి బద్దూనాయక్, సచివాలయ కన్వీనర్లు వెన్నా ప్రశాంత్, వెంకన్న, సుజాత తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అలాగే ఉదయభాను ఏర్పాటుచేసి కొనసాగిస్తున్న రాజన్న ఉచిత భోజన శిబిరంలో 132వ రోజు సోమవారం కోడెబోయిన యామిని ప్రియ, షేక్ హబీబాల వితరణతో 1800ల మంది క్షుద్బాధను తీర్చారు.

## వైఎస్సార్సీ అధిష్ఠానం సంచలన నిర్ణయం: 11 నియోజకవర్గాల్లో ఇన్‌చార్జీల మార్పు

**విజయవాడ.డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల ముందు వైకాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలు ఆ పార్టీ క్యాడర్‌లో అలజడిని కలిగిస్తున్నాయి.ప్రస్తుతం వైకాంగ్రెస్ పార్టీ బలీయంగా ఉన్న ఎస్సీ నియోజకవర్గ ఇన్‌చార్జీలను ఆకస్మికంగా మార్చడం ఆ పార్టీ వర్గాలను ఆశ్చర్య చికితులను చేస్తోంది.ఏకంగా ఒక్కటి కాదు రెండు కాదు 11 శాసనసభా నియోజకవర్గాల్లో ఇన్‌చార్జులను మారుస్తున్నట్లు పార్టీ రాష్ట్రకార్యనిర్వాహక వర్గాలు ప్రకటించాయి.ఇది కొంత మంది నేతల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీసింది.11 నియోజకవర్గాల ఇన్‌చార్జీలను పేర్లు పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి,విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. వచ్చే ఏడాది మార్చి తరువాత జరుగనున్న సార్వత్రిక ఎన్నికలు లక్ష్యంగా కొన్ని నిర్ణయాలను వైకాంగ్రెస్ అధిష్టానం తీసుకుంది.అందులో భాగంగా మంగళగిరికి అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఆళ్ళ రామకృష్ణారెడ్డి ఉండగానే ఆపో 7 చైర్మన్ గంజి చిరంజీవికి అప్పగించింది.ఇందుకు సంబంధించిన ప్రకటన వెలువడి,వెలువడక ముందు ఆర్కే ఎంఎల్‌ఏ పదవికి రాజీనామా చేసారు.ఈ విషయమే సంచలనం అనుకుంటుంటే ప్రతిపాదు నియోజకవర్గ ఇన్‌చార్జీగా బాలసాని కిరణ్‌కుమార్, కొండెపికి మంత్రి ఆదిమూలపు సరేష్, వేమూరు వరికూటి అశోక్‌బాబు,తాడికొండకు మేకతోటి సుచరిత,. సంతనూతలపాడు మేరుగు నాగార్జున, చిలకలూరిపెటకు మల్లెల రాజేష్‌నాయుడు,గుంటూరు వెస్ట్‌కు విడదల రజని,అద్దంకి పాణెం హనిమిరెడ్డి, రేపల్లెకు ఈవూరి గణేష్,గాజువాక నియోజకవర్గం బాధ్యతలను వరికూటి రామచంద్రరావుకు అప్పగించారు.ఈ పర్యాయం బీసీ సామాజిక వర్గానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటున్నందున సీఎం జగన్ ఈ మార్పు చేసారని సజ్జల వివరించారు.ఈ నిర్ణయం సీఎం జగన్ స్వయంగా తీసుకున్నారా ? పార్టీలోని పెద్దల నివేదికల ఆధారంగా తీసుకున్నారా? అనే చర్చ ప్రస్తుతం అధికార పార్టీ వర్గాల్లో నెలకుంది.ఈ క్రమంలో గాజువాక ఇన్‌చార్జీ తిప్పల దేవన్‌రెడ్డి ఆళ్ళగడ్డ బాటలోనే పార్టీకి రాజీనామా చేసి అజ్ఞాతంలోకి వెళ్ళినట్లు కీలక సమాచారం! మంత్రులు మెరుగు నాగార్జున,ఆదిమూలపు సురేష్‌లో తమకు వేరే నియోజకవర్గాల ఇన్‌చార్జీలుగా ఎందుకు నియమించారనే అంశంపై అధిష్టానాన్ని ముక్కుసూటిగానే ప్రశ్నించినట్లు సమాచారం.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

వార్త

మంగళవారం, 12 డిసెంబర్, 2023



## మాట తప్పాడు - మడమ తిప్పాడు ... హామీలు ఎగ్గొట్టాడు...!

### - ట్విట్టర్ వేదికగా సిఎంపై మాజీమంత్రి గంటా మండిపాటు



విశాఖపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

మాట తప్పాడు..మడమ తిప్పాడు హామీలు ఎగ్గొట్టాడని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మీద ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. సీపీఎస్ రద్దు, ప్రత్యేక హోదా, మద్యపాన నిషేధం, రైల్వేజోన్, విశాఖకు మెట్రో, స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ ఆపుతాం, పోలవరం పూర్తి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తిచేస్తామని, వెలిగొండ పూర్తి చేస్తాం, కరెంటు చార్జీలు తగ్గిస్తాము, బస్సు చార్జీలు తగ్గిస్తాం, 30 లక్షల ఇళ్ళ నిర్మాణం చేపడతాం, 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తాం, వికలాంగుల పెన్షన్ పెంపు, 45 ఏళ్లు దాటితే పెన్షన్ ఇస్తాం, మెగా డీఎస్సీ వేస్తాం, ప్రతిఏడాది జాబ్ క్యాలెండర్ మిగతా 8లో

## నివాసితుల కోసం గళమెత్తిన గణబాబు



విశాఖపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

జీవీఎంసీ కౌన్సిల్‌లో ఎన్ఏడి కొత్త రోడ్డు ఎన్ఎస్‌టీఎల్ ఫ్యామిలీ గేటు నుంచి సుసర్ల కాలనీ శ్రీనివాసు నగర్ లక్ష్మీనగర్ మీదుగా ఇంద్రానగర్ నుంచి సింహాచలం రోడ్డుకి కనెక్ట్ అయ్యే రోడ్డు విస్తరణ పన్నుల్లో ఇరుకైన స్థలంలో 60 అడుగులకి విస్తరిస్తే చాలా మంది కుటుంబాలు రోడ్డున పడుతాయని నిర్వాసితులవుతురు అని గణబాబు అంటూ ఇక్కడ స్థానిక కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా రోడ్డు విస్తరణ పనులు అవసరమైన మేరకు చెయ్యాలని వారికి అవగాహన కల్పించి చేయాలని అదేవిధంగా వారికి నష్టపరిహారం పూర్తిస్థాయిలో అందించాలని ముఖ్యంగా కానీ లబిదారులని ఒప్పించి వారి ఆమోదం తీసుకొని ఇల్లు కోల్పోయిన వారికి పునరావాసం కల్పిస్తూ చర్యలు చేపడితే మంచిదని కోరారు.

## గాజువాకలో వైసీపికి బిగ్‌షాక్ ...!

### - నియోజకవర్గ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి రాజీనామా
### - ఎమ్మెల్యే నాగిరెడ్డి తనయుడు ... మచ్చలేని నాయకుడి ఎదిగిన నాయకుడు
### - అధిష్ఠానంపై విరుచుకుపడిన నియోజకవర్గ శ్రేణులు



గాజువాక, డిసెంబర్ 11, ప్రభాతవార్త

గాజువాకలో వైసిపీకి భారీ షాక్ తగిలింది. విశాఖ జిల్లాలోనే ఈ నియోజక వర్గానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తనయుడు, నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి తన పదవికి, పార్టీకి సోమవారం రాజీనామా చేసారు. దీంతో ఇన్నేళ్లుగా పార్టీ అభివృద్ధికి కృషిచేసిన – మిగతా 8లో





## పేట జనసంద్రం

### -నారా లోకేష్‌కు పాదయాత్రకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు
### - పసుపుమయంగా మారిన పాయకరావు పేట









9లో

## 20న యువగళం జైత్రయాత్ర విజయోత్సవ సభ

### - నిర్వహణకు ప్రత్యేక కమిటీల నియామకం




విశాఖసిటీ , డిసెంబర్ 11, ప్రభాతవార్త

జనగళమే యువగళమై మహా ప్రభజనంలా సాగి రాష్ట్ర రాజకీయ యవనికపై చరిత్ర సృష్టించిన యువగళం పాదయాత్ర ముగింపుసభ ఈ నెల 20 వ తేదీన విశాఖపట్నంలో జరగనుంది. భోగాపురం ఎయిర్‌పోర్టు సమీపాన గల పోలేపల్లి లో విజయోత్సవసభ నిర్వహిణ కోసం పార్టీ కేంద్ర నాయకత్వం ప్రత్యేక ప్రత్యేక కమిటీలను నియమించింది. నిర్వహణ కమిటీ బాధ్యులు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించిన యువగళం విజయోత్సవ సభను జయప్రదం చేయాల్సిందిగా పార్టీ నాయకత్వం విజ్ఞప్తి చేసింది. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిధులుగా హాజరయ్యే యువగళం ముగింపుసభకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది ప్రజలు హాజరయ్యే అవకాశమున్నందున సభ విజయవంతానికి పార్టీ నాయకత్వం వివిధ కమిటీలను - మిగతా 8లో





మెగాస్టార్ చిరంజీవిని సోమవారం హైదరాబాద్‌లో మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు , ఆయన తనయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు.

- విశాఖపట్నం, ప్రభాతవార్త

## ఆ ఏడుగురికి నో ఛాన్స్ ...!!

### వైసిపి అధిష్టానం నిర్ణయం? - ఒక్కసారిగా వైసీపీలో వేడెక్కిన రాజకీయం

విశాఖపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి విశాఖ జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఉమ్మడి విశాఖలో రాజకీయాల్లో అనూహ్యమైన రాజకీయ పరిణామాలు సంభవించనున్నాయి. సోమవారం ఒక్కసారిగా రాష్ట్రంలో 11 నియోజక వర్గాలకు చెందిన సమన్వయకర్తలను మార్చారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, గాజువాక ఇన్‌ఛార్జి తిప్పల దేవన్‌రెడ్డి రాజీనామాలతో చేయడంతో ఒక్కసారి ఆ పార్టీలో రాజకీయాలు వేడెక్కాయి. తర్వాత విశాఖ జిల్లా గాజువాక ఇన్‌ఛార్జి తిప్పల దేవన్ రెడ్డి స్థానంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన ఉరికూటి రామచంద్రరావు(చందు) నియమించారు. దీంతో తిప్పల దేవన్ రెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. భారీ మెజార్టీతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను నాగిరెడ్డి ఓడించారు. అనంతరం నాగిరెడ్డి కుమారుడు దేవన్ రెడ్డిని కోఆర్డినేటర్‌గా వైసీపీ నియమించింది. దేవన్ రెడ్డి, గాజువాక ఎమ్మెల్యే - మిగతా 8లో

## ఏపీలో రూ.6,865 కోట్లతో స్మార్ట్ సిటీ పనులు

### - వైసీపీ నేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి

స్మార్ట్ సిటీ మిషన్ కింద రాష్ట్రంలో ఎంపికైన విశాఖ, తిరుపతి, కాకినాడ, అమరా వతి నగరాల్లో రూ. 6865 కోట్లతో పలు రకాల అభివృద్ధి పనులు చేపట్టి నట్లు కేంద్ర సహాయ మంత్రి కౌశల్ కిషోర్ వెల్లడించారు. రాజ్యసభలో సోమవారం ఎంపీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి రాతపూర్వకంగా జవాబు ఇచ్చారు. నాలుగు నగరాల్లో మొత్తం 283 అభివృద్ధి ప్రాజెక్టులు కేటాయించగా, 4724.43 కోట్ల వ్యయంతో చేపట్టిన 224 పనులు ఇప్పటికే పూర్తిచేశారన్నారు. అలాగే, 2122.98 కోట్ల రూపాయలతో చేపట్టిన మిగిలిన 52 ప్రాజెక్టు పనులు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని తెలిపారు. మొత్తం ప్రాజెక్టులకు ఇప్పటివరకు 3538 కోట్లు నిధులు విడుదల చేయగా, 2951 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారన్నారు. విశాఖలో 2,025.23 కోట్లతో చేపట్టిన 61 ప్రాజెక్టులకు 908.84 కోట్లతో 56 ప్రాజెక్టులు పూర్తికాగా, మిగిలిన అయిదు ప్రాజెక్టులు వివిధ దశలలో ఉన్నాయన్నారు. కాకినాడలో 1,910.24 కోట్లతో చేపట్టిన 94 ప్రాజెక్టుల్లో 1,674.04 కోట్లతో 76 ప్రాజెక్టులు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. తిరుపతిలో 1999.94 కోట్లతో 109 ప్రాజెక్టులు - మిగతా 8లో

## జనసేన నాయకుల అరెస్టు

### రోడ్డు బారికేడ్లు తొలగించాలని ధర్నా
### నాదెండ్ల మనోహార్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు



8లో



## అమ్మో.. అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డా!

### - విస్తరణకు నోచుకోని వైనం, తరచూ ప్రమాదాలు



8లో

## దారకొండ ఘాట్‌లో రోడ్డుప్రమాదం

### - అదుపు తప్పి లోయలోకి దూసుకెళ్లిన బైక్ .. ఒకరి మృతి, మరోకరికి తీవ్ర గాయాలు





8లో

## జీవీఎంసీ కమిషనర్‌ని కలిసిన కెకె రాజు

### - నియోజకవర్గ అభివృద్ధికి పోర్టు సియస్ఆర్ నిధులు విడుదలపై అభినందనలు



8లో



## జీవీఎంసీ కమిషనర్‌ని కలిసిన కెకె రాజు

విశాఖపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

ఉత్తర నియోజకవర్గం పరిధిలో సీతమ్మధార అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నుంచి మాధవదార, ఆర్‌బి మేరియట్ హోటల్ జంక్షన్ వరకు 8కి.మీ రోడ్ విస్తరణకు ఫుట్ పాత్‌లు అభివృద్ధి, లైటింగ్, ప్లాంటేషన్, సుందరీకరణ , పలు అభివృద్ధి పనులకు విశాఖ పోర్టు సిఎస్ఆర్ నుంచి రూ. 34 కోట్ల 75 లక్షలు నిధులు విడుదల చేసింది. ఈసందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో గల కార్పొరేటర్లతో కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మని కలిసి సాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్లు, చల్లా రజిని, కంట పాము కామేశ్వరి కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్ రాజు ఆళ్ళ లీలావతి శ్రీనివాసరావు, పి ఉషశ్రీ, బర్కత్ అలి, కె వి యన్ శశికళ, తదితరులు పాల్గొన్నారు.

## మాట తప్పాడు - మడమ తిప్పాడు ... హామీలు ఎగ్గొట్టాడు...!

7వ పేజీ తరువాయి..

ఇస్తాం, అమ్మఒడి ఎంత మంది పిల్లలున్నా ఇస్తాం, ఎన్ని లక్షలు అయిన ఉచిత వైద్యం కార్పొరేటర్ హాస్పిటల్స్‌కు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలు, డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తాం, సన్నబియ్యం, ఎన్నికల నాటికి ఉన్న రుణాలన్నీ మాఫీ చేస్తాం అని హామీలు ఇచ్చారన్నారు. ప్రతి మండలంలో వృద్ధాశ్రయం కడతాం ప్రతి నియోజకవర్గం కోల్డ్ స్టోరేజ్ కడతాం, పదిరోజుల్లో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్, రూ.4వేల కోట్లతో ప్రకృతి విపత్తుల నిధి ఇస్తాం, గిట్టుబాటు ధర గ్యారంటీ ఇస్తాం, ఉచితంగా బోర్డు వేస్తాం, కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తాం, ప్రతి రైతుకి రూ. 12,500/-ఇస్తాం, ప్రతి నియోజకవర్గం లోనూ డీఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేస్తాం, ప్రతి ఇంటి నిర్మాణం మీద పావలా వడ్డీకే రుణం ఇస్తాం అని నమ్మబలికారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ బధ్రత కల్పిస్తాం, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ చేస్తాం.వైద్య మిత్రులకు ఉద్యోగ భద్రత కల్పిస్తాం, ఏఎన్ఎంల ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేస్తాం. బ్రాహ్మణ కార్పొరేషన్‌కి ఏడాదికి రూ. వెయ్యి కోట్లు కేటాయిస్తాం. కాపుల కోసం ఏడాదికి రూ. 2000కోట్లు ఇస్తాం. రూ. రెండువేల కోట్లతో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం. రాష్ట్రంలో ఉన్న చెరువులన్నీ పునరుద్ధరణ చేస్తాం, కౌలు రైతులకు 7లక్షల బీమా ఇస్తాం జిల్లాకో ఎయిర్ పోర్ట్ కడతాం జిల్లాకో మెడికల్ కాలేజీ, నియోజకవర్గానికి ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కడతాం. ఇలా ఇస్తాం చేస్తాం కడతాం, అని చెప్పడం తప్ప చేసిందేమీ లేదు... మీ ప్రభుత్వం సంక్షేమ సంక్షోభంలో పడింది. మీ ఆరాచక ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధమైయ్యారు. ఈసారి మీరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు మోసపోవడానికి సిద్ధంగా లేరు మీ ప్రభుత్వానికి దుకాణం సర్దుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని గుర్తుంచుకోండి జగన్మోహన్‌రెడ్డి బై జగన్...బైబై జగన్...

## ఆ ఏడుగురికి నో ఛాన్స్ ...!!

7వ పేజీ తరువాయి..

తిప్పల నాగిరెడ్డి కుమారుడు. గాజువాకతోపాటు మరికొద్ది రోజుల్లో మరో అయిదు నుంచి ఆరు అసెంబ్లీ నియోజవర్గాలకు చెందిన ఇన్‌ఛార్జిలను మార్చాలని వైఎస్సాఆర్ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే వీరింతా సిట్టింగ్ శాసన సభ్యులు కావడంతో మార్పులకు కొంత సమయం పట్టనున్నదని తెలుస్తోంది. చోడవరం, అరుకు, పెందుర్తి, అనకాపల్లి, విశాఖ దక్షిణ నియోజకవర్గాలకు కొత్త అభ్యర్థులను రంగంలోకి దించాలని పార్టీ యోచిస్తోంది. ఇప్పటికే ఐ ప్యాక్ టీం ఇచ్చిన నివేదికలు ఆధారంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జిలను మార్చడానికి నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ , అరకు చెట్టి ఫాల్గుణ, పెందుర్తి ఆదీప్ రాజ్, దక్షిణ నియోజకవర్గం నుంచి వాసుపల్లి గణేష్ కుమార్, అలాగే అనకాపల్లి ఎంపీగా కొత్తవారిని గవర సామాజిక వర్గానికి చెందిన వారికి కేటాయించాలని అధిష్టానం యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది . పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆదీప్ రాజ్ పై పలు ఆరోపణలు ఉన్నాయి. ఆయన తోపాటు అనుచరవర్గం కూడా పార్టీకి చెడ్డపేరు తెచ్చే విధంగా వ్యవహరించారని ఆధారాలు అధిష్టానానికి చేరడంతో, కొత్తవారికీ ఇవ్వనున్నారని తెలుస్తోంది. అదే సామాజిక వర్గానికి చెందిన వారినీ ఇచ్చే ఆలోచన ఉంది.మంత్రి అమర్నాధ్‌ను అనకాపల్లి నుంచి కాకుండా చోడవరం నుంచి రంగంలోకి దించితే ఎలా ఉంటుందని ఆలోచనలో వైసీపీ ఉంది. ఈ విషయం తెలుసుకున్న ధర్మశ్రీ అలకలో ఉన్నారని సమాచారం. ధర్మశ్రీ కూడా పార్టీ మారే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.అనకాపల్లి ఎంపీగా అవకాశం ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీ తరపున నుంచి పోటీ చేయాలని యోచనలో ఉన్నారని తెలిసింది. అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణపై అధిష్టానం నిర్వహించిన సర్వేలో పూర్తిస్థాయిలో నియోజకవర్గంలో తీవ్ర వ్యతిరేకత ఉంది. విశాఖ దక్షిణ నియోజకర్గ ం సిట్టింగ్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ స్థానంలో కొత్తవారికి నియమించాలని అధిష్టానం యోచిస్తోంది.ఎమ్మెల్యే వాసుపల్లి, మళ్లీ ఈ స్థానం నుంచి సీటు కేటాయించాలని ఉన్నప్పటికీ , పార్టీలో తీవ్ర వ్యతిరేకత నెలకొవడంతో అధిష్టానం ఆలోచనలో పడింది.మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్‌ను పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. తైనాలకు దక్షిణ నియోజకవర్గం కేటాయిస్తే, వాసుపల్లికి ఎమ్మెల్సీగా , లేకపోతే విశాఖ ఎంపీగా పోటీలో పెడితే ఎలా ఉంటుందని పార్టీ భావిస్తోంది.విశాఖ ఎంపీగా ఈదఫా బీసీలకే టిక్కెట్టు ఇవ్వనున్నారని ప్రచారం జరుగుతోంది. స్థానికంగా ఉన్న యాదవులు, మత్స్యకార సామాజిక వర్గాలకు చెందిన వారికీ అవకాశం ఇస్తే ఎలా ఉంటుందని యోచనలో వైసీపీ ఉంది.ఇందులో భాగంగానే ఎమ్మెల్యే వాసుపల్లితోపాటు యాదవ సామాజిక వర్గానికి కేటాయిస్తే ఎలా ఉంటుందని ఇటీవల పార్టీ చర్చించినట్టు తెలుస్తోంది.

## గాజువాకలో వైసీపికి బిగ్‌షాక్ ...!

7వ పేజీ తరువాయి..

తనను కాదని అధిష్ఠానం మరొకరికి సీటు కేటాయించినట్లు సంకేతం రావడంతో రాజీనామా చేసినట్లు దేవన్‌రెడ్డి తెలిపారు. 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఇక్కడ నుంచి పోటీచేసిన జనసేన పార్టీ అధ్య క్షుడు, హీరో పవన్ కళ్యాణ్‌పై నాగిరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆ ఎన్నికలలో నాగిరెడ్డికి 75,292 ఓట్లు రాగా, పవన్ కళ్యాణ్‌కు 58,539 ఓట్లు పోలయ్యాయి. దీంతో పవన్‌పై నాగిరెడ్డి సుమారు 17వేల పైబలుకు ఓట్ల మెజార్టీతో నాగిరెడ్డి గెలిచారు. విశాఖ వైకాపాలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కీలకమైన నాయకుడు. అంతేకాకుండా జనసేన పార్టీ అధినేత, సినిహీరో పవన్ కళ్యాణ్‌ను భారీ మెజార్టీతో ఓడించి రాష్ట్ర రాజకీయాలలో తిరగరాసిన నేతగా ఎమ్మెల్యే నాగిరెడ్డి గుర్తింపు పొందారు. వాస్తవానికి నాగిరెడ్డికు మంత్రి పదవి కూడా ఇస్తారని అప్పట్లో పెద్ద టాక్. మంత్రిపదవి ఇవ్వకపోయినా పార్టీకి విధేయ లుగా తిప్పల కుటుంబం ప్రస్థానం నడుస్తుంది.అటువంటి చరిత్ర, రాజకీయ అనుభవం గల్గిన ఎమ్మెల్యే తనయుడు రానున్న ఎన్నికలలో గెలుపు గుర్రమైన తిప్పల దేవన్‌రెడ్డిని చేజార్చుకోవడం అధిష్టానం పెద్ద తప్పిదం చేసిందని గాజువాక ప్రజలు, వైకాపా మద్దతుదారులు, పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తండ్రి ఆశీర్వాదంతో తనయుడు తిప్పల దేవన్‌రెడ్డి నియోజకవర్గంలోని బాధ్యతలను పూర్తిగా తన భుజస్కంధాలపై వేసుకున్నారు. నిత్యం ప్రజలతో మమేకం అవుతూ, పార్టీలకు అతీతంగా ప్రతి సమస్యను పరిష్కరిస్తూ, పార్టీ కార్యక్రమాలతోపాటు, ప్రజాసేవలో నిమగ్నమై ప్రజలలో తనకంటూ మంచి పేరు తెచ్చుకున్న మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో మరుగునపడిన దీర్ఘకాలిక సమస్యలైన హౌస్‌కమిటీ, నిర్వాసితుల సమస్య, గంగవరం జెట్టీ సమస్యలతో పాటు, ఉక్కు పరిశ్రమ ప్రవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతూ ప్రజల మనసును దోచుకున్న వ్యక్తిగా దేవన్‌రెడ్డి ముద్రపడ్డారు. గత కార్పొరేషన్ ఎన్నికలలో గాజువాకలోని 20 వార్డులలో వైకాపా నుంచి బరిలో నిలిచినవారు సగానికి పైగా సుమారు 12 మంది అభ్యర్థులు గెలిచారంటే అది కేవలం దేవన్‌రెడ్డి కృషి ఫలితమేనన్నది జగమెరిగిన సత్యం. వైకాపాను వీడేయంగా ఉంటూ పార్టీ శ్రేణులను ఉత్సా హపరుస్తూ, పార్టీని బలోపేతం చేసారనడంలో అతిశయోక్తిలేదు. సుధీర్ఘ రాజకీయ అనుభవం కల్గిన తిప్పల కుటుంబం అంటే గాజువాక ప్రజలకు ఎనలేని నమ్మకం, ఇష్టం. ఒక్కరూపాయి అవినీతికి పాల్పడని ఎమ్మెల్యే నాగిరెడ్డి తనయుడు దేవన్‌రెడ్డి తన సొంత నిధులతో ప్రజలకు సేవచేస్తూ దేవన్ అంటే ప్రజలు...ప్రజలు అంటే దేవన్ అనే పరిస్థితి గాజువాకను తీసుకొచ్చారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన విశాఖలో వైకాపాకు మొట్టమొదటి బీజీ గాజువాక నుంచే అని అదే తిప్పల దేవన్ రెడ్డి విజయమే అని గాజువాక ప్రజల నమ్మకం. అటువంటి గెలుపు గుర్రాన్ని వదిలి కేవలం జనాధరణ లేని కార్పొరేటర్ స్థాయి ఉన్న ఉరుకూటి చందుకు తెరపైకి తీసుకురావడం గాజువాక వైకాపాలోనే అసంతృప్తి, వ్యతిరేక కబ్బలు తెంచుకున్నాయి. తిప్పల నాగిరెడ్డి దయతో కార్పొరేటర్ టికెట్ దక్కించుకున్న ఉరుకూటి చందుకు ఎమ్మెల్యేగా పోటీ చేసే స్థాయి లేదనేది గాజువాక ప్రజలలోనే పెద్ద టాక్. అంగబలం, అర్ధబలం అంతా శూన్యం. కేవలం అదిష్టానానికి తప్పుడు సమాచారం అందించి పదవులు పొందేందుకు వ్యక్తులను తెరపైకి తీసుకొస్తున్నారని ఇది పార్టీకి మంచి పద్ధతి కాదని దేవన్ మద్దతుదారులు బహటంగానే అధిష్టానంపై తిరుగుబాటుకు సిద్ధ పడుతున్నారు. దేవన్ రెడ్డి రాజీనామాతో గాజువాకలోనే పార్టీ కేడర్ నిస్సాహాయ స్థితికి చేరుకుంది. తన నేతకు జరిగిన అన్యాయానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని బహిరంగంగానే హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇప్పటికే గాజువాకలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. రానున్న ఎన్నికలలో జనసేనపార్టీ.... తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా పవన్ కళ్యాణ్ లేదా, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్లు ప్రచారంలో ఉండగా అటువంటి ఉద్దండులను ఎదుర్కొనే సత్తా ఒక్క తిప్పల దేవన్ రెడ్డికి మాత్రమే ఉందని, వారిని తప్పక ఓడించి వైకాపాకు విజయం చేకూర్చే మొదటి బహుమతిగా గాజువాక నిలుస్తుందని నమ్మకంగా ఆ పార్టీలోనే అనుమతి సెగలు పెల్లుబికుతున్నాయి. ఏదేమైనా సుదీర్ఘరాజకీయ అనుభవం ఉన్న కుటుంబ నేపథ్యం, పిలిస్తే పలికే వ్యక్తి, నిగర్వి,విద్యావంతుడు, స్థానిక సమస్యలపై మంచి పట్టున్న నాయకుడు, అంగబలం, అర్ధబలంతో పాటు ప్రజాదరణ మెండుగా ఉన్న నాయకుడు తిప్పల దేవన్ రెడ్డిని కాదని మరొకరికి స్థానం కల్పిస్తే వైసీపీ మరింత కష్టాన్ని కొని తెచ్చుకున్నట్లుగా కనిపిస్తుంది.

## 'ఆడుదాం..ఆంధ్రా' క్రీడా సామగ్రి పంపిణీ

కొయ్యూరు, డిసెంబర్11, ప్రభాతవార్త



మండలం లో సోమవారం ఎంపిపి బడుగు రమేష్ చేతులమీదుగా పంచాయితీ కార్యదర్శులకు ఆడుదాం..ఆంధ్రా క్రీడాసామాగ్రి పంపిణీచేయడం జరిగింది. మండలంలోని 23 గ్రామసచివాలయాల పరిధిలోని కార్యదర్శులందరికీ ఈ కిట్లు అందజేసిన కార్యక్రమంలో ఎంపిడిఒ. లాలంకోయమ్మ, ఇఒఆర్ డి ఎస్‌కెవి ప్రసాద్, ఎ. బాలమురళీకృష్ణ, పలు గ్రామ సచివాలయాల పరిధిలోని పంచాయితీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## 20న యువగళం జైత్రయాత్ర విజయోత్సవ సభ

7వ పేజీ తరువాయి..

ఏర్పాటుచేసి బాధ్యతలు అప్పగించింది.

1.సలహా కమిటీ .... సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, అశోక్ గజపతిరాజు, అయ్యన్నపాత్రుడు, కళావెంకట్రావు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, కావలి ప్రతిభా భారతి 2. సమన్వయ కమిటీ ...కింజరాపు అచ్చెన్నాయుడు, దామచర్లసత్య, రవికుమార్, మంతెన సత్యనారాయణరాజు, రాంగోపాల్ రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్, 3.మీడియా కమిటీ ... సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడి జనార్ధన్, బివి వెంకట్రాముడు, అలూరి రమేష్ 4. సభా ప్రాంగణ కమిటీ...నిమ్మకాయల చినరాజప్ప, పల్లా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ, గణబాబు, భరత్ కూన రవికుమార్ 5. ఫుడ్ అండ్ వాటర్ కమిటీ ...మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు, దేవినేని ఉమ, పీలా గోవింద్ , కెఎస్ఎన్ఎస్‌రాజు, జ్యోతుల నెహ్రూ 6.వసతి కమిటీ....గంటా శ్రీనివాసరావు, బుద్దావెంకన్న, దీపక్‌రెడ్డి, గండి బాబ్జి, వీరంకి గురుమూర్తి , వాసు 7. పార్కింగ్ కమిటీ... రామరాజు (ఉండి ఎమ్మెల్యే),చింతమనేని ప్రభాకర్ , వెలగపూడి రామకృష్ణ, నజీర్ 8. వేదిక నిర్వహణ కమిటీ... నిమ్మల రామానాయుడు (పాలకొల్లు ఎమ్మెల్యే), దీపక్‌రెడ్డి, రవినాయుడు 9. వాలంటీర్స్ కోఆర్డినేషన్ కమిటీ... గణబాబు, రాంగోపాల్‌రెడ్డి, బ్రహ్మం చౌదరి , ప్రణవ్‌గోపాల్ 10. రవాణా కమిటీ....ఆలపాటి రాజేంద్రప్రసాద్, పెందుర్తి వెం కటేష్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి 11. ఆర్థిక వనరుల కమిటీ.... అనగాని సత్యప్రసాద్, మాజీమంత్రి, సీనియర్ నేత ప్రత్తిపాటి పుల్లారావు, బిసి జనార్ధన్‌రెడ్డి 12. మెటీరియల్ కమిటీ....శ్రీకాంత్ (పార్టీకా ర్యాలయం) మలిశెట్టి వెంకటేశ్వర్లు 13. విశాఖ బ్రాండింగ్ కమిటీ... వెలగపూడి రామకృష్ణ, గణ బాబు, గండిబాబ్జి 14.మాస్టర్ ఆఫ్ సెర్మనీ...అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, ఎంఎస్‌రాజు ఉన్నారు.

## జనసేన నాయకుల అరెస్టు

విశాఖసిటీ డిసెంబర్ 11, ప్రభాతవార్త

టైకూన్ కూడలిలో రోడ్డు కు అడ్డుగా పెట్టిన బారికార్డులను తక్షణమే తొలగించాలని జనసేనపార్టీ నాయకులు సోమవారం ధర్నాకు దిగారు. ముందుగా వారు తక్షణమే అడ్డును తొలగించాలని నినాధాలు చేశారు. జనసేనపార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ మాట్లాడుతూ తమ అధినేత పవన్‌కళ్యాణ్ స్వయంగా వచ్చి చెప్పినా ఇప్పటి వరకూ వీటిపై చర్యలు తీసుకోలేదని వాహనదారులు ఎంత ఇబ్బంది పడినా పోలీసులు , జీవిఎంసీ అధికారులు పట్టించుకోలేదని ఆయన దుయ్యబట్టారు. వీరితోపాటుగా సిరిపురం లో నివాసితులు కూడా ఈ ధర్నా వద్దకు చేరుకున్నారు. జనసేన నాయకులతో పాటు స్థానికులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. సిరిపురంలో జనసేన పార్టీ నాయకులు పీతలమూర్తి యాదవ్, కోనతాతారావు, పంచకర్ల రమేష్‌బాబు, పసుపులేటి ఉషాకిరణ్‌తోపాటు మరెంత మంది జనసైనికులను, వీరమహిలలను అరెస్టుచేసి పోలీసు బెరాక్స్‌లో ఉన్న కళ్యాణ మండపంనకు తరలించారు. మరికొంత మంది జనసేనపార్టీ నాయకులను హౌస్ అరెస్టులు చేశారు. ఆపార్టీ పీఏసీ నాదెండ్లమనోహర్‌ను నొవటల్ వద్ద అదుపులోకి తీసుకొని పోలీసుస్టేషన్‌కు తరలించారు. వీటిపై జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కూడా స్పందించారు. అవసరమైతే తాను కూడా విశాఖ వస్తానని చెప్పారు.

## ప్రమాదాలకు నిలయంగా అనకాపల్లి-అచ్చుతాపురం రోడ్డు

### పరిహారం సొమ్ము చెల్లించకపోవడంతో పనుల్లో జాప్యం -అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డు పరిస్థితి ఇక ఇంతేనా -పాలకులు నిర్లక్ష్యమే రోడ్డు విస్తరణకు శాపమా?

మునగపాక, డిసెంబర్ 10, ప్రభాతవార్త

అనకాపల్లి-అచ్యుతాపురం ఎస్ఈజడ్‌కు పోవు పూడిమడక రోడ్డు విస్తరణ దశాబ్దాల కాలంగా సాగుతూనే ఉంది.రోడ్డు విస్తరణ 2014లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రోడ్డుకి ఇరువైపులా భూములు,ఇంటి స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులతో సంప్రదింపులు జరిపి ఎట్టకేలకు 100 అడుగుల విస్తరణకు ప్రతిపాదించింది. అయితే 2019 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో సుమారు మూడు సంవత్సరాలు జాప్యం జరిగింది. 2021లో బాధితులతో చర్చించి జిల్లా కలెక్టర్,ఆర్డీఓ సమక్షంలో బాధితులకు ఆయా ప్రాంతాలలో ప్రభుత్వ వాల్యూ ప్రకారం గజానికి 102 రెట్లు నష్టపరిహారం చెల్లించేందుకు నిర్వాసితులతో ఒప్పందం కుదిరింది. దీని వ్యాల్యూ ప్రకారం నిర్వాసితులకు సుమారు 108 కోట్లు చెల్లించాల్సి ఉంది.అయితే 2023 దాటినప్పటికీ వారికి నష్టపరిహారం చెల్లించకపోవడంతో రోడ్డు విస్తరణ ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారయింది.ఇటీవల స్పందన కార్యక్రమంలో తమకు నష్ట పరిహారం చెల్లించాలని అర్జీలు పెట్టుకున్నప్పటికీ అధికారుల నుండి ఎటువంటి స్పందన కాన రాలేదు. ప్రజాప్రతినిధుల సైతం ఈ విషయంపై పట్టించుకోకపోవడంతో ఈ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది.రోడ్డు విస్తరణ జరగకపోవడం, ఎస్ఈజడ్‌కు ప్రతి రోజు వందలాది భారీ వాహనాలు రాకపోకలు సాగించడంతో సుమారు 5సం.ల కాలంలోనే సుమారు 15 మంది ప్రాణాలు కోల్పోవడం గమనార్హం. ఈ రహదారిపై భారీ వాహనాలు ప్రయాణించకూడదు అని అనకాపల్లి బైపాస్ ప్రాంతంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. పాలకుల స్వార్థం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా సుమారు 50 టన్నుల వరకు ఉన్న భారీ వాహనాలు నిత్యం రాకపోకలు సాగించడంతో రోడ్డుపై భారీ గోతులు ఏర్పడి తరచు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.ఈ విషయమై రాకపోకలు సాగించే మూడు మండలాల ప్రజలు ఆగ్రహిస్తున్నప్పటికీ పాలకులు, అధికారులు నిర్లక్ష్యంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై ప్రతిపక్ష పార్టీ టీడీపీ, జనసేన, సిపిఎం, సీపీఐ తదితర పార్టీలు పలుమార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాయి. రానున్న 2024 ఎన్నికల్లో లోపు రోడ్డు విస్తీర్ణం పనులు చేపట్టకుంటే ఓటుతో వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని బాహాటంగా చెప్పడం విశేషం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించడంతోపాటు రోడ్డు విస్తరణ చేపట్టకుంటే యలమంచిలి నియోజకవర్గంలో వైసిపి ప్రభుత్వం చవిచూడడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## దారకొండ ఘాట్‌రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం

### అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లిన ద్విచక్ర వాహనం -ఇంటర్ విద్యార్థిని మృతి మరొకరికి తీవ్రగాయాలు

గూడెంకొత్తవీధి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండలంలో దారకొండ ఘాటీ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహన అదుపుతప్పి లోయలోకి దూసుకెల్లడంతో గుమ్మిరేవుల గ్రామానికి చెందిన ఇంటర్ చదువుతున్న విద్యార్థి మౌనిక (18) అక్కడికక్కడే మృతి చెందింది. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అందించిన కథనం ప్రకారం దారకొండ దారాలమ్మ దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణంలో వేగంగా వాహనం నడపడంతో మలుపు వద్ద అదుపుతప్పి గోడను ఢీకొని ద్విచక్ర వాహనం లోయలోకి దూసుకెల్లడంతో ఇంటర్ విద్యార్థిని అక్కడికక్కడే మృతి చెందిందని వాహనం నడిపిన బసుమన్గూడ గ్రామానికి చెందిన యువకుడు ముర్ల బుజ్జిబాబుకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికుల సహాయంతో దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని పలువురు తెలిపారు.మౌనిక మృతితో బంధుమిత్రులు తీవ్ర శోకసంద్రంతో దిగ్భ్రాంతికి గురయ్యారు. ఏదేమైనా ఘాటి రోడ్లలో ప్రయాణం చేసేటప్పుడు ప్రయాణికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని లేకుంటే అతివేగంతో ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతుందని కుటుంబాలకు దుఃఖాన్ని మిగిల్చడమే మిగులుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## విశాఖ బాలోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



విశాఖసిటీ డిసెంబర్ 11, ప్రభాతవార్త

విశాఖ బాలోత్సవం పోస్టర్‌ను సోమవారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం లో వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు ఆవిష్కరించారు. బాలోత్సవం అనేది పిల్లల కోసం జరుగుతున్న పెద్ద పిల్లల పండుగ అని దాని కోసం సమాజంలో వున్న వారు అందరూ సహకరించాలని కోరారు. పిల్లలకు బాల్యంలో ఇటువంటివి నిర్వహించడం ద్వారా వారిలో అనేక అంశాలలో నిపుణత పెరుగుతుంది అన్నారు. కార్యక్రమంలో ఆసరా చారిటబుల్ సొసైటి అధ్యక్షులు సి.సునీత, కన్సర్న్ సంస్థ మేనేజింగ్ ట్రస్టి డాక్టర్ డాక్టర్ పి.కే.జోస్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం ప్రెసిడెంట్ బిమ్మిబాల, జేసిఐ నుంచి హెచ్ జిజెస్.అనురాధ, ఎస్.ఎమ్.ఏ.జోన్ డైరెక్టర్ , జేసిజి.శాంతి ప్రియ, ప్రముఖ కార్టూనిస్ట్,బాలల హక్కుల కార్యకర్త బి.హరి వెంకట్, ప్రముఖ అర్టిస్టు చెల్లూరు భాస్కరరావు, అనిల్ , డి.ఆశాలత, ఆషారాజ్, ఎన్.జి.ఓ ఆంధ్రాయూనివర్సిటీ ప్రొఫెస్ పి.కే.కళ్యాణి, విశాఖ బాలోత్సవం ఉపాధ్యక్షులు కే.రమాప్రభ, డిస్ట్రిక్ట్ ఇంటరాక్ చైర్ మోదాంబిక, విసిని ప్రతినిధి,ఎ.మణి పాల్గొన్నారు. బాలోత్సవంలో పాల్గొన్నారు. బాలోత్సవంలో పాల్గొనేందుకు 9490098794 ని సంప్రదించాలని కోరారు.

## లోకేష్‌ను కలిసిన ప్రణవ్ గోపాల్

విశాఖసిటీ, డిసెంబర్ 11, ప్రభాతవార్త

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పాదయాత్ర ఉత్తరాంధ్రకు రావడంతో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్‌గోపాల్ సోమవారం ఆయన్ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యువగళ పాదయాత్రలో తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు.



## టీచర్ అవతారమెత్తిన ఐటిడిఏ పిఓ అభిషేక్

### - ప్రధానోపాధ్యాయుడు వెంకట ప్రసాద్‌కు షోకాజ్ నోటీసు జారీ

అరకులోయ, డిసెంబర్ 11, ప్రభాతవార్త:



పాడేరు ఐటిడిఏ పిఓ వి. అభిషేక్ సోమవారం కాసేపు సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడిగా మారి పదో తరగతి విద్యార్థులకు బోధించారు. పదవ తరగతి విధ్యార్ధులకు భౌగోళిక శాస్త్రం, చిన్న చిన్న ఆంగ్ల పదాలు, వాక్యాలను బోర్డు మీద రాసి వాటి అర్థాలను విద్యార్థులను అడిగి తెలుసుకొని అభినందించారు. మండల పర్యటనలో భాగంగా బస్కీ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్రం పాఠాలను బోధించి, ప్రశ్నలు అడిగారు. ఈ సందర్భంగా విద్యార్థుల నోటు పుస్తకాలను పరిశీలించి ఖాళీగా ఎం దుకు ఉన్నాయని ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉన్నతంగా తీర్చి దిద్దాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలలో 18 మంది విద్యార్థులు డ్రాపౌట్స్ ఉన్నారని గుర్తించి ప్రధానోపాధ్యాయుడు డి. వెంకట ప్రసాద్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని గిరిజన సంక్షేమ ఉప సంచాలకులను ఆదేశించారు. డ్రాపౌట్స్ నివారించడానికి ఎంపిడిఓ, ఏటిడబ్ల్యూఓ లతో సమావేశం నిర్వహించాలని డిడి కి సూచించారు. 9 వ తరగతి విద్యార్థి కిండంగి బలరాం ఒక కంటి చూపు సరిగా లేదని గుర్తించి ఆ విద్యార్థికి సదరం సర్టిఫికేట్ జారీ చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ జమల్ బాషను ఫోన్‌లో ఆదేశించారు. బలరామ్‌కు, ఏడవ తరగతి విద్యార్థి వంశీ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. మెనూ సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. కార్యాలయం మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. గిరిజన సక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ కొండలరావు, తహశీల్ధారు వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణపై కలెక్టర్ ఫిర్యాదు

మాకవరపాలెం, డిసెంబరు 11, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ప్రదాన రహదారిని అనుకొని సుమారు రూ.2 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమౌతుందని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసారు. ఈమేరకు సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో మాకవరపాలెం చెందిన రుత్తల నారాయణరావు ఫిర్యాదు చేసారు. దీనికి సంబంధించి మాకవరపాలెం సర్వేనెంబరు 172-3లోని ప్రభుత్వం భూమి గతంలో విడిఓ వసతి గృహం ఉండేదని ఇదే భూమిలో కొంత భాగంలో మంచినీటి ట్యాంక్ నిర్మించిడం జరిగిందన్నారు. మిగిలిన సుమారు 5సెంట్ల భూమిని పక్కనే ఉన్న వడ్డాది గురుమూర్తి అనే వ్యక్తి ఆక్రమించేందుకు ప్రయత్నించగా, మండల పరిషత్ అధికారి అడ్డుకోడం జరిగింది. నర్సీపట్నం అర్‌డిఓ సంబందిత భూమిని పరిశీలించి ప్రభుత్వ భూమిని అక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించినట్లు నారాయణరావు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఇతరులు కాజేయకుండా మండల పరిషత్ నుంచి రూ. రెండు లక్షల నిధులు ఖర్చుచేసి చుట్టూ రక్షత గోడ నిర్మించడం జరిగిందన్నారు. ఇదే ప్రభుత్వ భూమి గతంలో అక్రమించ ప్రయ త్నించిన గురుమూర్తి నుంచి బూరుగుపాలెం చెందిన వబ్బులిరెడ్డి వెంకటరమణను రిజిష్టర్ చేసినట్లు రికార్డులు సృష్టించినట్లు తెలిపాడు. దీనిపై మాకవరపాలెం తహశీల్ధార్‌కు ఫిర్యాదు చేసినా స్పందిం చలేదని కలెక్టర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమంగా ప్రభుత్వ భూమిని కాపాడి, కాజేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు నారాయణరావు తెలిపారు.

## బాబుష్యూరిటీ .. భవిష్యత్ గ్యారంటీ

నక్కపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త



జి. జగన్నాథపురం పంచాయతీలో సోమవారం బాబుష్యూరిటీ భవిష్యత్ .. గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ జిల్లా నాయకుడు రాఘవులు ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో నానేపల్లి రాఘవ, మారిశెట్టి నానాజీ, జల్లూరి సుదర్శనరావు, కరణం అప్పలరాజు, కొత్త్వాల నూకరాజు, మాసాప్రసాద్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దొండవాకలో సమస్యలు పరిష్కరించాలి

నక్కపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త



మండలం పెదతీనార్ల పంచాయతీ శివారు దొండవాకలో సెల్ టవర్ లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానం పరుగులు పెడుతున్న తరుణంలో మత్స్యకారులకు సమాచారం అందక కిలోమీటర్ దూరం వెళ్ళవలసిన పరిస్థితులు ఉన్నాయి. దీంతో ఇటీవల పాయకరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే గొల్లబాబూ రావు దొండవాక గ్రామానికి డ్వాక్రా మహిళా భవన్ నిర్మాణానికి శంకుస్థాపనకు విచ్చేసారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తీసుకురాగ, జియో జోనల్ మేనేజర్‌కు సమస్య తెలియచేసారు. ఎమ్మెల్యే వ్రాసిన లెటర్‌ను దొండవాక గ్రామానికి చెందిన యువకుడు ఆంధ్ర మత్స్యకార జేఏసీ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా జనరల్ సెక్రటరీ మైలపల్లి అమ్మో రియ్య జియో మేనేజర్‌కు అందచేసారు. దొండవాక గ్రామ నేతలు పిక్కి నూకనాథం, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో సెయింట్‌జాన్స్ విద్యార్థుల ప్రతిభ

కశింకోట, డిసెంబరు 11, ప్రభాతవార్త



ఇటీవల విక్టరీ సోటోకాన్ కరాటే అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 9 మరియు 10 వ తేదీలలో సామర్లకోటలో జరిగిన రెండోవ ఇన్విటేషన్ నేషనల్ చదువుతున్న అండర్ ఏజ్ 10 ఇందివిద్యువల్ కాటా లో కె.ఫనేష్ (5వ తరగతి) బంగారు పతకాన్ని,అండర్ ఏజ్ 13 టీమ్ కాటాలో వై.ఆసిస్ అరవింద్ (9వ తరగతి),వై.పీ.వీ.బి ప్రనీత్ సాయి (9వ తరగతి),కే.ఆల్లేమ్ జోశెఫ్ (7వ తరగతి) బంగారు పతకాలని కైవసం చేసుకొని విజయకేతనాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా విజేతలగా నిలిచిన విద్యార్థులను మరియు దీనికి తర్ఫీదు నిచ్చిన స్కూల్ కరాటే మాస్టర్ సి.హెచ్ సూరి అప్పారావుని స్కూల్ ప్రిన్సిపాల్ రూపనంది అభినందించారు. కార్యక్రమంలో అకడమిక్ ఇన్‌చార్జ్ సి.హెచ్ చంద్రమౌళి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి వైఎస్ఆర్ ప్రమాద బీమా!

కొయ్యూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త



ఇటీవల ఒక రోడ్డుప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి సోమవారం వైసిపినేతలు వైఎస్ఆర్ ప్రమాదబీమా క్రింద రూ.5లక్షల చెక్కును అందజేసారు. వివరాలిలా ఉన్నాయి. చిట్టింపాడుపంచాయితీ, గోపవరం గ్రామానికిచెందిన సెగ్గె రమణబాబు ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడి మృతిచెందిన విషయం తెలిసిందే. దీనితో బాధితకుటుంబానికి ప్రభుత్వం ద్వారా మంజూరుకాబడిన వైఎస్ఆర్ ప్రమాదబీమా రూ.5లక్షల చెక్కును జెడ్పీటిసి వారానూకరాజు, సర్పంచ్ నేమానినూకాలమ్మ, డౌనూరు ఎంపిటిసి బిడిజనఅప్పారావు, స్థానిక వైసిపి నేత పెట్ల గాంధీ చేతులమీదుగా అందజేసారు. ఈ సంధర్భంగా నేతలు మాట్లాడుతూ- ప్రమాదబీమా క్రింద గత టిడిపి ప్రభుత్వ హయాంలో కేవలం రూ.2.5 లక్షలు మాత్రమే మంజూరు చేసేవారని, కానీ నేడు వైసిపి ప్రభుత్వం రూ.5లక్షలు ఇస్తుందన్నారు. సిఎం జగన్ ఏర్పాటుచేసిన సచివాలయ, వాలంటీర్ వ్యవస్థల వల్ల ప్రతీ సంక్షేమపథకం అర్హులకు సకాలంలో అందుతుందని కొనియాడారు. మరలా జగనే సిఎం అయ్యేలా ప్రతీఒక్కరూ కృషిచేయాలని కోరారు. స్థానిక వైసిపినేతలు ఉల్లి రామ్మూర్తి, పాడికిరణ్‌బాబు, అనిల్, ఎపిఎస్ఆర్టీసి కండక్టర్ విజయలక్ష్మి, సచివాలయ వెల్ఫేర్‌అసిస్టెంటు దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో రూ.6,865 కోట్లతో స్మార్ట్ సిటీ పనులు

7వ పేజీ తరువాయి..

చేపట్టగా, 1,532.41 కోట్లతో 80 ప్రాజెక్టులు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. అమరావతిలో 930 కోట్లతో చేపట్టిన 19 ప్రాజెక్టులకు 627.14 కోట్లతో 12 ప్రాజెక్టులు పూర్తి చేశారని, 302.86 కోట్లతో చేపట్టిన మిగిలిన ఏడు ప్రాజెక్టులు వేర్వేరు దశల్లో ఉన్నాయన్నారు.



## పట్టుదల ఉంటేనే ప్రగతి

### -ఏపీఎస్ఈబిజెఆర్ సంఘం చైర్మన్ కెవిఆర్

విశాఖపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

ఏ రంగంలోనైనా పట్టుదలతో పని చేస్తే ప్రగతిని సాధించగలమని ఏపీఎస్ఈబీ రెసిడెన్షియల్ అసోసియేషన్ చైర్మన్ కె.వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. న్యూఢిల్లీలో జరిగిన జాతీయ బాలల సమ్మేళనంలో పాల్గొన్న స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ బాలలను సోమవారం సంఘం అభినందించింది. ఈసందర్భంగా మాట్లాడుతూ అంకితభావం క్రమశిక్షణ సాధన ఎంత అవసరమో పట్టుదల కూడా అంతే అవసరం అన్నారు. ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని సాధన చేస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు. బాల భవన్ సొసైటీ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించినటువంటి ఈ జాతీయ సమ్మేళనంలో పాల్గొన్న జనిత్ సంఘవి బి.అనూరాధ, బి.పూజిత, చందన, బి.కమలిని, శ్రీవర్ష బృంద మేనేజర్ కల్యాన సంఘవిలను ముఖ్య అతిథి వెంకటేశ్వరరావు అభినందించి ప్రశంసా పత్రాలు అందించారు. సుమారు 160మంది ప్రతిభావంతులైన దేశవ్యాప్తం బాలబాలికలు పాల్గొన్న ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు కొరియోగ్రాఫర్ ఆర్.నాగరాజు పట్నాయక్ రూపొందించిన వసుదేక కుటుంబం రూపకాన్ని ఈ బృందం ప్రదర్శించింది. ఈ అభినందన కార్యక్రమంలో సంఘ వైస్ చైర్మన్ జిఎస్ కె ప్రసాద్, సంఘం కార్యదర్శి సత్యరాజు, నిర్వాహక కార్యదర్శి కె.రామారావు, ప్రముఖ గాయకులు రంగనాథ్ పాల్గొన్నారు.

## కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తి కట్టించిన మోక్ పార్లమెంట్

విశాఖపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త



డాక్టర్ వివిఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ యందు సోమవారం రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ గేలరీ నిర్వహించబడింది. ఇటీవల కాలంలో పార్లమెంటు ప్రత్యేక సమావేశాల యందు ఆమోదించబడిన మహిళా రిజర్వేషన్ బిల్లును బిఎ విద్యార్థులు మాక్ పార్లమెంట్ ప్రదర్శించారు. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ గ్యాలరీ విభాగంలో పార్లమెంట్ నూతన, పాత భవనాల నమూనాలతో పాటు అనేక ఇతర నమూనాలను ప్రదర్శించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి ఏలియాబాబు, ప్రసంగిస్తూ విద్యార్థులు భవిష్యత్తు నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.జయ, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి శ్రావణ్‌కుమార్, రాజనీతి శాస్త్ర విభాగం అధిపతి పి ధనలక్ష్మి, అధ్యాపకులు డా.బి పద్మ, డి వివిఎల్ తేజస్వి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పి ఉమామహేశ్వరరావు డాక్టర్ శామ్యూల్ డేవిడ్ రాజ్ డాక్టర్ వి సూర్యనారాయణ, హెచ్ లక్ష్మి, ఇతర అధ్యాపకులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## 13న ఆర్ఈసిఎస్ కార్యాలయం దగ్గర విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

అగనంపూడి, డిసెంబర్ 11, ప్రభాతవార్త

ఈనెల 13న అగనంపూడి ఆర్ఈసిఎస్ కార్యాలయం పరిధిలో విద్యుత్ వినియోగదారుల పరిష్కారం కొరకు సిజీఆర్ఎఫ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీ ఈపీడీసీఎల్ కసింకోట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత న్యాయమూర్తి సిజీఆర్ఎఫ్ చైర్మన్ జి సత్యనారాయణ పాల్గొంటారని విద్యుత్ సమస్యలు ఉంటే ఆయన దృష్టికి తీసుకురావాలని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

## అనకాపల్లి జిల్లా ఎస్పీ స్పందనకు 36 ఫిర్యాదులు

అనకాపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీ (క్రైమ్) పి.సత్యనారాయణరావు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వారు సమస్యలను తెలుసుకుని సంబందిత పోలీసు అధికారులతో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని ఫిర్యాదు దారులకు న్యాయం చేయా లని అధికారులను ఆదే శించారు. వీటిలో ముఖ్యంగా భూ తగాదాలు, చీటింగ్ ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో ఎస్సై లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## కూనవరం మండలంలో తెలుగు యువత ఆధ్వర్యంలో భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం

### -గిరిజనుల సంక్షేమమే టిడిపి ధ్యేయం : రంజిత్‌కుమార్



కూనవరం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

ఏజన్సీ అభివృద్ధి తెలుగుదేశం పార్టీ చంద్రబాబుతోనే సాధ్యపడుతుందని, రాష్ట్రం విడిపోయాక విలీన మండలంలో ఐటిడిఏ, రెవెన్యూ డివిజన్, ఉద్యోగాలు, ఉపాధి కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి అన్నారు. సోమవారం రోజున ఎఎస్ఆర్ జిల్లా కూనవరం మండలం అయ్యవారిగూడెం గిరిజన గ్రామంలో జరిగిన రచ్చబండ బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గిరిజన ప్రాంతాలలో ముఖ్యంగా పోలవరం విలీన మండలాల్లో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. పోలవరం ప్యాకేజీ విషయంలో కూడా తెలుగుదేశం నిర్వాసితులకు పూర్తి న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. జీఓ నెంబర్ 3 మరియు జీఓ నెంబరు 52 రద్దు చేసి గిరిజన యువతీ యువకులకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయం చేయడం జరుగు తుందని అన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం, వారి సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని కూడా ఆయన అన్నారు.కారం కృష్ణమూర్తి, పద్దం నాగరాజు, కారం సాయి, తెల్లం సురేష్, తెల్లం రాజేష్, రామారావు, పవన్, శ్రీను, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విమ్స్‌లో వైద్యుల పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ

ఆరిలోవ, డిసెంబర్ 11, ప్రభాతవార్త



విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌స్ (విమ్స్)నందు అసిస్టెంట్ ప్రొఫెసర్ వైద్యుల ఉద్యోగాల భర్తీ కోస ం ఆంధ్ర ప్రదేశ్ మెడికల సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ జారీ చేసిందని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నోటిఫికేషన్ ద్వారా ఎటువంటి రాత పరీక్షలేకుండా కేవలం ఉత్తీర్ణత శాతం అలాగే రూల్ ఆఫ్ రిజర్వేషన్ బట్టి ఉద్యోగాలను భర్తీ చేయనున్నారని పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదిన వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న 26 వైద్య పోస్టులను భర్తీకు అర్హత కలిగిన వైద్యులు నేరుగా హాజరు కావచ్చునని తెలిపారు. స్పెషాలిటీ వైద్యులు రూ.92,000, సూపర స్పెషాలిటీ వైద్యులకు రూ.1,60,000 వేదనంతో కా ంట్రాక్ట్ పద్ధతిలో ఈ పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. 15వ తేదీన హనుమంతవాక వద్ద గల విమ్స్ ఆస్పత్రిలో ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే వాక్ ఇన్ ఇంటర్వ్యూకు ఆసక్తిగల వైద్యులు తమ ఉత్తీర్ణత పత్రాలతో పాటు మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, కల ధ్రువీకరణ పత్రాలు, పాసో ర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు తీసుకొని హాజరుకావల్సిందిగా కోరారు. ఖాళీల వివరాలు అనస్తీషియా -6, న్యూరో సర్జరీ -2, న్యూరాలజీ -2, కార్డియాలజీ -2, సర్జికల్ ఆంకాలజీ -2, ఎమర్జెన్సీ మెడిసిన్ -2, హాస్పటల్ అడ్మినిస్ట్రేటర్ (మెడికల్) -2, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ -1, మెడికల్ ఆంకాలజీ -1, ప్లాస్టిక్ సర్జరీ -1, ఎండోక్రైనాలజీ -1, పీడియాట్రిక్స్ -1, జనరల్ మెడిసిన్ -1, పల్మనాలజీ -1, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ లేదా పాతాలజీ -1, ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు.


# రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**అనకాపల్లి స్టాఫ్ రిపోర్టర్, గాజువాక రూరల్ రిపోర్టర్**

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 12-12-2023 మంగళవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ నెం. 98483 06312, 90521 42215, 85002 97996






శ్రీ శైలం మల్లికార్జున స్వామి భ్రమరాంబికా అమ్మవార్లను సోమవారం మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈసందర్భంగా శ్రీస్వామివారిని వచ్చే ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వం ఘన విజయం సాధించాలని తిరిగి ప్రజలు తమను, జగన్మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలని విశేష పూజలు నిర్వహించారు. -విశాఖపట్నం ప్రభాతవార్త

## పేట జనసంద్రం

### జనసంద్రమైన పేట పట్టణం -టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌కు బ్రహ్మరథం పట్టిన టిడిపి క్యాడర్ -టిడిపి యువనేత లోకేష్ పాదయాత్రలో ఇసుక పోస్తే రాలని జనం -పాదయాత్రలో లోకేష్ రాక కోసం పేట లోకం గంటల కొద్ది ఎదురు చూపులు -పార్టీ క్యాడర్‌లో ఉత్తేజం నింపిన యువగళం పాదయాత్ర



పాయకరావుపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువ గళం పాదయాత్ర అనకాపల్లి జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గ ముఖద్వారం పాయకరావు పేట పట్టణానికి సోమవారం రాత్రి 7గం.కు చేరుకున్నది. టిడిపి యువ నేత లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు పొలిట్ బ్యూరో సభ్యురాలు పాయకరావుపేట అసెంబ్లీ ఇన్చార్జ్ వంగలపూడి అనిత సారధ్యంలో పట్టణ టిడిపి అధ్యక్షులు, తుని అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో పేట పట్టణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు సహా పట్టణం ఆద్యంతం జన నీరాజనాలు పట్టారు. సమీపంలోని తుని పట్టణంలో గల గొల్ల అప్పారావు జంక్షన్ నుంచి ఒక పోస్తే రాలని జన సందోహంతో పార్టీ క్యాడర్ కేరింతలతో పేట పట్టణం జనసంద్రమైంది.టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర నేటికీ మూడు వేల కిలోమీటర్ల దూరం పూర్తి కావడంతో పేట పట్టణంలోకి అడుగుపెట్టిన తెలుగు తేజం యువ నేత లోకేష్‌కు పేట లోకం అంతా బ్రహ్మరథం పట్టింది. ఇటీవల కాలంలో స్వర్ణ యుగాన్ని చవిచూసిన టిడిపి నాటి వైసిపి పాలనలో నాలుగున్నర ఏళ్ల కాలం పాటు ప్రతిపక్షంలో ఉండటం, దానికి తోడు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిధుల దుర్వినియోగం నెపంతో జాతీయ టిడిపి అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టయి జైలు పాలైన నేపథ్యంలో లోకమంత సానుభూతి పొందిన ఆ పార్టీ యువ నేత లోకేష్ చేపట్టిన పాదయాత్రను తిలకించడానికి పట్టణ వాసులు తండోపతండాలుగా తరలివచ్చారు. లోకేష్ పాదయాత్రలో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, పట్టణ శాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి శ్రీను ల ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు శ్రేణులు పలువురు టిడిపి యువనేత లోకేష్ పాదయాత్రకు ఇక్కడి శ్రీ పాండురంగ స్వామివారి దేవస్థానం వద్ద ఘన స్వాగతం పలికారు. ఆలయం ఎదుట టిడిపి యువ నేత లోకేష్‌కు ఆలయ అర్చక బృందం హారతి పట్టి ఆశీర్వదించారు. పట్టణంలో లోకేష్ పాదయాత్ర సందర్భంగా ఎక్కడ చూసినా ఊక పోస్తే రాలని జనం సహా పార్టీ జెండాలతో శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. ఈ పాదయాత్రలో లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర గంటన్నర సమయం ఆలస్యం కావడంతో యువనేత రాక కోసం పేట లోకం గంటల కొద్ది ఎదురు చూపులు చూశారు. ఈ పాదయాత్ర ఆద్యంతంతో పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో టిడిపి క్యాడర్‌లో ఉత్తేజం నింపినట్లైందని పార్టీ వర్గాలు అంటున్నాయి. లోకేష్ పాదయాత్రకు దారి పొడవునా జనం నీరాజనాలతో పాటు చిత్ర మందిర్, శ్రీ క్ష్మీ థియేటర్, వై జంక్షన్ తదితర ప్రధాన కూడళ్ళ వద్ద పార్టీ అధినాయకులు తమ తమ కార్యకర్తలు అభిమానకనంతో కలిసి వచ్చి లోకేష్‌ను గజమాలతో ఘనంగా సత్కరించారు. పట్టణం నుంచి ఆరంభమైన ఈ యువ గళం పాదయాత్ర మండలంలోని ఐదు కిలోమీటర్ల దూరంలో గల నామవరం జంక్షన్ జంక్షన్ వరకు జాతీయ రహదారి మీదుగా పాదయాత్ర సాగింది. కాగా ఈ రాత్రి నామవరం జాతీయ రహదారి ఆవలి వైభవ్ లే అవుట్‌లో ఈ రాత్రికి బస్సు చేయడానికి ముందుగా అన్ని ఏర్పాట్లు చేపట్టారు. యువగళం పాదయాత్ర ఆద్యంతం పార్టీ శ్రేణులు, అభిమానులు చేపట్టిన పలు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ పాదయాత్రలో ఆయన వెంట పార్టీ అధినాయకులు అచ్చం నాయుడు, ప్రతిభ భారతి, కిమిడి కళా వెంకట్రావు, బుద్ధా వెంకన్న, గంటా శ్రీనివాసరావు, చింతకాయల అయ్యన్నపాత్రుడు, బుద్ధం నాగ జగదీశ్వర్ రావు, చింతలపూడి వెంకటరామయ్య, యనమల కృష్ణుడు, యనమల దివ్య, సహా ఉత్తరాంధ్ర జిల్లాల టిడిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పలువురు పాల్గొన్నారు.




## 'యువగళం'లో తూర్పు నాయకులు



ఆరిలోవ, డిసెంబర్ 11, ప్రభాతవార్త

తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారం సాయంత్రం కాకినాడ జిల్లా తుని నుండి ఉమ్మడి విశాఖ జిల్లా పాయకరావుపేటలో అడుగుపెట్టిన లోకేశ్ బాబుకు తూర్పు నియోజకవర్గం ఆరిలోవ ప్రాంతం టీడీపీ నాయకులు ఒమ్మి సన్యాసిరావు, విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, గాడి సత్యం, ఒమ్మి పోలరావు, బాదరు బాలరాజు ఘనస్వాగతం పలికి యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీక సోమవారం పూజలు..భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

ఆరిలోవ, డిసెంబర్ 11, ప్రభాతవార్త



కార్తీక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా ఆరిలోవలో పలు శివాలయాల్లో ఉదయం నుండి భక్తులు పోటెత్తాయి. ఆరిలోవ శివాజీనగర్ -2 (40 గజాలు) దగ్గర గల శివ పంచాయతన అన్నపూర్ణ సమేత ద్వాదశ జ్యోతిర్లింగ ఆలయంలో అన్నాభిషేకం, అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ అధ్యక్షులు పిల్లి వీర్రాజు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ కెల్ల సునీతసత్యనారాయణ పాల్గొని జ్యోతిర్లింగా లకు అన్నాభిషేకం చేశారు. వాళ్ళు చేతులు మీదుగా మహాఅన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. పెదగదిలి శివాలయంలో.. పెదగదిలి శ్రీఅన్నపూర్ణ సమేతకాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం ఆఖరి సోమవారం పూజలు ఆలయం అధ్యక్షులు కోలా బంగారయ్య, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. ఉదయం 3గం.ల నుండి మహాశివున్ని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి చేరుకొని బారులు తీశారు. మద్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహించారు. స్వామివారి ప్రసాదం స్వీకరించేందుకు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై శివున్ని ప్రసాదం స్వీకరించారు.

## జెకెసి ఆర్జీలు సత్వరమే పరిష్కారం కావాలి

### అర్జీదారుల నుండి 257 వినతులు స్వీకరణ : సంయుక్త కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్

విశాఖసిటీ డిసెంబర్ 11, ప్రభాతవార్త

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాంలో వచ్చిన అర్జీలు సత్వరమే పరిష్కారం కావాలని సంయుక్త కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్ జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని అర్జీలను అనుసరించి నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించబడాలని సూచించారు. జగనన్నకు బెబుదాం కార్యక్రమం సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజల నుండి అర్జీలను జెసి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 257 అర్జీలను స్వీకరించగా, వాటిలో 95 అర్జీలు రెవెన్యూశాఖ , 25 అర్జీలు పోలీసు శాఖ , 71 అర్జీలు జివిఎంసీ ,66 అర్జీలు ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి.

## గీతం ఎక్స్‌లెన్స్‌మీట్-24కు ఆహ్వానం

విశాఖపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త



వాణిజ్య విద్యను అభ్యసించే విద్యార్థులలో నాయకత్వ లక్షణాలతో పాటు క్రీడా సాంస్కృతి నైపుణ్యాలను వెలికి తీయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బిజినెస్ స్కూల్ రెండు రోజుల పాటు నిర్వహించే గీతం ఎక్స్‌లెన్స్ మీట్ (జెమ్) 2024ను జనవరి 10, 11 తేదీలలో నిర్వహిస్తున్నట్లు విజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి తెలిపారు. సోమవారం జెమ్-24ఆహ్వానం కమిటీతో కలిసి ఆయన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జెమ్ కన్వీనర్ సీనియర్ ప్రొఫెసర్ కె.అశోక్ వివరాలను తెలియజేస్తూ గత 30సంవత్సరాలుగా జెమ్‌ను జాతీయ స్థాయిలో నిర్వహిస్తూ వస్తున్నామని ఎందరో విద్యార్థుల ప్రతిభకు వేదికగా జెమ్ నిలిచిందన్నారు. కర్తవ్య పేరిట నిర్వహిస్తున్న జెమ్-24 ఉత్సవంలో వాణిజ్య అంశాలపై వర్క్‌సాప్‌లు సమకాలీన కార్పొరేట్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్ళపై చర్చలు, విద్యార్థులు ఫ్యాషన్‌షో, రాక్‌బాండ్, సంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని తెలియజేశారు. కార్యక్రమంలో జెమ్-24 నిర్వాహక బృంద సభ్యులు సీనియర్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధారం లేని విద్యార్థికి ఛారిటీబాక్సు ఆర్థిక సహాయం

జగదాంబ, డిసెంబర్ 11, ప్రభాతవార్త



పోర్టు రోడ్డులో సైకిల్‌పై టి అమ్ముతూ జీవనం సాగిస్తున్న వెంకటరావును ఇటీవల లారీ ఢీకొనడంతో మృతిచెందిన విషయం విదితమే. దీంతో ఆయన కుమా రుడు మణికీర్తన్ చదువుపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఆ కుటుంబంచారిటీ బాక్సు స్వచ్ఛంద సంస్థను ఆశ్రయించింది. దీంతో ఓ ప్రైవేట్‌కళాశాలలో డిగ్రీ బిఎస్సీ చదువుతున్న రెండో సంవత్సరం విద్యార్థికి చదువుకు ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశ్యంతో చారిటీ బాక్స్ సంస్థ విద్యార్థి చదువు భాధ్యతను తీసుకుంది. రెండో సంవత్సరం ఫీజు మొత్తం 36 వేలు చారిటీబాక్సు సభ్యులు కళాశాల సిబ్బందికి సోమవారం అందచేశారు. చారిటీ బాక్సు ప్రతినిధులు దౌలూరు శంకరరావు, తాడికొండ కరుణాకర్ మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల నుంచి చారిటీబాక్సు అనేక సేవ కార్యక్రమాలు చేస్తుందన్నారు.అంతేకాకుండా ప్రకాశం జిల్లాలో ఒక దివ్యాంగుడికి నలభై వేల ఖర్చుతో ఎయిర్ ఫిల్లింగ్ మిషన్ ఇచ్చామని, గత సంక్రాంతికి 14 కేజీలు బరువుండే 14 రకాల నిత్యావసర వస్తువులు 50 నిరుపేద కుటుంబాలకు అందచేశామన్నారు. వురిటి శ్రీనివాసరావు, లక్కోజు నూకరాజు పాల్గొన్నారు.

## ఈగల్స్‌కు 43వ వార్షికోత్సవం

విశాఖసిటీ డిసెంబర్ 11, ప్రభాతవార్త

ఐఎన్ఎస్ డేగా యొక్క పురాతన నావల్ ఎయిర్ స్క్వాడ్రన్ ఈగల్స్ 43వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. బలీయమైన యాంటి సబ్‌మెరైన్ ప్లాట్ ఫారమ్‌గా, స్క్వాడ్రన్ ఆదర్శప్రాయమైన పనితీరును ప్రదర్శిస్తాయి.

## వైర్‌లెస్ నెట్ వర్క్‌లపై గీతం ఎఫ్‌డిపి



విశాఖపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో వైర్‌లెస్ నెట్ వర్క్‌లు, భవిష్యత్తులో నూతన సాంకేతిక పరిజ్ఞానం పై ఫ్యాకల్టీ డవలప్ మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) సోమవారం నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర ప్రొఫెసర్ కె నాగేంద్ర ప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ అధ్యాపకులు నిరంతర విద్యార్థులుగా నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. 5జి సాంకేతిక పరిజ్ఞానం వంటివి అందుబాటులోకి వస్తున్న ప్రస్తుత తరుణంలో కాలానుగుణ మార్పులను లోతుగా అధ్యయనం చేయాలన్నారు. కార్యక్రమంలో ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి వి ఆర్ శర్మ, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఆర్ శిరీష, ప్రొఫెసర్ జి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ పి శంకరావు మాట్లాడుతూ ఐదు రోజుల పాటు జరిగే ఎఫ్‌డిపి శిక్షణలో భాగంగా అధ్యాపకులకు 4జి, 5జి, నెట్‌వర్క్‌ల పై అవగాహన కృత్రిమ మేధ, మిషన్ లెర్నింగ్, మెట్‌ల్యాబ్, లేటెక్స్ పరిజ్ఞానం మొబైల్ వైర్‌లెస్ సెన్సార్ నెట్ వర్క్‌లు ఎడ్జి కంప్యూటింగ్ స్మార్ట్ సిటీ వంటి అంశాలపై ప్రముఖ ఐఐటీలు, ఎన్ఐటిల నుంచినిపుణుల హాజరై శిక్షణ ఇస్తామన్నారు.

## పార్టీ సీజన్ కోసం ప్లాటినం ఎవారా

ఆరిలోవ, డిసెంబర్ 11, ప్రభాతవార్త

నక్షత్రాల నుంచి పుట్టిన ప్లాటినం ఈ గ్రహంపై ఉన్న అరుదైన లోహాలలో ఒకటిగా చెప్పొచ్చు. ప్లాటినం అనేది అరుదైనది, అసాధారణమైనది. ప్లాటినం ఎవరా క్రిస్మస్, న్యూఇయర్ వేడుకల సందర్భంగా ప్రత్యేక సేకరణను ప్రారంభించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. ప్లాటినం ఎవారా సేకరణలో ఆకర్షణీయమైన చెవిపోగులు, సొగసైన రింగ్స్, బ్రాస్లెట్లు, నేక్‌వేర్ అనేక రకాల డిజెన్లు ఉన్నాయని ఈ డిజైన్లు క్లాసిక్ ఎత్నిక్ లుక్తో పాటు మరింత ఫార్మల్ కాక్టెయిల్ వేషధారణ రెండింటినీ ఎలివేట్ చేస్తాయని ప్లాటినం ఎవారా మహిళల కోసం అద్భుతంగా రూపొందించిన ఆభరణాల ఎంపికని ఇవి ప్రముఖ జ్యూవెలరీ రిటైల్ స్టోర్లలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## యువగళాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తాం : టీడీపీ నేత ఆడారి కిషోర్‌కుమార్



విశాఖసిటీ డిసెంబర్ 11, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర ను విస్తృతంగా ప్రచారం చేసేందుకు రెండు ప్రచార రధాలు ఏర్పాటు చేసినట్లు టీడీపీ నేత ఆడారి కిషోర్ కుమార్ తెలిపారు. సోమవారం ఉదయం విశాఖ జిల్లా టీడీపీ కార్యాలయం వద్ద ఈ రధాలకు పూజ చేసి యాత్రలో పాల్గొనేందుకు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 400 రోజులు,3000 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి ఆవుతోందన్నారు. సోమవారం సాయంత్రనికి యువగళం పాదయాత్ర విశాఖ జిల్లా పాయకరావు పేట లోకి ప్రవేశిస్తుందన్నారు. ఈ నెల 20 వ తేదీన పోలేపల్లి కి చేరుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇదే ప్రాంగణంలో ముగింపు సభ జరుగుతుందని వివరించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి సోమవారం సాయంత్రం విశాఖజిల్లా పరిధిలోని పాయకరావు పేటలోకి ప్రవేశిస్తున్న నారా లోకేష్‌ను స్వాగతం పలికేందుకు వెళ్ళారు.


**కేన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

CanFinHomes Ltd
(Sponsor: CANARA BANK)
HOME LOANS ♦ DEPOSITS
Translating Dreams into Reality

స్టీల్ ప్లాంట్ బ్రాంచ్, # 31-27-56/7, అన్నపూర్ణ థియేటర్ ఎదురుగా, దువ్వాడస్టేషన్ రోడ్డు, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046.
ఫోన్ : 0891-2747599, మొబైల్ : 76250 79173
Email : vizagsteelplant@canfinhomes.com
(CIN No.: L85110KA1987PLC008699)

**స్వాధీనత ప్రకటన**

(రూల్ 8(1)) స్థిరాస్తి కొరకు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని క్రింద **కేన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారునకు సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి **రూ.36,04,228/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల నాలుగు వేల రెండు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)** మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలు : శ్రీ మాట్లా రామకృష్ణ & శ్రీమతి మాట్లా శాంతి కుమారి, హామీదారు : శ్రీ నేతాల శేషగిరి** గార్లను కోరుతూ **తేది.03.10.2023 న డిమాండ్ నోటీసు** జారీచేశారు.

ఋణగ్రహీతలు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8తో కలిపి చదువుకొనవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.07.12.2023** న దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనత** తీసుకొన్నారు.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తి విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **రూ.36,04,228/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల నాలుగు వేల రెండు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీ **కేన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా, పెందుర్తి ఎస్ఆర్ఓ పరిధి, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చినముషిడివాడ గ్రామం యొక్క సర్వే నెం.182/2 ప్రకారం ప్లాట్ నెం.31 నందు టీచర్స్ లే-అవుట్, సుజాత నగర్ ఏరియా వద్ద గల మొత్తం విస్తీర్ణం 266.66 చ॥గ॥లులోని 178 చ॥గ॥లు విస్తీర్ణం నందు అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న 44.5 చ॥గ॥లు లేదా 37.207 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలం నందు **"నవనిర్మాణ్ అవశ్య-1** యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లోని ప్లింత్ ఏరియా 825 చ॥అ॥లు + కామన్ ఏరియా 275 చ॥అ॥లు = 1100 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలతో కలిపి) ఉన్న నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.జి-1 మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని 80 చ॥అ॥లు కార్ పార్కింగ్‌తో కలదు. **హద్దులు : ఉత్తరం** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర** : ప్లాట్ నెం.33, **పడమర** : ప్లాట్ నెం.30, **దక్షిణం** : ప్లాట్ నెం.35. **కొలతలు : తూర్పు నుండి పడమర** : 40'.0" అ॥లు లేదా 12.19 మీ॥లు, **ఉత్తరం నుండి దక్షిణం** : 60'.0" అ॥లు లేదా 18.29 మీ॥లు. **గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.జి-1 తో ఉన్న నివాసయోగ్యమైన యూనిట్ యొక్క హద్దులు : తూర్పు** : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, **దక్షిణం** : లిఫ్ట్, కామన్ కారిడార్ మరియు మెట్లు, **పడమర** : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, **ఉత్తరం** : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్.

తేది : 11.12.2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం కేన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

## యువగళం పాదయాత్రలో బైరా దిలీప్ చక్రవర్తి



నక్కపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాద యాత్ర పాయకరావుపేటకు చేరుకునే సందర్భంలో టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనితమ్మతో కలిసి ఆహ్వానం పలుకుతున్న బైరా ఫౌండేషన్ చైర్మన్ బైరా చక్రవర్తి, ఆయనతో పాటు బ్రహ్మనాయుడు, బహార్ ఉన్నారు. ఈ సందర్భంలో మహిళలు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్ర ఏర్పాట్లు పరిశీలిస్తున్న అనిత



నక్కపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త

యువగళం పేరుతో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర దేవవరం నుంచి చినదొడ్డిగల్లు వరకు మంగళవారం మధ్యాహ్నానికి చేరుకుంటారు. అక్కడ కొద్ది సమయం విశ్రాంతి తీసుకుంటారు. ఆ సందర్భంగా చినదొడ్డిగల్లులో సెంటర్ వద్ద ఖాళీ స్థలాన్ని అక్కడ జరిగే ఏర్పాట్లను టీడీపీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత పరిశీలించారు. అక్కడ మహిళలతో లోకేష్ ముఖాముఖిగా మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఉన్నారు.

## పనిచేయని ఎక్స్‌రే ప్లాంటు



నక్కపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త

స్థానిక 50 పడకల ఆసుపత్రిలో ఎక్స్‌రే ప్లాంటు సాంకేతిక లోపం ఏర్పడడంతో వైద్యులు సేవలను నిలిపి వేశారు. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఆసుపత్రిలో ఈ విధంగా సేవలు అర్థాంతరంగా నిలిచిపోవడం ఆందోళన చెందుతున్నారు. సూపరింటెండెంట్ ఈశ్వరప్రసాదు మాట్లాడుతూ ఈ సేవలు వేగవంతంగా అందుబాటులోకి వచ్చేటట్లు చూస్తామని తెలిపారు.

## ఘనంగా కుంకుమ పూజలు



నక్కపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త

మండలంలోని రేబాకలో కార్తీకమాసం సందర్భంగా గూడెమ్మ గుడి ఆవరణలో సోమవారం పెద్ద ఎత్తున మహిళలు కుంకుమ పూజలు మాజీ సర్పంచ్ గొట్టుముక్కల శ్రీహరిరాజు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు నిర్వహించారు. ఇదిలా ఉండగా మండలంలోని ఉపమాకలో తోట అప్పారావు ఆధ్వర్యంలో అల్పాహారం, శ్రీనివాస భక్త సమాజం, మహిళా సమాజం సభ్యుల భక్తగీతాలు ఆలపించారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



నక్కపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందారు. మండలంలోని బుచ్చిరాజుపేట శివారు నల్లమట్టిపాలెంకి చెందిన నల్లమట్టి ఈశ్వరరావు (49) స్థానిక హెటిరోలో పనిచేస్తున్నాడు. గత నెల 21న బైక్‌పై ఇంటికి వెళుతుండగా ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. పరిస్థితి ఆందోళన కరంగా ఉండడంతో విశాఖలో ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ వి.విభూషణరావు తెలిపారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వివి ప్యాడ్స్‌పై అవగాహన



నక్కపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్లలో ఉన్న అపోహలు తొలగించేందుకు తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వివి ప్యాడ్స్ పై తహశీల్దార్ అంబేద్కర్ ఆధ్వర్యంలో సోమవారం వివిఎం ద్వారా వేసి ఓటు వేసి వారికి చేరిందా లేదా అనేది వివి ప్యాడ్స్ లో చూసేటట్లు ఈ విధంగా రానున్న కాలంలో యంత్రాలు ఉంటాయని అవగాహన కల్పించారు. ఉపతహశీల్దార్ ఎంవిఎస్ నీరజ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఉన్నారు.

## సీతం ఆధ్వర్యంలో వయోవృద్ధులను గౌరవిద్దాం అనే అంశంపై గాజులరేగలో ర్యాలీ



మాధవధార, డిసెంబర్ 11, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాల సమగ్రాభివృద్ధి లక్ష్యాలలో భాగంగా వయోవృద్ధుల ను గౌరవిద్దాం అనే అంశంపై గాజులరేగలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని వృద్ధులను గౌరవించాలని, వారు మనకున్న జ్ఞాన సంపదని, ప్రతి ఒక్కరూ వారిని మంచిగా చూసుకోవడం మన కర్తవ్యం అని ప్రజలలో అవగాహన కల్పించారు. సీతం డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ వృద్ధులు ఎదుర్కొనే వివిధ రకాల వేధింపులను గుర్తించడం మరియు పరిష్కరించడం ప్రాముఖ్యతను గురించి తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి. రామమూర్తి మాట్లాడుతూ వృద్ధులు ఎదుర్కొనే వివిధ రకాల సమస్యల నుండి, మనందరం వారిని రక్షించాలని అది మన బాధ్యత అని తెలిపారు. వృద్ధులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కళాశాలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొన్నారు.


## ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం



యలమంచిలి, డిసెంబర్ 11, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ఎస్ఆర్ కాలనీ సచివాలయంలో సోమవారం ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి యలమంచిలి మార్కెట్ కమిటీ చైర్మన్ వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు ఎర్రయ్యదొర మున్సిపల్ కమిషనర్ కొండలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ కాలనీ సచివాలయ పరిధిలో ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి పూర్తిగా విశ్లేషించారు. మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేటట్లు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వార్డ్ కౌన్సిలర్లు పడాల కావ్య, రాయి భార్గవి, వెంకట్, వైసిపి నాయకులు డాక్టర్ త్రినాథ్, పడాల శీను, దావతులూరు పెంటయ్య, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని గిరిజన మహిళకు గాయాలు



రాజవొమ్మంగి, డిసెంబరు 11, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామ చైతన్య నగర్‌కు చెందిన సుమర్ల రామలక్ష్మి (55)సం. వరిపొలం నుండి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో కుడి కాలుకు గాయాలు కాగా జడ్డంగి పీహెచ్‌సికి తరలించారు. డా.నాగార్జున వైద్య పరీక్షలు చేశారు. స్టాఫ్ నర్స్ శిరీష కుట్లు వేశారు.

## వివాహానికి కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి ఆర్థిక సహాయం



గాజువాక, డిసెంబర్ 11, ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డ్ తుంగలాం ఎస్సీ కాలనీ లో దివంగత పెట్ల నరసమ్మ కుమార్తె వివాహ సందర్భంగా 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి రూ.50వేలు ఆర్థిక సహాయం సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుందరాని చిన్న సన్యాసిరావు, పెట్ల అర్జున్ రావు, పెట్ల వెంకటరమణ, వెన్నెటి సూర్య నారాయణ, పెట్ల వెంకట అప్పారావు, అంబేద్కర్ యువసేన సంఘం వారి కుటుంబ సభ్యులు తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా స్వాగతం పలికే సమయంలో శ్రీప్రకాష్ విద్యార్థినులతో సెల్ఫీ దిగుతున్న రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న దృశ్యం (పాయకరావుపేట - ప్రభాతవార్త)

## బీహార్-ఝార్ఖండ్ విప్లవోద్యమంపై కొనసాగుతున్న దాడిని వ్యతిరేకిద్దాం

### భారత విప్లవోద్యమాన్ని రక్షించుకుందాం -22న ఏఓబీలో భారత్ బంద్ విజయవంతం చేయండి -ఆంధ్ర-ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పిలుపు

పాడేరు, డిసెంబర్11, ప్రభాతవార్త

ఈ నెల 16వ తేదీ నుండి 22 వరకు ఏఓబీ జోన్ వ్యాపంగా ప్రచార- ఆందోళన చేపడదాం. ఈ నెల 22వ తేదీ భారత్ బంద్‌లో భాగంగా ఏఓబీలో బంద్ విజయవంతం చేద్దాం అంటూ ఆంధ్ర- ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. నేడు ప్రపంచంలో సామ్రాజ్యవాదం తీవ్రమైన ఆర్థిక, రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొం టుందని దాని పరిష్కారానికి ప్రపంచీకరణ విధానాల ద్వారా పేద దేశాలనూ, అక్కడి వనరులనూ, మార్కెట్లనూ, ప్రజల శ్రమశక్తిని కొల్లగొట్టడానికి పోరాడే ప్రజలను అణచివేయడానికి కుమ్మక్కవుతున్నా రన్నారు. మరోవైపు వారి మార్కెట్ల పునర్విభజనలో భాగంగా ఘర్షణపడుతూ అత్యంత అమానవీయ, హంతక, ప్రజల ప్రాణాలను హరించే దురాక్రమలు యుద్ధాలకు దిగుతున్నారన్నారు. సామ్రజ్యవాదుల పరోక్షపాలన, డోపిడీ, అజమాయిషీలో పని చేస్తున్న భారత పాలకులు సామ్రాజ్యవాద అనుకూల ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేయడానికి పోటీ పడుతున్నారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం ఈ దేశంలో బ్రాహ్మణీయ కులాధారిత అర్ధభూస్వామ్యాన్ని పరిరక్షిస్తూ, సామ్రాజ్య వాదానికి ఊడిగం చేస్తున్నదనీ,అది తమ హిందూరాజ్య స్థాపన ఎజెండా అమలులో భాగంగా సయా భారత్ నిర్మాణం నినాదాన్ని ముందుకు తెచ్చిందనీ దాని లక్ష్యసాధనకు అడ్డంకిగా ఉన్న విప్లవ, ప్రగతి శీల, లౌకిక, ప్రజాస్వామిక శక్తులమా, మతమైనారిటీలనూ, దళితులనూ, ఆదివాసీలను తుదముట్టించే వ్యూహంతో వారిపై అత్యంత పాశవిక పద్ధతులలో విరుచుకుపడుతున్నదనీ గణేష్ ఆరోపించారు. లక్షలాది మంది మూలవాసులను అడవులను నుండి తరిమివేసి నిర్వాసితులుగా మార్చడానికి సిద్ధపడ్డరా న్నారు. భారత పీడిత ప్రజలకు నాయకత్వం వహిస్తున్న సీపీఐ(మావోయిస్టు)ను ప్రధాన లక్ష్యంగా ఎంచు కొని విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి లక్షలాది అర్ధసైనిక బలగాలను మోహరించి ఉద్యమ ప్రాం తాలలో కార్పొరేట్ సెక్యూరిటీని నిర్మాణం చేస్తూ వందలాది పోలీసు క్యాంపులను ఏర్పాటు చేస్తుందన్నా రు. ఝార్ఖండ్లోని 5 ప్రజాసంఘాలపై నిషేధం విధించారని. చట్టబద్ధంగా ప్రజాఉద్యమాలను నడుపుతు న్న 64 సంఘాలపై నిఘా పెట్టి బెదిరింపులు, వేధింపులకు పాల్పడుతున్నారు. 599 మందిపై ఉపా కేసులు మోపారని 10 వేలమందికి పైగా ఆదివాసీలపై దేశద్రోహ చట్టాన్ని అమలు చేసారని, 70సం.ల వయసున్న సీపీఐ(మావోయిస్టు) కేంద్రకమిటీ, పొలిటే బ్యూరో సభ్యుడు కామ్రేడ్ ప్రమోద్ మిశ్రానూ, కొందరు రాష్ట్ర రీజినల్ నాయకులను అరెస్ట్ చేసి తప్పుడు కేసులు మోపి జెళ్ళకు పంపారనారు.జెళ్ళలో ఉన్నవారిపి సంవత్సరాల తరబడి ఎలాంటి విచారణ చేపట్టకుండా నాయకులను అరెస్టు చేసి తప్పుడు కేసులు మోపి జైళ్ళకు పంపారని అయన ఆరోపించారు. జైళ్ళల్లో ఉన్నవారిపై సంవత్సరాల తరబడి ఎలాంటి విచారణ చేపట్టకుండా, బెయిల్ ఇవ్వకుండా వారి విడుదలను అడ్డుకుంటున్నారన్నారు. ఈ నెల 16 నుండి 22 వరకు దేశవ్యాప్తంగా ప్రచార, ఆందోళనలు చేపడుతూ 22న భారత్ బంద్ పాటించాలని కేంద్రకమిటీ ఇచ్చిన పిలుపును విజయవంతం చేయాలని ఏఓబీలోని ప్రజలకూ, విప్లవ ప్రజాసంఘాలకు, ప్రజాస్వామ్య వాదులకు ఆంధ్ర-ఒడిశా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కార్యదర్శి గణేష్ పిలుపు నిచ్చారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం



పీఎం పాలెం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని భీమిలి నియోజకవర్గ ఇంచార్జి కోరాడ రాజబాబు ఆదేశాల మేరకు 7వ వార్డ్ కార్పొరేటర్ పిల్లా మంగమ్మ ఆదేశాల మేరకు 10న భీమిలి నియోజకవర్గం, పరిధిలో 7వ వార్డ్ వెంబయ్ కోలనీలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ ఈ కార్యక్రమం జరి గింది. యూనిట్ ఇంచార్జి పిల్లా నరసింగరావు, 7వ వార్డు ప్రధాన కార్యదర్శి కానూరి అచ్యుతరావు యూనిట్ ఇంచార్జి నాగోతి సూర్యప్రకాష్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ 289 బూత్ కన్వీనర్ మల్లు వలసరాము కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడికి తీవ్ర గాయాలు



వి.ఆర్.పురం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

మండలంలోని ప్రత్తిపాక, తృష్టివారిగూడెం గ్రామాల నడుమ వి.ఆర్.పురం, చింతూరు ఆర్.అండ్.బి ప్రధాన రహదారి పై ఏపీ 39 హెచ్‌పి 0862 అనే నెంబర్ గల పల్సర్ ద్విచక్ర వాహనం మూలమలుపు వద్ద అతి వేగం కారణంగా అదుపు తప్పి రోడ్డు ప్రక్కన పొదల్లోకి దూసుకొనిపోయింది. దీంతో వాహనంపై ప్రయాణిస్తున్న యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గుర్తించిన స్థానిక యువకులు గూటాల ముత్యాలరావు తదితరులు క్షతగాత్రుడిని చికిత్స కోసం హుటాహుటీన ఆటోలో కూనవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ బాధిత యువకుడు, మండలంలోని కల్తూనూరు గ్రామానికి చెందిన కెచ్చల హరిచంద్ర రెడ్డి గుర్తించారు. ప్రస్తుతం క్షతగాత్రుడు కోతులగుట్ట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం....



ఎటపాక, డిసెంబర్ 11, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎటపాక గ్రామంలో వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జడ్పిటిసి ఉబ్బా సుస్మిత, ఎంపీపీ కాక కామేశ్వరి మండల వ్యవసాయ శాఖ అధికారి రాబిన్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతు ఈ దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే రైతులు గిట్టుబాటు ధరలకు ధాన్యా న్ని అమ్ముకోవడానికి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ కొనుగోలు కేంద్రాన్ని రైతులు అందరు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక ఎటపాక సర్పంచ్, గుండాల సర్పంచ్ బొర్రా అలివేలు, ఎంపీటీసీలు, గొంగడి వెంకటరామిరెడ్డి, బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి దామెర్ల రేవతి, జిల్లా నాయకులు కురినాలా బుజ్జి, సచివాలయ కన్వీనర్‌లు గొల్లపల్లి శివబాబు, ముత్తిపోయిన రాము, వీరాస్వామి, శీలం నాగేశ్వరరావుతో పాటు వివిధ సచివాలయాల వ్యవసాయ శాఖ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే టికెట్ కోసం చివరి వరకు పోరాడుతాను

### టిడిపి యువ నాయకుడు సివేరి అబ్రహం



అరకులోయ,డిసెంబర్ 11, ప్రభాతవార్త

అరకులోయ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు తనకు టిక్కెట్ లభించేంతవరకు పోరాడుతానని ఆ పార్టీ అరకులోయ నియోజకవర్గం యువ నాయకుడు, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహం స్పష్టం చేశారు. సోమవారం తన స్వగృహం వద్ద తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గముకు చెందిన 6 మండలాల నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఆ పార్టీ నాయకుడు కామేష్ సభా అధ్యక్షతన భారీ స్థాయిలో జరిగిన సమావేశంలో సివేరి అబ్రహం మాట్లాడుతూ టిడిపి బలోపేతానికి తన తండ్రి స్వర్గీయ సివేరి సోమ, తన కుటుంబం, మా మద్దతుదారులు ఎంతగానో కృషి చేశారని తెలిపారు. అయితే అరకులోయ నియోజకవర్గ ఇన్చార్జిగా తన అభిప్రాయాలు తీసుకోకుండానే నియామకం జరిగిందన్నారు. పార్టీలో మా కుటుంబానికి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. సివేరి కుటుంబానికి కార్యకర్తలు ఎంతో సహకారాన్ని అందించారని, వారిని కూడా అధిష్టాన నిర్ణయం నిరాశపరిచిందని తెలిపారు. తనకు ఎమ్మెల్యే టికెట్ ఖరారు చేసేంతవరకు పోరాటం చేస్తామని చెప్పారు. ఎన్నికలకు ఇంకా మూడు నాలుగు నెలల సమయం ఉందని, ఈ లోపు పార్టీ అధిష్టానాన్ని మరోసారి కలుస్తానని, అప్పటికి తనకు న్యాయం జరగకపోతే తమ కుటుంబ, తన మద్దతుదారులతో మరోసారి సమావేశమై స్పష్టమైన నిర్ణయం తీసుకుంటానని తేల్చి చెప్పారు. కార్యకర్తల నిర్ణయమే నా తుది నిర్ణయం అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇచ్చావతి మాట్లాడుతూ సివేరి అబ్రహంకు న్యాయం జరగకపోతే ధర్నా కూడా సిద్ధపడతామని అన్నారు. సమావేశంలో పాల్గొన్న ఆరు మండలాల ముఖ్య నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ పార్టీ అని, పార్టీకి ఎంతగానో పనిచేసిన సివేరి అబ్రహంకు అధిష్టానం న్యాయం చేయాలని కోరారు. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించేలా అధిష్టానం నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి అరకు నియోజకవర్గ నాయకులు సివేరి సురేష్, కొట్యాడ అప్పారావు, స్వామి, సుబ్బారావు, శాస్త్రి బాబు, శెట్టి బాబురావు, పొద్దు అమ్మన్న, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ ఆంధ్రప్రదేశ్ కావాలంతే రాష్ట్రానికి జగన్ చాలా అవసరం

### జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు



పాయకరావుపేట,డిసెంబర్ 11, ప్రభాతవార్త

సంక్షేమ ఆంధ్రప్రదేశ్ కావాలంటే రాష్ట్రానికి జగన్ చాలా అవసరమని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, ఉత్తరాంధ్ర రైతు విభాగం ఇన్చార్జ్, మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామారావు నొక్కి ఒక్కాణించారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా మండలంలోని అరట్లకోట సచివాలయంలో ఆ గ్రామ వైసిపి నాయకుల ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ముందుగా ఆయన సచివాలయంలో ఆ పార్టీ శ్రేణులతో కలిసి ఆ గ్రామానికి మంజూరైన లబ్ధిదారుల సంక్షేమ అభివృద్ధి పథకాలకు సంబంధించి ఫ్లెక్సీ సహా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు చిక్కాల రామారావు మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమ పథకాలకు సీఎం జగన్మోహన్ రెడ్డి పెద్ద పీట వేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇందులో భాగంగానే అరట్లకోట సచివాలయనికి రూ.22.18 కోట్ల విలువ కాగల అభివృద్ధి పనులు చేపట్టినట్లు మండల వైసీపీ అధ్యక్షులు చిక్కాల రామారావు తెలిపారు. ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, జెడ్పీటీసి లంకా సూర్యనారాయణ, పిఎసిఎస్ చైర్‌పర్సన్ దేవవరపు రాజేష్ ఖన్నా, అరట్లకోట గ్రామ వైసిపి నాయకులు పేపకాయల అప్పారావు, తూము రమణ, ఎద్దు రాజబాబు, గుణశీల గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసిలు, వైఎస్ఆర్సీపీ నాయకులు, అనుబంధ విభాగాల సభ్యులు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, వాలంటీర్లు సహా పలువురు పాల్గొన్నారు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 59 ఫిర్యాదులు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ కమిషనరేట్ పోలీస్ సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ డా.ఏ.రవి శంకర్ ఆదేశాల మేరకు అడ్మిన్ ఏడిసిపి ఎమ్మార్క్ రాజు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాది దారులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొన్నారు. వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. చట్ట పరంగా తగిన చర్యలు తీసుకొని పరిష్కరించవలసిందిగా ఆదేశాలిచ్చారు. స్పందనలో ఫిర్యాదుదారులు ఇచ్చిన 59 ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి

## ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ



రాజవొమ్మంగి, డిసెంబర్ 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం ఎంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. 16 సచివాలయల పంచాయతీ కార్యదర్శులకు ఒక్కో సచివాలయానికి రెండు కిట్లు వంతు న 32 క్రికెట్ కిట్లు, 16 మహిళా క్రికెట్ కిట్లు, 16 బ్యాట్మెంటన్ బ్యాట్లు, నెట్లు, 16 వాలీబాల్‌లు, నెట్ కిట్లు, 32 టెన్నికాయిట్‌లను ఎంపిపి వెంకటలక్ష్మి వైఎస్ఆర్సిపి కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు. ఎంపిపి గోము వెంకటలక్ష్మి, వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ సింగి రెడ్డి రామకృష్ణ, ఎంపీటీసీ కనిగిరి గంగదుర్గ, సర్పంచ్‌లు కొంగర మురళీకృష్ణ, బూసరి సత్యనారాయణ, ఎంఈఓ తూము సూరయ్యరెడ్డి వైస్సార్సీపీ నేతల అధికారి సత్యనారాయణ, కనిగిరి రాజబాబు, కనిగిరి వీరబాబు, మూర్తి, పంచాయతీ, కార్యదర్శులు పాల్గొన్నారు.

## వైభవంగా గౌరీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం



గాజువాక డిసెంబర్ 11,ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 60వ వార్డు ఇందిరా కాలనీ అశోక్ నగర్‌లో కొలువై ఉన్న శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవాలు సందర్భంగా ఆదివారం ఆది దంపతులైన గౌరీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం వేదమంత్రాల నడుమ పురోహితులతో వైభవంగా జరిగింది. ముందుగా ఈ కార్యక్రమానికి వైకాపా నగర ప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావు ముఖ్యఅతిథిగా పాల్గొని కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారిని పల్లకిలో పురవీధుల్లో ఊరేగింపుగా స్వామివారిని ఊరేగించారు. పార్వతీ పరమేశ్వరులకు కళ్యాణం జరిపించి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి పురోహితుల దీవెనలు వీరందరూ అందుకున్నారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక మాస శ్రీ గౌరీ పరమేశ్వరుని ఉత్సవాలు ఈ నెల 16నఅనుపు కార్యక్రమంలో ముగింపు జరుగుతుందని, అదే రోజు శనివారం మహోత్సవాలు ముగింపు కార్యక్రమంలో సేవ గరిడి, కోలాటం స్టేజ్ ప్రోగ్రాములు పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పివి సురేష్ కమిటీ సభ్యులు దాడి నాగరాజు మాజీ కార్పొరేటర్ పిల్లా కన్నబాబు పోలమరశెట్టి జగన్నాథ రావు పొలమర శెట్టి రమణ సరగడం సూరిబాబు భీశెట్టి అప్పలనాయుడు విల్లూరి మహేశ్వరరావు కాళ్ల గణేష్ ఆళ్ల నాయుడు బుద్ధ లక్ష్మణరావు ఆడారి కృష్ణ అప్పారావు అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

## 63 మందికి రూ.18.90 లక్షల వైఎస్ఆర్ లా నేస్తం : జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి



అనకాపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో 63 మంది యువ లాయర్లకి 6 నెలలకు రూ.18 లక్షల 90 వేలు వైఎస్సార్ లా నేస్తం కింద జమ చేసినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె లా నేస్తం చెక్కును యువ లాయర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రొత్తగా న్యాయవాద వృత్తిలో ప్రవేశించిన యువ న్యాయవాదులకు, వృత్తిలో స్థిరపడే వరకు మొదటి మూడు సం.ల పాటు నెలకు రూ.5 వేల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్‌గా జగనన్న లా నేస్తం కార్యక్రమం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి పాల్గొన్నారు. లానేస్తం లబ్ధిదారుల్లో 43 మంది బిసి 13 మంది ఓసి ఎస్సీ ఆరుగురు ఎస్‌టి ఒకరు ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ బి.వరాహ సత్యవతి, డిఆర్‌డిఏ పిడి శచీదేవి, ఏపీడి డైజీ, శంకరం సర్పంచ్ పసుపులేటి లక్ష్మి, యువ లాయర్లు పాల్గొన్నారు.

## కొత్త మల్లంపేటలో మళ్లీ జగనన్న కావాలి



గొలుగొండ, డిసెంబర్ 11, ప్రభాతవార్త

సంక్షేమ కార్యక్రమాలు నేరుగా ప్రజలకే అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ గజ్జలపు మణికుమారి అన్నారు. కొత్తమల్లంపేటలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల మణికుమారి మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, సర్పంచ్ పోలిరెడ్డి రాజబాబు పాల్గొని జెండాను ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ మళ్లీ ముఖ్యమంత్రిగా జగనే ఎందుకు కావాలో ఇంటింటా వివరించారు. పంచాయతీలో గడిచిన నాలుగు నెలలు జరిగిన అభివృద్ధి ప్రజా సంక్షేమంపై ప్రతి ఇంటికి గ్రామ వాలంటీర్లు గృహసారథులు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటివరకు పంచాయతీలో సంక్షేమ పథకాలు ద్వారా అర్హులకు లబ్ధి చేకూరిందని అన్నారు. అలాగే అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా అర్హత ఒకటే కొలమానంగా పథకాలను నేరుగా లబ్ధిదారులకే చేరేలా కార్యక్రమాల రూపొందించారన్నారు. సచివాలయాల కన్వీనర్ కొర్రోప్రోలు ఫణి శాంతారాం, చిన్నయ్యపాలెం సర్పంచ్ సింగంపల్లి నాయుడు, కార్యదర్శి శ్రీను, ముఖ్యనాయకులు, గ్రామవాలంటీర్లు గృహసారథులు పాల్గొన్నారు.

## ఉత్సాహకర వాతావరణంలో శిష్ట కరణాల ఆత్మీయ కలయిక



గాజువాక డిసెంబర్ 11,ప్రభాతవార్త

ఉత్సాహకార వాతావరణం లో సుమారు 1800 మంది శిష్టకరణ కులభందువుల ఆత్మీయ కలయిక గాజువాక శిష్ట కరణ సంఘ ఆధ్వర్యం లో జరిగింది. ఆదివారం స్టీల్‌ప్లాంట్ కణితి పాత శివాలయం ప్రాంగణంలో కార్తీక వనసమారాధన కార్యక్రమం నిర్వహించారు. సంఘ అధ్యక్ష కార్యదర్శులు బలివాడ సత్యారావు, బాసంగి తిరుపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి లుగా ఏఐటీయూసీ నాయకులు డి.ఆదినారాయణ, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు మంత్రి శంకరన్నా రాయణ, బీజేపీ మహిళా నాయకురాలు కూరాడ పావని, బలివాడ హరిబాబు, ఇతర కార్మిక సంఘ నాయకులు పాల్గొని మాట్లాడుతూ ఈ గాజువాక సంఘం శిష్టకరణ కులానికి చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ, ఓబీసీ సాధనకు గాజువాక సంఘ కృషికి ధన్యవాదాలు తెలిపారు. సంఘ సభ్యులు కె.గౌరీ ప్రసాదరావు, ఎన్.వెంకటేశ్వరపట్నాయక్, డి.హరి, పి.శ్రీనివాస్, ఎంఎస్ ప్రసాద్, ఎం సత్యనారాయణ, బెహరా దివ్య, బి.మణి, బి.విజయ, జి.జయలక్ష్మి, పి.ఫణీంద్ర, డి.శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కుక్కకాటుకు విద్యార్థికి తీవ్ర గాయాలు



రాజవొమ్మంగి, డిసెంబరు 11, ప్రభాతవార్త

సోమవారం సాయంత్రం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం ఏ.బి. కాలనీ గ్రామంలో గల పాఠశాల నుండి ఇంటికి వెళుతున్న ఉండమట్ల దుర్గాప్రసాద్ (12) సం. కుక్క దాడి చేయగా ఎడమ చేయి, ఎడమ కాలుకు గాయాలు అయ్యాయి. జడ్డంగి పీహెచ్‌సికి తరలించగా డా.నాగార్జున వైద్యపరీక్షలు చేశారు. స్టాఫ్ నర్స్ శిరీష టి.టి. ఏఆర్వీ ఇంజక్షన్ చేశారు.

## తిమిరాం శివాలయంలో డిప్యూటీ సీఎం పూజలు

### వనసమరాధనలో పాల్గొని సహపంక్తి భోజనాలు చేసిన మంత్రి



మాడుగుల, డిసెంబర్11, ప్రభాతవార్త

కార్తీక మాసం సందర్భంగా తిమిరాంలోని శ్రీ ఉమా మహేశ్వర స్వామినీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు దర్శించుకున్నారు. కార్తీకమాసం నాలుగో వారం సోమవారం పురస్కరించుకొని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ప్రసాదం స్వీకరించారు.

### అన్నసమారాధనలో మంత్రి

ఏ.కొత్తపల్లిలో మార్గశిర మహోత్సవాల్లో భాగంగా స్థానిక రామాలయంలో స్వామి వారిని దర్శించుకున్న అనంతరం అన్నసమారాధన పాల్గొని భక్తులకు భోజన వడ్డిన చేశారు. దేవరాపల్లి సమీప కల్లాలలో వనసమారాధనలో పాల్గొని డిప్యూటీ సిఎం సహపంక్తి భోజనాలు చేసారు. ఆయన వెంట జడ్పిటిసి కర్రీ సత్యం, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు కిలపర్థి భాస్కరరావు ఆలయ అర్చకులు భక్తులు, నాయకులు ఉన్నారు.

## యువకులం ముగింపు సభలో పాల్గొన్న పైల

మాడుగుల, డిసెంబరు 11, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా సోమవారం నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురం మండలం, పోలిపల్లి గ్రామం వద్ద జరిగిన భూమాత లే అవుట్ భూమిపూజా కార్యక్రమంలో మాడుగుల నియోజవర్గతెలుగుదేశం పార్టీ నాయకులు మహిళ ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఇతర నాయకులతో కలిశారు.

11-12Pg7exHMNWJQE:Layout 1 1/1/02 6:17 AM Page 1



# ఆర్టీసి బస్సులో ప్రయాణించిన కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి



నగరంలో ఆర్టీసి బస్సులో ప్రయాణం చేస్తున్న కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు రాలు, కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి ఆర్టీసి బస్సులో ప్రయాణించారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు రోజుల క్రితం మహాలక్ష్మీ పథకంలో భాగంగా ఉచిత ఆర్టీసి బస్సు పథకాన్ని మహిళలకు అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో రేణుకాచౌదరి బస్సులో ప్రయాణించారు. సోమవారం గాంధీభవన్ నుంచి మహిళలతో కలిసి బస్సులో ప్రయాణం చేశారు. ఉచిత పథకాన్ని ఆమె మహిళలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ వాళ్లని చూస్తే జాలి వేస్తోందని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ నేతలు ఇక విశ్రాంతి తీసుకోవాలని వ్యాఖ్యానించారు. తమకు రాని ఆలోచనలు కాంగ్రెస్ పార్టీ వస్తున్నాయని బిఆర్ఎస్ నేతలు కుళ్లుకొంటు న్నారన్నారు. ఉచితబస్సు వల్ల మహిళలకు, విద్యార్థినులకు ఎంతో ఉపయోగమన్నారు. ప్రభుత్వం వచ్చి రెండు రోజులు కాకముందే విమర్శలు మొదలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తుం దన్నారు. ఉచితాలు ప్రజల సంక్షేమం కోసమని, దానివల్ల సోమరిపోతులు అవ్వడం ఉండదన్నారు.

# సీజన్ల వారీగా సాగు ప్రణాళికలు

## రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు
## వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** తెలంగాణలో వానాకాలం, యాసంగి సాగు సీజన్ల వారీగా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు. సచివాలయంలో సోమవారం వ్యవసాయ శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రణాళికలకు తగినట్లుగా వివిధ పంటల సమయం, ఎరువులు, విత్తనాలు తదితర వాటికి సంబంధించి రైతుల్లో అవగాహన కల్పించి వారిని సాగుకు సమాయుత్తం చేయాలన్నారు.

ప్రధానంగా రాష్ట్రంలో నకిలీ, నాసిరకం విత్తనాలను నియంత్రించడంపై దృష్టి సారించాలని చెప్పారు. పంటల సాగు విషయంలో రైతులు ఇబ్బం దులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

వ్యవస్థలోను, శాఖా పరంగా ఉన్న లోపాలను సవరించుకుని, సమస్యలను అధికమించి రైతుల సంక్షేమం, వారి ఆదాయం పెంచే దిశగా చర్యలు తీసుకోవా లన్నారు. తెలంగాణలో నేల అన్ని రాకాల పంటలకు అనుకూలంగా ఉం టుందని పేర్కొన్నారు. బహుశా దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలోనూ ఇటు వంటి ప్రత్యేకత లేదని స్పష్టం చేశారు.

అధికారులు అందరూ సమన్వ యంతో పనిచేసి వ్యవసాయ ఉత్పత్తులను పెంచి తమ శాఖకు మంచి పేరు తేవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సిఎంఓ కార్యదర్శి శేషాద్రి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# సొంత సంస్థ డైరెక్టర్ సంతకాన్ని ఫోర్జరీ చేసి అడిషనల్ డైరెక్టర్లుగా చలామణి

## రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో ఇద్దరిపై కేసు నమోదు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 11, ప్రభాతవార్త:** తాము పనిచేస్తున్న సంస్థ డైరెక్టర్ పని నిమిత్తం అమెరికాకు వెళ్లడం అవకాశంగా తీసుకున్న ఇద్దరు ఉద్యోగులు డైరెక్టర్ సంతాన్ని పోర్జరీ చేసి తమకు తాము అడిషనల్ డైరెక్టర్లుగా ఛలామణి అవుతూ సంస్థను మోసం చేశారు. అమెరికా నుంచి తిరిగి వచ్చిన డైరెక్టర్ విషయం గమనించి రాయదుర్గం పోలీసులకు పిర్యాదు చేయగా, ఇద్దరు ఉద్యోగుల మీద కేసు నమోదైంది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... మణికొండ చిత్రపురి కాలనీలో ఉర్విన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఉర్విన్ ల్యాబ్స్ డైరెక్టర్ రఘు కుమారీ పనినిమిత్తం 2022 సెప్టెంబరులో అమెరికాకు వెళ్లి 2023 ఏప్రిల్‌లో తిరిగి వచ్చారు. కాగా డైరెక్టర్ రఘు కుమారీ అమెరికాలో ఉన్న సమయంలో సదరు సంస్థలో అపరేషన్స్ బాధ్యతలు నిర్వహించే స్వామీజి, రవికుమార్‌లు డైరెక్టర్ రఘుకుమారీ సంతకాన్ని పోర్జరీ చేసి అడిషనల్ డైరెక్టర్లుగా ఛలామణి అయ్యారు. ఈమేరకు 2022 డిసెంబరులో ఆర్‌ఓసీలో సైతం అడిషనల్ డైరెక్టర్లుగా నమోదు చేసుకున్నారు. కాగా స్వామీజి, రవికుమార్‌ల కారణంగా సంస్థకు 3కోట్ల రూపాయల నష్టం రావడంతో విచారించిన డైరెక్టర్ రఘుకుమారీ తన సంతకాన్ని పోర్జరీ చేసిన విషయం గుర్తించింది. దీంతో రాయదుర్గం పోలీసులను ఆశ్రయించి, పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు డైరెక్టర్ రఘుకుమారీ సంతకాన్ని పోర్జరీ చేసిన స్వామీజి, రవికుమార్‌ల మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సినీపరిశ్రమపై వారంలో నివేదిక ఇవ్వండి

## సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** తెలంగాణలో తెలుగు చలనచిత్ర పరిశ్రమపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా చిత్ర పరిశ్రమకు సంబంధించిన స్థితిగతులపై అధ్యయనంచేసి వారంలో నివేది కను సమర్పించాలని అధికారులకు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించినట్లు తెలియవచ్చింది.

కాగా సినిమా టోగ్రఫీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయనకు చిత్ర పరిశ్ర మకు చెందిన నటులు, నిర్మాతలు, దర్శకులు ఎవరూ కనీసం శుభాకాంక్షలు కూడా తెలియలేదని మంత్రి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. కేవలం దిల్ రాజు మాత్రమే శుభాకాంక్షలు తెలపగా, మిగిలిన వారెవ్వరూ తనను పట్టించు కోలేదని వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది.

### సిఎం దృష్టికి ఫిల్మ్ ఫెస్టివల్: నిర్మాత కల్యాణ్

హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను నిర్వహించమని తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డిని కోరనున్నట్లు నిర్మాత సి కల్యాణ్ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ నూతన సీఎం రేవంత్‌రెడ్డిని సినీ పరిశ్రమ తరపున తప్పకుండా వెళ్లి కలుస్తామన్నారు. హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ జరగడం లేదని చెప్పారు.

ఈ నేపథ్యంలోనే ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించాల్సిన ఆవశ్యకత, అవసరాన్ని సీఎంకు వివరిస్తామని పేర్కొన్నారు. చిత్ర పరిశ్ర మ అభివృద్ధి కోసం కొత్త ప్రభుత్వ సహకారం అవసరమన్నారు. ఈ దిశగా అందరం కలసి కృషి చేస్తామని వెల్లడించారు.

# మేడారం జాతరకు ఘనంగా ఏర్పాట్లు

## గిరిజన సంక్షేమ మంత్రి సీతక్క




సోమవారం మాసాబ్‌టాంక్ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

**హైదరాబాద్/ములుగు, డిసెంబరు 11 ప్రభాతవార్త:** వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలో జరగనున్న మేడారం సమ్మక్క, సారక్క జాతరను ఘనంగా నిర్వహిం చాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క (దనసరి అనసూయ) అన్నారు. ఈ జాతరకు జాతీయ పండుగ హోదా కోసం కృషి చేస్తామని వెల్లడిం చారు. తద్వారా రాష్ట్ర నిధులకు కేంద్ర నిధులు తోడైతే మరింత ఘనంగా జరపవచ్చని పేర్కొ న్నారు. ఈ మేరకు మాసాబ్‌టాంక్ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లా డుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, తాగునీటి లభ్యత, స్నాన ఘాట్లు తదితర అంశాలపై చర్చించారు. ఇంత క్రితం జాతరకు రెండు నెలల ముందే జరిగి కోయ గిరిజన ఇలవేల్పుల సమ్మేళనం ఈసారి జాతర సమయంలోనే జరిగేటట్లు చూడాలని తెలిపారు. తద్వారా భక్తులకు గిరిజన సంస్కృతి, వైభవం గురించి తెలు స్తుందని చెప్పారు. వచ్చే వారం ఏటూరునాగారం లోని ఐటీడీఏ అధికారులు అందరితో సమీక్షా నిర్వహించి జాతర పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ తన తల్లివంటిదని, ఈ శాఖ ఉద్యోగులు తనను సోదరిలా భావించి తమ సమస్యలను ఎప్పుడైనా చెప్పుకోవచ్చునని భరోసా ఇచ్చారని తెలిపారు. ఈ సమా వేశంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్‌చోంగ్తు, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖ బలోపేతంతోనే భూసమస్యలకు పరిష్కారం

## నవీన్‌మిట్టల్‌తో డిప్యూటీ కలెక్టర్ల సంఘం భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** రెవెన్యూ శాఖ బలోపేతంతోనే భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనీ డిప్యూటీ కలెక్టర్ల సంఘం నేతలు పేర్కొన్నారు. ఈ శాఖ పటిష్టంగా అమలైతే రైతులు, ప్రజల ఇబ్బందులు తీరతాయాన్నరు. ఈమేరకు సోమవారం సంఘం నూతన కార్యవర్గం అధ్యక్ష కార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ, ఎన్ఆర్ సరిత, అసోసియేట్ ప్రసిడెంట్ డి.చిన్న వెంకట స్వామి రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగులు, రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నవీన్ మిట్టల్‌కు వివరించారు. క్షేత్ర స్థాయిలో రెవెన్యూ వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందనీ, భూ పరిపాలన వ్యవస్థను వికేంద్రీకరణ చేయాలని పేర్కొన్నారు. ప్రజలు, రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా క్షేత్ర స్థాయిలో అధికారులకు అధికారాలను కల్పించాలని కోరారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ తాము లేవనెత్తిన సమస్యల పరిష్కారంపై నవీన్ మిట్టల్ సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రమాదేవి, విజయకుమారి, పద్మప్రియ, అర్చన, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్, నవీన్ తదిరులు పాల్గొన్నారు.

# క్రిమినల్ కేసు ఉన్నంత మాత్రాన పాస్‌పోర్టు రెన్యువల్ చేయకపోవడం సరికాదు

## వారం రోజుల్లో జారీ చేయండి: హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** క్రిమినల్ కేసు ఉన్నంత మాత్రాన పాస్‌పోర్టు రెన్యూవల్‌ను నిలిపివేయడం సరికాదని వారం రోజుల్లో సదరు వ్యక్తికి పాస్ పోర్టు రెన్యూవల్ చేయాలని రిజినల్ పాస్ పోర్టు అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద ఉత్తర్వులు జారీ చేశారు. నగరానికి చెందిన రావికంటి వెంకటేశం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించి న్యాయమూర్తి ఈ ఉత్తర్వులు జారీ చేశారు. క్రిమినల్ కేసు ఉన్నంత మాత్రాన విదేశాలకు వెళ్లాలనే పిటిషనర్ స్వేచ్చను హరించడం సమంజసం కాదని తీర్పులో న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఈ కేసులో పిటిషనర్ తరపున న్యాయవాది పి లక్ష్మారెడ్డి వాదించారు.

# రంగారెడ్డి మదర్ డెయిరీ పాలకవర్గం రద్దు

## సహకార శాఖ కీలక నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తి దారుల పరస్పర సహకార సంఘం మదర్ డెయిరీ పాలకవర్గాన్ని రద్దు చేస్తూ సహకార శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబరు నెలలో డైరక్టర్ల పదవులకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, వాటిని జరపకుండా పాలకవర్గం ఏకపక్షంగా వ్యవహరించిందనే ఆరోపణలు వచ్చాయి. అలాగే సహకార చట్టం ప్రకారం ప్రతీ ఏడాది సెప్టెంబరు 30 లోగా మహాజన సభను నిర్వహించాల్సి ఉంటుంది. ఇందులో ఆడిట్ నివేదికలు వంటి కీలకమైన వాటికి ఆమోదం పొందాలి. ఇటువంటి వాటితో పాటు, ప్రధానంగా డైరక్టర్ల పదవులకు ఎన్నికలు జరపకుండా పాలకవర్గం ఉదాశీనవైఖరి అవలంబించదని దాని పరిధిలోని పలువురు పాల ఉత్పత్తిదారుల సంఘాలకు చెందిన అధ్యక్షులు సహకార శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో సహకార శాఖ ఉన్నతాధికారులు ఇబ్రహీంపట్నం సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఎన్ సరస్వతిని విచారణ అధికారిగా నియమించారు. ఈ విచారణలో పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘానికి చట్ట విరుద్ధంగా ఎన్నికలు జరపకుండా పాలకవర్గం నిబంధనలు ఉల్లంఘనకు పాల్పడినట్లు తేల్చారు. ఈ నేపథ్యంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం పాలకవర్గాన్ని రద్దు చేస్తూ రంగారెడ్డి జిల్లా సహకార శాఖ అధికారి ఎన్ ధాత్రిదేవి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మదర్ డెయిరీ చైర్మన్‌తో సహా మొత్తం డైరక్టర్లు తమ పదవులను కోల్పోయారు.

# 'రైతుబంధు' వేస్తాం.. 24 గంటల ఉచిత కరెంటు ఇస్తాం

## అర్టీసిని నిర్వీర్యం చేసిన గత ప్రభుత్వం
## కార్మికుల సంక్షేమం, సంస్థను పరిరక్షణే ధ్యేయం
## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గత ప్రభుత్వం అర్టీసిని పూర్తిగా నిర్వీర్యం చేసిందని..కార్మికుల సంక్షేమాన్ని, సంస్థను పరిరక్షించడమే ధ్యేయంగా ముందుకు సాగుతామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జిల్లాలోని పార్టీ కార్యాలయంలో అయన సోమవారం మీడిమా సమావేశంలో మాట్లాడారు. కార్మికుల సంక్షేమంతో పాటు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 97 డిపోలు, 42వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతి నిత్యం 45 లక్షల మంది ప్రయాణికులు 35 లక్షల కిలోమీటర్ల మేర అర్టీసి బస్సులు తిరుగు తున్నాయ న్నారు. బిఆర్ ఎస్ మాజీమంత్రి రైతు బంధు ఎప్పుడు వేస్తా రని ప్రశ్నిస్తు న్నారని, వారి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో డిసెంబర్ చివరి వారంలో వేసిందని తాము కూడ అటు ఇటుగా కచ్చితంగా రైతుబంధు రైతుల ఖాతాల్లో వేసి తీరుతా మన్నారు. రాష్ట్రంలోని అర్థిక పరి స్థితిని ప్రజలకు వివరి స్తామన్నారు. రైతు బంధుతో పాటుగా రైతులకు 24 గంటలు కరెంటు ఇచ్చి తీరుతామన్నారు. బీసీ బంధుపై సమీక్ష నిర్వహించి పున: పరిశీలన చేస్తామన్నారు. ప్రగతిభవన్‌కు నేరుగా వచ్చి ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని తెలిపారు.



మీడియాతో మాట్లాడుతున్న రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

### అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

**గజ్వేల్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు రోజుల్లోనే రెండు గ్యారంటీలను అమలు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సోమవారం మంత్రి హోదాలో తొలిసారి గజ్వేల్‌కు వచ్చిన పొన్నం ప్రభాకర్‌ను గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం తూంకుంట నర్సారెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తామని, ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు అందిస్తామన్నారు.

# ప్రజావాణిలో స్వీకరించిన వినతులను పరిష్కరిస్తాం

## హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

**ప్రభాతవార్త-సుబేదారి:** ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం కోసం వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని సమావేశపు హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 55 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న సమస్యలను అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ వై.వి గణేష్, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సోమవారం హనుమకొండలో నిర్వహించిన ప్రజావాణిలో వినతులను తీసుకుంటున్న కలెక్టర్

# సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## జమ్ముకశ్మీర్‌లో 370 రద్దు ప్రతిష్టాత్మక నిర్ణయం
## దేశ ప్రజలు ఏకకంఠంతో స్వాగతించారు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** దేశంలోని అన్ని రాష్ట్రాలతో పాటుగా జమ్ముకశ్మీర్ లోనూ సమానమైన అభివృద్ధి జరగాలి, ప్రజలకు హక్కులు, అధికారులుండాలనేది మోడి సంకల్పనం అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాన్ని, సామాజికంగా, ఆర్తిక పరంగా, మౌలికవసతులు కల్పించి అందరికి న్యాయం జరగాలని అంబేద్కర్ రాసాసి రాజ్యాంగం అమలు కావాలని, బడుగు, బలహీన వర్గాలకు హక్కులుండాలని అన్ని వర్గాలకు దేశంలో ఇతర ప్రాంతాల్లోని ప్రజలు పొందుతున్న హక్కులు వారికి కూడా అందాలని, అన్నింటికి మించి శాంతి సామరస్యాలు వెల్లివిరియాలని, ఉగ్రవాదం కూకటి వేళ్లతో పెకిలించాలనేది మోడి ఆలోచన అన్నారు. శ్రీనగర్ లాల్ చౌక్‌లో త్రివర్ణ పతకాం ఎగరాలంటే పోలీసుల పహార లేకుండా సాధ్యమయ్యేది కాదని, కానీ ఈ రోజు స్వచ్చందంగా మన దేశ జెండాలు ఎగురవేస్తున్నారన్నారు. 370 రద్దు తరువాత పాక్ ఉగ్రవాద నెట్ వర్క్ కనుమరుగు అయిందన్నారు. ప్రభుత్వ అధికారులు తిరగాలంటే భయపడే పరిస్థితి నుంచి విదేశీ టూరిస్టులు ఎలాంటి భద్రత లేకుండా తిరుగుతున్నారన్నారు. ఇంతకంటే మంచి మార్పు ఇంకా ఏం కావాలన్నారు. అద్భుతమైన మార్పు జమ్ముకశ్మీర్‌లో కనబడుతుందన్నారు. ఈమార్పును చూసి యావత్ ప్రపంచం నివ్వెరపోతుందన్నారు. మోడి ప్రభుత్వం తీసుకున్న ఈ మార్పుతోనే ఇది సాధ్యమైందన్నారు. రాళ్లు, తుపాకులు పట్టిన కశ్మీర్ యువత చేతుల్లో కంప్యూటర్లు పెట్టి వారిలో మార్పు తీసుకురావాలన్న మోడి సంకల్పనాకి సుప్రింకోర్టు సమర్థించడం సంతోషంగా ఉందన్నారు.

రాహుల్‌గాంధీ అత్యంత సన్నిహితుడు కాంగ్రెస్ ఎంపి ధీరజ్‌సాహుకు సంబంధించిన వ్యాపారాలపై ఆదాయపు పన్నుశాఖ అధికారులు చేసిన దాడుల్లో సోమవారం వరకు రూ.351కోట్లు భయటపడ్డాయన్నారు. ఇది దేశ చరిత్రలోనే ఓ సంచలనం అన్నారు. ఇంత పెద్ద ఎత్తున అక్రమ డబ్బు పట్టుబడిన సందర్భాల్లో ఇదే ఎక్కువ అన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు ఆర్థిక సహాయం అందించిన వ్యక్తి సాహు అన్నారు. డబ్బులు లెక్క పెట్టేందుకు మిషన్లు పనిచేయడం లేదన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల కోసం వీటిని పోగేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఆదాయపు పన్ను శాఖ అధికారులను తాను అభినందిస్తున్నా రన్నారు. సోషల్ మీడియాలో తాను పవన్‌కళ్యాణ్‌ను ఏదో అన్నట్లు తప్పుడు ప్రచారం వస్తుందన్నారు. దీన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నా నన్నారు. అలాంటి మాటలే జరగలేదని, ఎవరో ఏదో రాసి పెడితే ఎలా అంటూ ప్రశ్నించారు.

# సెంట్రల్ స్కాలర్‌షిప్‌కు అర్హులైన విద్యార్థులు రెన్యువల్‌కు దరఖాస్తు చేసుకోవాలి

## ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నుంచి సెంట్రల్ సెక్టార్ స్కాలర్ షిప్ స్కీమ్ ఆఫ్ నేషనల్ స్కాలర్‌షిప్ ఆఫ్ ద మినిస్ట్రీ ఆఫ్ హ్యూమన్ రీసోర్స్ డెవలప్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి దరఖాస్తు చేసుకోవ డానికి అర్హులైన విద్యార్థులు తమ దరఖాస్తులను రెన్యూవల్ చేసుకోవాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. ఇందుకు సంబంధించి అర్హులైన విద్యార్థులు రాష్ట్రంలో 9068 మంది ఉన్నారని కేంద్రం తెలిపిందన్నారు. కానీ వారిలో ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంకు సంబంధించి ఇప్పటి వరకు కేవలం 3148 మంది మాత్రమే సెంట్రల్ స్కాలర్‌షిప్ కోసం తమ దరఖాస్తులను రెన్యూవల్ చేసుకున్నారని తెలిపారు. అర్హులైన మిగిలిన విద్యార్థులు ఇప్పటికీ ఎన్ఎస్‌పీ పోర్టల్‌లో తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేసుకోవడానికి కేంద్ర విద్యా శాఖ అవకాశం కల్పించిందని తెలిపారు. కావున అర్హులైన విద్యార్థులు తమ రెన్యూవల్ దరఖాస్తులను అప్‌లోడ్ చేయాలని సూచించారు.

# హామీలను నెరవేర్చని మాజీ సిఎంపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## మాజీ సిఎం కెసిఆర్, మాజీమంత్రి హరీశ్‌రావులపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి హోదాలో భద్రాచలంలో పర్యటించి ఇచ్చిన హామీలు నెరవేర్చని మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావుపై, తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక హామీలు ఇచ్చి భద్రాచలం వాసులను మోసం చేసిన హరీశ్‌రావులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని భద్రాచలం వాసి పూనెం ప్రదీప్‌కుమార్ సోమవారం భద్రాలం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ .. భద్రాచలం శాసనసభ నియోజకవర్గంలోని భద్రాచలం పట్టణానికి మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రి హోదాలో 2016వ సంవత్సరంలో వచ్చి రామాలయ అభివృద్ధికి రూ.100 కోట్లు, అదేవిధంగా 2022వ సంవ త్సరం జూన్ 17వ తేదీన వరదల సమయంలో భద్రాచలంలో ప్రాంతం గోదావరి ముంపుకు గురికాకుండా కరకట్టల నిర్మాణం కోసం ముంపు కాలనీల పునరావాసం కోసం రూ.1000 కోట్లు తక్షణమే ఇస్తామని, వరద ముంపు నుండి భద్రాచలం రామాలయాన్ని, ఈ ప్రాంత ప్రజలను కాపాడుతానని ఇచ్చిన హామీ నెరవేర్చకుండా మోసం చేశాడని అన్నారు.

అదేవిధంగా తెలంగాణ ఉద్యమ సమయంలో భద్రాచలంలో పర్యటించిన ప్రస్తుత సిద్ధిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే భద్రాచలం జిల్లా కేంద్రంగా చేస్తామన్నారు. ఇతర అనేక హామీలు ఇచ్చి ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఈ ప్రాంత గిరిజన, గిరిజనేతరులను అవమానపరిచారని అసహనం వ్యక్తం చేశారు. అదేవిధంగా డిసెంబర్ 12, 2014లో హైద్రాబాద్‌లో జరిగిన గిరిజన దస్సులో అప్పటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతి పేద గిరిజన కుటుంబానికి మూడు ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వడం జరుగుతుందని, 12 శాతం రిజర్వేషన్‌లను గిరిజనులకు అమలు చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మా ఆదివాసీ బిడ్డలను, ఆదివాసీనైన నన్ను, మా సమాజాన్ని అవమానపరిచాడని ఆవేదన చెందారు.

భద్రాచలం ప్రాంత గిరిజన, గిరిజనేతర ప్రజలను, శ్రీసీతారామచంద్రస్వామి వారిని మోసం చేసి ఇచ్చిన హామీలను నెరవేర్చని వీరిపై తక్షణమే అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆరోగ్యవంతమైన పూల టీలు



రంగు రంగుల చూడచక్కని పూలు కనువిందు చేయడంతోపాటు మనసునూ ఆనందంతో నింపేస్తాయి. అంతేకాదు వాటితో తయారుచేసే వివిధ రకాల టీలు చక్కని ఆరోగ్యాన్నీ అందిస్తాయి. మరెందుకాలస్యం మనమూ ప్రయత్నిద్దామా..

**గులాబీ టీ..** కావాల్సినవి : ఎండిన గులాబీలు-మూడు, గులాబీనీరు-టీస్పూన్, తేనె-రెండు టేబుల్‌స్పూన్లు, నిమ్మరసం- అర టీస్పూన్, నీళ్లు-లీటర్, గ్రీన్‌టీబ్యాగ్‌లు రెండు.

**తయారీ:** పావు లీటరు నీటిని బాగా మరిగించి గులాబీరేకలు, నిమ్మరసం వేయాలి. దీన్ని స్టవ్ మీద నుంచి దించి ఎనిమిది నుంచి పది గంటలపాటు పక్కన పెట్టేయాలి. ఇలా చేయడం వల్ల గులాబీరేకలు పూర్తిగా నానిపోతాయి. తర్వాత వాటిని వడకట్టేయాలి. దీంట్లో టీ బ్యాగులు వేసి మరిగించాలి. ఐదు నిమిషాల తర్వాత వాటిని తీసి తేనె, గులాబీనీరు వేసి బాగా కలపాలి. పాలతో కూడా దీన్ని తయారు చేయొచ్చు. దీంట్లో ఎక్కువగా ఉండే విటమిన్-సి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. తరచూ దగ్గు, జలుబు బారినపడకుండా చేస్తుంది. ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది.



**శంఖుపుష్పాలతో....** కావాల్సినవి : శంఖుపుష్పాల రేకలు- అర కప్పు, తేనె- టేబుల్ స్పూన్, నిమ్మచెక్క-ఒకటి, నీళ్లు-రెండు కప్పులు.

**తయారీ :** నీళ్లను మరిగించి అందులో శంఖుపుష్పాల రేకలను వేయాలి. తక్కువమంట మీద కాసేపు మరిగిస్తే రంగు దిగుతుంది. ఈ నీళ్లలో తేనె కలిపితే తేనీరు సిద్ధం అవుతుంది. తర్వాత నిమ్మరసం పిండుకుని వేడిగా తాగేయాలి. అలాగే కొబ్బరినీళ్లు, ఐస్‌క్యూబ్స్ వేసి దీన్ని చల్లగానూ తయారుచేసుకుని తాగొచ్చు. ఆందోళన, ఒత్తిడిని నియంత్రించి మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. శక్తిస్థాయిలను పెంచుతుంది. మెదడు చురుగ్గా పనిచేసేలా చేస్తుంది.



**గోంగూరపూలతో...**

కావాల్సినవి : ఎండిన గోంగూరపూలు-ఆరు, నీళ్లు-రెండు కప్పులు, తేనె-రెండు టేబుల్‌స్పూన్లు.

**తయారీ :** నీళ్లను బాగా మరిగించి దాంట్లో గోంగూరపూల రేకలను వేయాలి. స్టవ్ ఆపేసి గిన్నె మీద మూతపెట్టి ఐదు నిమిషాలపాటు అలాగే వదిలేయాలి. అప్పుడు పూలలోని సారమతా నీళ్లలోకి దిగుతుంది. చివరగా తేనె కలిపితే సరిపోతుంది. వీటిలో విటమిన్-ఎ, సి, ఇనుము, జింక్, కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటిలోని పోషకాలు అంతర్గత వాపులను నియంత్రిస్తాయి. ఇవే కాక నీలంపూలతో నీలం టీ తయారుచేస్తారు. ❑



# ఒంటరి పెద్దల జీవితాల్లో వెలుగులు..



**ఓ టీనేజీ పిల్లాడు డబ్బుల కోసం తెలియని వ్యక్తిని అత్యంత కిరాతకంగా చంపడమే కాదు.. ఆపై మృతదేహం ముందు డ్యాన్స్ చేస్తూ పైశాచికంగా ప్రవర్తించాడు. ఢిల్లీలోనే కాదు.. చిన్న కారణాలకే తోటివారిపై దాడికి దిగుతున్న ఉదంతాలను చూస్తున్నాం. ఈ టీనేజింగ్‌లు, వేధింపులు సరేసరి. ఇలాంటివారికి సరైన దిశను చూపిస్తున్నారు. మాకేమీ చేతకాదంటూ నిరాశలోకి కుంగిపోతున్న మహిళలు.. ఒంటరితనంతో బాధపడే పెద్దల జీవితాల్లో ఆనందాన్ని నింపుతున్నారు. చిన్మయి తమ్మారెడ్డి. అందుకే సామాన్యాలే కాదు.. సెలబ్రిటిలూ తనను ఆశ్రయిస్తున్నారు.**

సమస్యను చూసి బాధపడుతూ కూర్చోను. దాని పరిష్కారం కోసం వెతుకుతూ నన్ను నేను ఆనందంగా ఉంచుకుంటా. చిన్నప్పటి నుంచీ ఇదే తత్వం. చుట్టూ ఉన్నవాళ్లు బాధపడుతున్నా తట్టుకోలేను. స్కూల్లో ఉన్నప్పుడు స్నేహతురాళ్లతో కలిసి మురికివాడలకు వెళ్లి పరిసరాలు, వ్యక్తిగత శుభ్రతలపై అవగాహన కల్పించేవాళ్లం. ఇలా చేయమని నాకెవరూ చెప్పలేదు. ఇదంతా నాన్న ప్రభావం. నాన్న బాలగంగాధర్ నిజామాబాద్‌లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో పనిచేసేవారు. ఎవరికి సాయం కావాలన్నా కాదనకుండా చేసేవారు. అమ్మ రాణి. స్వస్థలం కృష్ణాజిల్లా అయినా నేను పుట్టి పెరిగింది రుద్రూర్‌లో.

**దారి మార్చుకుని...** నాకు ఫ్యాషన్ డిజైనింగ్ చేయాని ఉండేది. కానీ ఎదుటివారి ఆనందం మరింత సంతృప్తినివ్వడం గమనించి దారి మార్చుకున్నా. బిఏ సైకాలజీ, ఎమోషనల్ ఇంటెలిజెన్స్, లైఫ్ కోచ్ కోర్సులు చేశా. అమెరికా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్‌నీ అందుకున్నా. కౌన్సెలింగ్ సైకాజలిస్ట్‌గా హైదరాబాద్‌లో స్థిరపడ్డా. 13 ఏళ్ల ఆపై వయసు వారికి కౌన్సెలింగ్ చేస్తా. అమ్మాయిల్ని ఏడిపించడం, దాడి, వెంటపడటం చేసిన టీనేజర్లకు షీటీమ్ 'భరోసా'తో కలిసికౌన్సెలింగ్ ఇచ్చా. వీళ్లలో సానుకూలత నింపి, తిరిగి ఆ మార్గంలోకి వెళ్లకుండా చూశా. నిజానికి వీళ్ల సమయం గడపకపోవడం, మొబైల్లిచ్చి ఊరుకోవడం, బలవంతంగా తమ ఇష్టాలను రుద్దడం.. చేస్తుంటారు. తీరా వాళ్లు కోరుకున్నట్లుగా సాధించలేకపోతే తిడుతుంటారు. దీంతో ఆ పిల్లల్లోఆత్మవిశ్వాసం దెబ్బతిని దేనికీ పనికిరామన్న స్థితిలోకి వెళ్లిపోతారు. ఫలితమే తీవ్ర నిర్ణయాలు తీసుకోవడం వగైరా. నేను లైఫ్‌కోచ్, మోటివేషనల్ స్పీకర్‌ని కూడా, యువత ఈ స్థితి వరకూ రాకుండా చేయాలని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలకు వెళ్లి వారితో ఈ చర్యల వల్ల కలిగే నష్టాలు చెప్పడమే కాదు ప్రేరణనీ నింపుతున్నా స్పెషల్ ఒలింపిక్ భారత్‌తో కలిసి మానసిక సమస్యలున్న పిల్లల కోసం పనిచేస్తున్నా. ఇవేకాదు కార్పొరేట్ సంస్థల ఉద్యోగులు, టీచర్లు ప్రొఫెసర్లకు మోటివేషనల్ స్పీచ్‌లిస్తుంటా. పదిహేను వేలమంది పోలీసులతోనూ కలిసి పనిచేస్తున్నా.

**పెద్దవాళ్లయినా ...** ఇల్లు, పిల్లల కోసం కెరియర్‌ని పక్కన పెట్టేస్తారు. వాళ్లే లోకంగా బతికేస్తారు. తీరా చదువు కోసమని వాళ్లు దూరప్రాంతాలకు వెళ్లగానే 'నా అస్తిత్వమేం'టన్న సందిగ్ధంలోకి వెళ్లిపోతారు. ఎంతో అనుభవమున్న పెద్దవాళ్లూ పలకరించేవారు లేక కుంగిపోతుంటారు. వీళ్లకోసం 'రీ డిస్కవరీ, రీఇన్వెంట్' సెషన్లు నిర్వహిస్తుంటా. ఇప్పటివరకూ వేలమందికి కౌన్సెలింగ్ ఇచ్చా. అయితే వాళ్ల ఇబ్బందిని దగ్గరుండి చూస్తా కదా.. నా కారణంగా వాళ్ల జీవితాల్లో మార్పు రావడం చూస్తే చాలా సంతృప్తి. అందుకే పెళ్లి కూడ చేసుకోలేదు. నేనెప్పుడూ సలహాలు ఆలోచించి పెట్టుకోను. వాళ్లతో మాట్లాడి, సమస్య తెలుసుకున్నాక.. దానినుంచి బయటపడటానికి నాకు తోచిన, సులువైన మార్గాన్నే సూచిస్తా. కాబట్టే ఇంతమందితో కలిసి పనిచేసే అవకాశమొచ్చింది. సెలబ్రిటీలకూ కౌన్సెలింగ్ ఇస్తున్నా. హిందీ నటి మనీషా కోయిరాలా తన జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. క్యాన్సర్ బారిన పడ్డాక తెలిసిన వారి ద్వారా నన్ను సంప్రదించారు. ఆవిడకు పదేళ్లుగా కౌన్సెలర్‌గా ఉన్నా. ఈ క్రమంలో అందుకున్న పురస్కారాలూ ఎన్నో. ఆడవాళ్లు బలహీనుత అనుకుంటారు. ఒక బిడ్డని భూమిమీదకు తీసుకురావడానికి ఎంత నొప్పిని భరిస్తారు? దానిముందు ఏ సమస్య అయినా చిన్నదే. పోల్చుకోవడం, నెగెటివ్ ఆలోచనలు పక్కన పెట్టి మీకోసం మీరు ఆలోచించడం, నచ్చింది చేయడం ప్రారంభించండి. అప్పుడే ఆనందంగా సాగగలరు. ❑

# అలకలు మంచికేనట..



దంపతుల మధ్యచిన్నా, పెద్దా గొడవలు చాలానే వస్తుంటాయి. అందుకు పెద్ద పెద్ద కారణాలే అక్కర్లేదు. అవి ఎప్పుడైనా, ఎందువల్లైనా రావొచ్చు. అయితే, వాటి వల్ల మీ భాగస్వామి గురించి తెలియని కొత్త విషయాలను మీరు తెలుసుకోవచ్చు. తిరిగి వాటిని పునరావృత్తం కాకుండా చూసుకుని మీ బంధాన్ని బలపరుచుకోవచ్చు.

❖ తగాదా జరిగిన ప్రతిసారీ కొంతమంది విడిపోవానలుకుంటారు. కానీ, ఒక్కోసారి ఈ గొడవల వల్ల ఒకరిపై ఒకరికి ఉన్న ప్రేమ బయట పడుతుంది. అది మరింతగా పెరుగుతుంది. నిజానికి బాధని గుండెల్లో పెట్టుకుని ఒంటరిగా కుమిలిపోయే కంటే.. దాన్ని వెళ్లగక్కెస్తే ఆ సమస్యకు త్వరగా పరిష్కారం లభిస్తుంది. దాంతో ఇరువురి మధ్య మరింత నమ్మకం ఏర్పడుతుంది.

❖ గొడవల వల్ల లాభాలున్నాయి కదాని ప్రతిసారీ కయ్యానికి కాలు దువ్వకూడదండోయ్! తగాదాలనేవి అనుకోకుండా వచ్చినప్పుడు వాటిని వీలైనంత సామరస్యంగా పరిష్కరించుకోవాడానికే ప్రయత్నించాలి. అప్పుడు మాత్రమే దాంపత్య జీవితం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతుంది. వీలైనంత వరకు గొడవలకి వివాహ బంధంలో చోటు ఇవ్వకూడదు. అప్పుడు మాత్రమే భార్యభర్త అనుబంధం సాఫల్యం అవుతుంది. ❑

# టిఫిన్ మానేస్తే ..




**కొంత మంది అమ్మాయి లు బరువు తగ్గాల నుకొని అల్పాహారాన్ని మానివేస్తారు. తగ్గలేరు సరికదా నీరసం, నిస్సత్తువ తోడవుతాయి. జుట్టు రాలడం మొదలైంది. ఉదయం ఆరోగ్య పరంగా పలు ప్రయోజనాలను అందించే అల్పాహారాన్ని మానేయడం సరైనది కాదంటున్నారు నిపుణులు.**

**జీవక్రియలు.** శరీరానికి దాదాపు 12 గంటల విరామం తర్వాత అందించే అల్పాహారం జీవక్రియలను సక్రమంగా జరిగేలా చేస్తుంది. ఈ విరామాన్ని పెంచినా లేదా పూర్తి దాటవేసినా కూడా జీవక్రియల వేగం క్రమేపీ మందగిస్తుంది. కెలోరీలను ఖర్చు చేసే శక్తిని నెమ్మదిగా శరీరం కోల్పోతుంది. దాంతో కొవ్వు పెరుగుతుంది. అల్పాహారాన్ని తీసుకోనివారిలో కన్నా తీసుకున్నవారిలో జీవక్రియల వేగం అధికంగా ఉన్నట్లు పలు అధ్యయనాలు కూడా తేల్చాయి. శరీరంలోని చక్కెర స్థాయులను అల్పాహారం సమన్వయం చేస్తుంది. లేదంటే మైగ్రేన్ సమస్య, రక్తపోటు వంటివి వచ్చే ప్రమాదమూ ఉంది.

**శిరోజాలపై..** పలు రకాల అనారోగ్యాలకు కారణమయ్యే అల్పాహారం దాటవేత కురులనూ ప్రభావితం చేస్తుంది. ప్రొటీన్ల శాతం తగ్గడంతో శరీరంలోని కెరొటిన్ స్థాయుల్లో మార్పులు చోటుచేసుకుంటాయి. దీంతో శిరోజాల పెరుగుదలకు ఆటంకం ఏర్పడుతుంది. దీంతో జుట్టు రాలుతుంది. ఒత్తైన జుట్టు కావాలంటే ప్రొటీన్లను ఉదయం ఆహారంలో అధిక మొత్తంలో తీసుకోవడం తప్పని సరి. అల్పాహారం తీసుకోకపోవడంతో కొవ్వు స్థాయులు పెరిగి అధికబరువు సమస్య దరిచేరుతుంది. లండన్ క్యాన్సర్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ప్రకటించిన నివేదిక ప్రకారం. ఈ సమస్య క్యాన్సర్‌కు కారణమవచ్చు. అలాకాకుండా ఉండాలంటే పోషకవిలువలున్న అల్పాహారాన్ని తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. ❑

# మీది జిడ్డు చర్మమా ?



**జిడ్డు చర్మంతో బాధపడే అమ్మాయిలు చాలామందే ఉంటారు. ఈ చర్మతత్వం మొటిమలు, మచ్చలకు కారణమవుతుంది. అందుకే కొన్ని ఇంటి చిట్కాలతో జిడ్డుదనాన్ని దూరం చేసు కోవచ్చుంటున్నారు నిపుణులు.**

▸ పాలను ముఖానికి అప్లై చేసుకొని పావుగంటయ్యాక గడిగేసుకోవాలి. తద్వారా చర్మంపై జిడ్డుదనం తొలగుతుంది. జిడ్డుకు కారణమయ్యే సీబమ్ ఉత్పత్తి కూడా అదుపులోకొస్తుంది.

▸ తేనెతోనూ ముఖంపై జిడ్డుదనాన్ని తొలగించచ్చు. ఇందుకోసం తేనెను ముఖానికి పూతలా పూసుకోవాలి. 15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఫలితం ఉంటుంది.

▸ ముఖాన్ని శుభ్రపరుచుకునే నీళ్లలో నిమ్మరసం కలుపుకొన్నా, నిమ్మరసంతో తయారుచేసిన ఐష్‌క్యూబ్‌లతో ముఖాన్ని రుద్దుకున్నా చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.

▸ గుడ్డులోని తెల్లసొన, ద్రాక్షరసం, నిమ్మరసం.. ఈ మూడింటినీ కొద్ది మొత్తాల్లో తీసుకొని మిశ్రమంగా చేసుకోఎవాల. దీన్ని ముఖానికి పూసుకొని పావుగంట తర్వాత కడగేసుకోవాలి. నిమ్మరసం సహజసిద్ధమైన కేన్సర్‌గా పనిచేస్తుంది. గడ్డులోని తెల్లసొన చర్మం బిగుతుగా మారడానికి, ద్రాక్షరసం చర్మం మృదువుగా మారడానికి ఉపకరిస్తాయి.

▸ సాధారణంగా ఆయిలీ స్కిన్ ఉన్నవారు ఎక్కువసార్లు ముఖం కడుక్కుంటూ ఉంటారు. ఇది మంచిది కాదు. ఎందుకంటే ఈ క్రమంలో పదే పదే సోప్ లేదా ఫేస్‌వాష్ వాడతే.. వాటిలో ఉండే రసాయనాలు చర్మాన్ని పొడిబారేలా చేస్తాయి. కాబట్టి సాధారణ నీటితో రోజుకు రెండు లేదా మూడుసార్ల ముఖం శుభ్రం చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

▸ నీళ్లలో చెంచా ఉప్పు కలిపి ఒక స్ప్రే బాటిల్‌లో పోసుకుని దగ్గర పెట్టుకోండి. రోజులో ఒకటి లేదా రెండుసార్లు ఆ నీటిని ముఖం మీద స్ప్రే చేసుకుని ముఖం అంతా సమానంగా పరచాలి. కాసేపు అలాగే ఆరనివ్వాలి. దీనివల్ల కూడా జిడ్డుదనం క్రమంగా తగ్గుముఖం పడుతుంది. ❑

# చిన్న బొజ్జలో ఇబ్బందా ?



చంటి పిల్లల్లో తరచూ ఎదురయ్యే సమస్య మలబద్ధకం. పిల్లలు చురుగ్గా ఉంటే మనకే బాధా ఉండదు. కానీ ఇలాంటి సమస్యలు ఎదురవ్వగానే కంగారు పడి డాక్టర్ దగ్గరికి పరుగు పెడతాం. అలా చేయడం మంచిదే అయినా, ఈ చిట్కాలు పాటించి చూడండి. ఫలితం ఉంటుంది.

❖ వర్కోట్లు చేయించాలి. ఇదేంటి అంత చిన్నపిల్లలకి వ్యాయామాలేంటి అనుకుంన్నారా? ఇది తేలిక పాటి వ్యాయామం. బుజ్జాయిని వెల్లకిలా పడుకోబెట్టి, కాళ్లను సైకిల్ తొక్కిన మాదిరిగా చేయాలి. అలా కాసేపు చేస్తే పేగుల్లో కదలిక జరిగి మలబద్ధకం తొలగిపోతుంది.

❖ వేడినీటితో స్నానం చేయించాలి. దీని వల్ల వారి శరీరానికి చక్కని ఉపశమనం లభిస్తుంది. శరీర భాగాలన్నీ చురుగ్గా మారతాయి. బుజ్జాయి పొట్ట ఖాళీ అవుతుంది.

❖ బుజ్జి పొట్టపై కొబ్బరి నూనె రాసి చేత్తో సున్నితంగా వృత్తాకారంలో మసాజ్ చేయండి. దీనివల్ల పేగు కదలికలు మెరుగవుతాయి. సమయానికి పాలు పట్టాలి. అలాగే ఏడాది దాటిన చిన్నారులకి సమయాను గుణంగా కొద్దిగా మంచి నీటిని కూడా తాగించాలి. ఘనాహారం పెడుతుంటే. మెత్తగా ఉడికించిన బార్లీ, గోధుమ ఓట్స్ వంటి పీచు ఉండే ఆహారపదార్థాలను పెట్టాలి. ఇవి మలబద్ధకాన్ని తగ్గిస్తాయి. ❑

# చెలి చిట్కా

పచ్చి కొబ్బరి చిప్పల లోపల కొద్దిగా నిమ్మరసం రాస్తే వారం తాజాగా ఉంటాయి.



# తలకిందుల స్వర్గం

ఆధ్యాత్మికం

ఇక్ష్వాకు రాజు త్రిశంకుడు బొందితో స్వర్గానికి వెళ్లాలనుకున్నాడు. కులగురువు వశిష్ఠుడు అది అసాధ్యమన్నాడు. త్రిశంకువు ఆయనపుత్రులను అదే అడిగాడు. తండ్రి కాదన్న పని తాము చేస్తే ఆయన్ను అవమానించడమే నన్నారు వశిష్ఠుని వందమంది పుత్రులు. 'మరెవ్వరి సాయంతోనైనా అనుకున్నది సాధిస్తాను' అన్నాడు రాజు. గురుధిక్కారానికి శపించి రూపం మార్చారు గురుపుత్రులు. బ్రహ్మర్షి అయ్యేందుకు తీవ్ర తపస్సు చేస్తున్న విశ్వామిత్రుణ్ణి శరణువేడాడు త్రిశంకువు. విశ్వామిత్రుడు 'యజ్ఞం చేసి స్వర్గానికి పంపుతాను కానీ, నీ రూపాన్ని మాత్రం మార్చలేను' అన్నాడు. యజ్ఞానికి మునులందరినీ పిలుచుకుని రమ్మని తన కుమారులకు పుర మాయించాడు. విశ్వామిత్రునికి భయపడి అంతా వచ్చారు. కానీ వశిష్ఠుని పుత్రులు రాకపోగా హేళన చేశారు. అది విని విశ్వామిత్రుడు శపించాడు. హవిర్భాగాలను తీసుకోవడానికి దేవతలు నిరాకరించగా విశ్వామిత్రుడికి కోపం హెచ్చింది. తన తపశ్శక్తితో కొంత నష్టం కాగా మిగిలిన మహిమతో రాజును సశరీరంగా స్వర్గానికి వెళ్లమన్నాడు. గురుపుత్రుల శాపం పొందిన నీకు స్వర్గంలో ప్రవేశించే అర్హత లేదు. కనుక తలకిందులుగా వెళ్లాడు' అన్నాడు ఇంద్రుడు. అలా కిందికి పడుతున్న త్రిశంకువు రక్షించమంటూ విశ్వా మిత్రుణ్ణి ప్రార్థించాడు. ఆయన రాజుని ఆకాశం మధ్యలోనే నిలిపి, దక్షిణ దిక్కున సప్తర్షులను, కొన్ని నక్షత్రాలను సృష్టించి, దేవతలను కూడా సృష్టించబోయాడు. కానీ మునులూ దేవతలూ వారించారు. 'ఈ రాజుని స్వర్గంలో నిలబెడతానని మాటిచ్చాను. అందుకోసం నేను సృష్టించిన ఈ స్వర్గాన్ని శాశ్వతంగా ఉండనీయండి' అన్నాడు. అందుకు సమ్మతించిన దేవతలు త్రిశంకువును అక్కడే స్వర్గసుఖాలను అనుభవించమన్నారు. అందరూ సంతోషించారు. ❑

# ముగ్గులకు ఆహ్వానం



- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 500080.
మెయిల్ :
cheli@vaartha.com

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## శివనామస్మరణతో హోరెత్తిన శివాలయాలు



శృంగవరపుకోట, డిసెంబర్ 11 ప్రభాతవార్త

పవిత్రమైన కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో మండలలో ఉన్న శివాలయాలు భక్తుల శివనామస్మరణతో హోరెత్తిపోయాయి. ముఖ్యంగా ఎస్.కోటలో పుణ్యగిరి, దర్మవరంలో శ్రీ సన్యాశేశ్వరస్వామి శివాలయాలకు అత్యధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామున అయిదు గంటల ప్రాంతం నుంచి ఆయా శివాలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అబిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా తాటిపూడి, రాజీపేట, శంబలనగరి, కొత్తూరు, వెంకటరమణపేట, గోపాలపల్లి మండల శివారు ఏజెన్సీ ప్రాంతం కాశీపట్నం శివాలయాలకు కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మొత్తం మీద కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో భక్తుల శివనామస్మరణతో శివాలయాలు హోరెత్తిపోయాయి.

## యువగళం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న గొంప



శృంగవరపుకోట, డిసెంబర్ 11 ప్రభాతవార్త

టీడీపీ జాతీయ పార్టీ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు నిర్వహిస్తున్న పాదయాత్ర కార్యక్రమం ఈ నెల 18వ తేదీతో మూడు వేల కిలోమీటర్ల పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 20వ తేదీన జిల్లాలో డెంకాడ మండలం మరుపల్లి గ్రామంలో భూమాత లేఅవుట్ వద్ద ముగింపు బహిరంగ సభ నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం టీటీడీపీ పార్టీ రాష్ట్ర అద్యక్షుడు అచ్చెంనాయుడు నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో టీడీపీపార్టీ రాష్ట్ర కార్యదర్శి యువనేత గొంపకృష్ణ పాల్గొన్నారు. లోకేష్‌బాబు చేపట్టిన పాదయాత్ర మూడు వేల కిలోమీటర్ల పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఏరాపటు చేస్తున్న ముగింపు బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంం చేసేందుకు తమవంతు కృషి చేస్తానని గొంప కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో రబీ డ్రై సోయింగ్ వేయాలి



గరుగుబిల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని నాగూరు గ్రామంలో రైతులు బొత్స గౌరునాయుడు, పి.సత్యశెట్టి ఆర్‌డిఎస్ క్షేత్రాలను పరిశీలించి ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట కోసి వారం రోజులు ముందు అపరాలు అయిన పేసలు గాని, మినుములుగా గాని వేలసుకోవాలని, అందులో ప్రతీ రెండు మీటర్లకు ఒక కాలిబాట చొప్పున వేసుకుని అందులో బెండ, జొన్న, సజ్జ, కంది, కట్టెలు, అముదం, గోంగూర, తోటకూర, పాలకూర, ముల్లంగి, గోరుచిక్కుడు తదితర పంటలు వేసుకోవాలని అప్పుడు రైతులకు ఇంటికి సరిపడే ఆకు, కూరగాయాలతో పాటు, ప్రదాన పంట పెసలు మినుములు కూడా దిగుబడి వస్తుందని, పంట మార్పిడి విధానం పాటించడం వల్ల భూమి సారవంతమై, సూక్ష్మజీవులు అభివృద్ధి చెందుతాయని, చీడపురుగులు, తెలుగుళ్ళు తట్టుకునే శక్తి కలిగి ఉంటుందని భూమిని 365రోజులు కప్పి ఉంచుతుందనానరు డిల్లీ నుంచి అనుపమార్ ఏపిలో జరుగుతున్న ఆపిసెంట్ కార్యక్రమాలను పరిశీలన భాగంగా ఎటిఎం మోడల్ చూడటం రైతులతో మాట్లాడటం, ఆదాయ వ్యయాలపై రైతులు ద్వారా తెలుసుకోవడం జరిగింది. జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు (డిపిఎం) పిషణ్ముఖరాజు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆర్‌డిఎస్ వేసుకోవాలి, ఏటిఎం మోడల్ వల్ల నిరంతరం పంట నిరంతర ఆదాయంతో పాటు కుటుంబ సభ్యులకు ఆహారభద్రతతో పాటు, పౌష్టికాహారం లబిస్తుందని, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి దోహద పడుతుందని, భూమిలో సేంద్రీయ కర్బన శాతం పెరుగుతుందని జిల్లాలో ప్రతీ రైతు వేసుకోవాలని, కార్యకర్తలు అందుబాటులో ఉంచాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎఫ్‌ఎజి అన్నపూర్ణ, మండల ఇన్‌చార్జి వి.పోలినాయుడు, ఎన్.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ డ్రైవ్



విజయనగరం అర్బన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

ఈ నెల 27 నుంచి జనవరి 12 వరకు లెప్రసీ కేసులను గుర్తింపు కార్యక్రమం ఉంటుందని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ వెల్లడించారు. అలాగే మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం నేపథ్యంలో 11 నుంచి 16 వరకు వ్యాక్సినేషన్ డ్రైవ్ కూడా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు నుమోనియా, పోలియో, బి,సి, హెపటైటిస్ రోటా వైరస్‌లను వేసుకోకుండా ఉంటే వారందరి కోసం ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు అవసరమైన వారికి టెటానస్ ఇంజక్షన్ కూడా వేయించాలని, ఈ విషయమై ఐసిడిఎస్, వైద్యశాఖ, అంగన్వాడీ శాఖలు ప్రత్యేకశ్రద్ధ చూపాలన్నారు. జిల్లాలో ఈ నెల 27 నుంచి జనవరి 12 వరకు లెప్రసీ కేసులు గుర్తింపు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. శరీరంపై ఎక్కడైనా స్పర్శ లేని మచ్చలు ఉంటే అటువంటి వారిని గుర్తించి దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్ళాలని చెప్పారు. పాఠశాలల పిల్లలకు తనిఖీ చేయాలని, డిఈఓ ద్వారా స్పర్శ తెలియని పిల్లలను గుర్తించాలన్నారు. ప్రోగ్రాం అధికారులు, ఆశ, అంగన్వాడీ బాగస్వాములు కావాలన్నారు. ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర ఎస్.బాస్కరరావు, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ గౌరీశంకరరావు, డిఐఓ అచ్యుతకుమారి, లెప్రసీ వైద్యులు కె.రాణి తదితరులు పాల్గొన్నారు.

## సిరిసహస్రకు సన్మానం



విజయనగరం అర్బన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

ప్రపంచ మానవహక్కుల దినోత్సవ సందర్భంగా సమాజ సేవకు అంకితమైన పలు స్వచ్చంద సంస్థల ప్రతినిధులను సన్మానించారు. ఈ సందర్భంగా ధర్మపురి ప్రాంతంలో గల జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గృహంలో చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్రను జాతీయ మానవహక్కుల సంస్థ సన్మానించారు. ప్రతీ ఒక్కరూ సమాజ సేవకు అంకితం కావాలని ఆమె పిలుపునిచ్చారు. మానవ సేవే మాదవసేవ అనే దృక్పథంతో తోటి వారికి సహయ పడాలని సూచించారు. ప్రపంచ మానవహక్కుల సందర్భంగా ఈ సంస్థ నన్ను సన్మానించడం ఎంతైనా అభినందనీయమని సంస్థలకు కృతజ్ఞతలు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక హ్యూమన్ రైట్స్ సెక్రటరీ సంతోష్, శివ, అభిరాం తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఇండోర్‌స్టేడియంను వినియోగంలోకి తేవాలి



విజయనగరం అర్బన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త :

విజయనగరం విజ్జిస్టేడియంలో గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియంను వినియోగంలోకి తేవాలని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గం నాయకులు సోమవారం గ్రీవెన్స్ వినతి పత్రం అందజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ప్రదాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విజ్జిస్టేడియంలో నిర్మించిన మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియంను నిర్మాణ పనులు 90 శాతం పూర్తి చేయడం జరిగింది. మిగిలిన పది శాతం పనులు చేయకపోవడం వల్ల వినియోగంలోకి రాక క్రీడాకారులకు వచ్చే అవకాశాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 90 శాతం పనులు పూర్తి చేసిన మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియంను మిగిలిన పదిశాతం పనులు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఇందుకు సంబంధించిన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకొచ్చామన్నారు. అధికారులైన చొరవ చూపి పనులను పూర్తి చేయాలని కోరారు. ఇటీవల వచ్చిన తుఫాన్ వలన పంటలు నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అంతేకాకుండా తడిసిన ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేసేటట్లుగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ అద్యక్షుడు బొద్దల నర్సింగరావు, ప్రదాన కార్యదర్శి గంటా పోలినాయుడు, పట్టణ అద్యక్ష కార్యదర్శులు లక్ష్మీప్రసాద్, బంగారు బాబు, మాజీ కౌన్సిలర్లు కోండ్రు శ్రీను, మైలపల్లి పైడిరాజు కూడా పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం అందివ్వాలి



గరివిడి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మద్యాహ్నాభోజన నిర్వాహకులు చిన్నారి విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందివ్వాలని కాపుశంబాం పిఎసిఎస్ అధ్యక్షుడు లెంక శ్రీరాములునాయుడు కోరారు. సోమవారం కాపు శంబాం ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులకు జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా ప్రభుత్వం మంజూరు చేసిన వంటపాత్రలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములునాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన, మెరుగైన, రుచికరమైన ఆహారాన్ని అందివ్వాలని కోరారు. గోరుముద్ద పథకంలో విద్యార్థులకు ఎటువంటి లోపాలు జరగకుండా చూడాలని ఆయన అన్నారు. ప్రభుత్వం అందించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మద్యాహ్న భోజనం పథకం సంఘం అధ్యక్షురాలు కడియం రేవతి, లెంక నారాయణమ్మలకు వంట పాత్రలు శ్రీరాములునాయుడు అందవ్వగా, పాఠశాల ప్రదానోపాధ్యాయులు డి.రాము, ఉపాధ్యాయులు బి.పావని, బి.అనంతరావు, సి.హెచ్.సింహచలం తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు సక్రమంగా అందించాలి



సీతంపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందించాలని డైరెక్టర్ జె మురళీ అన్నారు. సోమవారం స్థానిక వైటిసి కేంద్రంలో గడచిన నాలుగు రోజులుగా ఏపి గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థ ఆధ్వర్యంలో సచివాలయ,వార్డు వాలంటీర్‌లకు ఇస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. సమన్వయంతో ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు అందించాలన్నారు. హార్ట్‌ఫుల్‌నెస్, మెడిటేషన్, స్ట్రస్,మేనేజ్‌మెంట్ అంశాలపై పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బి ఆదినారాయణ, అసిస్టెంట్ కమీషనర్ క్రిష్ణమోహన్,డిఎల్‌పీవో వివి గోపాల్‌క్రిష్ణ,శ్రీరామ్ ప్రసాద్,ఎంపిడివో గీతాంజలి,ఈఓపిఆర్‌డి కె సత్యం,మాష్టార్ ఆఫ్ ట్రైనీస్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యువగళం ముగింపు సభకు భారీగా సన్నాహాలు

### పోలిపల్లిలో బహిరంగ సభ స్థలం గుర్తింపు -ఈ నెల 20న ముగింపు సభ -హాజరు కానున్న చంద్రబాబు,పవన్‌కళ్యాణ్, లోకేష్ -అట్టహాసంగా భూమి పూజ నిర్వహణ

భోగాపురం, డిసెంబరు 11 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర త్వరలో ముగియనున్న దృష్ట్యా ఈ నెల 20న ముగింపు సభ నిర్వహించడానికి పార్టీ నాయకులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. లక్షలాది మందితో ఈ నెల 20న యువగళం ముగింపు సభ నిర్వహించేందుకు మండలంలోని పోలిపల్లి గ్రామ పరిధిలోని ఓ రియల్ ఎస్టేట్ లే అవుట్‌ను గుర్తించి ఇందుకు సంబంధించి సభా వేదిక నిర్మాణానికి అట్టహాసంగా సోమవారం భూమి పూజ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుతో పాటు పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు ఈ భూమి పూజ నిర్వహించారు. విజయనగరానికి చెందిన ప్రముఖ సిద్దాంతి ఓంకార్ ఆచారితో పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర వ్వహించారు. బహిరంగ సభ విజయవంతం కావాలని, తదనంతర ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో భూమి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ప్రముఖులు, మాజీ మంత్రులు, మాజీ ఎంఎల్‌ఎలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. భూమి పూజ కార్యక్రమం ప్రాంతంలో సోమవారం పండుగ వాతావరణం కనిపించింది.ఈ కార్యక్రమానికి అచ్చెన్నాయుడు, బంగార్రాజులతో పాటు కేంద్ర మాజీ మంత్రి పి.అశోక్‌గజపతిరాజు, పోలిట్ బ్యూరో సభ్యుడు కళా వెంకటరావు,మాజీ



మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, కోండ్రు మురళీ, ఎంఎల్‌ఎలు పతకంశెట్టి గణబాబు,వెలగపూడి రామకృష్ణ, ఎంఎల్‌సి దువ్వారపు రామారావు,వేపాడ చిరంజీవి, పార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, విశాఖ జిల్లా అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావు,శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్, మాజీ ఎంఎల్‌ఎలు పతివాడ నారాయణస్వామినాయుడు,డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు, బొబ్బిలి చిరంజీవులు,గిడ్డి ఈశ్వరి, ఇచ్ఛాపురం నియోజక వర్గ ఇన్‌చార్జ్ సువ్వాడ రవిశేఖర్,జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి,మహంతి చిన్నంనాయుడు, కోరాడ రాజబాబు, పార్టీ నాయకులు కర్రోతు సత్యనారాయణ,కందిచంద్రశేఖర్ పతివాడ అప్పలనారాయణ,పతివాడ తమ్మినాయుడు,ఆకిరి ప్రసాదరావు, గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు,అట్టాడ శ్రీధర్ (బుజ్జి), పల్లి భాస్కరరావు, మహంతి శంకరరావు తదితరులు పాల్గొన్నారు

## మహిళా సంఘాల ద్వారా మహిళా శక్తి ఆటోలు పంపిణీ



గరుగుబిల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మహిళా సాధికారతే లక్ష్యంగా చేపడుతున్న పలు కార్యక్రమాల్లో భాగంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆర్థికంగా అభివృద్ధి చెందాలనుకునే పేదింటి ఎస్.సి, ఎస్టీ మహిళలకు చేయూతనిచ్చేందుకు మహిళా శక్తి పథకం కింద ఆటోలు మంజూరు చేయడం జరిగిందని మండల పరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారావు అన్నారు. మండల పరిధిలోని శివ్వాం, వల్లరిగుడబ గ్రామాలకు చెందిన మహిళలకు మహిళా శక్తి పథకం ద్వారా 90 శాతం రుణ సౌకర్యంతో ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందుకోసం రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) పరిధిలోని ఉన్నతి కార్యక్రమంలో వడ్డీలేని రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు దేవాతి నారాయణమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రౌతు రామినాయుడు, బాణాల సురేష్, వైఎస్సార్ క్రాంతి పదం ఏపీఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, సీసీలు చందాన తిరుపతిరావు, కింజంగి కృష్ణ, చింతాడ ప్రసాద్, బొంగు రామినాయుడు, వి.లక్ష్మణరావు, కొప్పర రమేష్, వివోఏలు వావిలపల్లి స్వాతి, ఇజ్జురోతు గౌరీ, గొట్టాపు జ్యోతి, పిల్లి విజయ, బొబ్బిలి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ వినియోగంపై అసిస్టెంట్ కలెక్టర్



మెంటాడ, డిసెంబర్ 11 ప్రభాతవార్త

ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ వినియోగంపై ఓటర్లకు ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర సహిజిత్ వెంకట త్రివినగ్ అవగాహన సదస్సు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఈవీఎంల ద్వారా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంటుందన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి గుర్తుపై నొక్కితే ఆ అభ్యర్థికి ఓటు పడుతుందని, అలాగే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి నచ్చకపోతే నోటా గుర్తుపై నొక్కాల్సి ఉంటుందన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును చక్కగా వినియోగించుకోవాలని సూచించారు.

## న్యాయవాదులకు లా నేస్తం ఆర్థిక సాయం



పార్వతీపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త

కొత్తగా లా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువ న్యాయవాదులు వృత్తిలో నిలదొక్కుకుని ఉన్నతంగా ఎదిగేలా ప్రభుత్వం లా నేస్తం పథకం కింద నెలకు రూ.ఐదు వేలు చొప్పున ఆర్థిక సాయం అందించి భరోసా కల్పిస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర ఆర్.గోవిందరావు అన్నారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లిగూడెం క్యాంప్ కార్యాలయం నుంచి వైఎస్సార్ లా నేస్తం పథకం కింద బటన్ నొక్కి నేరుగా ఆర్థిక సాయానిన న్యాయవాదుల ఖాతాలకు విడుదల చేశారు. స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం నుంచి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆర్.గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయ వృత్తిలో ప్రాక్టీస్ పరంగా స్థిరపడేందుకు ఏడాదికి రూ.60 వేలు చొప్పున రెండు దఫాలుగా ప్రభుత్వం చెల్లిస్తూ మూడేళ్ళకు రూ.1.80 లక్షలు ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నారు. జిల్లాలోని 12 మంది న్యాయవాదులకు రూ.3.60 లక్షల సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని విధంగా రాష్ట్ర ప్రభుత్వం లా నేస్తం పథకం అమలు చేస్తున్నందున న్యాయవాదులు సద్వినియోగం చేసుకుని భవిష్యత్‌లో న్యాయ రంగంలో ఉన్నతంగా నిలవాలని అన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర చేతుల మీదుగా యువ న్యాయవాదులకు చెక్కును అదజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర కె.రామచంద్రరావు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్ముడవుతున్న ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తి కూరగాయలు

గుర్ల, డిసెంబర్ 11 ప్రభాతవార్త



స్థానిక మండల మహిళా సమైక్య వద్ద ప్రకృతి వ్యవసాయ సాగుతో పండించిన కూరగాయలు జోరుగా అమ్ముడవుతున్నాయి. సోమవారం కూరగాయలు ఉత్పత్తులు అమ్మడం పరిశీలిస్తున్న అధికారులు ఉత్తర కోస్తా రీజనల్ అధికారి ప్రకాష్‌రావు, ఎంపిడిఓ కల్యాణి ఎంపిపి ప్రతినిది సన్యాసినాయుడు, వెలుగు ఏపీఎం బారతి తదితరులు పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ కూరగాయలను కొనుగోలు చేసే రైతులకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా స్పందన కార్యక్రమం కొచ్చిన అధికారులు వివిధ శాఖ అధికారులు కొనుగోలు చేయడం జరిగింది. ప్రి సోమవారం ప్రకృతి వ్యవసాయ పద్దతుల పండించే కూరగాయాలు అమ్మకాలు జరుగుతాయని వివరించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సత్యనారాయణ సూర్యకుమారి పాల్గొన్నారు.

## రిఫ్రెషింగ్ పొగ్రాంలో సచివాలయ సిబ్బంది



మక్కువ, డిసెంబర్ 11 ప్రభాతవార్త

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రజలకు మరింత చేరువై సేవలు అందించాలని జడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు అన్నారు. 11 నుంచి 16 వరకు జరిగే సచివాలయ ఉద్యోగుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా సోమవారం జడ్పీటీసీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వ నిబంధనలకు లోబడి విధి నిర్వహణలో అంతా సక్రమంగా పనిచేశారని ఇకపై ఈ 5రోజుల శిక్షణ సద్వినియోగం చేసుకుని మరిన్నో సేవలు ప్రజలకు అందించాలన్నారు. ప్రస్తుతం శిక్షణ ద్వారా మెరుగుపరుచుకుని ప్రభుత్వం అందించే సేవలు ప్రతి ఒక్కరికి అందేలా ఉద్యోగులు విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు, ఎంపిడిఓ సూర్యనారాయణ, నోడల్ ఆఫీసర్ దేవకుమార్, పంచాయతీ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్ అరెస్టును ఖండిస్తున్నాం



విజయనగరం అర్బన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

సోమవారం ఉదయం జనసేనపార్టీ పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులను పిఎసి సభ్యులను విశాఖ జిల్లా నాయకులను అక్రమంగా అరెస్టు చేసిన విధానాన్ని ఖండిస్తున్నామని ఉత్తరా ంధ్ర వీర మహిళ విభాగం మహిళ రీజనల్ కోఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీరాజ్యం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని నిరసిస్తూ నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన చేశారు. విజయనగరం బాలాజీ జంక్షన్‌లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో కొండలు, చెరువులు, గెడ్డలు, కబ్జాలకు సరిపోవు అని ఇప్పుడు రోడ్లను కూడా కబ్జా చేస్తున్నారని విమర్శిస్తున్నారు. వైసిపి ప్రభుత్వం వైఖరిని ఎండగడుతూ కార్యక్రమం జరిగింది. చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి కాటం అశ్విని, వీర మహిళలు గంట్లాన పుష్ప, మాతా గాయత్రి, వరలక్ష్మి, జ్యోతి, పద్మ, అలేఖ్య, నెల్లిమర్ల నియోజకవర్గ అద్యక్షుడు పతివాడ అచ్చెంనాయుడు, జలపరి అప్పుడుదొర, తదతరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

### ఎంఎల్‌ఏ బడ్డుకొండ, ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు

నెల్లిమర్ల, డిసెంబరు 11 ప్రభాతవార్త



దివ్యాంగుల సంక్షేమానికి వైసిపి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంఎల్‌ఏ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని పలువురు దివ్యాంగులకు మంజూరైన ట్రైసైకిళ్లు, వినికిడి యంత్రాలు, వాకర్లు తదితర పరికరాలను ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) తో కలిసి స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంఎల్‌ఏ బడ్డుకొండ అప్పలనాయుడు చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర ్భంగా ఎంపీపీ అంబళ్ల సుధారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌ఏ బడ్డుకొండ మాట్లాడుతూ దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు సిఎం జగన్మోహనరెడ్డి సిద్దంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికే పింఛనుతో పాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తున్నారని అన్నారు. తమ వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

### సతివాడలో పట్టాల పంపిణీ

మండలంలోని సతివాడ గ్రామానికి చెందిన పలువురు పేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఎంఎల్‌ఏ బడ్డుకొండ అప్పలనాయుడుతో పాటు ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) సోమవారం పంపిణీ చేశారు.సతివాడలో సోమవారం ఎంపిపి అంబళ్ల సుధారాణి అధ్యక్షతన జరిగిన సభకు ఎంఎల్‌ఏ బడ్డుకొండ ముఖ్యఅతిథిగా హాజరాయ్యరు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబుతో కలిసి పట్టాలను పంపిణీ చేశారు. పట్టాల ద్వారా సాగు హక్కుపొందిన భూమిని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు, పేదలకు సూచించారు. అలాగే అదే గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ఎంఎల్‌ఏ బడ్డుకొండ లాంచనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ సుధారాణితో పాటు జెడ్పిటిసి గదల సన్యాసినాయుడు,దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబల్ల శ్రీరాములునాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్‌రేగాన శ్రీనివాసరావు,డిసిసిబి వైస్‌చైర్మన్ చనమల్లు వెంకటరమణ,వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ,సారికి వైకుంఠంనాయుడు, మండల వ్యవసాయ సలహ మండలి చైర్మన్ జమ్ము అప్పలనాయుడు, సతివాడ సర్పంచ్ రేవల్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ రెడ్డి సత్యనారాయణ,వైసిపి నాయకులు అంబళ్ల కిరణ్, పప్పల భాస్కరరావు, చనమల్లు తులసి, జమ్ము సత్తిబాబు, నెల్లిమర్ల నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, ఎంపీడీఓ జి.రామారావు, తహసీల్దార్ ధర్మరాజు, ఇఓపిఆర్‌డి కె.సింహాద్రి, ఎంఇఓలు ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, ఈపు విజయ్‌కుమార్ మండల వ్యవసాయాధికారి ఎం.పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### నగర పంచాయితీ వైస్ చైర్మన్ రామారావు



నెల్లిమర్ల, డిసెంబరు 11 ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు సూచించారు. స్థానిక నగర పంచాయతీలోని వార్డు సచివాలయ 3లో సోమవారం ఎపికి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సరోజిని, రామారావు ముఖ్య అతిదులుగా హాజరై సంక్షేమ పథకాల బోర్డును ఆవిస్కరించారు. అనంతరం రామారావు మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా సిఎం జగన్మోహనరెడ్డి సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి వైసిపి ప్రభుత్వం వచ్చేలా ప్రజలు ఆశీర్వదించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో నగర పంచాయితీ కార్యాలయ మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, ఆర్‌ఐ రాజ్యలక్ష్మి, మెప్మా సిఎంఎం దన్నాన గోవిందరావు,సచివాలయ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

### కనిపించని ప్రజా ప్రతినిధులు

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాని, వైసిపి నాయకులు గాని కనిపించకపోవడం చర్చకు దారి తీసింది. కేవలం చైర్‌పర్సన్, ఒక వైస్ చైర్మన్ మాత్రమే హాజరు కావడం, కౌన్సిలర్లు, నాయకులు, పార్టీ నియమించిన ప్రతినిధులు హాజరు కాకపోవడం విస్మయాన్ని కలిగిస్తున్నది. రా ష్ట్ర వ్యాప్తంగా ప్రతి సచివాలయ పరిధిలో ఎపికి జగనే ఎందుకు కావాలంటే .. కార్యక్రమాన్ని ప్రతిష్మాత్మకంగా నిర్వహించాలని పార్టీ హైకమాండ్ నుంచి ఆదేశాలు ఉన్నప్పటికి ఈ కార్యక్రమం ఇక్కడి బోసి పోయినట్లు కనిపించింది.

## ప్రకృతి వ్యవసాయం కూరగాయలకు గిరాకీ



నెల్లిమర్ల, డిసెంబరు 11 ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిస్తున్న ఆకు కూరలకు, కాయగూరలకు మంచి గిరాకీ లభిస్తున్నది. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రకృతి వ్యవసాయ పద్దతుల ద్వారా పండిస్తున్న వీటిని ప్రతి సోమవారం వెలుగు సిబ్బంది ఆద్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద స్టాల్ పెట్టి అమ్మకాలు చేస్తున్నారు. ఈ స్టాల్ వద్ద అధికారులు తో పాటు కార్యాలయానికి నిత్యం వచ్చే కక్షిదారులు వీటిని కొనుగోలుచేస్తున్నారు .ఈ కార్యక్రమంలో ఉత్తరాం ధ్ర రీజనల్ అధికారి ప్రకాష్, గరివిడి ఏరియా కోఆర్డినేటర్ బంగారమ్మ, ఎపిఎంలు లోపింటి సత్యనారాయణ, గురుమూర్తి,మాస్టర్ ట్రయినర్‌సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అడివి శేష్ జి2 కోసం..

అడివి శేష్ జి2 ఫస్ట్‌లుక్ విడుదలైనప్పటినుంచి ఈచిత్రంపై అంచనాలు పెరిగాయి.సినిమా స్కేల్ మరింత పెద్దదిగా కన్పిస్తోంది.బనితా సందు హీరోయిన్‌గా నటిస్తోంది. యాక్షన్ స్పై థ్రిల్లం ఇపుడు సెట్స్ పైకివెళ్లింది.జి2 షూటింగ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. మొదటి దశ నుంచి



అంతర్జాతీయ స్థాయిలో ఈసినిమా రూపొందుతోంది. ఈసినిమా షూటింగ్ కోసం హైదరాబాద్‌లో 5 అంతస్థుల లావిష్ గ్రాస్‌సెట్‌ను నిర్మించారు.. క్రిన్స్ సూట్ ధరించిన అడివి శేష్ అందరినీ ఆకట్టుకున్నారు. జి2 స్పై థ్రిల్లర్ ..ఇది సక్సెస్‌ఫుల్ గూఢచారిఫ్రాంచైజీలో నెక్ట్స్‌లెవల్ లో దేశం కోసం పోరాడటానికిఇండియా వెలుపల మిషన్‌లో ఉన్న గూఢచారి కథగాతెలిపారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ,అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ , ఎకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై టిజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు.

# తెలుగులో గ్యాప్ తీసుకోలేదు: హీరో వైభవ్


యువ హీరో,సీనియర్ దర్శకుడు కోదండరామిరెడ్డి తనయుడు వైభవ్ నటించిన తాజా చిత్రం ఆలంబన . ఆయన సరసన పార్వతినాయర్ హీరోయిన్‌గా నటించారు.మురళిశర్మ కీలక పాత్ర పోషించారు.. పారి కె.విజయ్ దర్శకత్వం వహించారు. కోటపాటి జె.రాజేష్ సమర్పణలో కేజీఆర్ స్టూడియోస్, కౌస్తుర్‌ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు నిర్మిస్తున్నాయి. గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈసినిమాను తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తుంది. డిసెంబర్ 15న తెలుగు ,తమిళ



భాషల్లో సినిమాను విడుదల చేయనున్నారు. ఈసందర్భంగా సోమవారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఏర్పాటు చేశారు. హీరో వైభవ్ మాట్లాడారు. నాకు చాలా పెద్ద సినిమా అన్నారు. ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అనానరు. తెలుగులో మహేశ్వర్‌రెడ్డిగారు విడుదలచేస్తున్నారన్నారు. ఇపుడు ఓటిటి సినిమా థియేటర్ సినిమా అని అందరూ మనకు చెబుతున్నారని అనానరు. అందరితో యాక్ట్‌చేయటం సంతోషంగా ఉందన్నారు.దర్శకుడు పారి కె.విజయ్ మాట్లాడుతూ, నా తొలిచిత్రమన్నారు. తమిళంతోపాటు తెలుగులో కూడ విడుదల అవటంచాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సినిమా పెద్దవిజయం సాధిస్తుందనే నమ్మకంతో ఉన్నామన్నారు. కార్యక్రమంలో పార్వతినాయర్ ,గంగ ఎంటర్‌టైన్‌మెంట్ అధినేత మహేశ్వర్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.

# పెద్ద విజయం సాధించాలి: అనిల్ రావిపూడి

బిగ్‌బాస్ ఫేం సోహెల్ టైటిల్‌రోల్‌లో శ్రీ కోనేటి దర్శకత్వంలో గ్లోబల్‌ఫిలిమ్స్, కథ వేరుంటాది బ్యానర్లపై ఎడి పాషా నిర్మిస్తున్న చిత్రం బూట్ కట్ బాలరాజు .. మేఘలేఖ, సునీల్, సిరిహన్మంత్, ఇంద్రజ నటిస్తున్నారు. .ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. సోమవారం బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి బూట్‌కట్ బాలరాజు టీజర్‌ను విడుదల చేశారు. ఫ్యామిలీ, ఫ్రెండ్స్, లవ్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది. బూట్ కట్ బాలరాజు పాత్రలో సోహెల్ హైలీ ఎనర్జిటిక్ పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకున్నారు. సునీల్‌తో పాటు ముక్కు అవినాష్, సద్దాం పాత్రలు



వినోదాన్ని పంచాయి.. మేఘలేఖ, ఇంద్రజ పాత్రల ప్రెజెన్స్ అలరించింది . నేపథ్య సంగీతం వినోదాన్ని రెట్టింపు చేసింది. అనిల్ రావిపూడి మాట్లాడుతూ, టీంకు బెస్ట్ విషెస్ అనిఅన్నారు. ఈచిత్రం హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో సోహెల్, బెక్కం వేణు గోపాల్, దర్శకుడు శ్రీ కోనేటి, నిర్మాత పాషా, ఇంద్రజ, మేఘలేఖ తదితరులు మాట్లాడారు.



## బర్త్‌డే బేబీ

ఆకట్టుకునే అందం, నటనతో తెలుగు ప్రేక్షకుల్లోమంచి పేరు తెచ్చుకున్న హీరోయిన్ నభానటేష్.. నన్ను దోచుకుందువటే.. ఇస్మార్ట్ శంకర్ , సోలో బ్రతుకే సోబెటర్., డిస్కోరాజా, అల్లుడు అదుర్స్ ..మాస్ట్రో వంటి చిత్రాల్లో విభిన్నమైన క్యారెక్టర్స్‌తో నటించి ఆకట్టుకుంది.. సినిమాల బాక్సాఫీసు రిజల్ట్‌తో సంబంధం లేకుండా హీరోయిన్‌గా క్రేజ్ తెచ్చుకుంది.. సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉండే నభానటేష్ ఎప్పటికపుడు ఫొటో షూట్స్ చేస్తూ ఫాలోవర్స్‌ను ఇంప్రెస్ చేస్తుంటుంది. భుజం గాయం కారణంగా సినిమాల నుంచి చిన్న బ్రేక్ తీసుకుంది.. త్వరలో ఆమె కొన్ని ఎగ్జయిటింగ్ ప్రాజెక్ట్సు అనౌన్స్ చేయబోతుంది.. తాజాగా నభానటేష్ బర్త్‌డే.. సోషల్‌మీడియాలో నభాకు విషెస్ చెబుతూ ఫాలోవర్స్ పోస్టులు చేస్తున్నారు. ఆమె మళ్లీ తెలుగు తెరపై సందడి చేయాలని వారంతా కోరుకుంటున్నారు.

# 'డంకీ' నుంచి 'ఓ మాహీ' ప్రమోషనల్ సాంగ్

బాలీవుడ్ బాద్షా షారూక్‌ఖాన్ , రాజ్‌కుమార్‌హిరాని కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం డంకీ. ప్రపంచవ్యాప్తంగా ఈమూవీ డిసెంబర్ 21న భారీస్థాయిలో విడుదల కానుంది.. ఇప్పటికే డంకీ నుంచి డ్రాప్1లో విడుదలైన వీడియో,డంకీడ్రాప్2లో విడుదలైన లుట్ పుట్ గయా. పాట, డంకీ డ్రాప్3లో విడుదలైన నికలే ది కబీ హమ్‌ఘర్ సి..పాట ..డంకీ డ్రాప్4లో విడుదలైన



ట్రైలర్‌తో సినిమాపై హైఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి.. రోజురోజుకీ ఈ అంచనాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి.తాజాగా ఈచిత్రం మేకర్స్ డంకీ డ్రాప్ 5 అం టూ ..ఓ మాహీ..అనేప్రమోషనల్ వీడియో సాంగ్ విడుదల చేస్తున్నారు. ముందుగా ఈపాటకు సంబంధించిన గ్లింప్స్‌ను విడుదలచేశారు. రీసెంట్‌గా షారూక్‌తన అభిమానులు, నెటిజన్స్‌తో సెషన్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఓ మాహీ ..సాంగ్ తనకెంతో ఇష్టమని చెప్పటంతో అభిమానులు ,ప్రేక్షకులు ఈ పాట కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. డంకీ చిత్రంలో టాలెం టెడ్ ఆర్టిస్టులు ప్రేక్షకులను మెప్పించ టానికి సిద్ధమవుతున్నారు. బోమన్ ఇరాని, తాప్సీ పన్ను, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చర్, అనీల్ గ్రోవర్ సహా బాలీవుడ్ బాద్‌షా షారూక్ ప్రేక్షకుల హృదయాలను దోచుకోనున్నారు. ఏ జియో స్టూడియోస్ , రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ,రాజ్‌కుమార్ హిరాణి ఫిల్మ్స్ బ్యానర్స్ సమర్పణలో రాజ్‌కుమార్ హిరాణి, గౌరీఖాన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రం క్రిస్మస్ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున డిసెంబర్ 21న విడుదల కానుంది.

# 'సైంధవ్' నుంచి మరోపాట రిలీజ్

విక్టరీ వెంకటేష్ మైల్‌స్టోన్ 75వ చిత్రం సైంధవ్... ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. శైలేష్ కొలను దర్శకత్వం వహించారు. ఈచిత్రం ప్రతి అప్‌డేట్ కోసం యూనిట్ ఒక ఈవెంట్ నిర్వహించింది.. ఇప్పటికే టీజర్, సాంగ్ విడుదల చేశారు. సోమవారం వీవీఐటి కాలేజీలో విద్యార్థుల సమక్షంలో సినిమా సెకండ్ సింగిల్‌ను విడుదల చేశారు.సెన్సేషనల్ కంపోజర్ సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు. వెంకటేష్ , శ్రద్ధా శ్రీనాథ్ మధ్య సాగే సంభాషణలతో పాట ప్రారంభం అవుతుంది.. ఆమె అతని భార్య కాదు కానీ.. కుటుంబ సభ్యురాలిగా ఉండాలను



కుంటుంది. సారా పోషించిన వెంకీ కుమార్తె పాత్రతోపాటు ఇద్దరి చూడచక్కని ప్రయాణాన్ని ఆకట్టుకుంది. జ్వరం ఉన్నపుడు పాప వెంకటేష్‌ను చూసుకోవటం, తల్లి కామల్‌లో శ్రద్ధ సంతకం చేయటం,వెంకీ తన కుమార్తెను ఉత్సాహపరిచేందుకు పాఠశాల వార్షిక వేడకలో హాజరుకావటం వంటి సన్నివేశాలతో ఈపాట మనసుని హత్తుకుంది. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ పతకంపై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్నారు. సైంధవ్ చిత్రం వచ్చే ఏడాది జనవరి 13న అన్ని దక్షిణ భాషలు, హిందీలో విడుదల కానుంది.

# 'ఆపరేషన్ వాలెంటైన్' రిలీజ్ డేట్

మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్..హిందీల అరంగేట్రం చేస్తున్న చిత్రం ఆపరేషన్ వాలెంటైన్..సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్‌లో ఒక విజువల్‌వండర్‌గా ఉండబోతుందని తెలిపారు.. యదార్ధ సంఘటన స్ఫూర్తితో రూపొందుతున్న ఈచిత్రంలో వరుణ్‌తేజ్ ఇండియన్ ఎయిర్ పైలట్‌గా కన్పించనునానరు. రాడార్ ఆఫీసర్‌గా మానుషి చిల్లార్ నటిస్తున్నారు., ఇది తెలుగు చిత్రపరిశ్రమలో ఎయిర్‌ఫోర్స్ పై తొలిచిత్రమని తెలుస్తోంది. సినీ ప్రేక్షకులకు గొప్ప సినిమా అనుభూతిని కల్పిస్తామని నిర్మాతలు ఇటీవల ఈచిత్రాన్ని వాయిదా వేస్తున్నట్టు తెలిపారు. ఇపుడు మోషన్ టీజర్‌తో సినిమా రిలీజ్‌డేట్‌ను అనౌన్స్ చేశారు. ఆపరేషన్ వాలెంటైన్ ..వచ్చే ఏడాది ఫిబ్రవరి 16న విడుదల చేస్తున్నట్టు పేర్కొన్నారు. వరుణ్‌తేజ్, మానుషి చిల్లర్ అతిపెద్ద వైమానిక దాడుల్లో ఒకదానికి సిద్ధమవుతున్నందున అద్భుతమైన మోషన్‌టీజర్ ఆపరేషన్ వాలెంటైన్ ప్రపంచం గురించి ఒక గ్లింప్స్‌గా ప్రజెంట్‌చేస్తోంది. నిజమైన



సంఘటనల నుంచి ప్రేరణ పొందిన ఆపరేషన్ వాలెంటైన్ ..దేశభక్తి, ఎడ్జ్ ఆఫ్ ది సీట్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందన్నారు .మన వైమానిక దళవీరుల అసమానమైన ధైర్యసాహసాలను ,దేశాన్ని రక్షించటంలో వారు ఎదుర్కొంటున్న సవాళ్లను చూపనుంది. ఈచిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ , రినైసన్స్ పిక్చర్స్ సందీప్ ముద్దా నిర్మించారు. నందకుమార్ అబ్బినేని ,గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ సహనిర్మాతలు. ఈచిత్రం తెలుగు ,హిందీ భాషల్లో విడుదల కానుంది

# సిద్ధు జొన్నలగడ్డ కొత్త చిత్రం

స్టార్ బాయ్ సిద్ధ జొన్నలగడ్డ మల్టీటాలెంటెడ్ అన్న సంగతి తెలిసిందే.. హీరోగా, స్క్రీన్ రైటర్‌గా, కోఎడిటర్‌గా, క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా పలు విభాగాల్లో తన సత్తాను చాటుకుంటూ ఉన్నారు. డీజె టిల్లు చిత్రంతో తిరుగులేని బ్లాక్‌బస్టర్ తన ఖాతాలో వేసుకున్నారు. ప్రస్తుతం ఆయన ఎంతో సెలెక్టివ్‌గా సినిమా కథలను ఎంచుకుంటున్నారు .తాజాగా ఈ హీరో బొమ్మరిల్లు భాస్కర్‌తో చేతలు కలిపారు. .ఈమూవీని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్



నిర్మిస్తున్నారు .ప్రస్తుతం ఈచిత్రానికి వర్కింగ్ టైటిల్‌గా ఎస్వీసిసి 37 అని ఫిక్స్ చేశారు. రీసెంట్‌గా ఈసినిమా పూజా కార్యక్రమాలు జరిగిన సంగతి తెలిసిందే.. సోమవార ఈమూవీ షూటింగ్ ప్రారంభం కానుందని ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. ఈపోస్టర్‌లో బొమ్మరిల్లు భాస్కర్, నిర్మాత ప్రసాద్, హీరో సిద్ధు జొన్నలగడ్డ కన్పించారు. మోస్ట్ ఎలిజబుల్ బ్యాచ్‌లర్ వంటి సూపర్‌హిట్‌తో బొమ్మరిల్లు భాస్కర్ మళ్లీ అందరినీ ఆకట్టుకున్నారు. అలాంటి డైరెక్టర్‌తో యూత్ సెన్సేషన్ సిద్ధు జొన్నలగడ్డ సినిమా చేస్తున్నాడని తెలియటంతోనే అంచనాలు పెరిగాయి.. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతుననన ఈచిత్రం కచ్చితంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని భావిస్తున్నారు.త్వరలో మరిన్ని వివరాలను తెలియజేయనున్నారు.

# 'హాయ్ నాన్న' టీంకు అభినందన

నాని హీరోగా నటించిన తాజా చిత్రం హాయ్‌నాన్న.. అన్నివైపుల నుంచి ప్రశంసలు అందుకుంటోంది.. ఇలాంటి అద్భుతమైన డ్రామాతో వచ్చినందుకు చాలామంది ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఈచిత్రం టీంకు అభినందనలు తెలపుతూ మెసేజ్ పెట్టారు. హాయ్‌నాన్న టీంకు అభినందనలు.. ఎంతో మధురమైన చిత్రమన్నారు. నిజంగా మనసుని హత్తుకుందని తెలిపారు. నానిగారు అద్భుతమైన నటన కనబరిచారని అన్నారు. ఇలాంటి మంచి కథను చేసేందుకు చాలా గౌరవంగా ఉందన్నారు. డియర్ మృణాల్ మీస్వీట్‌నెస్ తెరపై వెంటాడుతోందని పేర్కొన్నారు. మీలాగే అందంగా ఉందన్నారు. ఇలాంటి స్వీట్ మూవీని ప్రేక్షకులకు అందించిన నిర్మాతలకు అభినందనలు అనితెలిపారు.





# సినీతారల సందడి



హైదరాబాద్ లయన్ కిరణ్ ఆధ్వర్యంలో ఇంద్రలోక్ థీమ్‌తో కూడిన కె.పార్టీ ఫ్యాషన్‌షో ఈవెంట్ అబ్బురపరిచింది. తారామతి బాలాదరి లయన్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంద్రలోక్ థీమ్‌త కెపార్టీ ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. ఏటా లయన్ కిరణ్ తన బర్త్‌డే సందర్భంగా నిర్వహించే కెపార్టీ ప్రత్యేక థీమ్‌లతో నిర్వహిస్తూ ఉంటారు. .ఇపుడు ఇంద్రలోక్ థీమ్‌తో నిర్వహించిన కెపార్టీ ఫ్యాషన్ షోలో సెలబ్రిటీలు,పొలిటీషియన్స్ ,బిజినెస్ మాన్స్, చాలా సరదాగా ఎంజాయ్ చేశారు. సుచిరిండియా సిఇఒ లయన్ కిరణ్ హోస్ట్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో నటుడు సాయికుమార్, అనూప్ రూబెన్స్, ఆర్పీ పట్నాయక్, బిగ్‌బాస్ ,అశ్విని, సరయు, మిత్రశర్మ, ఖయ్యూమ్, సోహైల్, కనిష్క, భూపాల్,మధునందన్, శివారెడ్డి, ఇంటర్నేషనల్ మోడల్స్ ఫ్యాషన్‌తో, రాజకీయ,వ్యాపార ప్రముఖులు, తెలుగు ఇండస్ట్రీకి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ తెలుగు మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



నరసన్నపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త

రానున్న జనవరి 5, 6, 7 తేదీల్లో ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో జరగనున్న అంతర్జాతీయ తెలుగు మహాసభలకు మద్దతుగా సత్యవరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని వకుళారత్నమాల, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు కె.వి.రాజారావు, సుభాషిణి, ఇతర ఉపాధ్యాయులు మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. తెలుగు భాష ప్రాభవం చాటడానికి ఈ సభలు దక్కని వేదిక అని ప్రధానోపాధ్యాయిని చెప్పారు.

# సెల్ పాయింట్ షాపులో చోరీ



సంతకవిటి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

సంతకవిటి బస్టాండ్ దగ్గర ఆంజనేయస్వామి గుడి ఎదురుగా మాధవ ఎల్లారావు సెల్ పాయింట్ కలదు. రాత్రి దుండగులు షాపు తాళం విరగ్గొట్టి అందులో గల నాలుగు కీప్యాడ్ కొత్త సెల్లు, బ్లూటూత్‌లో ఇయర్ ఫోన్స్, ఐపాడ్ 3వేలు రూపాయలు నగదు పట్టుకెళ్లడం జరిగింది. పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసులు వచ్చి దర్యాప్తు చేస్తున్నారు. చాలా చోట్ల దొంగతనాలు జరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# లోకకళ్యాణార్థం మహారుద్రాభిషేకం



రేగిడి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

గార మండలం బైరి గ్రామంలో గల శ్రీ రామానందముల దివ్యక్షేత్రంలో రేగిడి మండలం ఖండ్యాం గ్రామానికి చెందిన సహస్ర చండీమహా యజ్ఞ బిరుదాంకితులు శ్రీవిద్యోపాసకులు బ్రహ్మశ్రీ అంపోలు రుద్రకోటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు దార్లపూడి బుజ్జిబాబు శర్మ సమక్షంలో ఆలయ ధర్మకర్త రాజేశ్వరరావు పర్యవేక్షణలో లోక కళ్యాణార్థం శ్రీరుద్ర పాశుపత సంపుటిత మహారుద్రాభిషేకం కార్యక్రమం 108 మంది రుత్వికులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెల్లవారుజాము నుంచి 108 మంది రుత్వికులు శ్రీరుద్ర పాశుపత రుద్ర పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా అంపోలు రుద్ర కోటేశ్వరశర్మ బుజ్జిబాబుశర్మ సమక్షంలో ఆలయ ధర్మకర్త రాజేశ్వరరావు పర్యవేక్షణలో లోక కళ్యాణార్థం శ్రీరుద్ర పాశుపత సంపుటిత మహారుద్రాభిషేకం కార్యక్రమం 108 మంది రుత్వికులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెల్లవారుజాము నుంచి 108 మంది రుత్వికులు శ్రీరుద్ర పాశుపత రుద్ర పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా అంపోలు రుద్రకోటేశ్వరశర్మ, బుజ్జిబాబుశర్మలు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కార్తీకమాసం మాస శివరాత్రి కావడంతో లోక కళ్యాణార్థం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. గత 12 సంవత్సరాలుగా యజ్ఞ యాగాదులతో పాటు ఈ విధమైన కార్యక్రమాలు లోకకళ్యాణార్థం కార్తీకమాసం సమయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 108 మంది దంపతులు అభిషేకం నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులు మాట్లాడుతూ ఇంతటి మహత్తర కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మకర కుండల సన్మానితులు అంపోలు రామప్రసాదశర్మ, 108 మంది రుత్వికులు, వందల సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించాలి



పాతపట్నం, డిసెంబర్ 11 ప్రభాతవార్త

ఖడ్గ యుద్ధం (ఫెన్సింగ్) క్రీడలో ఆంధ్రప్రదేశ్ కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో రెపరెపలాడించేలా క్రీడాకారులు తమను తాము తీర్చిదిద్దుకోవాలని పాతపట్నం నియోజకవర్గం సీనియర్ నాయకుడు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. ఒలింపిక్స్ క్రీడల్లో పతకాలు సాధించేలా పోరాడాలని పిలుపునిచ్చారు. ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఇంటర్ జిల్లా ఫెన్సింగ్ చాంపియన్ షిప్ పోటీలు శనివారం విజయనగరంలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానిక గౌరవ అతిథిగా హాజరైన తేజేశ్వరరావు మాట్లాడుతూ ఎదుటి వ్యక్తి కదలికలను వేగంగా గ్రహించడం, ఏకాగ్రత ఈ ఫెన్సింగ్ క్రీడ ప్రత్యేకమని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో ఫెన్సింగ్ క్రీడాకారులకు రిజర్వేషన్ ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొత్స ఝాన్సీ హాజరయ్యారు. ఆమెతో కలిసి తేజేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎండల మల్లన్నస్వామిని దర్శించుకున్న కేంద్ర మాజీ మంత్రి కృపారాణి

టెక్కలి, డిసెంబర్ 11 ప్రభాతవార్త



టెక్కలి రావివలసలో కార్తీక మాసం సందర్భంగా ప్రసిద్ధి శివ పుణ్యక్షేత్రం శ్రీఎండల మల్లిఖార్జునస్వామిని దర్శించుకుని రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణిని ఆలయ అభివృద్ధి పాలక మండలి కమిటీ చైర్మన్ సుధాకర్ మరియు ఈఓ రాధాకృష్ణ సాదర స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. మాజీ సర్పంచ్, కళింగ కోమటి డైరెక్టర్ పావనిరాణి, సర్పంచ్ బాలకృష్ణ, మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానభారతిలో జాతీయస్థాయి ఒలింపియాడ్ పరీక్షలు



ఇచ్ఛాపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త

స్థానిక జ్ఞానపభారతి సీనియర్ సెకండరీ స్కూల్‌లో జాతీయస్థాయి గణిత మరియు సైన్స్ ఒలింపియాడ్ పరీక్షలు నిర్వహించారు. ఢిల్లీ హమ్మింగ్ బర్డ్ సంస్థ 3 నుంచి 10 తరగతుల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా 500 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. సెక్రటరీ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, ఏఓ ప్రేమ్‌ఖాన్, మేనేజర్ ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అనువైన స్థలం కేటాయిస్తే జగనన్న ఆటో కాలనీ నిర్మాణం

ఇచ్ఛాపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త



ఇచ్ఛాపురంనకు చెందిన భగవతి స్వేచ్ఛావతి ఆటో యూనియన్ సభ్యులకు అనువైన చోట ఇంటిస్థలం కేటాయిస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేరుతో జగనన్న ఆటో కాలనీ అని నామకరణం చేస్తామని ఆటో యూనియన్ సభ్యులు కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అమీన్‌సాహెబ్‌పేటలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని ఆ స్థలంలో మురికికూపం ఉండడంతో నిర్మాణానికి అనువుగా లేదని చెప్పారు. అర్హులైన ఆటో కార్మికులందరికీ ఒకే చోట అనువైన స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసి సాధికార సమితి చైర్మన్ కొండ శంకర్‌రెడ్డి, ఆటో యూనియన్ అధ్యక్షులు ఉలాసి ఎర్రయ్యరెడ్డి, బడే మోహనరావు, పాల్గొన్నారు.

# టీడీపీదే విజయం



కోటబొమ్మాళి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీదే విజయమని మండలంలోని హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్ టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ అన్నారు. సోమవారం అదే పంచాయతీ పరిధి చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని టీడీపీ మేనిఫెస్టోలోని పథకాలను ఇంటింటా వివరించి ప్రమాణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ పాలనకు ప్రజలు విసిగిపోయారని రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయని, ఎన్నికల్లో వైసీపీని ఓడించి టీడీపీని గెలిపించేందుకు ప్రజలు చూస్తున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ ఉప్పాడ జయరాం, కోట అప్పన్న, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నవారిలో ఉన్నారు.



పాతపట్నం మండలంలో కార్తీకమాసం నాలుగవ సోమవారం సందర్భంగా శ్రీశ్రీశ్రీ కేదారేశ్వర, నీలకంఠేశ్వర శివాలయాల్లో సిరిపురం తేజేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రభాతవార్త-పాతపట్నం

# శతశాతం వ్యాక్సినేషన్ లక్ష్యంగా మిషన్ ఇంద్ర ధనుష్

## -జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జగన్నాధరావు



వీరఘట్టం, డిసెంబర్ 11 ప్రభాతవార్త

ప్రమాదకర వ్యాధుల నుంచి పిల్లలకు రక్షణ కల్పించేందుకు శతశాతం వ్యాక్సినేషన్ లక్ష్యంగా మిషన్ ఇంద్ర ధనుష్ టీకా కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా సోమవారం నుంచి ప్రారంభమైందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.జగన్నాధరావు అన్నారు. సోమవారం ఆయన వీరఘట్టం 2 సచివాలయంలో వైద్య సిబ్బంది నిర్వహించిన మిషన్ ఇంద్ర ధనుష్ టీకా కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. నిర్ధేశించిన మార్గదర్శకాలను టీకా కేంద్రంలో ఏ మేరకు అమలు చేస్తున్నారో పరిశీలించారు. పిల్లలకు టీకా వేస్తున్న తీరును, టీకా అర్హుల వివరాలు, పిల్లల వయస్సు రికార్డులో పరిశీలించారు. శనివారం వరకు కార్యక్రమం కొనసాగించాలని, పలు కారణాల వల్ల గతంలో టీకాలు వేసుకోకుండా మిగిలిన పిల్లలందరికీ టీకా పూర్తి చేయాలని, వివరాలన్నీ యూవిన్ పోర్టల్‌లో ఆన్‌లైన్ చేయాలని వైద్యాధికారిణి సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్నాధరావు మాట్లాడుతూ పిల్లల్లో ప్రమాదకర వ్యాధుల బారి నుంచి కాపాడేందుకు పూర్తిస్థాయిలో టీకాలు తప్పనిసరి అని, వ్యాక్సిన్ వేసుకోకుండా మిగిలిపోయిన పిల్లలను గుర్తించి అవసరమైన వ్యాక్సిన్లు వేసేందుకు ప్రభుత్వం మిషన్ ఇంద్ర ధనుష్ పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ప్రస్తుతం మూడవ రౌండ్ జరుగుతుందని అన్నారు. వీరితో పాటుగా షెడ్యూలు ప్రకారం అర్హులైన పిల్లలు, గర్భిణీలకు ఈ కార్యక్రమం ద్వారా టీకా వేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా సంవత్సరం లోపు పిల్లలు 849, సంవత్సరం నుంచి ఐదేళ్ల లోపు పిల్లలు 423 మంది, గర్భిణీలు 282 మందికి మిషన్ ఇంద్ర ధనుష్‌లో టీకాలు వేయడం జరుగుతుందని అన్నారు. మొదటి, రెరండవ రౌండ్ మిషన్ ఇంద్ర ధనుష్ టీకా కార్యక్రమాలు ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఉమామహేశ్వరి, డెమో యోగీశ్వరరెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వడ్డితాంధ్ర విఆర్వోపై స్పందనలో ఫిర్యాదు

సంతబొమ్మాళి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

భూరికార్డ్ తారుమారు చేసి అక్రమాలకు పాల్పడుతున్న వడ్డితాంధ్ర సచివాలయ విఆర్ఓ కామేశ్వరరావుపై చర్యలు తీసుకోవాలని వడ్డితాంధ్ర పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన షాహుకారి జోగారావు స్పందనలో సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వడ్డితాంధ్ర రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 6/7సి లో జోగారావుకు 13 సెంట్లు భూమి ఉండగా తొమ్మిది సెంట్లు ఇంకొకరి పేరున మార్చేసి నాలుగు సెంట్లు మాత్రమే ఉందని చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈ విషయంపై స్పందనలో మరుమార్లు ఫిర్యాదు చేసనా ఫలితం లేదని, ఈ సారైనా జిల్లా ఉన్నతాధికారులు సమస్య పరిష్కరించి న్యాయం చేయకపోతే రెవెన్యూ కార్యాలయం ముందు నిరాహారదీక్ష చేస్తానని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో చేసిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ 1-బి అడంగల్ ఇవ్వవల్సిందని తహాశీల్దార్ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని జోగారావు తెలిపారు. అంతేకాకుండా స్పందనలో ఇస్తున్న ఫిర్యాదులు గడువు తేదీ ముగిసేసరికి కుటుంబ తగాదాలు అంటూ తప్పుడు నివేదికలు పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విఆర్వోపై చర్యలు తీసుకుని 1-బి అడంగల్, పాస్‌బుక్ మంజూరుచేసి తనకు న్యాయం చేయాలని ఫిర్యాదుదారుడు కోరారు.

# జాతీయస్థాయి పోటీలకు తలవరం హైస్కూల్ విద్యార్థులు

వీరఘట్టం, డిసెంబర్ 11 ప్రభాతవార్త



ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు విజయనగరంలోని రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 17 ఇయర్స్ ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో మండలంలోని తలవరం హైస్కూల్ విద్యార్థులు పి.గోవింద్ (8వ తరగతి), ఎస్.పావని (9వ తరగతి) ఉత్తమ ప్రతిభ కనబర్చి రజత పతకాలు సాధించడమే కాకుండా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జాతీయస్థాయి పోటీలు జనవరి 15వ తేదీ నుంచి గుజరాత్‌లో జరగనున్నాయి. వీరి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పాడ అప్పారావు, వ్యాయామ ఉపాధ్యాయులు మజ్జి రామకృష్ణ వై.ధనలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు అభినందించారు.

# విజయంతో తిరిగి రావాలి

బూర్జ, డిసెంబర్ 11 ప్రభాతవార్త



క్రీడాకారులు విజయంతో తిరిగి రావాలని ప్రధానోపాధ్యాయురాలు వై.మాలతి అన్నారు. ఈ నెల 12, 13, 14 తేదీల్లో పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు బూర్జ మండలం కెకె రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం ప్రయాణమయ్యారు. శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాలలో గత నెల 29న జరిగిన క్రీడా పోటీల్లో ఎల్.తులసి మూడు కిలోమీటర్ల పరుగుపందెంలో ఎస్.మాధురి ప్రతమస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మాలతితో పాటు పిఈటీ ఈది అప్పన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా మామిడి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు



మెళియాపుట్టి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండల కేంద్రంలో గల రాజావీధిలో రాష్ట్ర తూర్పు కార్పోరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ జన్మదిన వేడుకను వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ అనపాన రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కేక్‌ను కట్ చేసి మామిడి శ్రీకాంత్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం 60 మంది పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆదినాయుడు, పాడి అప్పారావు. జనపరెడ్డి కన్నబాబు, చంద్ర గణేష్ ప్రధాన్, రవీంద్ర జెన్న, ఎరు శ్రీనివాస్‌రెడ్డి తదితర వైఎస్సార్ సీపీ నాయకులు పెద్దఎత్తున పాల్గొని జన్మదినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో అధిక ఆదాయం

మెళియాపుట్టి, డిసెంబర్ 11 ప్రభాతవార్త



మండలం కొసమాల గ్రామంలో ప్రకృతి వ్యవసాయంతో రైతు సిహెచ్ చంద్రరావు కాయగూరలు పండించుకుని అధిక ఆదాయం సంపాదిస్తున్నట్లు గుర్తించి సోమవారం పొలాలను సీతంపేట ఐటిడిఎ నేచురల్ ఫార్మింగ్ అసోసియేట్ మురలయ్య సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు 45 సెంట్లులో వేసిన పలు రకాల కూరగాయ పంటలను పరిశీలించగా ఎటువంటి రసాయనాలు వేయకుండా పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండిస్తున్నాని రైతు చంద్రరావు చెప్పడం జరిగింది. రైతు మాట్లాడుతూ పలు రకాల కూరగాయలు ఉత్పత్తి చేస్తున్నారని, మొక్క భూమిలో వేసేటప్పుడు భీజామృతం వాడతానని ఘనజీవామృతం మట్టిలో కలుపుతానని జీవామృతం ప్రతి 20 రోజులకు ఒకసారి వాడుతున్నానని చెప్పారు. ఈ పద్ధతులు పాటించడం ద్వారా ఖర్చులు తగ్గి ఆదాయం పెరిగిందని, మా కుటుంబ సభ్యులు తినడమే కాకుండా మార్కెట్‌లో రోజుకు రెండు వేల రూపాయల కూరగాయలు అమ్ముతున్నానని తెలిపారు. పంటలకు కావల్సిన ఎరువు కషాయాలు నేనే స్వయంగా చేసుకుంటానని అందుకే నాకు ఖర్చులు తగ్గాయని మేము కూడా ఆరోగ్యంగా ఉన్నామని తెలిపారు. అనంతరం మందస మండలం ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మెళియాపుట్టి మండలం ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మురలయ్య సమీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంజీవరావు, యూనిట్ లీడర్స్ హాజరయ్యారు.

# జిల్లా అభివృద్ధికి బొడ్డేపల్లి చేసిన సేవలు మరువలేనివి

కోటబొమ్మాళి, డిసెంబర్ 11 ప్రభాతవార్త



నిత్యం తీవ్ర వర్షాభావ పరిస్థితులు, కరువు కాటకాలతో ఉండే శ్రీకాకుళం జిల్లాకు వంశధార ద్వారా సాగునీరు అందించి జిల్లా అభివృద్ధికి స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు చేసిన సేవలు మరువలేనివని మండలం హరిశ్చంద్రపురం పంచాయతీ సర్పంచ్ గురువెల్లి కేశవరావు, ఎంపీటీసీ బగాది మాధురి, దివాకర్‌లు అన్నారు. సోమవారం ఆ పంచాయతీ పరిధి జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న స్థలంలో ఏర్పాటు చేసిన బొడ్డేపల్లి నిలువెత్తు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 40 సంవత్సరాలు రాజకీయ జీవితంలో జిల్లాతో పాటు మరెన్నో ప్రాంతాలకు తన సేవలు అందించారన్నారు. స్వర్గీయ ఇందిరాగాంధీ, నెహ్రూ లాంటి ఉన్నతమైన నాయకుల వద్ద మన్ననలు పొందిన నాయకుడు బొడ్డేపల్లి అన్నారు. ముఖ్యంగా కాళింగ సామాజికవర్గానికి బిసి ఎ జాబితాలో చేర్పించిన మహోన్నతమైన వ్యక్తి అన్నారు. ఫలితంగా ఆ సామాజికవర్గం ఉన్నత చదువులు, ఉన్నత ఉద్యోగాల్లో చేరడానికి అవకాశం వచ్చిందన్నారు. ఆయన సేవలు ఎన్నటికి మరువలేనివన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీటీసీ పూజారి సత్యం, ఉన్నత ఉద్యోగి పూజారి సత్యన్నారాయణ, బల్లి కామరాజు, పోలాకి మండలం రేగుబాడు సర్పంచ్ సనపల సోమేశ్వరరావు, ఎత్తురాళ్ల పాడు సర్పంచ్ తలగాన గణపతి, నరసన్నపేట కళింగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉప్పాడ పూర్ణారావు, బగాది సూర్యారావు తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# ఉద్దానం ఊపిరి - వైఎస్సార్ సుజల ధార

## ఈ నెల 14న మకరాంపురంలో సిఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం -807 గ్రామాలకు మంచినీరు అందేలా రూ.700 కోట్లతో నిర్మాణం -కిడ్నీ వ్యాధి బాధిత ప్రాంతానికి సురక్షిత తాగునీరు

శ్రీకాకుళం, డిసెంబర్ 11 ప్రభాతవార్త

ఉద్దానం ప్రాంతం మరో కీలక ప్రగతికి నాంది పలకనుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 14న కంచిలి మండలం మకరాంపురం గ్రామానికి రానున్నారు. అక్కడ జాతీయ రహదారి పక్కన నిర్మించిన వైఎస్సార్ సుజలధార సురక్షిత తాగునీటి ప్రాజెక్టుని ప్రారంభిస్తున్నారు. జలజీవన్ మిషన్‌లో భాగంగా ఏప్రిల్ 2020లో 700 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయి ప్రజలకు సురక్షిత నీటిని అందించడానికి సిద్ధమైంది. హిరమండలం వంశధార రిజర్వాయర్ నుంచి 100 కిలోమీటర్లకు పైగా ప్రయాణించి ఉద్దానం ప్రాంతంలో మూత్రపిండాల వ్యాధులు తీవ్రంగా ఉన్న 807 గ్రామాల ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించనున్నారు. 42 మాసాల వ్యవధిలో రూపొందిన ఈ ప్రాజెక్టు వచ్చే నెల 30వ తేదీకి పూర్తవుతుందని గతంలో ఒప్పందం కుదుర్చుకున్న మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇంఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ ప్రకటించింది. అయితే అనుకున్న సమయానికి ముందుగానే దీనిని చాలా వరకూ అందుబాటులోకి తేవడం విశేషం. 807కు 613 గ్రామాల్లో శతశాతం పనులు పూర్తయ్యాయి. ఇందులో 537 శివారు గ్రామాలకు నీరు చేరనుంది. మిగిలిన 270 గ్రామాలకు ఈ నెల 31లోగా సురక్షిత తాగునీరు అందుతుంది. ఈ బృహత్తర ప్రాజెక్టు కోసం హిరమండలంలోని వంశధార రిజర్వాయర్ మంచినీటిని తరలిస్తున్నారు. అక్కడ మొత్తం నీటి నిల్వలు 19.359 టిఎంసిలు కాగా, ఇందులో శాశ్వత నిల్వ 16.685 టిఎంఎసిలు, మిగిలింది డెడ్ స్టోరేజ్‌గా 2.674 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. ఈ రిజర్వాయర్ నుంచి ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల పరిధిలోని కవిటి, కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం, మందస, వజ్రపుకొత్తూరు, పలాస మండలాల్లోని గ్రామాలకు ప్రతి ఏటా 1.12 టిఎంసీల నీటిని సరఫరా చేస్తారు. 807 గ్రామాల్లో ప్రస్తుత లెక్కల ప్రకారం 6.78 లక్షల మందికి మరో 30 ఏళ్ల తర్వాత కూడా 2051 నాటికి 7.85 లక్షల మంది జనాభాకు తాగునీటి అవసరాలు తీర్చే విధంగా దీనిని రూపకల్పన చేశారు. ఇందుకోసం పెద్దదైన వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ని ఏర్పాటు చేశారు. ఇది రోజుకు 84 మిలియన్ల లీటర్ల నీటిని శుద్ధి చేస్తుంది. దీనికి అనుబంధంగా 53 సంప్ వెల్స్‌ని ఏర్పాటు చేశారు. 27 భూ ఉపరితల బ్యాలన్సింగ్ రిజర్వాయర్లను, 18 భూగర్భ బ్యాలన్సింగ్ రిజర్వాయర్లను, 249 ఓవర్‌హెడ్ సరఫరా ట్యాంకులను నిర్మాణం చేశారు. వీటికై 48.25 కిలోమీటర్ల దూరం ఎంఎస్ పైపులు, 145.329 కిలోమీటర్లు డిఐ పైపులు, 852.060 కిలోమీటర్ల పొడవున హెడ్‌డిపి ఈ పైపులు ఉంటాయి. మొత్తం అన్ని రకాల పైపులు 1045.639 కిలోమీటర్ల పొడవున ఏర్పాటు చేశారు. ఈ సమగ్ర సురక్షిత మంచినీటి పథకాన్ని సిఎం జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానుండడంతో ఉద్దానంవాసుల చిరకాల స్వప్నం ఫలించినట్టవుతుంది.

### మాట నిలబెట్టుకున్న సీఎం : మంత్రి సీదిరి అప్పలరాజు

చిత్తశుద్ధి ఉన్న నాయకుడు సిఎం జగన్మోహన్‌రెడ్డి, ఉద్దానం కిడ్నీ రోగాలకు మంచినీరే కారణమని భావించి జిల్లాకు తొలిసారి వచ్చినప్పుడే రూ.700 కోట్లతో ఈ బృహత్తర ప్రాజెక్టుకు హామీ ఇచ్చారు. అనుకున్నట్టే శంకుస్థాపన చేసి ఇప్పుడు ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్నారు. ఇంత పెద్ద ప్రాజెక్టును ఆయన హయాంలోనే పూర్తి చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉంది.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వజ్రాయుధం సోషల్ మీడియా

పాతపట్నం, డిసెంబర్ 11 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని కెఎస్ఎం ప్లాజా నందు నిర్వహించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశంలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ నేటి టెక్నాలజీ ప్రపంచంలో సామాజిక మాధ్యమాలు ఆవశ్యకతను సుదీర్ఘంగా వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకం ప్రజల వద్దకు చేరాలన్నా ప్రభుత్వ పథకాలు ప్రచారం చేయాలన్న సోసల్ మీడియా ఒక ఆయుదం వంటిదని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. నాటి తెదేపా అరాచక పాలనలో వారు చేసిన అన్యాయాలను, అక్రమాలను, దుర్మార్గాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలియజేసి 2019 ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మీరెంతగానో శ్రమించారని, జగనన్న హృదయంలో మీ స్థానం సుస్థిరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు వైఎస్సార్ సీపీ యువనేత రెడ్డి శ్రావణ్, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక సేవలో సభాపతి తమ్మినేని సీతారాం

## -ఎండల మల్లేశ్వరస్వామిని, శ్రీముఖలింగేశ్వరున్ని దర్శించుకున్న సభాపతి దంపతులు

ఆముదాలవలస/టెక్కలి/జలుమూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త

కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం దంపతులు శ్రీకాకుళం జిల్లాలో ప్రముఖ శైవ పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు. టెక్కలి మండలం రావివలసలో గల ఎండల మల్లేశ్వరస్వామివారిని, జలుమూరు మండలం శ్రీముఖలింగంలో గల శ్రీముఖలింగేశ్వరున్ని శాసనసభాపతి దంపతులు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు సభాపతికి సాదర స్వాగతం పలికారు. ఆలయ గర్భగుడిలోకి సభాపతిని తోడ్కొని వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాస్త్రయుక్తంగా సభాపతి దంపతులకు, ఆలయ పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు అభిషేకాలను జరిపించారు. అనంతరం స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను సభాపతికి అందజేశారు. అనంతరం సభాపతి మాట్లాడుతూ ఎండల మల్లేశ్వరస్వామి వారి చరిత్ర గొప్పదన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని ప్రముఖ ఆలయంగా దీనికి గుర్తింపు ఉందన్నారు. టెక్కలి పరిసర ప్రాంతాల ప్రజానీకానికి ఇలవేల్పు దైవంగా భావించే స్వామి వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. శ్రీముఖలింగేశ్వర స్వామి వారి ఆలయానికి శతాబ్దాల కాలంగా చారిత్రాత్మకమైన ప్రశస్తి కలిగి ఉందన్నారు. దక్షిణ కాశీగా శ్రీముఖలింగాన్ని భావించడం జరుగుతుందన్నారు. వంశధార నది తీరంలో వెలసియున్న స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపితే అద్భుతమైన అనుగ్రహం పొందవచ్చున్నారు. కార్తీకమాసంలో పవిత్ర దినంగా భావించే సోమవారం రోజున ముఖలింగేశ్వరున్ని దర్శించుకోవడం తనకు ఆనందంగా ఉందన్నారు.

# అన్నదానం మహాదానం


## ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు -2500 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ

శ్రీకాకుళం, డిసెంబర్ 11 ప్రభాతవార్త



అన్నదానం మమాదానంతో సమానమని ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో నగరంలోని ఏడురోడ్ల జంక్షన్‌లో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎన్‌జిఓ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌదరి పురుషోత్తంనాయుడు, డాక్టర్ సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారన్నారు. అన్నం లేనిది ఏ ప్రాణి జీవించలేదని, అన్నం ఎటువంటి లోటు లేకుండా దొరకడం గొప్ప అదృష్టం అన్నారు. అన్నదానం కోటి గోవుల దాన ఫలితంతో సమానమైనదని, ఏది లోపించినా బ్రతకగలమని కానీ ఆహారం లోపిస్తే బ్రతకలేం. 'దానాలన్నింటిలోకెల్లా అన్నదానం మిన్న' అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని తెలిపారు. మనిషి ఆశకు అంతులేదు. అదుపు అంతకన్నా ఉండదు. ఎందుకంటే ఏది దానంగా ఇచ్చినా ఎంత ఇచ్చినా కూడా ఇంకా ఇంకా కావాలనిపిస్తుందని కానీ అన్నదానంలో మాత్రం దానం తీసుకున్నవారు ఇంకా చాలు అని చెప్పి సంతృప్తిగా లేస్తారని స్పష్టం చేశారు. ఏ దానం ఇచ్చినా దానం తీసుకున్నవారిని మనం సంతృప్తి పరచలేకపోవచ్చు కాని అన్నదానం చేస్తే మాత్రం దానం తీసుకున్న వారిని పూర్తిగా సంతృప్తి పర్చవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 2500 మంది అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# భారీ అన్నసమారాధన



కోటబొమ్మాళి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని కురుడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ భమరాంబిక మల్లికార్జునస్వామి ఆలయంలో కార్తీకమాసం 4వ సోమవారం పురస్కరించుకుని స్వామివారి దర్శనం కోసం భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారు. ఉదయం నుంచే బారులు తీరారు. ఎరకయ్యపేట, రామయ్యపేట, పాకివలస, చౌదరికొత్తూరు, దంత, సరియాపల్లి, కోటబొమ్మాళి తదితర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త రొక్కం అచ్చుతరావు ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

12-12Pg10exHMNWJQEBR:Layout 1 1/1/02 6:32 AM Page 1



# నేటినుంచి టి20ల్లో స్టాప్ క్లాక్ రూల్!



**న్యూఢిల్లీ:** పరిమిత ఓవర్ల క్రికెట్‌కు ఉన్న ఆదరణను కాపాడుతూనే ఈఫార్మాట్లలో వేగం పెంచే దిశగా అడుగులు వేస్తున్న అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఈనెల 12నుంచి పొట్టిఫారానమట్‌లో కొత్త నిబంధన అమలుకు తెచినచంది. విండీస్ ఇంగ్లండ్ జట్లమధ్య ప్రారంభం అయ్యే ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌నుంచి ఐసిసి స్టాప్‌క్లాక్ అనే నిబంధన తెచ్చింది. ఈ నిబంధన వచ్చే ఏడాది ఏప్రిల్ వరకూ ప్రయోగాత్మకంగా అమలులో ఉంటుందని ఐసిసి ఇటీవల వెల్లడించింది. స్టాప్ క్లాక్‌రూల్ పురుషుల వన్డే, టి20 ఫార్మాట్లలో అమలులో ఉంటుంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఓవర్‌కు ఓవర్‌కు మధ్య అధిక సమయం వృధా అవుతుందని భావిస్తున్న ఐసిసి ఈ ఫారానమట్లలో మరింత వేగం పెంచేందుకు ఓవర్‌కు ఓవర్‌కు మధ్య 60 సెకన్లసమయాన్ని మాత్రమే గ్యాప్‌టైమ్‌గా ఫిక్స్ చేసింది. బౌలింగ్ జట్టు ఈసమయంలోపే మరుసటి ఓవర్‌వేసేందుకు బౌలర్‌ను దించాల్సి ఉంటుంది. రెండుసార్లు ఈనిర్దిష్ట వ్యవధి దాటితే మూడోసారికి బౌలింగ్ జట్టుకు ఐదు పరుగులు పెనాల్టీగా విధిస్తారు. ఈ పరుగులు బానయటింగ్ టీమ్ స్కోరుకు చేరతాయి. ఫీల్డ్ అంపైర్లు స్టాప్ క్లాక్‌తో ఈ సమయాన్ని నిర్ధారిస్తారు. నవంబరు 21న అహనమదాబాద్‌లోజరిగిన బోరునడ సమావేశంలో స్లాప్ క్లాక్ నిబంధన అమలుపై ఐసిసి నిర్ణయం తీసుకుంది.

# అండర్19 ప్రపంచకప్ షెడ్యూలు విడుదలచేసిన ఐసిసి



**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా వేదికగా వచ్చే ఏడాది జనవరి 19నుంచి ఫిబ్రవరి 11వరకూ జరిగే అండర్19 క్రికెట్ ప్రపంచకప్ 2024 షెడ్యూలును ఐసిసివిడుదలచేసింది. ఈ మెగా టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్‌జనవరి 20న తమ తొలిమ్యాచ్ ఆడుతుంది. బ్లోంఫొటీన్ వేదికగా జరిగే ఈమ్యాచ్‌లో యంగ్ ఇండియా బంగ్లాదేశ్‌తో తలపడుతుంది. ఆ తర్వాత భారత్ జనవరి 25,28 తేదీల్లో ఐర్లాండ్, అమెరికా జట్లతో తమ తొలి రౌండ్ మానయచ్‌లు ఆడుతుంది. జనవరి 19న జరిగే టోర్నీ ఆరంభ మ్యాచ్‌లో ఐర్లాండ్, యుఎస్‌ఎ జట్లు తలపడతాయి. 16 జట్లు నాలుగుగ్రూపులుగా విభజించిన ఈటోర్నీలో మొత్తం 41 మ్యాచ్‌లు జరుగుతాయి. గ్రూప్ ఏలో భారత్, బంగ్లాదేశ్, ఐర్లాండ్, యుఎస్‌ఎ జట్లు ఉండగా గ్రూప్‌బిలో ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్,స్కాట్లాండ్ జట్లు, గ్రూప్‌సిలో ఆస్ట్రేలియా, శ్రీలంక, జింబాబ్వే, నమీబియా జట్లు గ్రూప్‌డీలో ఆఫ్ఘనిస్తాన్,పాకిస్థాన్,న్యూజిలాండ్,నేపాల్ జట్లు పోటీపడనున్నాయి. తొలుత ఈటోర్నీని శ్రీలంకలో నిర్వహించాలని ఐసిసి భావించింది.అయితే ఆదేశ క్రికెట్‌బోర్డులో నెలకొన్న అనిశ్చితి కారణంగా ఐసిసి వేదికను దక్షిణాఫ్రికాకు మార్చింది.

# విరుష్క బంధానికి ఆరేళ్లు!



**ముంబయి:** విరాట్‌కోహ్లీ అనుష్కశర్మ అంటే ప్రపంచక్రికెట్‌లో పరిచయం అక్కర్లేని జంట. ఇద్దరూ వివాహ బంధంతో ఒక్కటయి నేటికి ఆరేళ్లు పూర్తయ్యాయి. ఇద్దరిప్రేమకు ప్రతిరూపంగా 2021 జనవరి 11న వీరికి వామికా కుమార్తె జన్మించింది. 2013లో ఒక షాంపూయాడ్‌లో మొదటిసారికలుసుకున్నారు. అప్పటినుంచి మంచి మిత్రులుగా కొనసాగారు. తర్వాత వీరిద్దరి మైత్రి ప్రేమగా మారింది. కొన్నినెలలపాటు ఈ ప్రేమజంట విహరించింది. చివరకు ఇరుకుటుంబాలను ఒప్పించి పెద్దల ఆశీర్వాదంతో 2017 డిసెంబరు 11న వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్‌తో వివాహ బంధంలోకి ప్రవేశించారు. నేటితో ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా జంటకు సంబంధించిన ఫోటోలు విడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. ఇద్దరిఫ్యాన్స్‌తోపాటు కోహ్లీ దంపతులకు శుభాకాంక్షలు కూడా వెల్లువెత్తాయి. ఇపుడు విరుష్క జంటపేరు నెట్టింట్లో జోరుగాట్రెండింగ్‌లో ఉంది. ఐపిఎల్‌ఫ్రాంచైజీ రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుకూడా విరుష్క దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపింది.

# ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌గా ట్రావిస్ హెడ్





**దుబాయి:** వనేనడప్రపంచకప్‌లో అదరగొట్టిన ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ నవంబరు నెలకుగాను ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డుకు ఎంపికయానయరు. భారత పేసర్ మహ్మద్‌షమీ ఆసీస్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్‌లు కూడా ఈ అవార్డురేసులో ఉండగా చివరకు హెడ్ విజేతగా నిలిచాడు. 2023 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా ఛాంపియన్‌గా నిలవడంలో ట్రావిస్ కీలక పాత్రపోషించాడు. చేతికి వేలి గాయం కారణంగా టోర్నీలో మొదటి సగం మానయచ్‌లకు దూరంగా ఉన్నా తర్వాత జట్టులో కీలకంగా మారాడు. ముఖనయంగా సెమీ ఫైనల్ ఫైనల్ మ్యాచ్‌ల్లో అద్భుతంగా ఆడాడు. సెమీస్‌లో దక్షిణాఫ్రికాపై 62 పరుగులుచేసి ఆతడు తుదిపోరులో కూడా సత్తా చాటాడు. భారత్ ఇన్నింగ్స్‌లో కీలకమైన రోహిత్‌శర్మ క్యాచ్‌ను అందుకున్నాడు. 241 పరుగుల లక్ష్యఛేదనలో 47/3 స్కోరుతో కష్టాల్లో పడిన ఆసీస్‌ను ట్రావిస్ హెడ్ 120 బంతుల్లో 137 పరుగులుచేసి ఆదుకున్నాడు. దీనితో ఏడు ఓవర్లుమిగిలి ఉండగానే ఆస్ట్రేలియా విజయం సాధించింది. మహిళల క్రికెట్‌లో బంగ్లాదేశ్ యువ స్పిన్ సంచలనం నహిదా అక్షర్ నవంబరునెలకుగాను ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డుకు ఎంపికైంది. ఈ అవార్డును గెలుచుకున్న మొట్టమొదటి బంగ్లాదేశ్ మహిళాక్రికెటర్‌గా రికార్డు సృష్టించింది. బంగ్లా టాప్ ఆర్డర్ బ్యాటర్ ఫర్గానా పాక్ స్పిన్నర్ సాదియా ఇక్బాల్‌ను వెనక్కినెట్టి, నహిదా ఈఅవార్డును సాధించింది.

# భారత్‌తో ఐదు టెస్ట్‌మ్యాచ్‌లకు ఇంగ్లండ్ జట్టు రెడీ





**ముంబయి:** భారత్‌లో వచ్చే ఏడాది జనవరి 25నుంచి మార్చి 11 వరకూ జరిగే ఐదు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌కోసం 16 మంది సభ్యుల జట్టును ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు ప్రకటించింది. ఈజట్టుకు సారధిగా బెన్‌స్టోక్స్‌ను ఎంపికచేసిన ఈసిబీ ముగ్గురు అన్‌క్యాప్డ్ ప్లేయర్లకు ఛాన్స్ ఇచ్చింది. పేస్‌బౌలర్ గస్ అట్కిన్సన్, ఆఫ్ స్పిన్నర్ టామ్ హార్ట్లీ, ఆఫ్ స్పిన్నర్ షోయబ్‌బషీర్‌లకు ఛాన్స్ ఇచ్చింది. గాయం కారణంగా గత కొంతకాలంగాజట్టుకు దూరంగా ఉన్న జాక్ లీచ్ భారత్‌తో సిరీస్‌తో టెస్ట్‌క్రికెట్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వఉన్నాడు. ఈ సిరీస్‌కోసం భారత జట్టునుప్రకటించాల్సి ఉంది. జట్టుపరంగా బెన్‌స్టోక్స్, రెహాన్ అహ్మద్, జేమ్స్ ఆండర్సన్,గస్ అట్కిన్సన్, జానీ బెయిర్‌స్టో, షోబయ్ బషీర్, హ్యారీబ్రూక్, జాక్ నరకాలే,బెన్‌డకెట్, బెన్‌ఫోక్స్, టామ్ హార్ట్లీ, జాక్ లీచ్, ఒల్లీపోప్,ఓలీ రాబిన్సన్, జోరూట్, మార్క్‌వుడ్‌లు ఎంపికయానయరు. తొలిటెస్టు జనవరి 25నుంచి 29వరకూ హైదరాబాద్‌లోను, రెండో టెస్ట్ ఫినరబవరి 2నుంచి ఆరువరకూ విశాఖలోను, మూడవ టెస్టు ఫిబ్రవరి 15నుంచి 19వరకూ రాజ్‌కోట్‌లోనూ నాలుగో టెస్ట్ ఫిబ్రవరి 23నుంచి 27వరకూ రాంచీలోను, ఐదో టెస్ట్ మార్చి 7-11వరకూ ధర్మశాలలోను జరుగుతాయి.

# సెలెక్టర్ కావడంకోసం అన్నిఫార్మాట్లకు గుడ్‌బై



**కరాచి:** వన్డేప్రపంచకప్‌లో పాకిస్థాన్‌క్రికెట్ జట్టు దారుణంగా పేలవ ప్రదర్శన ఇచినచంది. లీగ్‌స్టేజ్‌కే పరిమితం కావడంతో పాక్‌క్రికెట్ బోర్డు ప్రక్షాళనకు దిగింది. బాబర్ ఆజమ్ తన కెప్టెన్సీకి రాజీనామాచేసాడు. సెలక్షన్ కమిటీనికూడా పిసిబి మార్చేసింది. అయితే సెలక్షన్ కమిటీలోకి సభ్యుల ఎంపికపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. ఫిక్సింగ్ ఆరోపణలతో శిక్ష అనుభవించిన మాజీ కెప్టెన్ సల్మాన్‌భట్‌ను తీసుకోవడం మాజీలకు నచ్చలేదు. తాజాగా ఒక ఆటగాడు సెలక్షన్ కమిటీలోకి వచ్చేందుకు అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. 38 ఏళ్ల అసద్ షాఫిక్ అన్ని ఫార్మాట్లక్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. దీనితో ఆతడిని సెలక్టర్‌గా నియమించేందుకు పిసిబికి సులువయింది. మైదానంలోకి రావాలన్న ఆసక్తి తగ్గుతున్నదని, అంతర్జాతీయ క్రికెట్‌కు ఫిట్‌నెస్ కూడా ఉండాలి. దీనితో వీడ్కోలు పలకాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపాడు. జాతీయ జట్టు సెలక్టర్‌గా బాధ్యతలుచేపడుతుండటం ఆనందంగా ఉందని, కఠినమైన సవాళ్లను ఎదుర్కోనాల్సి వస్తున్నదని, వాటన్నింటికీ సిద్ధంగా ఉంటానని అసద్ చెప్పాడు. జట్టునుంచి 2020లో తప్పించిన తర్వాత దేశవాళీ క్రికెట్‌లో ఆడటం ఆపలేదు. జట్టులో అవకాశం వస్తుందన్న ఆశతో ఉన్నానని అన్నాడు. ఇప్పటికే నా వయసు 38 ఏళ్లని క్రికెట్‌నుంచి పక్కకు వైదొలగాలని ఇతరులనుంచి చెప్పించుకోవడంకంటే ఆనిర్ణయమే బెటర్ అనిపించింది. 2010లో స్పాట్ ఫిక్సింగ్ ఉదంతం పాక్‌క్రికెట్‌కు క్లిష్టమైన రోజులని అన్నాడు. మిస్బా నాయకత్వంలో పాక్‌క్రికెట్‌కు క్లీన్ ఇమేజ్ దక్కిందని గర్వంగా చెపుతానని అన్నాడు. అసద్ పాక్ తరపున 77 టెస్టులు, 60 వన్డేలు, 10 టి20లు ఆడాడు. మూడు ఫార్మాట్లలో కలిపి ఆరువేలకుపైగా పరుగులు సాధించాడు.

# 70వేలకు చేరుకున్న సెన్సెక్స్

**ముంబై, డిసెంబరు 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఆద్యంతం తీవ్ర ఊగిసలాట మధ్య చలించాయి. చివరకు లాభాలతో ముగిసాయి. రెండు ప్రధాన సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ సోమవారం కూడా సరికొత్త జీవన కాల గరిష్టాలకు చేరాయి.





ఉదయం సానుకూలంగా ప్రారంభమైనప్పటికీ, గరిష్టాల వద్ద లాభాల స్వీకరణతో సూచీలు తీవ్ర ఒడుదుడుకుల్లో కదలాడాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలూ మార్కెట్లపై ప్రభావం చూపాయి. ఉదయం సెన్సెక్స్ 69,925.63 పాయింట్ల వద్ద సానుకూలంగా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 70,057.83 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్టానికి చేరింది. ఈ సూచీ 70వేల కీలక మైలురాయిని దాటడం ఇదే తొలిసారి. చివరకు సెన్సెక్స్ 102.93 పాయింట్లు పెరిగి 69,928.53 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 27.70పాయింట్లు పెరిగి 20,997.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.39 వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, యుపిఎల్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఆటో, అదానీపోర్ట్స్, ఎల్‌టిఐఎమ్, ఐటిసి, కోల్ ఇండియా, ఎన్టీపీసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, గ్రాసిమ్ ఇండియా, టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హిండాల్కో, ఏసియన్ పెయింట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో డాక్టర్ రెడ్డీస్, యాక్సిస్ బ్యాంకు, సిప్లా, ఐషర్‌మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బిపిసిఎల్ , ఒఎన్‌జిసి, హిందుస్థాన్ యూనిలీవర్, విప్రో, మారుతి సుజుకి, బజాజ్ ఫిన్ సర్వ్, దివీస్ ల్యాబ్స్, అపోలో హాస్పిటల్, బ్రిటానియా, సన్‌ఫార్మా వంటి కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇటీవల స్టాక్ ఎక్ఛేంజీల్లో లిస్ట్ అయిన 'ఇండియన్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ' పేరు విలువ సోమవారం బిఎస్‌ఇలో 20శాతంర్యాలీ చేసి రూ.85.02 వద్ద అప్పర్ సర్క్యూట్‌కి చేరింది. ఐపిఒ ఇష్యూ ధర రూ.32తో పోలిస్తే షేరు విలువ ఇప్పటి వరకు 165శాతం పెరగడం విశేషం. పిఎం కుసుమ్ పథకం కింద రుణాలిచ్చేందుకు ఐఆర్ఇడిఎ ప్రత్యేకంగా ఓరిటైల్ డివిజన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడమే ఈ ర్యాలీకి కారణంగా తెలుస్తోంది.

# ఆపిల్‌కు మరో ఎగ్జిక్యూటివ్ గుడ్‌బై!

**వాషింగ్టన్, డిసెంబరు 11:** అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం ఆపిల్ నుంచి మరో కీలక ఎగ్జిక్యూటివ్ వైదొలగనున్నట్లు తెలిసింది. ఐఫోన్, ఆపిల్ వాచ్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన టాంగ్ టాన్, కంపెనీ నుంచి నిష్క్రమించనున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఫిబ్రవరి నుంచి ఆయన అందుబాటులో ఉండక పోవచ్చునని విశ్వసనీయ వర్గాలను ఉలంకిస్తూ నివేదిక వెలువడింది. టాంగ్ టాన్ నిష్క్రమణ ఆపిల్‌కు పెద్ద ఎదురుదెబ్బగా పలువురు టెక్ నిపుణులు అభివర్ణిస్తున్నారు. ప్రస్తుతం కంపెనీలో ఆయన ప్రోడక్ట్ డిజైన్ విభాగానికి ఉపాధ్యక్షుడి హోదాలో పనిచేస్తున్నారు. ఆపిల్ ఉత్పత్తుల విక్రయాల్లో ఐఫోన్, ఆపిల్ వాచ్‌లదే కీలక వాటా. కంపెనీ ఆదాయంలో దాదాపు సగం వీటి అమ్మకాల నుంచే వస్తోంది. టాంగ్ టాన్ వీటి రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. అలాగే ఎయిర్‌పాడ్స్ డిజైన్‌లోనూ ఆయన తోడ్పాటు చాలా ముఖ్యమైందని కంపెనీ వర్గాలు తెలిపారు. ఆయన కృషి వల్లే కంపెనీ వృద్ధిలో వాచ్, ఎయిర్‌పాడ్స్ కీలకంగా మారాయని వెల్లడించాయి. టాంగ్ టాన్ నేతృత్వంలోని ప్రోడక్ట్ డిజైన్ విభాగం ఉత్పత్తుల ఫీచర్లను నిర్ణయించడంలో చాలా కీలకంగా వ్యవహరించేదని కంపెనీలోని కొందరు వ్యక్తులు తెలిపారు. వాటి ఆకారం, లుక్ దగ్గరి నుంచి ఇంజినీరింగ్ వరకు అన్నీ టాంగ్ బృందమే నిర్ణయించేదని పేర్కొన్నారు. టచ్ ఐడి, ఫేస్ ఐడి, డిస్‌ప్లే వంటి హార్డ్‌వేర్ టెక్నాలజీస్ విభాగాధిపతి స్టీవ్ హోటెలింగ్ కూడా కంపెనీ నుంచి బయటకు వెళుతున్నారని తెలిపింది. ఇలా తక్కువ వ్యవధిలోనే ఇద్దరు ఉన్నతోద్యోగులు వైదొలగడం ఆపిల్‌కు పెద్ద ఎదురుదెబ్బ అని పలువురు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.



# డాలర్ల ట్రేడింగ్‌కు ఆర్‌బిఐ రెడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** దేశీ ఆర్థిక వ్యవస్థను నిర్వహించడంలో ఆర్‌బిఐ పాత్ర ఎనలేనిది. పలు ఆర్థిక సంస్థలను నియంత్రిస్తూ, ఇండియాను వృద్ధిపథంలో నడిపించడానికి అలుపెరుగని పోరాటం చేస్తుంది అనడంలో సందేహం లేదు. అయితే కొన్ని నిర్ణయాలు కఠినతరమైనా, క్లిష్ట పరిస్థితుల్లో తీసుకోక తప్పడం లేదు. స్వదేశీ సంస్థలను కంట్రోల్ చేయడమే కాకుండా విదేశీ మారక ద్రవ్యాన్ని కూడా ఆర్‌బిఐ నియంత్రిస్తూ ఉంటుంది. ఆర్థిక వ్యవస్థలో విదేశీ కరెన్సీ సర్క్యులేషన్ రిజర్వ్ బ్యాంకు కనుసన్నల్లోనే జరుగుతుంది. సాధ్యమైనంత వరకు వాటిని ఖర్చుపెట్టడాన్ని అడ్డుకుంటూ, విదేశీ ద్రవ్య నిల్వలు పెంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తుంది. అయితే అనుకోని పరిస్థితుల్లో రూపాయి విలువ క్షీణిస్తున్న సమయంలో మాత్రం వెంటనే రంగంలోకి దిగుతుంది. సరిగ్గా ఇప్పుడు అదే చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. డాలరుతో పోలిస్తే భారత్ కరెన్సీ విలువ జీవిత కాల కనిష్టానికి చేరింది. దీంతో రూపీ నష్టాన్ని పరిమితం చేసేందుకు యుఎస్ డాలర్లను ఆర్‌బిఐ విక్రయించాలని చూస్తున్నట్లు మీడియా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఆ పని చేయవచ్చని వ్యాపార వర్గాలు భావిస్తున్నాయి. ఇదే సమయంలో సోమవారం చాలా ఆసియా కరెన్సీలు క్షీణించగా, రూపీ నష్టాలు అదుపులోకి వస్తాయని భావించే వారూ ఉన్నారు. గతంలో నవంబరు 10న 83.42 వద్ద రూపాయి జీవితకాల కనిష్టాన్ని నమోదుచేసింది. అయితే ఈ స్థాయి వద్ద రూపాయి విలువను ఆర్‌బిఐ కాపాడే ప్రయత్నం చేస్తుంటుంది అని ఓ ప్రైవేట్ బ్యాంకుకు సంబంధించిన విదేశీ మారక ద్రవ్య ప్రతినిధి తెలిపారు.

# దిగిరానున్న ఉల్లి ధరలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** పెరిగిన ఉల్లి ధరలు త్వరలోనే దిగొస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. జనవరిలో కిలో ఉల్లి ధర రూ.40 దిగువకు చేరుతుందని ఆశిస్తున్నట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం కిలో ఉల్లి సగటు ధర రూ.57.02గా ఉంది. ఇటీవలి కాలంలో ఉల్లి ధరలు బాగా పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం గత వారం కీలక నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. ఉల్లి ఎగుమతులను వచ్చే యేడాది మార్చి వరకు నిషేధించింది. దేశంలోని అనేక ప్రాంతాల్లో కిలో ఉల్లి ధర రూ.80 దాటింది. మండీల్లో రూ.60పైనే పలుకుతోంది. దీంతో కేంద్రం రంగంలోకి దిగి చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ధరలు ఎప్పుడు దిగొస్తాయని మీడియా అడిగిన ప్రశ్నకు బదులిస్తూ రోహిత్ కుమార్ సింగ్ పై విధంగా స్పందించారు. 'కొంతమంది కిలో ఉల్లి ధర రూ.100 దాటుతుందని అంటున్నారు. కానీ రూ.60 దాటదని మేం చెబుతూ వస్తున్నాం. సోమవారం ఉదయం దేశవ్యాప్తంగా సగటు ధర రూ.57.02గా ఉంది. ఇది రూ.60 దాటదు. ఎగుమతులపై నిషేధం వల్ల రైతులపై ఎలాంటి ప్రభావం ఉండదు. కొంతమంది వ్యాపారులు బంగ్లాదేశ్, భారత్ మార్కెట్ల మధ్య ఉన్న ధరల వ్యత్యాసాన్ని సాకుగా చూపి రైతులను మధ్యపెడుతు న్నారు. దీని వల్ల వ్యాపారులే నష్టపోతారు' అని రోహిత్ కుమార్ సింగ్ అన్నారు. జులై నుంచి ఉల్లి ధర పెరుగుదల రేటు రెండంకెల్లో నమోదవుతోంది. అక్టోబర్‌లో ఇది 42.1 శాతం వద్ద నాలుగేళ్ల గరిష్టానికిచేరింది. ఈ యేడాది ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 4 మధ్య దేశం నుంచి 9.75 లక్షల టన్నుల ఉల్లి ఎగుమతి అయింది. బంగ్లాదేశ్, మలేషియా, యుఎఇ మన ఉల్లిని అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో ఉల్లి సాగు విస్తీర్ణం తగ్గిందనే వార్తలు వెలువడిన ప్పటి నుంచి దేశంలో ధరలు పెరుగుతూ వస్తున్నాయి. దీన్ని కట్టడి చేయడం కోసమే కేంద్రం పలు చర్యలకు ఉపక్రమించింది.



# కొత్త వ్యాపారంలోకి కోకా-కోలా..

**వాషింగ్టన్, డిసెంబరు 11:** అమెరికాకు చెందిన దిగ్గజ బెవరేజెస్ తయారీ సంస్థ కోకా-కోలా భారత మార్కెట్లపై భారీగా దృష్టిసారించింది. ఈ క్రమంలో అనేక కొత్త ఉత్పత్తులను విడుదల చేస్తోంది. కోకా-కోలా ఇండియా తాజాగా ఆల్కహాలిక్ బెవరేజెస్ మార్కెట్లోని వ్యాపారాన్ని టార్గెట్ చేసింది. దీనికి ముందు దేశంలో టీ బ్రాండ్ విడుదల చేసింది. అయితే ప్రస్తుతం లెమన్-డా ఉత్పత్తి పైలట్ టెస్టింగ్‌తో ఆల్కహాల్ మార్కెట్లోకి దూసుకుపోవాలని నిర్ణయించింది. రెడీ టు డ్రింక్ ఆల్కహాల్ విభాగంలో వ్యూహాత్మక విస్తరణపై కంపెనీ దృష్టిసారించింది. లెమన్-డా భారతదేశంలో కోకా-కోలా మొట్టమొదటి ఆల్కహాలిక్ పానీయాల సమర్పణను సూచిస్తుంది. కంపెనీ తొలుత దీనిని గోవా, మహారాష్ట్రలోని కొన్ని





ప్రాంతాల్లో పైలట్ విక్రయాలను మొదలుపెట్టింది. ఆల్కహాలిక్ కాక్‌టైల్ లెమన్-డా దీనికి 'చుహై' అని కూడా పిలుస్తారు. ఇది జపాన్ నుంచి ఉద్భవించింది. భారతీయ ఆల్కహాల్ పంపిణీ, తయారీ రంగాలలోని సంక్లిష్టతలను గుర్తిస్తూ, కోకాకోలా భారీ నియంత్రణ, పన్నుల కారణంగా క్రమంగా మార్కెట్లోకి ప్రవేశించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

# వాణిజ్యం

## స్టాక్ మార్కెట్లలో అదానీ దూకుడు..

**ముంబై, డిసెంబరు 11:** ఈ యేడాది ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న అదానీ గ్రూప్ ఎట్టకేలకు తిరిగి నిలదొక్కుకోగలిగింది. అంతర్జాతీయ స్థాయిలో భారీ పెట్టుబడులను ఆకర్షిసూనత, ముందుకు దూసుకువెళ్తోంది. తాజాగా తమ కంపెనీల భవిష్యత్ ప్రణాళికను గ్రూప్ చైర్మన్ గౌతమ్ అంబానీ వెల్లడించారు. మల్టీ బిలియనీర్ గౌతమ్ అదానీ కంపెనీల ర్యాలీ స్టాక్ మార్కెట్లో కొనసాగుతోంది. దేశంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం వివిధ రంగాల్లో తమ కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టనున్నట్లు గౌతమ్ అదానీ తెలిపారు. మొత్తం 7 లక్షల కోట్ల మేర ఇన్వెస్ట్ చేయాలని చూస్తున్నట్లు చెప్పారు. రాబోయే 10యేళ్లలో ఎనర్జీ సొల్యూషన్స్‌లో భారీగా పెట్టుబడి పెట్టేందుకు తమ ప్రణాళికను





ఇటీవల ప్రకటించారు. ఈ మేరకు స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో వివరాలు వెల్లడించారు. పర్యావరణ హితంగా తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని చూస్తున్నట్లు చెప్పారు. 2025 నాటికి కార్బన్-న్యూట్రల్ పోర్ట్ కార్యకలాపాలను జాతీయ ప్రమాణంగా సెట్ చేస్తామని ఎక్స్‌లో తెలిపారు. '2040 నాటికి ఎపిసెజ్‌ను నికర జీరోగా నిలపాలని భావిస్తున్నాం. పర్యావరణ అనుకూల పరివర్తనలో భాగంగా అన్ని క్రేన్లను విద్యుదీకరించడం, డీజిల్ ఆధారిత వాహనాలను బ్యాటరీ బేస్డ్ ఐటివిలుగా మార్చడం వంటి చర్యలు తీసుకోనున్నాం. ఇందుకుఅదనంగా 1000ఎండబ్ల్యూ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని ఇన్‌స్టాల్ చేయాలని చూస్తున్నాం'అని సోషల్ మీడియా పోస్ట్‌లో వెల్లడించారు. గుజరాత్‌లోని కచ్ వద్ద తమ సంస్థ అభివృద్ధి చేస్తున్న ప్రపంచంలోని అతిపెద్ద గ్రీన్ ఎనర్జీ పార్క్‌కు సంబంధించిన ప్రణాళికలను కూడా ఆయన పంచుకున్నారు. ఎడారిలో 726 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో చేపట్టనున్న ఈప్రాజెక్ట్, అంతరిక్షం నుంచి కూడా కనిపిస్తుందన్నారు. 20 మిలియన్ల గృహాలకు కరెంట్ సరఫరా చేసేవిధంగా 30జిడబ్ల్యూ విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు చెప్పారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.